
ద్రసచిత్రవార
త్రిక
16-9-66
60 పైసలు
వినాయక చవితి ప్రత్యేక సంచిక


డి.వి.యస్. ప్రొడక్షన్స్
పిడుగు రాముడు
దర్శకత్వం: బి.విఠలాచార్య.
నిర్మాత: డి.వి.యస్.రాజు
రచన: సముద్రాల జూనియర్
సంగీతం: టి.వి.రాజు

ఉత్తరాలు

ముఖచిత్రం

12—8—66 వారపత్రిక ముఖచిత్రము చూడగనే పత్రికవారు ఈచిత్రాన్ని వేసినారేమా అనుకొంటిని. ముఖచిత్రము ఎవ్వరైనది చదివితేగాని తెలియలేదు. ముఖచిత్రములో ఇందిరాగాంధి పురుషునివలె యున్నది. దేశానికి ప్రధాని కాబట్టి అలాగే ఉండాలి.

మార్యదేవర విజయప్రసాద్ (చిలువూరు)

కథలు

"మితభాషి" కథలో — — దినం మీాద దినం దూకుడుగా దొర్లికు పోతున్నాయి! కాలండర్లలో కాగితాలతో పాటు కాలండర్లే మారిపోతున్నాయి!! చిన్న వాళ్ళు పెద్ద వాళ్ళు అవ్వుతున్నారు— పెద్ద వాళ్ళు మరీ పెద్ద వాళ్ళు అవ్వుతున్నారు ....., అని ఉంది. అంటే చాలా సం॥ లు గడిచినట్లుగా భావం కాని బందరు నుండి నేరుగా హైదరాబాద్ వెళ్ళే కంపార్టుమెంటులో ప్రయాణం చేసినట్లుగా ఒక చోట వ్రాసారు. కాని చాలా సం॥ ల క్రిందట బందరు నుండి నేరుగా హైదరాబాద్ వెళ్ళు కంపార్టుమెంటు లేదు కొద్ది నెలల క్రిందటనే నేరుగా హైదరాబాద్ పోయే కంపార్టుమెంటు వేసినారు. రచయిత యీా పొరపాటును సవరించుకొని కాస్త జాగ్రత్తగా ముగింపు చేయవలసింది. చివరి వరకూ హైదరాబాద్ లో నివసిస్తున్నట్లు భావం కలిగింది. చివరన గాని కొత్తగూడెం అని తెలియ లేదు.

మద్దాల రాజరత్నం (వీరవాసరం)

* * *

చాలాకాలంగా మా కొత్తగూడెం మీాద, మా సింగరేణి కోలరీస్ మీాద ఎవరైనా కథ రాస్తే బాగుండేదనుకుంటుండే వాడిని ఈ వారం "మితభాషి' కథ నా కోరిక నెరవేర్చింది. మొత్తానికి కథానాయకుడు చాలా అదృష్టవంతుడైనందు వల్ల ఉద్యోగంలో చేరిన కొత్త రోజుల్లోనే, పైగా, లోకనాథం గారి వంటి ఆత్మీయుల ఇంటి దగ్గరలో ఇల్లు దొరికింది రచయితవి కొత్తగూడెం అయ్యుండ వచ్చును కొంటున్నాము.

యం. సత్యనారాయణమూర్తి (కొత్తగూడెం)

* * *

పుల్లా భాస్కరరాజుగారు — తెలంగాణా ప్రాంతాలలో వాడే భాషలో వ్రాసిన "తెల్ల కోక" కథ చదివాను. తెలంగాణా ప్రాంతములో చాలాకాలముగాఉన్న నాకే ఆ భాష అక్కడక్కడా ఎంతమాత్రమూ అర్థము కాలేదు. కథావస్తువు మంచిదే కాని భాషలో కాఠిన్యము అధికము అగుటచే కథలోని తీపుదనము చాలావరకూ తగ్గినది. ఇంతకన్నా మరో ఏ కథన్నా వ్రాస్తూ ఒక పాత్రద్వారా ఈ భాషను పలికించి ఉంటే చాలా బాగుండేదనుకుంటాను. విమర్శించటం నా అభిప్రాయం ఏంతమాత్రం కాదు. సహృదయంతో వ్రాసిందే కనుక రచయిత మరోలా భావించరని నమ్ముచున్నాను.

ఆలియా బేగం అన్సారి (టిటాగర్)

* * *

శ్రీపతిగారి కథానిక "మనిషికి అవసరమున్న మరొకటి" చదివాను. ముఖ్యంగా నాకీ కథలో నచ్చిన పాత్ర పెద్దన్నయ్యది. కరుణ పాత్రకూడా చక్కదిద్దబడింది. సత్యజిత్‌రాయ్ చిత్రానికి మల్లే ఈకథలో చూపింపబడిన వాస్తవికత నాకెంతో సంతోషాన్ని కలుగ చేసింది. పిల్లల, పెద్దల, అందరి మనస్తత్వాలనీ ప్రతిబింబింపచేస్తూ, వాటిమధ్య నుండే వింతైన తారతమ్యాన్ని గమనికకు తేవటంలో రచయిత కృతకృత్యులయ్యారని చెప్పవచ్చు.

తెన్నేటి మాధవరావు (నందబలగ)

* * *

శ్రీ బాబూ శీలం గారి "మితభాషి" కథ చాలా బాగుంది. శ్రీ మోహన్‌కుమార్ గారి మద్రాసులో సినిమాలు వ్యాసం చదివితే అచటి తెలుగు సినిమాలు చూడా లనుకునే వారిపై జాలి వేస్తోంది. నిరుద్యోగ పర్వం ద్వారా నిరుద్యోగుల స్థితి గతులను కళ్ళకు గట్టినట్లు వ్రాసిన శ్రీ శేళ్లపల్లి వేంకట లక్ష్మి నారాయణగార్కి నా అభినందనలు.

ఎ. వి. ఆచారి (కాకినాడ)

* * *

"కథ తెచ్చిన వ్యథ" చాలామంది పాఠకులకు వ్యథ తెచ్చిందనే చెప్పాలి. రచయిత్రి అన్న తరువాత ఎన్నో ఉత్తరాలు వస్తూంటాయి. వాటన్నింటినీ పరిశీలించి జవాబులు వ్రాయటమే అసంభవం. ఒకవేళ వ్రాసినా ఆ పాఠకునికి బుద్ధి చెప్పటంకోసం "రజని" ఆమె స్నేహితురాలు వేసిన పధకాలు వివరీా వేయరు రచయిత్రి కుమారి పి. వి. శకుంతలగారు కేవలం రచయిత్రి కాదలచివ్రాసిన కథగానే పాఠకులు గుర్తించారు!

మా ఈ విమర్శను "పత్రిక" ద్వారా రచయిత్రికి తెలువగోరి "ఉత్తరాలు" శీర్షికకు పంపుచున్నాము

ఎమ్. జగన్మోహనరావు, ఎన్. గోపీనాథ్,
(విశాఖపట్నం)

* * *

'వెగసిన నీడలు' కథ చాలా బాగుంది. కాని 12వ పేజీలో "బాట్లీబా" అనుండ డానికి బదులు "బెర్నాషిబా" అని ఉన్నందుకు విచారిస్తున్నాను.

'శేషమ్మత్తయ్య' బొమ్మ చూస్తేనే చాలా భయంగావుంది. చాలా నవ్వూ వచ్చింది. పాపం, జాలేసింది కూడా!

నిరుద్యోగపర్వం ఒక క్రొత్త ఆకర్షణ అయింది

కె. వి. కమ్మకుమారి (నెల్లికుప్పం)

* * *

పి. సత్యవతి గారు రాసిన "చిరుగాలి" చాలా బాగుంది. కొన్ని కొన్ని విషయాలు పురుషుడు తీసుకొన్నంత తేలికగా స్త్రీ తీసుకొన లేదు అన్న సత్యాన్ని, స్త్రీకున్న పట్టుదలని యీా కథలో నిరూపించారు. వారికి నా అభినందనలు.

నిరుద్యోగ పర్వం చదివిన వాళ్ళు కడుపుబ్బ నవ్వకుండా వుండలేరు.

డి. సరోజినీ శ్రీనివాస్ (గుమ్మడిపూండి)

* * *

మీారు ప్రచురించిన 12—8—66 వ తేదీ పత్రికలో "కథ తెచ్చిన వ్యథ" అను కథలోని, శకుంతల గారి సుధాకర్ పాత్ర చిత్రణ గురించి—

రచయిత్రిగారైన శకుంతలగారిచే ఒక విమర్శకుడిగా చిత్రింపబడిన సుధాకర్, ఎం. బి. బి. ఎస్. చదివిన సుధాకర్‌ను, విమర్శనా దృష్టితో వ్రాసిన వుత్తరము పొంది, ప్రేమ దృష్టితో వ్రాసిన వుత్తరములకు జవాబు పొందకయున్న సుధాకర్‌ను, అసభ్యముగా వ్రాసిన వుత్తరమునకు వచ్చిన జాబు ననుసరించి రజనిని కలుసుకొనుటకు వేళ్ళేటంత ప్రేమ దాహము కలవానిగాను, విచక్షణాజ్ఞానము లేని మూర్ఖునిగాను, రచయిత్రిగారు చిత్రించి పురుష లోకమునకు తీరని నష్టము కల్గించినారు. రచయిత్రిగారు పురుషలోకముపై గల కపిసి



సెప్టెంబర్
16 తేది
నుండి
ఆంధ్రప్రదేశ మంతట
ఏవి.ఎమ్ ప్రొడక్షన్సు
లేత మనసులు
డైరెక్షన్ : కృష్ణన్ పంజు
సంగీతం M.S.విశ్వనాధన్ • మాటలు : D.V.నరసరాజు
పాటలు దాశరధి-ఆరుద్ర విడుదల. వీరప్పన్ & కంపెనీ
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
అనిల్ ప్రభాస్
ఎంటర్ ప్రైజెస్
నవయుగ
AVM ప్రొడక్షన్సు
G.H.RAO

ఉత్తరాలు

తీర్చుకొనుట పశ్చాత్తాపయత్నములు తీసి విఫలులైనందులకు చాలావిచారించుచున్నాను.

ఈ కథను సంపాదకులు పాఠకుల విమర్శను కోరి, తెలిసియుండి కూడా ప్రచురించారనుటకు సందేహములేదు.

అదియేగాక అనౌచిత్యమైన మాటల ప్రయోగములు చాలా ఉన్నవి. మచ్చునకు వ్రాస్తాను. "అండీ" "కనీసము ఫోటో.." "ఇప్పుడు వద్దనిపిస్తుందా ఏమిటండీ కొంప తీసి" "పెద్దలకు చెప్పి ఎముకలు విరుగ కొట్టి...." ఇటువంటి ప్రయోగములను గురించి విమర్శించుట మొదలైనచో చాలా వరకు కలమునకు పని తగులుతుంది. రచయిత్రిగార్కి ఇష్టమైనచో వ్రాస్తాను.

వి. వి. నాయుడు, (మాధవరము)

బాల సాహితి

"ముల్లా నసిరుద్దీన్ కథలు చదువుచున్నకొద్దీ ఎంతో సంతోషాన్ని కలిగించేవి. ఆ కథలను ఒకరి కొకరము చెప్పుకొనుచు ఎంతో ఆనందించేవారము. ఇంత మంచి మనోరంజకమయిన కథలు రాసిన డా. మహీధర నళినీమోహన్‌గారికి నా అభివందనములు.

బిజినెస్‌భాష కార్టూన్ చాల హాస్యంగా ముచ్చటగా ఉంది

ఆర్. శ్రీనివాసరావు (సితాఫల్‌మండి)

సీరియల్

'నిరుద్యోగపర్వం'' సీరియల్ చదువగానే ఈఉత్తరం వ్రాయాలనిపించింది. ప్రతి వారములానే ఈవారము కూడా పత్రిక కొరకు ఎదురు చూసాను. గబగబ పేజీలు తిరుగవేశాను. 'నిరుద్యోగపర్వం' నన్ను ఆకర్షించింది..... గబగబ చదివాను—మాఅన్నయ్య ప్రస్తుతం ఈపర్వం లోనే ఉన్నాడు..... అందుకని మిగిలినవి చదవకుండానే అన్నయ్య దగ్గరకు పరుగెత్తాను.... అనయ్య ఏదో ఇంటర్వ్యూ పోయిందని బాధపడుతున్నాడు మెల్లగా దగ్గరకు వెళ్ళి "అన్నయ్యా ప్రతివారు ఈనిరుద్యోగ పర్వంలో కొంత కాలము ఉండ వలసినదే.... అందుచేత...." అనబోయాను.. అన్నయ్య కోపంగా నావైపు చూసాడు.... "అని ఇందులో వ్రాశాడు" అని గబుక్కున పూర్తిచేసి పత్రిక పెట్టి బయటకు వచ్చేశాను. అన్నయ్య అది చదివేశాడు... 'బ్రహ్మదేవుని శాపం, ఏం చేస్తాము?' అనుకున్నాడు కాబోలు మెల్లగా రెండో షోకి వెళ్ళిపోయాడు. మరల ఈవారం పత్రిక వచ్చిరాగానే ముందే మాఅన్నయ్య చదువసాగాడు... చదివిన కొలది ముఖ కవళికలు మారి పోతున్నాయి.. కనుబొమ్మలు ముడి పడ్డాయి.. ముఖం కంద గడ్డలా మారిపోయింది..... కన్నీరు నిండిన కళ్ళు నాకు చూపించలేక ముఖం ప్రక్కకు తిప్పుకుని "ఏమిటో ఈరచయితలు మరీయింత మనసులో విషయం వ్రాసేయాలి కాబోలు,'' అవినినుక్కుంటూ వెళ్ళిపోయాడు.. ముందు అర్థముకాలేదు కాని పత్రిక చదివిన తరువాత నవ్వు వచ్చింది ఆనిరుద్యోగి బామ్మవద్ద చేసిన గారాబములా మాఅన్నయ్య అమ్మ దగ్గర చేశాడు ఇహ సినిమా హాల్లో ఎన్ని ఇక్కట్లు పడ్డాడో.

(ఎన్. ఖజానా ర్యాలి)

వ్యాసాలు

లండన్‌లో చిత్రకళా ప్రదర్శన చదివాను. చాల బాధను కలిగించింది. శ్రీ ఎస్. వి. రామారావుగారు ప్రఖ్యాతి వహించిన అంతర్జాతీయ చిత్రకారులే కావచ్చు. అంత మాత్రానికే తక్కిన చిత్రకారుల్ని కించపరచడం బాగులేదు. ప్రదర్శనకి ఆయనవి మాత్రమే యోగ్యమయినవా? తక్కిన వారివి ఎందుకూ పనికిరావా? లేకుంటే ఏమిటండీ ఎం. ఎఫ్. హుసేన్‌గారి చిత్రాల్ని విమర్శించడం సాటి చిత్రకారునికి అసహ్యంగా లేదూ? వారి వారి వూహలు వారివి కదా! కనీసం ఎద్దులయినా కనబడుతున్నాయ్. అందులో చెయ్యి బొమ్మన్నారు. అది వారి మతానికీ,భగవంతునికి సంబంధించినదని రావుగారు ఎందుకు అనుకోరూ?ఎవరో అమ్మాయి అనిందని యీాయనగారు విమర్శించడం బాగులేదు. ఆ అమ్మాయే యీాయనగారి చిత్రాల్ని చూసి ఏమనిందో పాపం!

రావుగారి "లేపాక్షి కుడ్యచిత్రం'' అందులో ఏముందో కనీసం అర్థంకాదు. అది "కుడ్య'' చిత్రం కదామరి.

ఏది ఏమయినప్పటికిని తక్కిన చిత్రకారుల్ని కించపరచడం రామారావుగార్కి భావ్యంకాదు. మీరూ ఆ విమర్శ ప్రచురించడం—

రత్న (కురబలకోట)

*   *   *

పల్లెటూళ్ళలో పనిచేస్తూన్న గ్రామ సేవిక ఎదుర్కొనే సమస్యలమీద శ్రీ 'రవి' గారి వ్యాసం చదివాను వాస్తవికంగా, సజీవముగా అయిన ఈ సమస్యమీద వ్యాసం ఇంకా వాస్తవికంగావుంది. గ్రామ సేవిక ఎదుర్కొనే సమస్యల్లో అతి ముఖ్యమయింది గ్రామీణ స్త్రీలు ఆమెను తమఅభివృద్ధికి కృషి చెయ్యడానికి నియమించబడ్డ సేవకురాలుగా పరిగణించకపోవడం ఇందుకు ప్రాథమికంగా వారికి అడ్డు వస్తున్నది వారి సంస్కారం, నాగరీకత. విద్యయుగా బాటతోచ్చి పనిచేసే పల్లెటూరి స్త్రీ తనకు ఎంత యిష్టమయినా ఖరీదైన చీరెలూ, రవికలూ వాడలేదు తను ధనవంతురాలయినా సాధ్యం కాదు. గ్రామీణవాతావరణాన్నిబట్టి, ఇక గ్రామసేవిక పట్నవాసంలో నాగరికత మధ్య పెరిగిన అమ్మాయి ఉద్యోగం రావడంతో తాను స్వంతంగా సంపాదిస్తున్న డబ్బుతో రక రకాల చీరెలుకొంటుంది ఈ నవనాగరిక దుస్తులతో పల్లెటూళ్లకు వెళ్లితే వాళ్ళు దూరంగా ఉంచడంలో ఆశ్చర్యంలేదు తాను పని చేస్తున్నది తన నాగరీకతకూ సంస్కారానికి అందుబాటులోలేని పల్లెసీమలన్న విషయాన్ని గ్రామాల్లో ఉద్యోగం చేస్తున్న చాలమంది స్త్రీలు విస్మరించడం వల్లే వారు ఒక ప్రత్యేకరకంగా తయారయి అమాయక గ్రామీణ స్త్రీ సామాన్యంలో కలువలేక పోతున్నారు. సంపూర్ణంగా గ్రామీణ కట్టూ బొట్టులను అలవరచుకుంటేతప్ప ఈ వెలివెయ్యబడినట్లుగా చూడడం తప్పదు. ఖద్దరువంటి ముతక చీరెలూ అవి ధరించడంవల్ల కొంతవరకూ సామాన్యతను అలవరచుకోవచ్చు నైలాన్ చీరెలతో గుడిసెల్లోకివెళ్లి ప్రజా సేవ చేస్తామనడం హాస్యాస్పదం కాదా? సూటు బూటులతో రైతులకు సలహా లివ్వడానికి వెళ్లిన వ్యవసాయ శాఖోద్యోగిని చూసినట్లుగానే చూస్తారు ఇలాంటి స్త్రీ ఉద్యోగుల్ని గ్రామీణ స్త్రీలు ఈ హంగంతా తమ వాళ్ల మెప్పులనో ఆకర్షించడానికి చేసుకున్నదన్నట్లుగా గ్రామీణస్త్రీలు చూస్తారంటే మరి వారి సంస్కారం స్థాయికి మనం దిగిరావడంలో తప్పేమీలేదు కాని నిజంగా ప్రజా సేవ చెయ్యాలనుకున్నప్పుడు అమాయక గ్రామీణ స్త్రీలలో కలిసిపోవడం జరిగితే గ్రామసేవికేకాదు మరో ఉద్యోగంలోవున్న స్త్రీ అయినాసరే ఎంత పనయినా స్త్రీలద్వారా గ్రామాల్లో చెయ్యవచ్చు. అంత బలంగా స్త్రీలలో కలిసిపోయి పలుకుబడి సాధించుకున్న గ్రామ సేవిక జోలికి రావాలంటే పురుషులు కూడా జంకుతారు ఇది నిజం

ఇక సుశీలవంటివారు గ్రామాల్లో ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు దేశంలో అన్నిచోట్లా రాజకీయాల దగ్గరనుండీ సాంఘికసేవవరకూ అన్ని రంగాల్లోనూ నలుగురిలోకివచ్చి పని చేస్తున్న స్త్రీలందరూ అనుభవిస్తున్న వాటివంటివే ఒకనాటికి ఈనాటి పరిస్థితి మెరుగు. ఇంకా అనేక రంగాలలో స్త్రీలు చొచ్చుకొని పని చేయడానికి ముందుకు వచ్చిననాడు ఈ సమస్యలు అవే మసిపోతాయి. ఆర్థికముగా, వైయక్తికముగా అయిన పరివర్తన వచ్చిననాడు సమాజంలో స్త్రీస్థానం పెరుగుతుంది ఈనాడు నాగరికతకు పేరుపెట్టిన దేశాలుకూడా వారి సాంఘిక ఆర్థిక పరివర్తన బాధలను ఈ దశలో అనుభవించకతప్పలేదు. ఒక సమాజం అభ్యుదయం వైపుకు ప్రయాణించడానికి పడవలసిన పురిటి నొప్పులు యివి

ఒక విషయంమాత్రం నిజం గ్రామాలో ఉద్యోగం చెయ్యడమంటే స్త్రీకయినా, పురుషునికైనా ఆ ఉద్యోగంమీద గౌరవం ఉండాలి అన్ని రకాలయిన ఉద్యోగాల్లాగాకాదు యివి. మానసికంగా ఆ ఉద్యోగంమీద విశ్వాసం, తాను చేస్తున్న పనిమీద దీక్ష అవసరం

వి. యస్. ఆచార్య (బందరు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 16—9—'66
పరాభవనామ సం॥ భాద్రపద మాసం శు॥ విదియ
సంపుటము : 59 సంచిక : 1
స్థాపితము :
1908
*
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

క్రొత్తరేట్ల ననుసరించి 14—1—1966 మొదలు ఆంధ్రసచిత్రవారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9.62
3 మాసముల చందా	4.80

ఇతర దేశాలకు,
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	32.00
అర్ధ సంవత్సర చందా	16.00

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతో నూ స్వానిరచయిత గాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేనని, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించలేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

మన లో మా ట

ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు!

* * *

ఈ వినాయకచవితి ప్రత్యేక సంచికలో పండగమీద రెండు వ్యాసాలు వేశాము. శ్రీ కనకాంబరరాజు కొంతకాలం బొంబాయిలో ఉపాధ్యాయులుగా పని చేశారు...

* * *

ఇది హాస్యసంచిక కాబట్టి ఇందులో కార్టూన్లు కొంచెం అధికంగానే వేశాము. మధ్య పేజీలోవివి శ్రీ బాపు వేసినవి. శ్రీ బాపు, జయదేవ్ ఇద్దరూ విఘ్న నాయకుడయిన వినాయకుడిని తమ చిత్రాలలో కనిపించేట్లు చేశారు! శ్రీ జయదేవ్ హాస్య చిత్రకారుడిమీద హాస్యచిత్రాలు వేసిపంపారు...

* * *

అతిత్వరలో జేమ్స్ బాండ్ పేరుకూడా ఆంధ్రదేశంలో మంచి ప్రచారంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి! చిత్రాలలోనేకాక అచ్చులో కూడా గూఢచారి కథలు ప్రజాదరణ పొందేట్లు చెయ్యగల పరిస్థితులు పాకిస్తాన్, చైనా వైఖరుల వల్ల మనకి ఏర్పడ్డాయి. 'వసుంధర' ఒక దేశవాళీ జేమ్స్‌బాండ్‌ని గురించి వేసిన కార్టూన్ ఈ సంచికలో చూడవచ్చు...

* * *

తెలుగు హాస్య[illegible]లు, చిక్కుప్రశ్నలు ([illegible]), [illegible], కార్టూన్లు కొన్ని ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు...

విషయానుక్రమణిక

ముఖచిత్రం : [illegible]


యు-థాంట్ మళ్ళీ రావాలనుకోడం లేదంటే ఆశ్చర్యం లేదు
ప్రపంచ పరిస్థితులు
ఎన్నికల ప్రకటనలను రూపొందించే సంఘంలో మిమ్మల్ని సభ్యుడుగా చేసి
చైనాలో సాంస్కృతి విస్తరణ
సాంస్కృతిక విప్లవం
తండ్రిగారి కానుక
మొరార్జీ నడమంత్రపు ముద్దుబిడ్డ 14 కారెట్ రాజ్ ఇక్కడే సమాధి అయింది
OOMMEN

వినాయకుని వివిధ స్వరూపాలు



నేడు దక్షిణ భారతంలో ముఖ్యంగా తమిళనాడులో వినాయకుని దేవాలయాలు అడుగడుగునా కనిపిస్తాయి. 13 వందల సంవత్సరాలకు ముందు ఇవి అంత విరివిగా లేవు. కుమారస్వామి పూజలే హెచ్చు. పల్లవ చక్రవర్తి నరసింహవర్మ బాదామి పట్టణం (అప్పుడు వాతాపి) ముట్టడించి పులకేశిని జయించి విజయ చిహ్నంగా తనరాజధాని అయిన కంచిలో విఘ్నరాజ మందిరం నెలకొల్పాడు. అప్పటినుంచి తమిళనాడులో వినాయకపూజలు విశేషంగా వ్యాపించాయి ప్రాచీన తమిళ వీరశైవ సాహిత్యంలోను వినాయకుని ప్రశంస కనిపించక పోవడం ఈసత్యానికి మరొక నిదర్శనం— అని తమిళ విద్వాంసులు అంటున్నారు (రాజులు తమశత్రువులను గెలిచినపిదప వారి బిరుదులు ధరించడం, విజయ చిహ్నంగా వారి కులదైవతాల మంది రాలను తమ రాజధానులలో నెలకొల్పడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. కృష్ణ రాయలు సింహాచల విజయం తర్వాత తన రాజధాని అయిన విజయనగరంలో ఉగ్రనరసింహ విగ్రహాన్ని, తిరువనంతపురం జయించిన తర్వాత అనంతశయన గుడిని నిర్మించాడు.) వినాయకుడు భక్తుల భావాలను, ఊహలను అనుసరించి వివిధ రూపాలు స్వీకరించాడు శిల్పులు తమ తమ కళావిన్యాసంతో మరికొన్ని అందాలు తీర్చారు— ఏనుగు స్వభావం, ప్రవర్తన మొదలైన వానిని బట్టి.

దేవాలయాలలో రూపమండపంలో వినా-యకుని ప్రతిష్ఠించాలనే మత వాస్తుసంప్ర దాయం ఏర్పడింది. ఈవిగ్రహాలలో స్థానక మూర్తులు, ఆసీనమూర్తులు, నృత్త మూర్తులు వెలిశాయి. ఆసీన మూర్తులకు ఆసనం పద్మం, మూషికం, ఒకొ క్కప్పుడు సింహం. స్థానక మూర్తులలో ద్విభంగి, త్రిభంగి, సమభంగి మూర్తులూ ఏర్పడ్డాయి.

ఆసీనమూర్తులలో ఎడమకాలు మడిచిన తర్వాత కుడికాలు మడిచి ఎడమతొడ మీద పెట్టాలి కాని, వినాయకుని కడుపు పెద్దది గనుక, ముడవడంసాధ్యం కాదని శిల్పులు, కుడికాలును ఆసనం మీద కుక్కుటాసనంవలెగా గండరించడం సంప్ర దాయ మయింది.

ఏనుగు తొండం ఒక్కక్షణమయినా ఊరికే ఉండదు. కదులుతూ దేనినైనా పుణుకుతూ వుంటుంది కనుక తొండం ఫలానా పక్కనే తిరిగి వుండాలని చెప్పడం కష్టం. కనక కుడివైపో, ఎడమవైపో తిరిగినట్టు చెక్కడం సాధారణంగా కనిపి స్తుంది. కుడివైపు తొండం తిప్పిన వినాయకుణ్ని వలంబురివినాయకుడని,ఎడమ వైపు తొండం తిరిగిన విగ్రహాన్ని ఎడం బురి వినాయకుడని వ్యవహరించడం సంప్రదాయం.

వినాయకుడు ఎప్పుడు శివగణనాయకు డయాడో అప్పుడే శివస్వరూపాన్ని కూడా పొందక తప్పదు అతని లాగే త్రినేత్రుడు, నాగయజ్ఞోపవీతి, అనేక భుజ శోభితుడు అయ్యాడు చతుర్బాహు, షడ్బాహు, అష్ట బాహు, దశబాహు, షోడశబాహు విగ్రహాలూ వున్నాయి కాని, సాధారణంగా చతుర్బా హువే వయోవస్థాభేదాలను బట్టి వినా యక విగ్రహాలు ప్రధానంగా ఇలా దర్శన మిస్తుంటాయి.

బాల గణపతిః— బాలస్వరూపం, నాలుగు చేతులు. ఏనుగు తల. మామిడిపండు, అరటిపండు, పనస పండు, చెరుకు ముక్క చెరొక చేతిలో వుంటాయి తుండా గ్రంతో వెలగ పండు పట్టుకొని వుంటాడు. ఉదయభాను వర్ణ శరీరుడు.

తరుణ గణపతిః— యువకుడు. షడ్భుజుడు. పాశాంకుశాలు, వెలగ, నేరేడు పళ్లు, వెదురు గడ, మూపులు చెరొక చేత బట్టుకుని వుంటాడు. శరీర వర్ణం ఎరుపు.

భక్తి విఘ్నేశ్వరుడుః— నాలుగు చేతులు. టెంకాయ, మామిడి పండు, చక్కె గడ్డ, పరమాన్న పాత్ర చెరొక చేతిలో వుంటాయి. శరీర వర్ణం శరదృతు చంద్ర ధవళం.

వీర విఘ్నేశ్వరుడుః—షోడశబాహువులు. వేతాళుడు, శక్తి, ధనుస్సు, బాణాలు, ఖడ్గం, ఖేటకం, ముద్గరం, గద, అంకుశం, పాశం, శూలం, పరశువు, ధ్వజం, జలకలశం చెరొకచేతిలో వుం టాయి.

శక్తి గణపతిః— విఘ్నేశ్వరుణ్ణి ఒంటరి వాణ్నిగా చూడడం భక్తులకు ఇష్టం లేక పోయింది ఒకభార్యను, ఇద్దరు భార్యలను కట్టి ఒక ఇంటివాణ్ని చేశారు. శక్తిలేకుండా స్వామి సంపూర్ణుడు కాడు. కనుక శక్తిగణపతి అవతరించాడు. కొంత కాలానికి దీనితో వామాచారం చేరింది. శృంగారం రంగరించుకుంది శక్తిగణ పతి విభేదాలే లక్ష్మీ గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, మహాగణపతి, ఊర్ధ్వగణపతి,పింగళ గణపతి మొదలయినవి

లక్ష్మీగణపతిః—అష్టబాహువులు చిలుక, దానిమ్మ, కమలం, బంగారు కలశం, అంకుశం, పాశం, కల్పకలత, బాణముకుళం, చెరొక చేతిలో ధరించిఉంటాడు. తెల్ల రంగు. ఈ లక్షణం అఘోర శివాచార్యు "క్రియాక్రమద్యోతి" అనే తంత్రగ్రంథం లోనిది. కాని, మంత్ర మహోదధిప్రకారం నాలుగు చేతులు, మూడుకళ్లు దంతం, చక్రం, అభయముద్ర మూడు చేతుల్లో, నాలుగవచేతితో లక్ష్మిని ఆలింగనం చేసు కున్నట్లు ఉండాలి. స్వర్ణవర్ణం. లక్ష్మి వినాయకుణ్ణి కుడిచేత్తో ఆలింగనం చేసు కున్నట్టు, ఎడమచేత్తో తామర మొగడ పట్టుకున్నట్టు ఉండాలి

ఉచ్ఛిష్ట గణపతిః—సత్వరసిద్ధికి ఈయ నను పూజిస్తారు షడ్భుజుడు. కమలం దానిమ్మపండు, వీణ, వరివెన్నులు చేత్తో పట్టుకోవాలి ఆరవచేతితో దేవిని ఆలింగనం చేసుకున్నట్టు ఉండాలి. ధనుర్బాణాలు, పాశాంకుశాలు ధరించాలని మంత్ర మహార్ణవ మతం దేవి దినమొంతో, రత్యాతుర అయి నట్టు ఉండాలి ఉత్తరకామికాగమంప్రకారం నాలుగు చేతుల విగ్రహమైతే పాశాంకుశేక్షు ఖండాలు చెరొకచేతిలో ఉండాలి. నాలుగవ చేయి దేవి కళాస్థానాలను పుణుకుతున్నట్టు ఉండాలి. దేవి దిగంబరఅయి పద్మాక్షర్ధ

భూషి[illegible]ర్ణేశ్వరి.

మహాగణపతి:—పది చేతులు. కుంభం [illegible] దానిమ్మపండు, కల్హారకలశం, గద, దంతం, ఇక్షుఖండం, వరికంకులు, పాశం, చెరొక చేతిలో ఉండాలి. దేవి ఎడమతొడ మీద ఆసీనురాలు కావాలి

ఊర్ధ్వగణపతి:— ఆరు చేతులు. కల్హారం, వరికంకులు, ఇక్షుధనుస్సు, బాణం, దంతం, చెరొకచేతిలో ఉండాలి. ఆరవచేతితో శక్తిని ఆలింగనం చేసుకోవాలి శరీరవర్ణం బంగారు శక్తిరంగు మెరుపు తీగరంగు.

పింగళ గణపతి:—ఆరు చేతులు. మామిడి పండు, కల్పకవృక్ష పుష్ప గుచ్ఛం, చెరకు, మోదకం, గండ్రగొడ్డలి ధరించివుండాలి. దేవి పక్కన.

విఘ్నేశ్వర ప్రతిష్టావిధి అనే ఆగమగ్రంథ ప్రకారం శక్తి గణపతి పద్మాసనాసీనుడై వుండాలి శక్తి ఆకుపచ్చరంగులో ఆయన నడుమువీద చేయివేసి, ఆలింగనం చేసుకోవాలి కాని, ఇరువురి కటిపశ్చాద్భాగాలు ఒకదాని కొకటి తగులరాదు వినాయకుని రంగు సంధ్యారుణం. పాశవజ్రాలు ధరించాలి. భయంకరంగా కనిపించాలి

హేరంబ గణపతి:—ఈ విగ్రహం గణపతి విగ్రహాలన్నిటిలోను విలక్షణమైంది దీనికి ఐదు గజ శిరస్సులు నాలుగు, నాలుగు దిక్కులను చూస్తాయి. ఐదవది ఆకాశం వైపు చూస్తుంది ఎనిమిది చేతులు పాశం, దంతం, అక్షమాల, పరశువు, ముద్గరం, మోదకం, వరదాభయముద్రలు చెరొక హస్తంలో ఉంటాయి బంగారురంగు

ప్రసన్న గణపతి:—స్థానకవిగ్రహం. ఏ భంగిలోనన్నావుండవచ్చు పద్మాసనం. ఉదయ సూర్యవర్ణం. రక్తవస్త్రాలు. నాలుగుభుజాలలో పాశాంకుశాలు. వరదాభయముద్రలు.

ధ్వజగణపతి:—నాలుగు చేతులు. పుస్తకం, అక్షమాలు, దండ కమండలులు, చెరొక చేతిలో తీవ్రదృష్టి -

ఉన్మత్త (ఉచ్ఛిష్ట) గణపతి:—త్రినేత్రుడు ఎర్రరంగు పాశాంకుశమోదక పూర్ణపాత్ర దంతాలు చెరొకచేతో పద్మాసనాసీనుడు. మదించిన ఏనుగు ధోరణి

విఘ్నరాజగణపతి:—ఎనిమిది చేతులు శంఖం, ఇక్షుధనుస్సు, పుష్పబాణాలు, దంతం పాశాంకుశాలు, గరిక, చెరొకచేతిలో. శ్వేత వర్ణం.

నృత్తగణపతి:—ఎనిమిది చేతులు. పాశాంకుశాలు, మోదకం, కుఠారం, దంతం,

వినాయకుని వివిధస్వరూపాలు

వలయం, అంగుళీయం చెరొక చేతిలో. వివిధమైన తీరు నృత్య భంగిమలో. ఎడమ కాలు కొద్దిగావిల్లిగన్నట్టు, కుడికాలు వంచి పట్టు ఉండాలి. పద్మాసనం.

హరిద్రాగణపతి:—దీనినే చిక్కిప్రగణపతి అని, రాత్రి గణపతి అని కూడా అంటారు. నాలుగు చేతులు. పాశాంకుశమోదకదంతాలు. త్రినేత్రాలు. పసుపురంగు. పసుపువస్త్రాలు.


భాలచంద్ర గణపతి:—దర్ఘి అనే ముని శాపంవల్ల చంద్రుడు కళాహీనుడు అవుతూ వచ్చాడట. వినాయకుడు అతనిని ఫాలం మీద తిలకంలాగ ధరించి, శాపవిముక్తుణ్ణి చేశాడు అందువల్ల భాలచంద్రుడయ్యాడని బ్రహ్మాండ పురాణగాథ. నిజానికి ఇది శివుని భాలచంద్రలక్షణమే.

శూర్పకర్ణ గణపతి:—అగ్ని ఎవరి శాపం వల్లనో తేజోవిహీనుడై ఆరిపోసాగినాడట. విఘ్నేశ్వరుడు తన చేట చెవులతో విసరి అగ్నిని పునఃప్రజ్వలింపజేసి కాపాడాడట అందువల్ల శూర్పకర్ణుడయ్యాడట

ఏకదంత గణపతి:—బ్రహ్మాండ పురాణం ప్రకారం వినాయకుడు పరశురామునితో పోరులో కుడిదంతం పోగొట్టుకున్నట్టు వుంది కాని, శిల్పాలలో తరచు ఎడమ దంతమే లేనట్టు కనిపిస్తుంది

ఈ భేదాలేకాక, 56 భేదాలూ వున్నట్టు కాశీఖండంలో వుంది.

తెలుగుదేశంలో ప్రాచీనక్షేత్రాలలో ఒకటయిన ఆలంపురంలో విఘ్నేశ్వరుడు పొట్ట పెద్దది కావడంవల్ల కాళ్ళు




కేవల వినాయకుడు

[illegible]. [illegible]లోని విగ్రహం కేవల గణపతి; వామాచారం మొదలయినవి అంటలేదు. విజయనగర చక్రవర్తులకాలంలో వారి వైభవంలాగే వినాయక విగ్రహాలూ బృహదాకారం పొందాయి. హేమకూటంపైన వున్న వినాయకుడు కడలేకాలు గణప్ప—సెనగగింజ వినాయకుడు. పాపం! దీని ఎత్తు 30 అడుగులే ఒక పెద్ద గుండునే వినాయకుడుగా మలిచారు. పురందరదాసు "హేమకూట సింహాసన లంబోధర లకుమికర" అని పిళ్లారిగీతంలో స్తోత్రం చేసిన పిళ్లారప్ప ఈయనే. హేమకూట పరిసరాలలోని మరొక వినాయకుడు సాసివికాళుగణప్ప—ఆవగింజ వినాయకుడు. ఈఆవగింజకేవలం రెండు నిలువుల ఎత్తు.

ఉన్మత్త ఉచ్ఛిష్ట గణపతి విగ్రహ:- కేరళంలో కాలడిలో శారదాదేవి ఆలయంలో వుంది ఉచ్ఛిష్ట గణపతి విగ్రహానికి ఉత్తమ దృష్టాంతం కుంభకోణంలోని నాగేశ్వరాలయంలో చూడవచ్చు హేరంబ గణపతి విగ్రహం నాగపట్నంలోని నీలాయతాక్షి దేవాలయంలోను, తిరువత్తియూరులోను వున్నది ప్రసన్న గణపతి విగ్రహం తంజావూరుజిల్లా పట్టీశ్వరంలో వున్నది. నృత్త గణపతి విగ్రహం మైసూరు రాష్ట్రంలోని హళేబీడులో హొయిసళేశ్వర దేవాలయంలో వుంది ఇది చాల సుందరమైన విగ్రహం. దీనిని క్రీస్తుశకం 1121 లో హొయసళ విష్ణువర్ధనుడు స్థాపించాడు. లక్ష్మీగణపతి విగ్రహం తిరునెల్వేలిజిల్లా తెన్‌కాశిలోని విశ్వనాథస్వామి దేవాలయంలో వుంది. దీనిని క్రీస్తుశకం 1446 లో అరికేసరి పరాక్రమ పాండ్యదేవుడనే పాండ్యరాజు స్థాపించాడు.

ఈ విగ్రహాలను, ఇవి ధరించే ఆయుధాదులను పరిశీలిస్తే, భక్తుల, శిల్పుల ప్రభావం ఎంత వుందో పాఠకులకు విదిత మవుతుంది ఈ విగ్రహాల విశేషాలు తెలుసుకొనగోరేవారు కామికాగమం, మంత్రమహోదధి మంత్ర మహార్ణవం, సుప్రభేదాగమం మొదలయిన ఆగమగ్రంథాలు, శైవ పురాణాలు, శ్రీ టి పి గోపీనాథరావుగారు రచించిన ఎలిమెంట్స్ ఆఫ్ హిందూ ఇకొనాగ్రఫీ వంటి గ్రంథాలు పరిశీలించడం అవసరం.

—తిరుమల రామచంద్ర


ఇదిగో...
NEW KING-SIZE
No.1
BEAUTY SOAP
BY
Godrej
కొత్త పెద్ద-సైజు నం.1
కొత్త ఆకర్షణీయమైన కాగితపు మూత-
కొత్త లేత గులాబీ రంగు గల సబ్బు—
అప్పుడే కోసిన తాజా గులాబీ సువాసన గలది—
గోద్రెజ్ నం.1
ప్రథమం.
Godrej
గోద్రెజ్
సబ్బులలో
ఉత్తమ నామము









కల్యాణమ్మ

యజ్జంశెట్టి శాయి

అందరిలా కాకుండా ఆ వార్డులోని ప్రజలకి దురాశలు వున్నయి. అన్నీ కోరికలు. అందుకనే మునిసి పాలిటీలో ఆ వార్డువాళ్లని చూస్తే మిగతా వూరంతటికీ కోపం. పైగా అక్కడి వాళ్లు, ప్రతివాడూ పొలిటిక్స్ మాట్లాడుతూంటాడు. వాళ్ల కోరికల్లో ముఖ్యమయినవీ, అసహ్యమయినవీ ఇవి

"తమ వార్డుకి కంకర రోడ్లుకావాలి. వీధికొకటయినా కొళాయి వుండాలి. ప్రతి వీధిలోనూ ఎలక్ట్రిక్ దీపాలుండాలి. తమ వార్డులో అవసాన దశలో వున్న పార్కుని బాగుచేయాలి, చిన్న పిల్లలు నడవలేరు గాబట్టి దగ్గరలోనే హై మునిసిపల్ మిడిల్ స్కూల్ నిర్మించాలి" ఎవరికయినా వళ్లు మండుతుంది ఈ గొంతెమ్మ కోరికలు వింటూంటే. వార్డులో వాళ్లందరూ, మునిసిపల్ ఎలక్షనయిన తరువాత, మళ్లీ కనిపించని తమ వార్డు కౌన్సిలరు గారి దగ్గరకు రిప్రజెంటేషన్ పంపించి, తమ ఆ పాడు కోరికలన్నీ ఆయన ముందుంచే సరికి అందరిలాగే ఆయనకీ వళ్లు మండింది అందుకనే "అవన్నీ నావల్ల కాదు . ఆమాటకొస్తే ఇంకెవడి వల్లా కూడా కాదు. .. మీరు నన్ను బెదిరించొద్దు . వచ్చే ఎలక్షన్సులో నేను నుంచోడం లేదు" అనేసి అక్కడ్నుంచీ వెళ్లి పోయాడు. ఆ మాట విన్న వార్డు ప్రజలకి వళ్లు మండి చల్లారే లోపల మళ్లా మునిసిపల్ ఎలక్షన్లు చక్కా తిరిగొచ్చినయి.

* * *

కల్యాణమ్మ అంత మంచి మనిషి ఆ పేటలోనే కాదు, ఆ వార్డులోనేకాదు, ఆ వూళ్లోనే లేదని చాలా మంది అభి ప్రాయం. ఒకో మనిషిని చూస్తే, ఎంచేతో గాని, ఒహోసారి అలాంటి అభి ప్రాయం కలుగుతుంటుంది. ఆ అభి ప్రాయం ఎంతవరకూ నిజమో చాలా మందికి తెలీదు తెలిసిన కొద్ది మందీ కాసేపు ఆలోచించి "ఏమోలే" అని వూరుకొన్నారు. ఏది ఏమయినా, ఆవిడ కల్యాణిగా వున్నప్పుడు, అంటే ఆవిడ కాలేజీలో చదువుకొనే రోజుల్లో ఆవిడ పేరు నలు క్లాసులా ప్రాకి పోయింది. అయితే అప్పుడు అదలా ప్రాకడం ఆవిడ మంచి తనం వల్లనే అని మన మను కోడం ఏమంత సమంజసం కాదు అదొక కారణం కావచ్చును. అసలు కారణం ఆమె అందం ఆమెని చూసిన ప్రతి కుర్రాడూ ఆమె అందాన్ని చూసి "హాయ్! హాయ్!" అని గుండెల మీద చెయ్యి వేసుకొనే వాళ్లు. కొంత మంది పి యు సి. కుర్రాళ్లామెను "బ్యూటీరోజ్" అని పిలవడం మొదలెట్టారు అది విని ఫైన లియర్ కుర్రాళ్లు, పి యు సి. వాళ్లని కోప్పడ్డారు. "బ్యూటీరోజే"మిటన్నారు. రోజ్ బ్యూటీగానే వుంటుంది గదా మళ్లీ బ్యూటీ రోజ్ అనడం ఎందుకు అన్నారు. కూక లేశారు తప్పన్నారు.

తప్పయిందని ఒప్పుకున్నారు పి.యు.సి. వాళ్ళు. 'మీరు జూనియర్స్ కదా, అసలు మిమ్మల్నందుకే పేర్లు పెట్టనీంది'' అన్నారు. కల్యాణిని ''బ్యూటీ క్వీన్'' అనాలన్నారు. పోశ్చర్య పోయారు పి యు సి. వాళ్ళు. 'నిజంగా మీరు సీనియర్సే' అన్నారు, అనుకున్నారు. సంతోషపడి మర్నాటి నుంచీ అదే పేరెట్టి ఆమెని పిలుచుకోడం మొదలెట్టారు. కల్యాణి కీ సంగతులేమీ తెలీ పోయినా గాని మొత్తానికి తనని ''బ్యూటీరోజ్'' అనే వాళ్ళనీ, కానీ ఉన్నట్టుండి 'బ్యూటీ క్వీన్' అని పిల్చుకొంటున్నారనీ తెలుసుకుంది. అయితే తన పేరలా ఎందుకు మారిందో ఆమెకు తెలియలేదు. కాసేపు ఆలోచించి అంతు దొరక్క 'ఏమోలే' అనుకుంది. కాని అలా అని వూరుకోలేదు మర్నాటి నుంచి మరి కొంచెం 'ఇది' గా అలంకరించుకొని రావడం మొదలెట్టింది. కాలేజీలో ప్రతి కుర్రాడూ ఆమెతో మాట్లాడాలని తహతహ పడుతూండేవాడు. పనున్నా లేకపోయినా పూరికే కల్పించుకుని మాట్లాడ్డానికి ప్రయత్నించే వాళ్ళు. ఏ మాత్రం సందు దొరికినా మాట్లాడేవాళ్ళు కొంత మంది దొరక్క పోయినా మాట్లాడేవాళ్ళు. కల్యాణి కూడా మిగతా అందరి అమ్మాయిల్లా వుండేది కాదు. అడ్డమయిన కుర్రాడి తోటీ మాట్లాడేది ''ఏమాత్రం సిగ్గు పడదు'' అనుకున్నారు కుర్రాళ్ళు. ''ఏ మాత్రం సిగ్గులేదు'' అనుకున్నారు మిగతా ఆడ పిల్లలు.

ఏ అమ్మాయయినా, మగపిల్లలతో మాట్లాడాలంటే సోకీల్లో మొఖం దాచుకొని, చీర కొంగులో నవ్వుదాచుకొని తల్ల క్రిందులయి పోతూంటారు. కాని ఈ అమ్మాయి మొగ పిల్లలతో డీలక్స్ బస్ స్పీడులో మాట్లాడుతోంది. ఆ మాటకొస్తే, అసలు మొగపిల్లలతోనే ఎక్కువ మాట్లాడుతోంది. అంచేతే ఆమెకి ఆడపిల్లల్లో గౌరవం తగ్గింది కాని మొత్తం మీద గౌరవం హెచ్చింది అంచేతే ఆయేడు 'స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ షిప్'కి పోటీ చేద్దామనుకుని, పోటీ లేపోయే సరికి నుంచుని గెల్చుకొంది. అసలు ఆమె అలా గెలవాలని చాలామంది కోరుకోలేదు అందుకే సుబ్బారావుని నుంచోబెట్టారు ఎదురు. ఎవరో సుబ్బారావు పేరు నామినేట్ చేశారు. ఇంకో కళ్ళు సపోర్టు చేశారు. దాంతో సుబ్బారావు రంగంలోకి దూకాడు. కరపత్రాలు అయిదు వేలు అచ్చు గుద్దించి విరజిమ్మేశాడు తెలిసిన కుర్రాళ్ళని ''రాగురూ! కాఫీ త్రాగుదాం!'' అన్నాడు నవ్వేస్తూ. తెలియని వాళ్ళని ''నీకూ్కడా కాఫీ త్రాగిపొమ్మని చెప్పాలా! అలా బయటివాడిలా చూస్తావే?'' అంటూ గదమాయించి, జబ్బ పట్టుకొని ఎదురుగా వున్న చంద్రం బాబాయి హోటలుకి లాక్కుపోయాడు.

''నన్ను గెలవనీండి గురూ! ప్రిన్సిపాలునీ, మేనేజిమెంటునీ ఆడించేస్తాన''న్నాడు. అన లిప్పుడు మాత్రం ఆడటంలేదా అన్నాడు. తనంటే ఎప్పుడూ ఆడతారన్నాడు ఇంకె వళ్ళకి వాళ్ళు ఆడరన్నాడు. పైగా ఆడిస్తారన్నాడు. పి. యు. సి. చదువుతున్న పిన్ని కూతురు వసంతతో ఆడపిల్లల్లో కూడా కాన్వాస్ చేయించుకొన్నాడు. దాంతో సుబ్బారావు ''స్ట్రెంగ్తు'' పెరిగిపోయింది. ఏ కుర్రాడిని చూసినా సుబ్బారావు అంటున్నారు. చూడకపోయినా అంటున్నారు. కొంత మంది ఆడపిల్లలు కూడా అదేమాట అంటున్నారు ఇదంతా చూసి కల్యాణికి భయం వేసింది ప్రతి కుర్రాడినీ 'రెక్వెస్టు' చేసి మరీ ఓటడుగుతోంది. 'ప్లీజ్' అంటోంది. నన్ను మీరే నుంచోమన్నారు కదా అందుకే నుంచున్నానంది. లేపోతే ఆడపిల్ల తేలిగ్గా గెలవలేదన్న సంగతి నాకు తెలియదా అంది. 'నేను తప్పకుండా ఓటు మీకే ఇస్తా'నని వాళ్ళంటే 'నేనడిగేది మీ సంగతికాదు. మీ ఫ్రెండ్స్ సంగతంది'. ఎంతయినా ధైర్యం చాలలేదు. ఓడిపోతే ఇంక కాలేజీలో ఏమొఖం పెట్టుకు తిరగాలో అర్థంకాలేదు. చివరకో రోజు రాధతోపాటు సుబ్బారావు ఇంటి కొచ్చేసింది. సుబ్బారావు గాభరాపడి పోయాడు. వాళ్ళువచ్చినందుకు కాదు నాన్న గారు ఇంట్లో వున్నందుకు. ఏం చేయాలా అని ఆలోచించాడు. వాళ్ళని చెల్లాయ్ గది లోకి తీసుకుపోయి కూర్చుండబెట్టాడు. నాన్నగారడిగితే 'చెల్లాయి కోసం వచ్చారుట' అన్నాడు నాన్నగారు పూజామందిరంలోకివెళ్ళగానే గాభరాగా వాళ్ళ దగ్గరకొచ్చి ''ఏమిటి సంగతి? త్వరగాచెప్పండి! పూజ అయిపోతుం''దన్నాడు కల్యాణి జాలిగా అతని వంక చూసింది ఆమెకి ఎవరో చెప్పారుట సుబ్బారావు—అలాంటిచూపులకి ఒక్క కరిగిపోయే మనిషని. అందుకే అలా చూసింది. కాని సుబ్బారావు కరగలేదు. అతనికి రాఘవరావు చెప్పాడు. ఎలక్షన్సులో కరగొద్దని. కల్యాణి అప్పుడు అదే చూపుని రాధ వేపు డైవర్టు చేసింది. రాధ లేచింది. కిటికీ దగ్గరకు పోయి అటువేపు తిరిగి ఇంకెటో చూస్తూ ''సుబ్బారావుగారూ!'' అంది విషాదంగా.

''మిమ్మల్ని ప్రతిమాలుకొంటున్నాం. మీరు విత్ డ్రా అవ్వండి. మీరంటే మా కెంతో అభిమానం. కల్యాణి ఓడిపోతే మీరోడిపోయినట్టు కాదా!'' అంది మనలో మనకి పోటీ ఏమిటంది.

సుబ్బారావు ఏమీ మాట్లాడలేదు.

''పోనీలే మీకంత ఇదిగావుంటే మీరే గెలవండి. ఇదిగో కల్యాణి విత్ డ్రా లెటరంది. కాని ఓటిగుర్తుంచుకోమంది. కల్యాణి మళ్ళీ చదువుమానెత్తదు. కాలేజీపూర్తిగా మానేస్తుందంది. అసలు మీరు నుంచుంటున్నారని తెలుస్తే కల్యాణి ఎంతమాత్రం పోటీ చేసేదికాదంది. మీకంటే కల్యాణికి బోలెడు గౌరవం కూడా ఉందంది. ఈలోపల కల్యాణి సందోహరి జాలిగా అతని వంక చూసింది.

''రాధా'' అన్నాడు సుబ్బారావు బాధగా.

తరువాత కొద్దినిమిషాల్లోనే సుబ్బారావు పూర్తిగా కరిగిపోయాడు.

''సరే! కల్యాణి! విత్ డ్రా అయ్యాను!'' అన్నాడు.

కల్యాణి ఒక్క ఉదుటున లేచింది. 'షేక్‌హ్యాండ్' ఇచ్చిందతనికి.

''మీరెంతో ఉదార హృదయులు' అంది ఇదిగా చూస్తూ. ఇద్దరూ నమస్తే చెప్పి వెళ్ళిపోయారు. తరువాత కల్యాణి పోటీ లేకుండా నెగ్గింది.

అయితే ఈ వ్యవహారమంతా కల్యాణి క్లాసుమేటు భీమారావు చూస్తూనేవున్నాడు. ''ఆహా కల్యాణి! అందమంటే నీదనుకొన్నాను.. తెలివి కూడా నీదేనా?'' అనుకొన్నాడు కాసేపాగి ''ఈ రెండూ నావయితే బావుండున''ని ప్రయివేటుగా అనుకొన్నాడు అదేమాట తరువాత వాళ్ళమ్మ దగ్గర పబ్లికుగా అనేశాడు. అనడమే గాకుండా వాళ్ళ నాన్న దగ్గర కూడా పబ్లికుచెయ్యమని బతిమాలాడు వాళ్ళ నాన్నగారు ఎమ్. ఎల్. ఏ. ఎప్పుడూ పాలిటిక్స్ పొల్లైట్‌గా మాట్లాడుతూంటాడు ఇంట్లో వాళ్ళందరినీ గూడా అవే మాట్లాడమంటాడు అంచేత భీమారావు కూ్కడా పాలిటిక్స్ అలవడినయి పైగా బి. ఏ.లో పాలిటిక్స్ కూడా ఓ సబ్జక్టుగా

తీసుకొన్నాడు అదంతా ఒకటో క్లాసు మంచీ బి. ఏ సెకండ్ ఇయర్ వరకూ అన్ని క్లాసుల్లోనూ మానేటరుగానూ, లేపోతే స్టూడెంట్సు యూనియన్ కీలక స్థానాల్లోనూ నుంచుని గెల్చుకొంటూనే వున్నాడు ఎమ్మెల్యే ఎలక్షన్సులో కూడా వాళ్ల నాన్నగారికి పెద్దఎత్తున కాన్వాసింగ్ చేసి సగం విజయానికి కారకుడయ్యాడు. ఎలక్షన్లోని తంత్రాలన్నీ ఇట్టే అలవడి పోయినయి ప్రస్తుతానికి వాళ్ల నాన్నగారి కంటే గూడా ఎక్కువ జ్ఞానం సంపాదించు కొన్నాడు. అసలతనీ సంవత్సరం ఎలక్షన్లో నుంచోకపోడం కూడా పాలిటిక్సే. కారణం అతను కల్యాణి ఆ కాలేజీలో చేరిన కొద్ది గంటల నుంచే ఆమెని ప్రేమించడం మొదలెట్టాడు అటువంటి అందమయిన చిన్నది తన సరసన చిరునవ్వు నవ్వుతూ నిలబడితే, మినిష్టరు గూడా అయిపోవచ్చు అనుకొన్నాడు. అతనింకా అలా అనుకొంటూండగానే కల్యాణి పోటీ చేస్తున్నదన్న సంగతి తెలిసింది అసలు తనే ఆ స్థానానికి పోటీ చేద్దామనుకొన్నాడు కాని ఈలోగా అతని రాజకీయపు బుర్రలో ఓ ఆలోచన తళుక్కుమంది తను పోటీ చేయకుండా కల్యాణిని సపోర్టు చేసి గెలిపిస్తే ఆ తరువాత కల్యాణికీ తనకీ, పరిచయం వృద్ధి అయిపోయి తెలుగు సినిమాలోలా ప్రేమగా మారిపోతే. కాని భీమారావు అనుకొన్నదంతా జరుగలేదు. సుబ్బారావు విత్‌డ్రా అయిపోయాడు. దాంతో భీమారావు అనుకొన్నదంతా జరగడానికి స్కోపు లేకుండాపోయింది. అయినా రాజకీయ జీవి అధైర్యపడడు. భీమారావు నిరాశపడలేదు. పైగా మరింత పుంజుకొన్నాడు. ఈలోపల వాళ్లమ్మ భీమారావు కోరిక అతని తండ్రి దగ్గర 'పబ్లికు' చేసింది.

"ఏడ్చాడు బి. ఏ. కంప్లీటవనీ! ఇప్పుడే పెళ్లేమిటి?" అన్నాడు వాళ్ల నాన్న.

"కంప్లీటయినట్లే" అన్నాడు భీమారావు డోర్‌కర్టెన్ వెనుకాల నుంచొని.

"హదేమిటి? పరీక్షలు కమెన్సవ లేదు కదా?" అని ఆశ్చర్యపోయాడాయన.

"అదంత 'ఎరేంజిమెంట్సు' చేసేశాను. ప్రతి పరీక్షకీ పోయి అయిదు నిమిషాలు కూర్చుని వస్తే చాలు. మిగతాదంతా 'వాళ్ళు' చూసుకొంటారన్నాడు.

"అప్రాచ్యుడా!" అరచాడాయన.

వణికిపోయాడు భీమారావు

"వెధవ ఎరేంజిమెంట్స్ అసలా పదానికి అర్థం తెలిసేడ్చా అని నీకు అయిదు నిమిషాలు కూర్చోడమేమిటి? అలా కూర్చుంటే అదింకా ఎరేంజిమెంట్ ఎలా అవుతుంది ఆ టైము అక్కడేడ్చే బదులు రాబోయే మున్సిపల్ ఎలక్షన్లలో "మన నాయుడి"గారం [illegible] కాన్వాస్ చేస్తే ఇంత [illegible] దేది అన్నాడు. ఇకనుంచి ఇలాంటి బుద్ధి తక్కువ 'ఎరేంజిమెంట్స్' పెట్టుకోవద్దన్నాడు. ఇంతకీ ఆ పిల్ల అడ్రసేమిటన్నాడు కాసేపాగి.

భీమారావు కల్యాణి ఇంటి నంబరు వచ్చెప్పాడు.

"హరి వాళ్లా! వాళ్లింటోట్ల వోట్లన్నీ మనవే!" అన్నాడాయన జరిగిన ఎలక్షను గుర్తు తెచ్చుకొంటూ. అసలా పిల్ల తండ్రి కూడా కొన్నాళ్లు మునిసిపల్ చైర్మన్ చేశాడట.

'మంచిదేలే వాళ్లదీ మనదీ ఒకటే రాజకీయ కులం అన్నాడు. సువ్వికపోయి నేజెప్పిన ప్రకారం ఎరేంజిమెంట్ కోసం ప్రయత్నించమన్నాడు.

భీమారావు అప్పుడే గెలచిన అభ్యర్థిలా ఒక్కఉదుటన వీధిలో పడ్డాడు. ఆ సంతోషంలో కనబడ్డ ఓటరుకల్లా కాఫీ త్రాగించాడు.


భీమారావు అనుకొన్నంత త్వరగా లేకపోయినా, నెల్రోజాలు తేడాలో అతనికీ కల్యాణికీ వివాహం అయిపోయింది పెళ్లికి బోలెడుమంది ఎమ్మెల్యేలు, కొంచెంమంది ఎంపీలు ఇంకా కుంచెంమంది మినిష్టర్లు వచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

"నువ్వు కూడా మా అంతవాడివి కావాల"న్నారు మినిష్టర్లు సరేనన్నాడు భీమారావు

"మా అంతవాడివి అవ్వు" అన్నారు ఎంపీలు 'ఊ' కొట్టాడు భీమారావు.

"మాలాగే పైకిరా!" అన్నారు ఎమ్మెల్యేలు "ఐవిల్ ట్రై" అన్నాడు భీమారావు. ఆ పెళ్లిలోనే వచ్చే జనరల్ ఎలక్షన్సులో ఒకళ్లు ఎంపీగానూ, మరొకళ్లు ఎమ్మెల్యేగానూ నుంచోవాలని ఒప్పందాలు చేసుకొన్నారు భీమారావు తండ్రీ, కల్యాణి తండ్రీనూ చాలామంది వారిని అప్పటికప్పుడే బలపర్చారు.

రోజాలు కొంటయ్యే వోట్లలా దొర్లినయి. చిన్న రాజకీయాలకి మంచిరోజాలొచ్చేశినయి మునిసిపల్ ఎలక్షన్లు.ఒక్కో వార్డుకీ బోలెడుమంది అభ్యర్థులు నామినేషన్లు పడేశారు. అందులో గెలుస్తామని నమ్మకం వున్న వాళ్ల కంటే లేనివాళ్ళు ఎక్కువగా వున్నారు. మరి ఆ అసహ్యమయిన కోరికలు కోరే వార్డుకి ఎవరు నుంచోవాలో ఎవ్వరికీ తెలీలేదు. అక్కడి ప్రజలు అసలీ ఎలక్షన్లో ఎవ్వడికీ వోటు వేయమని ఖచ్చి



లాగా చెప్పేశారు. ఇదిలా వుండగానే హఠా త్తుగా వోరోజు మధ్యాహ్నం "నేనా వార్డుకి నుంచుంటా నాన్నా!" అన్నాడు భీమారావు. ఆయనో సారి కొడుకుని ఎగాదిగా చూశాడు.

కాసేపలా చూసి "సియ్యిష్టం" అన్నాడు.

"నుంచుంటే ఏంలేదుగాని, మునిసిపల్ కౌన్సిలర్‌తో నీ కారీర్ మొదలెడితే ఫ్యూచర్ అనుమానం అన్నాడు. మినిమమ్ స్టార్ట్ ఎమ్మెల్యే వుండాలన్నాడు. అప్పుడు కాని సెంట్రల్ క్యాబినెట్ వరకూ ఎగ్రబాక టానికి వీల్లేదన్నాడు. అయినా అడిగావు గనుక కానిమ్మన్నాడు. తన కుడి భుజాలు నలుగురిని పిలిచి "అబ్బాయి ఫలానా వార్డుకి నుంచున్నాడు. అక్కడి వాళ్లందరినీ సిద్ధం చెయ్యి"మన్నాడు తనూ సిద్ధమయాడు కండువా భుజాన వేసుకొని ఈలోపల భీమా రావు తన ప్రయివేటు గాంగుని పదిహేను మందిని పిలిచి, కాఫీలు త్రాగించి, ఓసారి రాంజీనాయుడి జీపులో వార్డంతా సైలెంట్ కాన్వాస్ మొదలెట్టమన్నాడు ప్రారంభ సూచకంగా. ఆ మర్నాటి నుంచీ తనూ రంగం లోకి దూకాడు.

హఠాత్తుగా ఓరోజు అతను అనుకో కుండా అతనికీ, కల్యాణికీ, మాటామాటా వచ్చి, పెద్ద 'వార్' జరిగి, కల్యాణి తన సామాన్లు సర్దుకొని పుట్టింటికి వెళ్లి పోడంతో ముగిసింది. మాటామాటా రావ డానికి కారణం కల్యాణి అని భీమారావు అనుకొన్నాడు. అసలు సంగతి కల్యాణి ఎమ్మెల్యే గారి కోడలయిన మర్నాటి నుంచీ కల్యా ణమ్మ అయింది. రోజూ మామగారి కారు మీద లేడీస్ క్లబ్‌కు వెడుతోంది. అక్కడ ఇన్‌ఫ్లుయెన్స్‌చేసి సెక్రటరీ అయికూర్చుంది. మరో రెణ్నెల్లు తిరక్కముసుపే ఇంకా పెద్ద పెద్ద క్లబ్బుల్లో మెంబరయి పోయింది. అవసరమొచ్చిన చోటల్లా మామగారి ఇన్‌ఫ్లు యెన్స్ వుపయోగించుకొంటోంది ఊళ్లో చాలామంది పెద్దలు కల్యాణమ్మని తమలోనీ పెద్దగా గుర్తించారు ఆమె ఏ షాపు కెళ్లినా, సినిమాకి వెళ్లినా, ఏ హోటలుకి వెళ్లినా, ప్రొప్రయిటర్లు బయటికి వచ్చి, మర్యాదగా ఆమెని ఆహ్వానించి, పలుకరించి, కాఫీ తెప్పించి, కుర్చీ చూపిస్తున్నారు. ఆమెకు ఆ ఊళ్లో గొప్పగొప్ప ఆడాళ్లందరితోనూ స్నేహమయిపోయింది. అంతటితో ఆగితే తన గొప్పతనమే లేదనుకొంది. అంచేత వాళ్ల భర్తల దగ్గర కూడా మంచి పరిచయం సంపాదించుకొంది. ఎక్కడ చూసినా ఆమె పరిచితి పెరిగిపోయింది. అంచేత బిజీ ఎక్కు వయిపోయింది. ప్రొద్దున్న ఎనిమిదింటికి ఇల్లు వదిల్తే రాత్రి పది, పదకొండు గంట లకు తిరిగి ఇంటికొస్తోంది. రానురాను భీమా రావుకిది నచ్చటం మానేసింది. భార్య 'మోడరన్'గా వుండాలిగాని ఇంత 'టూమచ్' పనికి రాదనుకొన్నాడు ఏమాత్రం బావుండ లేదనుకొన్నాడు అదే పైకన్నాడు కల్యా ణితో. రాకెట్టులా లేచిందామె. పైన కప్పుం డటం మూలాన ఆగిపోయిందిగాని, లేకుంటే ఆ విసురికి పైకిపోయి కక్ష్యలో తిరుగు తూండేది.

"మీదొట్ట వుక్రోష బుద్ధి!" అంది.

'నాకూ కొన్ని ఆదర్శాలూ, అభిరు చులూ వున్నాయంది. అవన్నీ జరిగి తీరా ల్సిందే అంది. మీ కిష్టం లేపోతే పోనీమంది. 'ఐకాన్ట హెల్పిట్' అంది. భీమారావుకో్కోపం వచ్చింది.

అతని కోపం చూసి మరో నాలుగు మాటలందామె.

ఆమె అనడం చూసి అతని కోపం మరో నాలుగు డిగ్రీలు పెరిగింది. ఆమె చెంప సీమ టపాకాయలా మ్రోగింది.

"యూ ఆర్ ఎఫూల్!" అని అరచిం దామె కళ్ల వెంబడి నీరు తిరిగి

"సే దట్ యూఆర్ సారీ!" అంటూ మూడుసార్లు అతని కాలరు పట్టుకు గుంజింది మెడ మీద చెయ్యివేసి ఆమెని గదిలో నుంచి బయటికి త్రోసివేశాడతను మరోక్షణం కూడా ఆ యింట్లో వుండ దల్చుకోక పుట్టింటికి చక్కా వచ్చేసింది.


"నాన్నా"అంది ఇంట్లోకి రాగానే గోముగా.

"ఏమిటమ్మా" అన్నాడాయన.

"నేను మనింట్లోనే వుంటాను "అంది.

సరేనన్నా డాయన. ఎందుకని కూడా అడగలేదు. కల్యాణమ్మ ఇప్పుడు సర్వ స్వతం త్రిణి. అంచేతే భీమారావు ఫలానా వార్డుకి నుంచున్నాడని తెలిసే, తనూ ఆ వార్డుకే నామినేషన్ పడేసింది. తనంటే ఏమిటో అతడికి తెలసిరావాలనుకొంది లేడీస్ క్లబ్ మెంబర్లందరినీ 'తన్ని గెలిపించమని', రిక్వెస్ట్ చేసింది మన ఆడవాళ్లు తలచు కొంటే కాందేది అని ప్రశ్నించింది 'నిజవే' నన్నారు వాళ్లు. అయితే మరింకా ఆలస్యం దేనికంది. వెంటనే కాన్వాసింగ్ ప్రారంభ మయింది. ఆవార్డు వాళ్లందరూ గుమి గూడి "మన వార్డుకి ఓ ఆడామె నుంచుంది రోయ్! పైగా ఈవిడ భీమారావు పెళ్లామే నంట!" అనుకొన్నారు కల్యాణి తండ్రీ, భీమారావు తండ్రీ, మరో చిన్న వ్యవహా రంలో, ఎక్కడో కలుసుకొన్నప్పుడు, ఈ మాట వచ్చింది కాని, కల్యాణి తండ్రి దాని కేమంత ప్రాముఖ్యత ఇవ్వలేదు "గెలుస్తే నా అల్లుడు గెలుస్తాడు. లేపోతే నీ కోడలు గెలుస్తుంది ఎవరయినా మనమే గదా" అన్నాడు. కీచులాట కేముందిలే పెద్ద పెద్ద మినిష్టరు లాంటి వాళ్లు కీచులాడుకోడం లేదా అన్నాడు 'అమ్మాయి సరదా పడింది నుంచోనీమన్నాడు' ఏకీభవించారు ఎం ఎల్ ఏ గారు.

పోలింగ్ రోజు వారంరోజుల పరిధిలో కొచ్చేసరికి ఇరువక్షాల వారి ప్రచారం ఎక్కు





కళ్యాణమ్మ

వయిపోయింది. భీమారావు మధ్యరకం, పెద్ద రకం పెద్ద మనుష్యుల్ని ఓ పదిమందిని వెంటేసుకొని వార్డంతా తిరిగి ఏ స్ట్రీటుకి పంపు కావల్సిందీ, ఎక్కడ కట్టించాల్సిందీ, ఏయే రోడ్లు మెటల్ చెయ్యాల్సిందీ, ఎన్ని ఎలక్ట్రిక్ పోల్సుకావాల్సిందీ, అన్నీ కాగితం మీదరాసుకున్నాడు. 'నన్ను మీరు గెలిపించేట్లయితే, నేను చైర్మన్ తప్పక అవుతాను. అప్పుడివన్నీ చేయించడానికి బోలెడు వీలుంటుందన్నాడు అందుకనే కాగితం మీద వ్రాసుకుంటున్నా నన్నాడు ప్రతి ఇంట్లో చిన్నపిల్లల్నెత్తుకు ముద్దాడాడు. ఏ కాస్త తెలిసిన వాళ్ళున్నా, వరుసలు కలిపి 'బాబాయి, పిన్నీ' అన్నాడు. ఏమాత్రం తెలియని వాళ్లతో 'దయుంచాలి సార్' అన్నాడు. బాగా పరిచయం వున్నవాళ్లతో "మన వాళ్లందరూ నుంచోబెట్టారు గురూ! ఏమంటావు మరి!" అన్నాడు. ఆవార్డు వాళ్ళు దేవాంతకులు. అంతా విని

"ఈ సొద మాకేం క్రొత్తకాదు పది ఎలక్షన్ల నుంచీ చూస్తూనే వున్నాము ఒక్కపనీ అయి చచ్చింది లేదన్నారు భీమారావు క్కొపమొచ్చింది. "నన్ను గెలిపించండి! ఈ పనన్నీ జరిపించకపోతే నా పేరు భీమారావు కాద"న్నాడు.

"ఓస్! ఇదీ పాతదే?" అన్నారు వాళ్ళు.

"అయినా సరే మరోసారి ట్రై చేసి చూతం"దన్నాడు.

కళ్యాణమ్మ ప్రచారం ముమ్మరంగానే సాగుతోంది. ఆవిడ ప్రతి ఇంటిలోనూ, సరాసరి వంటింట్లోకి వెళ్లిపోయి, వంట వండుతున్న ఆడాళ్లకి సహాయపడుతూ, నూతి దగ్గర బట్టలు వుతుకుతున్న ఆడాళ్ల దగ్గర, బకెట్లోకి నీళ్ళు తోడుతూ, ఏమీ చేయక పోతే దగ్గరే పీట వేసుక్కూర్చుని "ఈ మొగాళ్ళు ఎన్నిసార్లు చెప్పినా మన పేట అవసరాలేమీ చూడరు, వాళ్ళు ఎలక్షనులో గెలచీ మనకేం వుపయోగం లేకుండా పోతోంది, మనకీ స్వాతంత్ర్యం (స్త్రీలకి) వచ్చేసి చాలాకాలమయిపోయింది, ఇంకా వాళ్ల మీద ఆధారపడేదేమిటి, అంచేత నేనే నుంచుని, వాళ్లని ఓడించి, వాళ్ళ మొహమ్మీద కొట్టినట్లు ఈ పనన్నీ చేసి చూపిస్తాను, ఏమంటారు?" అడిగింది.

"మనతో మన మాటేదినా! నువ్వు దగ్గర దానివి కనుక చెప్తున్నా, మళ్లీ ఎవ్వరి తోటీ అనకు ఈ వీధి పైపు మీ ఇంటి ముందు వచ్చేట్లు చూస్తా"నంది. అలా అని ప్రతి ఇంట్లోనూ చెప్పింది. తనని గెలిపించమని అన్నయ్యగారితోనే కాకుండా, ఆయన స్నేహితుల కక్కూడా చెప్పించమంది. కొంతమంది బరితెగించిన ఆడాళ్ళు, పతివ్రత ఫోజుపెట్టి 'మీ ఆయనకే ఎదురు నుంచున్నావా? అవ్వ!' అని నోరు నొక్కుకుంటే విసుక్కోక, శాంతంగా "ఆయన సంగతి నాకు తెలీదా! ఒట్టి బద్ధకం మనిషి! ఏ పనీకాదు ఇహ ఈ వార్డు ఎప్పటిలానే వుండిపోతుంది. అందుకనే నేను నుంచూంట." అని జవాబిచ్చింది. వసారాలో పడక్కుర్చీలో కూర్చుని పేపరులో తలదూర్చిన ఇంటాయనతో "అన్నయ్యగారూ! ఈ వీధంతా మీరెటు చెప్తే అటు వింటారని విన్నాను. మీ చెల్లెలు గెలవాలనుంటే 'ఇటే'చెప్ప"మంది. అయినా ఇదంతా నా ఆత్రుతేగాని మీరు చెప్పకుండా ఎలా వుండగలరంది అని ఇదిగా చూసింది సరేనన్నారు మొగాళ్ళు "ఓ దానికేముంది" అన్నారు

"సరే గెలిపిస్తాం! ఈసారి నువ్వేంచేస్తావో చూస్తాం" అన్నారు

కళ్యాణమ్మ కొంతమంది ఆడ వాలంటీర్లని ఏర్పాటు చేసుకొంది. వాళ్ళు ఓడొక్కు 'వాన్' లో తిరిగి ప్రచారం మొదలెట్టారు. మైకెట్టుగొని "మీ వీధిలో పైపులు కావాలంటే మీ వోట్లు కళ్యాణమ్మకే, మీ వీధిలో లైట్లు కావాలన్నా మళ్లీ కళ్యాణమ్మకే మీ ఓట్లు, రోడ్లు సిమెంటు కావాలన్నా ఆవిడకే మీ ఓట్లు, పార్కు బాగు పడాలంటే కళ్యాణమ్మకే మీ ఓట్లు" అంటూ కేకలేశారు. దాంతో కళ్యాణమ్మ, మనిషితో బాటుగా పేరు కూడా పాప్యులర్ అయిపోయింది. ఆ వార్డులో ఆడాళ్లందరిలోనూ చైతన్య మొచ్చేసింది. ఈ మొగాళ్ల పరిపాలన ఎంతకాలమన్నారు ఇంట్లోలేని అధికారాలు బయట మాత్రమెందుకన్నారు. అది విని మగాళ్ళు కోప్పడ్డారు. ఇంట్లో మీ ఆడాళ్ళే నిరంకుశత్వంగా పరిపాలిస్తు

న్నారు గదా, బయట కూడా మీరే వచ్చేస్తే, ఇంక మాగతేమిటన్నారు. అవయినా మాకొద్దన్నారు. ఆడాళ్లు ససేమిరా వప్పుకోలేదు. పైపెచ్చు మేం చెప్పిందాన్ని కాదంటానికి వీల్లేదని నిర్బంధించారు ఆడాళ్లు పరిపాలనలో నయినా మనవార్డు పాట్లు తీరతవేమో అన్నారు ఈ పదేలక్షన్ల నుంచీ మీ మగాళ్లు చేసిందేమిటో చూపించమన్నారు. తెల్లమొగం వేసి వప్పుకొన్నారు మొగాళ్లు. అయినా 'ఆడా, మగా' భేదమేమిటి లెద్దూ అన్నారు. ప్రస్తుత ప్రపంచంలోనే ఆ భేదం తీసేయాలని ప్రయత్నిస్తున్నారు గదా! వెధవది ఇంత చిన్న వ్యవహారానికి ఆ భేదాలేమిటన్నారు.

ఎలక్షనయిపోయింది. కల్యాణి పెద్ద మెజారిటీతో గెల్చుకొంది. భీమారావుకి వార్డు ప్రజల మీద వళ్లు మండిపోయింది. ఇలాంటి విశ్వాసఘాతకులయిన, వీళ్ల వార్డులో నేను గెలవకపోడమే మంచి దయిందనుకొన్నాడు. అతని గుండెల్లో ఓమూల కల్యాణి మీద గౌరవం కూడా కలిగింది. తనంతటి వాణ్ణి చిత్తు చేసినంతటి కల్యాణి తన భార్య అయినందుకు గర్వించాలనుకున్నాడు. ఆ సాయంత్రమే కల్యాణమ్మ కారులో మావయ్యగారింటి కొచ్చేసింది. ఎమ్మెల్యేగారు వాకిట్లోంచె ఎదురు వెళ్లి ఆప్యాయంగా ఆమె తల నిమిరేరు. "నా అంతటి దానివే నువ్వు" అన్నారు. 'నాపేరు నిలచింది' అన్నారు.

గదిలోకి రాగానే "నన్ను మించిపొయ్యావే నువ్వు! కంగ్రాచ్యులేషన్సు" అన్నాడు భీమారావు నవ్వుతూ. అందుకు మీరే కారణమంది కల్యాణి. భీమారావుకి బోలెడు పొలిటికల్ స్పిరిటుంది. పొలిటికల్ స్పిరిటంటే ఎలక్షన్లో గెలిస్తే ఏడ్వడమూ, ఓడిపోతే నవ్వడమూ అన్నమాట. అంచేత బోలెడుసార్లు నవ్వాడు భీమారావు కల్యాణితో మాట్లాడుతూ. ఇద్దరూ తమకి జరిగిన కీచులాట మరచిపోయారు "అసలు నేనింత త్వరగా రాజీ పడ్డానికి మీరే కారణమంది" కల్యాణి అదేమిటన్నాడు భీమారావు ఆశ్చర్యంగా.

"అవును మరి. నేను ఛైర్మన్ అవ్వాలంటే మిగతా కౌన్సిలర్లందరినీ ఆకట్టుకోవాలి. ఆపని మీవల్లా, మావయ్యగారి వల్లా తప్పులే మనోహారి వల కాదంది. తనవల్లా అసలే కాదంది. పొంగిపోయాడు భీమారావు. ఆమెని దగ్గరకు లాక్కొని, "నువ్వెప్పుడో మినిష్టరు వయిపోతా" వన్నాడు. అయినా ఆశ్చర్యపడనన్నాడు. ఇంకోళ్లు పడకూడదన్నాడు. ఎమ్మెల్యేగారూ అదే అన్నారు. మరో నెల్రోజుల్లో 'కౌన్సిలర్ కల్యాణమ్మ' అల్లా 'ఛైర్మన్ కల్యాణమ్మ' అయిపోయింది. ఒక్కవార్డే కాదు. వూరంతా ఆమెదే ఇప్పుడు ఆమాటే తన వార్డులోని ఆడాళ్లందరూ ఓరోజు తన దగ్గర కొచ్చి "రోడ్లన్నావు, పంపులన్నావు, లైట్లన్నావు, పార్కన్నావు, ఏదీ" అని అడిగినప్పుడు అవి మనమనుకొన్నంత సులభం కాదంది. జరగడానికి చాలా టైము పడుతుందంది. ఎంత టయిమనిడిగితే చెప్పడం చాలా కష్టమంది. అయినా నా శాయశక్తులా ప్రయత్నిస్తానంది. పైగా ఇప్పుడు ఊరంతా చూసుకోవాలి.మన ఒక్కవార్డే కాదు గదా అంది. అంతా అయాక 'నాకు మీటింగుంది. ఇక మీరు వెళ్లి రండి' అంది టైము చూసుకొని కాలింగ్ బెల్ నొక్కుతూ. ఆడాళ్లందరూ అంతా విని "నీ కంటే ముందున్న కౌన్సిలరే నయమన్నారు. పని చేయించకపోయినా ఎప్పుడడిగితే అప్పుడు "వారంరోజుల్లో పైపు లైన్లేస్తున్నాయి. రోడ్లు వేసే వాళ్లు వస్తున్నారు. పోల్సు తెప్పిస్తున్నాం" అనే వాడన్నారు. అని ఇంటికి తిరిగొచ్చారు. రాగానే మొగాళ్లని తిట్టారు. ఆమెని కౌన్సిలరు చేసింది ఆడాళ్లేగాని, మళ్లీ ఛైర్మన్ చేసి ప్లానంతా చెడగొట్టింది మీ మగాళ్లే అన్నారు మగాళ్లు మాట్లాడలేదు. మళ్లీ తమ కౌన్సిలరుగారికి 'అసహ్యమయిన కోరికల' అర్జీ వ్రాయడంలో నిమగ్నమయిపోయారు. "శంకరరోడ్డు కావాలి. వీధి కొకటయినా కొళాయి వుండాలి.."

ఆడాళ్లు మళ్లీ నూతిలోని చప్పని నీళ్లని తోడుతూనే వున్నారు. అక్కడి వాళ్లందరూ రాత్రుళ్లు చీకటిలో తడుముకొంటూ నడుస్తూనే వున్నారు వర్షాకాలం మట్టిరోడ్ల మీద నెలల తరబడి మోకాలు లోతు నీళ్లు నిలచే వుంటున్నాయి. ●



సి. లక్ష్మి

బంగాళాదుంపలతో రకాలు

చిన్నప్పుడు అన్నయ్య ఏదైనా కొంటె పని చేస్తే, "హరి నీయిల్లు బంగారం గాను" అనేది అమ్మమ్మ — "బంగారం అయితే నేనేంజేసుకుంటాను అమ్మమ్మా— బంగాళ దుంపలుగాను— అని దీవిద్దూ, రోజుకోరకం నీచేత వండించుకుతింటాను"— అనేవాడు అన్నయ్య చిలిపిగా— అన్నయ్య అన్నట్టు ఈ బంగాళదుంప చాలా రకాలుగా చేసుకోవచ్చు. పైగా నిల్వ సరకు. నాల్గు రకాల కూరలతో పాటు ఒక కిలో బంగాళదుంపలు కూడా కొనుక్కుంటే, నిల్వ వుండడమే గాదు, అవసరానికి ఆప ద్బాంధవుడిలా ఆదుకుంటుంది ఆలుగడ్డ.

వేపుడు —ఇది అందరూ సాధారణంగా చేస్తారు. కొందరు వుడక బెట్టి వేయిస్తే, కొందరు మామూలుగా వేయిస్తారు. మామూలుగా వేయించేటపుడు చాల చిన్న చిన్న ముక్కలుగా తరిగి, ఎక్కువ మానెలో వేయిస్తే, గుల్ల విచ్చి, చాల బాగుంటాయి. వుడక బెట్టేటపుడు దుంప నాల్గు ముక్కలుగా చేసి, ముక్కలికి తగిన వుప్పువేసి, వుడికించి, వలిచి, వేయించినా బాగుంటాయి. ఎటొచ్చి ఈ వేపడానికి నూనె ఎక్కువగా వాడాలి. లేకపోతే మాడు వాసన వచ్చి బాగుండవు. ఇంక కారం జల్లేటపుడు కూడా, కొందరు మామూలు కారప్పొడి చల్లేసి దించేస్తారు. అలాగాక కొంచెం జీలకర్ర, ఎర్రకారం కలిపికొట్టి చల్లినా, లేక మసాలాకారం చల్లినా కూడ సువాసనతో రుచిగా వుంటాయి. ఇంకొంచెం వోపిక వుంటే, ఒక నీరుల్లిపాయ, కాస్త ఎర్రకారం కలిసి దంచి చల్లినా బాగుంటుంది. మన వోపికని బట్టే వుంటుంది వంట రుచి.

మసాలాకూర

కావల్సిన సామాను :—

అరకిలో బంగాళాదుంపలు,
మూడు పెద్ద వుల్లిపాయలు,
చింతగింజంత అల్లం ముక్క,
రెండు స్పూన్ల మినప్పప్పు,
కొద్దిగా కరి వేపాకు,
ఆరు పచ్చి మిరపకాయలు,
ఒక వెల్లుల్లిపాయ,
రెండు టేబిల్ స్పూన్ల ధనియాలు,
ఒక స్పూను ఆవాలు

ముందు దుంపలు శుభ్రంగా కడిగి నాల్గేసి ముక్కలుగా తరిగి, వాటికి సరిపడే వుప్పు, చిటికెడు పసుపు వేసి, బాగా వుడక నివ్వాలి. ముక్క నొక్కగానే పిండి అయేటట్టు వుడక నివ్వాలి. వుడికాక వార్చేసి, తొక్కలు వల్చి, ఆ ముక్కలు వేరే వుంచాలి. ఈ లోపున కొలతలో యిచ్చిన మూడునీరుల్లిపాయలు వల్చి, ముక్కలు తరిగి, వెల్లుల్లి రేకలు వల్చి, ఈ రెండూ ధనియాలు, అల్లం ముక్క, పచ్చి మిరపకాయలు, టీస్పూను వుప్పు వేసి, మెత్తగా దంచాలి. ఈ మసాలా ముద్ద చాలా మెత్తగా వుండాలి అపుడు స్టవ్ మీద గిన్నె కాలేసి, కొద్దిగా డాల్డా వేసి, మినప్పప్పు, ఆవాలు వేసి, కొద్దిగా ఎర్రబడగానే కరివేపాకు దూసి వేసి, బాగా చిటపటలాడేక, ఈ నూరిన మసాలా ముద్ద వేయాలి. మసాలా పచ్చి వాసన తగ్గి, సువాసన రాగానే, వుడికించిన ముక్కలు వేసి, గరిటతో బాగా కలిపి, రెండు నిముషాలు మూత వుంచాలి. మగ్గేక, నాల్గు స్పూన్ల నేయి వేసి, బాగా కలియ బెట్టి దించి, వేరే గిన్నెలోకి వేసుకుని మూత బెట్టుకుంటే, వడ్డించుకునేటపుడు ఘుమ ఘుమ లాడుతూ చాలా బాగుంటుంది. మరో మాట— బాగా మసాలా వాసన ఇష్ట పడేవారు, కూరదించే ముందు కొంచెం గరం మసాలా పొడి (మసాలాసామాను ఇమ్మంటే కొట్టు వాడే ఇస్తాడు.) కూడ జల్లి మరీ, నేయి వేసి దించాలి. ఈ మసాలా పొడి వేయగానే కొంచెం నాన్ వెజిటేరియన్ డిష్ వాసన వచ్చేస్తుంది. అదిష్టం లేకపోతే, ఆరు ఏలకులు, పది లవంగాలు, కొద్దిగా దాల్చిన చెక్క మాత్రం పొడిచేసి చల్లుకో వచ్చు. ఇవేమీ వేయకుండా, పైన చెప్పిన పచ్చి మసాలా ముద్దతో సరి పెట్టినా బాగుంటుంది. అది మీ అభిరుచి. ఈ రకం కూరలన్నిటికీ (బంగాళాదుంప, కాబేజి, కాలిఫ్లవరు) పోపు డాల్డాతో వేసినా, కూర దించే ముందు నాల్గు స్పూన్ల నేయి వేసి దించితే, కూర నేతి వాసనతో ఘుమాయిస్తూ, తినడానికి కూడా బాగుంటుంది. దీనిలో కూడ పులుపు కావాలనుకునేవారు కూర స్టవ్ మీద వుండి దించగానే ఒక చిన్న నిమ్మకాయ రసం పిండి, బాగా కలిపి, వేరే గిన్నె లోకి తీసుకోవాలి.

ఉల్లికారం పెట్టినకూర

కావాల్సిన సామాను —

అరకిలో బంగాళాదుంపలు,
ఆరు పచ్చి మిరప కాయలు
లేదా రెండు స్పూన్ల ఎర్రకారం
రెండుస్పూన్ల మినప్పప్పు,
కొద్దిగా కరివేపాకు,
నాల్గు పెద్ద వుల్లి పాయలు,
ఒక స్పూను ఆవాలు,
చిన్న నిమ్మకాయంత చింతపండు.

మసాలా కూరకి లాగే దీనికి కూడా దుంప నాల్గు ముక్కలు చేసి, ముక్కలకి సరిపడ వుప్పు, చింతపండు, కొద్దిగా పసుపు వేసి, మెత్తగా వుడక నివ్వాలి. చింతపండు పడడం వల్ల వుడకడం కాస్త ఆలస్య మవుతుంది. అందుకు బాగా వుడక నివ్వాలి. వుల్లిపాయలు, పచ్చి మిరపకాయలు, లేదా ఎర్రకారం ఏదో ఒకటి వేసి, టీ స్పూను వుప్పు కూడ వేసి ముద్దగా నూరుకోవాలి ముక్కలు వుడికాక తీసి, వల్చి, స్టవ్ మీద గిన్నె కాలేసి, కొద్దిగా డాల్డావేసి, మినప్పప్పు, ఆవాలు వేసి, కొద్దిగా ఎర్రబడగానే, కరివేపాకు దూసివేసి, బాగా చిటపడ లాడేక, నూరిన వుల్లికారం వేయాలి. ఉల్లికారం వేసి, ఇంకో స్పూను డాల్డా వేస్తే, బాగా వేగుతుంది. ఎర్రగా వేగ గానే, వలిచి వుంచుకున్న ముక్కలు వేసి, కలిపి, రెండు నిముషాలు మగ్గేక, నాల్గు స్పూన్ల నెయ్యి వేసి, బాగా కలియ బెట్టి దించి, వేరేగిన్నెలోకి తీసుకుని మూత బెట్టుకోవాలి.

ఉల్లి, బంగాళాదుంపలు కూర 'క్లబ్ కూర'

కావాల్సిన సామాను —

అర కిలో బంగాళా దుంపలు,
నాల్గు పచ్చి మిరపకాయలు,
కొద్దిగా కరివేపాకు,
ఎనిమిది పెద్ద వుల్లిపాయలు,
చిన్న అల్లం ముక్క,
ఒక పెద్ద నిమ్మకాయ,
పోపుకి రెండు స్పూన్ల మినప్పప్పు,

రెండు స్పూన్లు శనగపప్పు,
ఒక స్పూను ఆవాలు

దుంపలు తరిగి, ముక్కలకి సరిపడ వుప్పు, చిటికెడు పసుపు వేసి, బాగా వుడక నివ్వాలి. ఈ లోగా వుల్లిపాయలు సన్నగా చక్రాలు గాను, పచ్చి మిరప, అల్లం సన్నగా ముక్కలుగాను తరుక్కోవాలి. దుంపలు వుడికేక, వర్చి వేరే పెట్టుకోవాలి. స్టవ్ మీద గిన్నె కాలేక, కొద్దిగా డాల్డావేసి, శనగపప్పు, మినపప్పు, ఆవాలువేసి, కొద్దిగా ఎర్రబడగానే అల్లం, పచ్చిమిరపముక్కలు, దూసిన కరివేపాకు వేయాలి. బాగా చిటపటలాడి సువాసన వచ్చేక, తరిగి వుంచుకున్న వుల్లిపాయముక్కలు, మరొక స్పూను డాల్డా వేయాలి. వుల్లిపాయముక్కలు బాగా వేగి ఎర్రపడ్డాక, వర్చివుంచుకున్న దుంపముక్కలు అందులోవేసి, బాగా కుమ్మాలి. కొన్ని ముక్కలు చితికి, అంతా కలిపి ముద్దగా అవుతుంది రెండు నిముషాలు మూతబెట్టివుంచి, తర్వాత నాల్గుస్పూన్లు నెయ్యివేసి, బాగా కలియబెట్టి దించి, నిమ్మకాయ రసంపోసి, నాల్గు మూలలా బాగా కలిపి, వేరే గిన్నెలోకి తీసుకుని మూత బెట్టుకోవాలి. ఈకూర అన్నంలోకన్నా, పూరీ, చపాతీలలోకిఎక్కువ బాగుంటుంది

బంగాళాదుంపలు పెరుగుపచ్చడి

కావల్సిన సామాను
కాలు కిలో బంగాళాదుంపలు
(కిలోలో నాల్గవ వంతు)
ఒకస్పూను మినపప్పు, అరస్పూనుఆవాలు, శనగబద్దంత ఇంగువ, కొద్దిగా కరివేపాకు.
ఒక పెద్ద కప్పు పెరుగు
మూడు పచ్చిమిరపకాయలు


ముందు దుంపలు కడిగి ముక్కలుగా తరిగి, సరిపడ ఉప్పువేసి బాగా మెత్తగా వుడక నివ్వాలి. ఇవి వుడికేక, నలిపేస్తే పిండిలాగ అయిపోవాలి అందుచేత బాగా వుడకనివ్వాలి వుడికిన దుంపలు వర్చి, మెత్తగా నలిపి వుంచుకోవాలి ఈ కప్పు పెరుగు వేరే పెద్ద స్టీలు గిన్నెలోకాని, గాజు గిన్నెలోకాని పోసి ఒక స్పూను మెత్తని ఉప్పు చిటికెడు పసుపువేసి కలపాలి స్టవ్‌మీద గిన్నె కాలేసి, కొద్దిగా డాల్డావేసి కాగేక మినపప్పు, ఆవాలు ఇంగువ వేసి, కొద్దిగా ఎర్రబడ్డాక, సన్నగా తరిగిన మిర్చి, దూసిన కరివేపాకు వేసి, బాగా వేగేక, దించి ఇంగువ ముక్క గరిటతో మెత్తగా నలిపి, ఆ పోపు ఈ పెరుగుతో వేసి, నలిపి వుంచుకున్న దుంపలముద్ద కూడ అందులోవేసి, బాగా కలిపి మూత బెట్టాలి. వడ్డించుకునేసమయానికి పెరుగు కనుక పీల్చి, గట్టి పడితే, కాస్త పెరుగు కాని, మజ్జిగకాని కలిపి వడ్డించుకుంటే బాగుంటుంది.

కుర్మా

అర కిలో బంగాళా దుంపలు
ఎనిమిది పచ్చి మిరపకాయలు
ఒక పెద్ద వెల్లుల్లిపాయ
కొద్దిగా కరివేపాకు
రెండు స్పూన్లు మినపప్పు
పది పెద్ద వుల్లిపాయలు
రెండు టేబిల్ స్పూన్లు ధనియాలు
చిన్న అల్లం ముక్క
2½ పెద్ద కప్పుల పెరుగు
ఒక స్పూను ఆవాలు.

దుంపలు బాగా కడిగి, ముక్కలు తరిగి, సరిపడ వుప్పువేసి బాగా ఉడక నివ్వాలి. ఈలోగా ఆరు వుల్లిపాయలు, మూడు పచ్చి మిరపకాయలు సన్నగా చక్రాలుగా తరిగి, ప్రక్కగా ఉంచుకోవాలి. కొలతలో చెప్పిన ధనియాలు, నాల్గు నీరుల్లిపాయలు, ఐదు పచ్చి మిరపకాయల రేకలు వర్చిన వెల్లుల్లి, చిన్న అల్లం ముక్క, టీ స్పూను ఉప్పువేసి బాగా మెత్తగా ముద్దగా నూరుకొని, గిన్నెలోవేసి మూతబెట్టాలి. ఈ రెండున్నర కప్పుల పెరుగు ఒక పెద్ద స్టీలుపాత్రలో పోసి, రెండు టీ స్పూన్లు మెత్తని ఉప్పు, చిటికెడు పసుపువేసి, కలిపి మూతబెట్టుకోవాలి దుంపలు బాగా వుడికేక, తోలు వర్చి ముక్కలు చేత్తో కొద్దిగా నలపాలి అంటే కొంత ముక్కలుగాను, కొంత ముద్దగాను (ముద్ద మధ్యలో ముక్కలు ముక్కలుగా వుండేటట్టు) నలిపి ఉంచుకోవాలి. స్టవ్‌మీద కళాయివున్న ఇత్తడి మూకుడుగాని, స్టీలు మూకుడుగాని కాలేసి కొద్దిగా డాల్డావేసి, కాగేక మినపప్పు ఆవాలువేసి, కొద్దిగా ఎర్రబడ్డాక, తరిగిన పచ్చి మిరపముక్కలు, దూసిన కరివేపాకు వేసి సువాసన వచ్చేదాక వేగనిచ్చి, అపుడు తరిగి ఉంచుకున్న వుల్లిపాయ ముక్కలు వేసి బాగా వేగనివ్వాలి. వుల్లిపాయ ముక్కలు ఎర్రపడగానే, నూరిన మసాలా ముద్ద వేసి, రెండు స్పూన్లు నెయ్యివేసి పచ్చి వాసన తగ్గేదాకా వేగ నివ్వాలి. వేగేక ఈ రెండున్నర కప్పుల పెరుగు అందులో పోసి, రెండు నిముషాలు ఉంచాలి. అపుడు ఆ నలిపిన బంగాళాదుంపలముద్ద అందులో వేసేసి, నాల్గు మూలలా బాగా కలియ తిప్పి దించాలి. దించేముందు ఇష్టమున్న వారు మసాలాకూరలో చెప్పినట్టు, మసాలా పొడి కూడ జల్లుకోవచ్చు. అది మీ అభిరుచి. దించేక, వేరే స్టీలు గిన్నెలోకి తీసుకుని మూత బెట్టుకోవాలి. ఇది పూరీలు లోకి, చపాతీలలోకి, సరైన ఆధరువు. సాధారణంగా మగవారందరూ ఇష్టపడతారు అసలు మసాలా వేసిన వంటలు మన ఆడవారికన్న, మగవారే ఎక్కువ ఇష్టంగా తింటారు ఇలా నాల్గు రకాలు (ఒక్కబంగాళాదుంపలోనేకాదు అన్నిటిలో) నేర్చిననాడు ఇంటి వంట ఇష్టపడనిమగవారుండరేమో—వారు తినలేదని బాధపడే ఆడవారి సంఖ్య తగ్గుతుంది.


గమనిక—పచ్చి మిరపకాయల కొలత కాయనిబట్టి ఉంటుంది. ఒక్కోసారి పెద్దవి వస్తాయి ఒక్కోసారి అతిచిన్నవి వుంటాయి. నేను ఉజ్జాయింపుగా చెప్పేను. సాధారణంగా ఆడవారందరికీ అంచనాలు తెలుస్తాయి మీ ఇష్ట ప్రకారం వాడతారు కదూ? ●



ఆలోచించండి

ఈ దిగువన నాల్గు ప్రశ్నలున్నాయి. చూడగానే జవాబు తెలిసినట్లు వుంటుంది. నిజంగా కొంతవరకు తెలుస్తుందికూడా. కానీ, పరిశీలిస్తే క్రొత్త సమాధానాలు స్ఫురిస్తాయి. ఇదేసరైన జవాబు అనిపించేవరకు ఆలోచించండి

1. ఇందులో 12 'కి'లు, ఒక 'టి' ఉన్నాయి. 'కిటికి' ఎటునుంచి చదివినా ఒకేవిధంగా ఉంటుంది.




పైన ఉన్న పటంలో 'కిటికి'లు ఎన్ని?

సూచన:—ఒక ప్రత్యేక స్థలంలో వున్న 'కి' ఒకసారి చదివిన 'కిటికి'లో రెండవసారి వుండకూడదు.


2. ఇందులో 12 'వి'లు, 4 'క'లు, ఒక 'ట' ఉన్నాయి. ఎటు త్రిప్పి చదివినా 'వికటకవి' ఒకేరకంగా వుంటుంది. ఏ 'వి' తో నైనా చదవటం మొదలు పెట్టవచ్చు.

[illegible] 'వికటకవి'లు ఎన్ని?



సూచన.—ఒక 'వి' తో ప్రారంభించి, సమీపంలోవున్న 'క' చదివి, 'ట' చదివి, మళ్ళీ అదే 'క' చదివి (అంతవరకు చదవవచ్చు. కానీ), తిరిగి మొదట చదివిన 'వి' ని (ఆ ప్రత్యేకమైన 'వి' ని) చదవకూడదు.


3. క్రింది పటంలో కొన్ని చదరాలు ఉన్నాయి. ఒకరూపంలో (విస్తీర్ణం) ఒకటికంటే ఎక్కువ చదరాలు ఉన్నాయి. రూపం(విస్తీర్ణం)మార్పుతో కొన్ని చదరాలు ఉన్నాయి.



ఎన్ని చదరాలు ఉన్నాయి.

సూచన ; ఏ ఒక్క చదరాన్ని రెండుసార్లు లెక్కింపకూడదు. ఏ చదరంలోని కొంత భాగమైనా విడిపోయి, మరొక చదరంలో విడిపోయిన కొంత భాగంతో కలిసి ఇంకొక చదరం ఏర్పడవచ్చు.

4. ఈ చదరంలో కొన్ని త్రిభుజాలు ఉన్నాయి. ఆకారంలో (వైశాల్యం) పోలి



కలు కల్గినవి ఒకటికంటే ఎక్కువ ఉన్నాయి ఒక త్రిభుజంలో కొన్ని(రెండు లేక అంతకంటే ఎక్కువ) చిన్న త్రిభుజాలు ఉన్నాయి.

మొత్తం త్రిభుజాలు ఎన్ని?

సూచన:—లెక్కించిన త్రిభుజాన్ని మళ్ళీ లెక్క పెట్టకూడదు. ఒక త్రిభుజంలో కొంత భాగం, మరొక త్రిభుజంలో కొంతభాగం కలిసి వేరొక త్రిభుజం ఏర్పడవచ్చు.

(జవాబులు 88వ పేజీలో)

—రవి

మీ అభిప్రాయం

మీరెరిగిన, మీ కనేక విధాల పరిచయంవున్న ఒక వ్యక్తి మీద మీకు ఏ అభిప్రాయంవుందో మీరే తెలుసుకోవటానికి, ఆ వ్యక్తిని దృష్టిలో వుంచుకొని ఈ దిగువనున్న పది పరిస్థితులలో ఆ వ్యక్తిని ఊహించుకొని, ఒక్కొక్క పరిస్థితిక్రింద ఇచ్చిన భావాలలో ఏ భావం మీ హృదయ భావానికి దగ్గరగావుందో, దానికి, 'టిక్కు' పెట్టండి.

అ. ఆ వ్యక్తిని ఇతరులు ప్రేమిస్తే....

1. సహనం
2. కసి
3. చింత
4. సంతోషం

ఆ. ఆ వ్యక్తిని ఇతరులు ద్వేషిస్తే.....

1. ఓర్పు
2. పగ
3. అసహనం
4. యధాలాపం

ఇ. ఆ వ్యక్తి మీపట్ల అప్యాయత చూపితే.....

1. పరవశత్వం
2. ఆనందం
3. ఉత్సాహం
4. జాలి

ఈ. ఆ వ్యక్తి బాధపడితే.....

1. బాధ
2. సహాయంచేసే ఆలోచన
3. దైవేచ్ఛ అనే భావం
4. వైమనస్యం

ఉ. ఆ వ్యక్తిని సంతోషస్థితిలోచూస్తే

1. ఇంకా చూడాలని కోర్కె
2. సంతోషం
3. బాగుంది అనే భావం
4. బాధ

ఊ. ఆ వ్యక్తి మిమ్మల్ని [illegible]

1. నిర్వికారం
2. ఓర్చుకోవటం
3. కుమిలిపోవటం
4. క్షణిక విచారం

ఎ. ఆ వ్యక్తి హృదయం మీ హృదయం తాకితే....

1. అమృతమయం
2. అనురాగమయం
3. వాంఛామయం
4. నిర్మమకారమయం

ఏ. ఆ వ్యక్తి మీపై కోపిస్తే....

1. సహించటం
2. బ్రతిమాలటం
3. తనని కానట్లుండటం
4. కోపపడటం.

ఐ. ఆ వ్యక్తి మరణావస్థలోవుంటే—

1. ఏం చేయాలో అర్ధంకానితనం
2. ఆదుకోవాలని ఆరాటం
3. జీవితమింతేనని నిరాశ
4. ఏమీ చేయలేమనే తలంపు.

ఒ. ఆ వ్యక్తిని ఎవరైనా దూషిస్తే—

1. తీవ్రకోపం
2. అసహ్యం
3. బాధ
4. ఓర్పు

పై పది పరిస్థితులలో మీరు 'టిక్కు' పెట్టిన అంకెకు 1—10, 2—7, 3—4, 4—1 చొప్పున 'మార్కు'లు వేసుకొని, మొత్తం 'మార్కు'లు కూడుకోండి.

మీకు వచ్చిన మార్కులు 100—70 మధ్యవుంటే మీ అభిప్రాయం —గాఢప్రేమ. పూజ్యభావం.

70—40మధ్యవుంటే హృదయానురాగం, ఆత్మీయాభిమానం.

40—20 మధ్యవుంటే ఆకర్షణ స్నేహవాంఛ.

20— 10మధ్యవుంటే అతిసామాన్యమైన [illegible]

—రవి ●

హృదయావేదం

ఉలిక్కిపడ్డాడు పార్థసారథి, బస్సులోంచి దిగగానే యాదాలాపంగా చొక్కా జేబుమీద చేయివేసి చూసుకునే సరికి.ఎల్లా పోయింది? ఎక్కడ పోయింది...? ఇందాకటి దాకా తన దగ్గరే ఉందని తనకు గట్టి నమ్మకం. దానంటదే ఎక్కడా జారి పడిపోలేదు. తనకు బాగా తెలుసు తనెప్పుడూ అంత అజాగ్రత్తగా ఉండడు ఎప్పుడూ చాలా పదిలంగా దాచుకుంటూ ఉండేవాడు. చిన్నతనం నుంచీ తనొక కానికూడా పోగొట్టుకోలేదు. కనుక ఎవరో కాజేసేఉంటారనే నిర్ణయానికివచ్చాడు.

ఎవరై ఉంటారు? బస్సులో తనప్రక్కన కూర్చొన్నాయనా? ఉహూ! ఆయన చాలా పెద్దమనిషిలా కనబడుతున్నాడు పైగా ఆయనకే మవసరం? మరి, ఈ ప్రక్కన కూర్చున్న నడివయసావిడా? అబ్బే! ఛ ఛ! గొప్పింటి ఆడబడుచులాగా ఉన్నది. చాలా మర్యాదస్తురాలు. పైగా ఈ వయసులో ఆవిడకీ బుద్ధులుంటాయని అనుకోకూడదు. మరి, ఎవరై వుంటారు చెప్మా? తనకేం తోచటంలేదు. ఏమిటో తన వస్తువు పోయిందనేసరికి విపరీతమైన బాధగా, వెలితిగా వుంది ఇప్పుడెట్లా? ఏం చెయ్యాలి. అది తీసికొన్న వాళ్లనే పోయి గట్టిగా అడగాలి ఎవర్నడగాలి? ఎవరు కాజేశారు? ఆఁ! గుర్తొచ్చింది తన ఎదురు సీట్లో కూర్చున్న వ్యక్తి, తను కూర్చుని ఉన్నంతసేపూ తన వేపే చూసింతాను. పె [illegible] తను చూపులు కలిపితే దొంగలాగ కళ్లు తిప్పేసుకోవడం, దొంగవాళ్లాటి మొఖం మీదకు తెచ్చుకోవటం, తనకు తెలియకుండా దొంగచూపులు చూడటం, కంటి కొసల నుంచి తనను గమనించడం అంతా తను చూస్తూనే ఉన్నాడు. అవును ఇప్పుడు తెలిసిపోయింది ఎవరు కాజేశారో? తను వెళ్లి అడిగేయాలి తన వస్తువు తన కివ్వమని అడిగేయాలి ఇవ్వనంటే..? అది నాదే నంటే. ? ఏం చెయ్యాలి? తను కూడా వాళ్ల వస్తువు పట్టుకొని పరుగెత్తుకొని వచ్చేయాలి అంతే! భయపడకూడదు. ఆ అమ్మాయిని గట్టిగా అడగాలి, తన హృదయాన్ని తనకిచ్చేయమని. ఇవ్వకపోతే ఆమె హృదయాన్నైనా ఇవ్వమని అడగాలి. ఎందుకివ్వదు, ఇస్తుంది. ఇవ్వనిదైతే తన హృదయాన్నెందుకు పుచ్చుకుంటుంది?

—నారాయణరావు ●

నీకీ కథ తెలుసా?" అని అడిగాడు ఉమాపతి.


"వద్దు" అన్నాను.

"అక్టోబర్ 4, 1687 నుంచి 7వ తారీఖు దాకా మద్రాస్ బీచి మీద పెద్ద తుఫానొకటి లేచింది" అని మొదలుపెట్టాడు ఉమాపతి. ఎనిమిదవ తారీఖున ఫోర్ట్ సెయింట్ జార్జి పక్కగా షికారు కెళ్ళిన నథానియల్ హిగ్గిన్సన్ అనే ఒక సివిల్ ఉద్యోగికి ఆ తుఫానుతో దెబ్బతిన్న 'లాయల్ ఎడ్వంచర్' అనే పెద్ద నౌక శిధిలాలు దొరికాయి. ఈ నౌకలో సయామ్‌రాజు ముఖ్య మంత్రి కాన్‌స్టెంట్ ఫాల్కన్ తన రాజు తరఫున ఇంగ్లాండ్ రాజుకి ఒక బంగారు ప్రెంచి పాదరి దాన్ని హిగ్గిన్సన్ చేతుల్లోంచి లాక్కుని వెళ్ళిపోయాడు" అని ఆగిపోయాడు ఉమాపతి.

"బావుంది. ఇక నేవెడతా"నని లేవబోయాను. అప్పటికి ఏడు కావస్తోంది. క్లబ్ వరండాలో మేమిద్దరమే ఉన్నాము. మిగతావారంతా లోపల బిలియర్డ్స్ గది లోనూ, చీట్లపేక హాల్లోనూ, కాంటీన్ లోనూ కాలక్షేపం చేస్తున్నట్లున్నారు. ఏడుంపావుకి నా కోసం ఒక స్నేహితుడు అక్కడికి వస్తానంటే బిలియర్డ్స్ గది నుంచి కాంటీన్ ద్వారా క్లబ్ వరండాకి చేరుకున్నాను. ఉమాపతి అంతకుముందే అక్కడ కూర్చుని ఉన్నాడు. కుశలప్రశ్నల కాని తర్వాత మనసు మార్చుకున్నాడు..."

"నీకెలా తెలిసిందా?" అని అడక్కుండా ఉండలేకపోయాను.

"రహస్యంగా పెట్టెని ఇంగ్లండ్ తీసుకు వెళ్ళిపోదామనుకున్నాడు. తన దేశానికి బయలుదేరే దాకా దాన్ని ఎలా జాగ్రత్త దాచటం అనేది ఒక సమస్య అయి ఉరుకుంది. ఏమి చెయ్యాలా అని జాగ్రత్తగా ఆలోచించాడు. చివరికి దానిని ఒక రాత్రి వేళ దూరంగా ఎక్కడయినా దాచి పెట్టి తర్వాత తీసుకుందామని నిశ్చయించుకున్నాడ నిశ్చయించుకున్నాడు కాని ఎక్కడ దాచి పెట్టడం? బాగా ఆలోచించి ఒక నిర యానికి వచ్చాడు, "అని చెప్పటం ఆ పాడు



పాతకథ

జి.రామలింగం

పెట్టెని పంపాడు. ఇదికాక మరికొన్ని కానుకలూ పంపాడు. ఇవన్నీ కొట్టుకుపోయి నట్లు ఒక ప్రెంచి పాదరి ఫిర్యాదు చేశాడు. బంగారు పెట్టె దొరకనే లేదుట. కాని దాని కోసం, తక్కిన వస్తువుల కోసం సముద్ర తీరాన్ని ఎంతరు గాలించారో లెక్కలేదు! అయితే, బంగారు పెట్టెలో—" ఇంకా చెప్పుకుపోతున్న ఉమాపతి మాటకి అడ్డు వచ్చాను.

"ఇది చరిత్ర క్లాసా?"

" బంగారు పెట్టెలో ఉన్నవాటి జాబితా హిగ్గిన్సన్‌కి దొరికింది. దొరికిందన్న మాటేకాని చదవలేకపోయాడు వింటు కంటావా, ఆ సమయంలో పక్కనే ఉన్న బదులు నేరుగా కథ చెప్పటం ప్రారంభించాడు. లోపలెక్కడయినా కూర్చోవచ్చు గదా అని లేచిన నన్ను ఆపేశాడు.

"కూర్చో అశీర్వాదం! కథ సశేషమని గ్రహించకపోతే ఎలా?" అని బలవంతంగా కుర్చీలోకి తోసేశాడు.

"పోనీ మిగతా పైవార మెప్పుడయినా వినమంటావా?" అని నిరాశగానే అడిగాను.

ఉమాపతి నా ప్రశ్నకి సమాధానం ఇవ్వకుండా "లాయల్ ఎడ్వెంచర్‌తో విలియం మార్లో అనే అతనూ ప్రయాణం చేశాడు. నౌక వదిలి ఒడ్డుకి వచ్చేసేప్పుడు బంగారు పెట్టె అతని చేతుల్లో పడింది. దానిని అధికారులకి ఇచ్చేద్దామని ముందనుకున్నాడు ఉమాపతి.

"ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు?" అని నేనన్నాను.

ఉమాపతి మళ్ళీ మొదలు పెట్టాడు, "బంగారు పెట్టెని అసలు మార్లో తెరిచి చూశాడా? అందులో ఏమేమి వస్తువులు ఉన్నాయి? ఈ ప్రశ్నలు ఇప్పుడు వెయ్యక. పెట్టెని మార్లో ఎక్కడ దాచాడని అడుగు. అడిగావంటే నేరుగా సమాధానం ఇవ్వలేను." మార్లో తను అనుకున్నట్లుగానే దాన్ని దాచాడు. దాచిన మర్నాడు పాము కరిచి చచ్చి పోయాడు. అతనికి సంబంధించిన సామాను కొంచెం ఇంగ్లండ్ పంపించేశారు. కొంత ఇక్కడ మిగిలిపోయింది. దానిని ఫోర్ట్

తాలూకు మ్యూజియంలో ఉంచారు, తర్వాతి అధికారులు, 1965లో, అంటే మార్లో చచ్చిపోయిన —ఆ! ఉ! — సంవత్సరాలకి మా స్నేహితు డొకాయన తన చరిత్ర పరిశోధనం సందర ంలో వాటిని చూడటం జరిగింది

"కొన్నిరోజుల దాకా అతనికేమీ అనుమానం కలగలేదు కాని అమాంతంగా ఒక వాడు ఒక కాగితం మీద రాసి ఉన్న కొన్ని వాక్యాలు, గిరుకుళ్లు అతనిలో ఒక చిత్రమయిన ఊహని రేకెత్తించాయి. బంగారు పెట్టె దొరక్కపోవటానికీ, మార్లో గిరుకుళ్లకీ సంబంధం ఏమయినా ఉన్నదా? అంతేకాక, అసలు మార్లో ఆ పెట్టెని దాచటానికి కారణం ఏమయి ఉంటుంది? మామూలు చరిత్ర పరిశోధన వెనకబడింది. మా స్నేహితుడు రాత్రింబవళ్లు దీన్ని శోధించడం మొదలుపెట్టాడు."

"పరీక్షలు పాసవ నక్కర్లేదనుకున్నాడా?" అన్నాను ఆపుకోలేక.

"రిసర్చి స్టూడెంటని గ్రహించలేక పోయావు." అని గంభీరంగా సమాధానం ఇచ్చాడు ఉమాపతి. "అతని ఈ పరిశోధలు వృథా కాలేదు.

"ఫోర్టుకి దక్షిణంగా కొన్ని మైళ్ల అవతల ఒక ఇంగ్లీషు దేశస్థుడి బంగళా ఉండేది. అతనికీ మార్లోకి కొంచెం పరిచయం ఉండేదిట. అతన్ని వెళ్లి చూసి వచ్చే మిషతో అతని ఇంటికి వెళ్లి మార్లో ఆ పెట్టెని అక్కడ పాతిపెట్టి వచ్చి ఉండాలి అని మా స్నేహితుడు నిశ్చయించుకున్నాడు"

ఇంతలో, "ఆశీర్వదం" అనె పిలుపు వినబడింది. కామరాజు అలవాటు ప్రకారం ఆలశ్యం చెయ్యకుండా సరయిన వేళకే వచ్చాడని సంతోషిస్తూ, "ఉమాపతీ! కామరాజుతో బయటి వెళ్లిరావాలి. మిగతా కథ మరో సారి వింటాలే" అని లేచి నుంచున్నాను. ఇంతలో మమ్మల్ని సమీపించిన కామరాజు, "ఆశీర్వాదానికి మన కథ చెప్పావా ఉమాపతీ?" అని కొంచెం మెమ్మదిగా అడిగాడు.

"నీకూ తెలుసేమిటి దాని సంగతి?" అని ఆశ్చర్యంగా అడిగాను నేను.

ఉమాపతి చిరునవ్వుతో సమాధానం ఇచ్చాడు.

"ఏం కామరాజూ ఇదంతా ఏమిటి కాస్త చెప్పు!" అని కామరాజుని అర్థించాను

"నిన్నిక్కడ కలుసుకుంటానని చెప్పిం దెందుకనుకున్నావు? ముందు ముందు అంతా నీకే స్పష్టం కాగలదు. తొందర పడకు .." అని ఉమాపతి కామరాజు వైపు తిరిగి, "కె. కె." (పేరులోని ఇంగ్లీషు అక్షరాలని వాడటం ఉమాపతి ఈ ఊర్లో నేర్చుకున్న అలవాటు) 'ఇక మనం వెడదామా. దారిలో ఆశీర్వాదానికి అన్నీ వివరంగా చెప్పొచ్చు!" అన్నాడు.

పది నిముషాల తర్వాత మేము ముగ్గురం అడయారు వంతెన దాటుతున్నాము. మంచి వెన్నెల కాస్తోందేమో నది, దూరంగా సముద్రం మెరిసిపోతున్నాయి. వీధుల మీద మెర్క్యురీ దీపాలు ఇంకా ప్రకాశంగా మెరుస్తున్నాయి.

"ఇంకా ఎంత దూరమోయ్ ఉమాపతీ?" అని అడిగాను. అంతకుముందే అతన్నీ, కామరాజుని ఇదంతా ఏమిటి, ఎక్కడికి వెడుతున్నట్టు అని అడిగాను. కామరాజు సమాధానాలన్నీ ఉమాపతినే అడిగి తెలుసుకోమని సలహా ఇచ్చాడు. ఉమాపతి నేను అడిగిన దానికి దేనికీ సరిగ్గా సమాధానం ఇవ్వకుండా, నువ్వే చూస్తావు కాస్త వోపిక పట్టమని తప్పించుకున్నాడు. అయినా నేను నిరాశ పడకుండా మళ్లీ మళ్లీ అడుగుతూనే వచ్చాను.

"మరో అయిదు నిముషాల్లో నీకే తెలిసిపోతుంది." అన్నాడు కారు నడుపుతున్న కామరాజు. అప్పటికే గాంధినగరం దాటి ఒక పక్కరోడ్డు మీద ప్రయాణం చేస్తున్నాము. వీధి దీపాలు క్రమంగా తగ్గిపోయి అసలే మాయమయ్యాయి వెన్నెలలో నల్లగా కనిపిస్తున్న చెట్లలో నుంచి అప్పుడప్పుడూ మసకగా దీపాల వెలుగు కనిపించి మాయం అవుతూ ఉండేవి. హఠాత్తుగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్ల మాంద్యం తగ్గిపోయి ఒక బయలు ప్రదేశంలోకి వచ్చాము. అప్పటికి చంద్రుడి కాంతి బాగా ఎక్కువ అయింది ఆకాశంలో మబ్బు లు కనిపించటమే లేదు. చుట్టూ కలయ చూశాను. మేము ప్రయాణం చేస్తున్న రోడ్డు మైలు, అరమయిలు దూరం తర్వాత ఆగిపోయినట్టు కనిపించింది నాకు. అక్కడ ఒక గేటు అస్పష్టంగా కనిపిస్తోంది. గేటు కలిపి ఉన్న కంచె కాంపౌండ్ వాల్ అయి ఉండవచ్చు. వెంబడే చెట్లు మందంగా ఎదిగి ఉండటం వల్ల లోపల ఇల్లు దీపాలు చాలా మసకగా కనిపిస్తోంది. మాకు కొద్దిగా ఎడంవైపుగా సముద్రం ఉన్నట్టు అప్పుడప్పుడు కనిపించి మాయం అవుతున్న అలల మీది తెలుపు వల్లా, కదలికలతో మెరుస్తున్న నీటి వల్లా తెలుసుకున్నాను కామరాజు కారు వేగం తగ్గించి, హెడ్‌లైట్లు ఆర్పేసి మెమ్మదిగా గేటుకి వంద గజాల దూరంలో ఆపాడు. ఇంజన్ ఆగటంతో సముద్ర ఘోష బాగా వినిపించటం ప్రారంభించింది.

"ఆ ఇల్లెవరిదో తెలుసా?"అని అడిగాడు ఉమాపతి నన్ను.

"అదా! ఏమో" అన్నాను సందేహంగా

"ఇంతేనా నీ తెలివి! కాస్త ఆలోచించి, చెప్పు" అని మళ్లీ అన్నాడు ఉమాపతి కవ్విస్తున్న ధోరణిలో.

"దిగి నడిచి వెడదాంరా, అప్పుడయినా అర్థమవుతుంది ఆశీర్వాదానికి" అని కామరాజు తలుపు తెరిచాడు. ముగ్గురం కారు దిగాము. సముద్రం గాలి వేగంగా మామొహాల మీదికి కొట్టింది. నిశ్శబ్దంగా గేటు వద్దకి చేరుకున్నాము. అది లోపల ఉన్న స్థలానికి ముఖ్యద్వారం కాదని దగ్గిరకి వెళ్లిన కొద్దీ అర్థం చేసుకున్నాను. అంతేకాక అది నాకు తెలిసినదిలాగే కనిపించింది.

"ఇప్పటికయినా గుర్తు పట్టావా?" అని ఉమాపతి రహస్యంగా అడిగిన ప్రశ్నకి ఉలిక్కి పడ్డాను. ఇంతలో గేటుకి చాలా దగ్గరగా వచ్చేశాము. దాని కటకటాలలోంచి లోపలికి తొంగిచూశాను. కొన్ని ఫర్లాంగుల అవతల పెద్ద ఇల్లు కనిపిస్తోంది. గేటు పక్కన నివాస స్థానాలు లేకపోయినా ఆ ఇంటికీ గేటుకీ మధ్య చిన్న గుడిసె లాంటి ఇల్లేదో ఉందనిపించింది. ఇంటికి ఒకపక్క ఫుట్ బాల్ గ్రౌండ్ అంత బయలుప్రదేశం, దాని అవతల వైపు తెల్లగా కనిపిస్తున్న ఏదో కట్టడాలూ గుర్తు పట్టగలిగాను.

"హో హో ఇదా"అని గట్టిగా మాట్లాడ బోతున్న నన్ను, "ఉష్! చప్పిడి చెయ్యకు" అని వారించాడు ఉమాపతి. ఇంతలో రెండు మూడు పెద్ద కుక్కల మొరుగుడు నాకు వినిపించింది. ఎవరో వాటిని అరవంలో గదమాయించిన శబ్దాలు కూడా అవ్యక్తంగా వినిపించాయి. ఒక నిముషంలో అవరించిన నిశబ్దంలో సముద్రం హోరు, ఉతి వైపు నుంచి దిగబోతున్న ఒక విమానం మోత మాత్రమే వినిపించాయి. ముగ్గురం అనాలోచితంగా ఆటుకేసి చూశాము. నక్షత్రాల మధ్య విమానం రంగు రంగుల లైట్లు మెమ్మదిగా వేల వైపుకి దిగుతూ కనిపిస్తున్నాయి.

“ఇక పోదాం, రా!” అని కామరాజు మళ్ళీ కారు వైపుకి దారితీశాడు. మా వెనుక హఠాత్తుగా సంగీతం ఏదో వినిపించి ఆగి పోయింది. ఇంట్లో కిటికీ ఏదో తెరిచి మూయటం వల్ల అయి ఉంటుందని గ్రహించాను. తిరిగి కారులో కూర్చున్న తర్వాత ఉమాపతి సిగరెట్టు వెలిగించి పొగ రెండు మూడుసార్లు వదిలిన తర్వాత, “సుబ్బయ్య ఇంటికి నువ్వెప్పుడప్పుడూ వెడుతూ ఉంటావని తెలిసే ఇట్లా తీసుకువచ్చాము. ఈ ప్రాంతాలలో మొక్కల కోసం బాటని ప్రొఫెసర్లు తిరుగుతూ ఉంటారు సుబ్బయ్య కొడుకు మెయ్యప్పకి నన్ను ప్రొఫెసర్ తరపున వచ్చినట్లు పరిచయం చెయ్యి. అతని తోటలో కొన్ని అపురూపమయిన చెట్ల మొక్కలు ఉన్నాయని విన్నానని వాటి మీద పరిశోధనలు కాలేజిలో జరుపుతున్నారనీ,, వాటి కోసం వెతకటానికి అనుమతించవలసిందనీ అడుగుతాను. నువ్వు ముందు దీనికి ఒప్పుకో. తర్వాత అన్నీ అర్థం అయ్యేట్లు చెప్తాను” అన్నాడు.

నేను వెంటనే సమాధానం ఇవ్వలేదు. ఉమాపతి చెప్పిన దానిని గురించి ఆలోచించాను. సుబ్బయ్య కొడుకు మెయ్యప్పన్ నా దగ్గిర చదువుకున్నాడు. ఎం. ఎస్. సి. పూర్తి చేసి మా డిపార్టుమెంటులోనే పి. హెచ్‌డి. కూడా చేద్దామనుకున్నాడు గాని అతని తండ్రి అతన్ని విదేశాలకి పంపేశాడు. తిరిగి వచ్చిన తర్వాత పెద్ద పరిశ్రమ ఒకటి ప్రారంభించటానికి పూనుకున్నాడు మెయ్యప్పన్. అది ఉపయోగంలోకి రావటానికి మరో సంవత్సరమయినా గడుస్తుంది

పాతకథ


కాని పాత పరిచయం పురస్కరించుకుని రసాయనిక శాస్త్రంలో సందేహాలని తీర్చుకొనటానికి, లైబ్రరీలో పుస్తకాలు చూసుకొనటానికీ మెయ్యప్పన్ వచ్చిపోతూ ఉండేవాడు. ఒకసారి అతని స్నేహితుడి తమ్ముడికి మార్కులు కూడా వేశాను! ధనాశతో మాత్రం కాదు. మెయ్యప్పన్ ఇంట్లో ఏదయినా విశేషం జరిగితే నన్ను పిలవటం అతనికి అలవాటు. నా కింద విద్యార్థి అని పేరేగాని మా ఇద్దరికీ పది సంవత్సరాల తేడా కూడా లేదనుకుంటాను.

“ఏం, మాట్లాడవేం?” అని అడిగాడు కామరాజు. అతనూ ఉమాపతీ, ఇద్దరూ నాకు ఆప్తమిత్రులే. ఉమాపతి డాక్టరు. ఎం. డి.కి రిసెర్చి చేస్తున్నాడని పేరు. కాని పెద్ద అభివృద్ధి సాధించినట్లు నాకు అనిపించదు. కామరాజు తన తండ్రితోబాటు కాంట్రాక్టులు వెలగబెడుతున్నాడు. ఆయన పేరు మోసిన కాంట్రాక్టరు కాబట్టి అతని ప్రయత్నం అంతగా అవసరం లేకపోయింది. ఉమాపతి చిన్నప్పటి నుంచీ నాకు తెలుసు, కామరాజు పరిచయం మొదటిసారిగా క్లబ్‌లో అయింది. క్రమంగా పరిచయం స్నేహంగా మారింది. “కాలేజి ప్రొఫెసర్లు క్లబ్‌లకి వస్తారా?” అని మంచి టెన్నిస్ ఆటగాడయిన కామరాజు కొంచెం ఆశ్చర్యపోయాడు కాని నేను వారానికి రెండుమూడుసార్లకన్నా రానని తెలిసిన తర్వాత, బిలియర్డ్స్ గది, కాంటీన్ ఇవి రెండే నాకు అక్కడి ఆకర్షణలు అని తెలిసిన తర్వాత ఆశ్చర్యం తగ్గించుకున్నాడు.

“అలాగే, కాని ఇప్పుడు కథంతా చెప్పు. నన్ను మాత్రం గొడవల్లో ఇరికించక” అన్నాను. “ఇంతకీ మార్లో బంగారు పెట్టెని సుబ్బయ్యతోటలో పారేశాడంటావంతేనా?”

* * *

మర్నాడు పొద్దునే ఏడున్నరకి మేము ముగ్గురం, ‘చరిత్ర పరిశోధన’ జరుపుతున్న ఉమాపతి స్నేహితుడు వయ్యాపురి, కామరాజు కార్లో సుబ్బయ్య ఇంటికి బయలుదేరాము. వయ్యాపురి నాకు పూర్తిగా తెలియని మనిషికాదు. మా కాలేజీలో రిసెర్చి చెయ్యకపోయినా ఎప్పుడయినా కనిపిస్తూ ఉండేవాడు. ఉమాపతికి స్నేహితుడని నాకు తెలుసు. ఒకటి రెండుసార్లు మాట్లాడుకున్నామేమో కూడా. అతను మాకు చెప్పినది ఇది: మార్లో కాలంలో ఈ ప్రాంతాలలో ఏ ఇంట్లో అతని మిత్రులు ఉండేవారో, అసలు ఆ మిత్రులు ఎవరో, వారి ఇల్లు ఇప్పుడు ఉందో లేదో ఊహించలేకపోయాడుట. ఇంకా, ఇంకా శోధించగా మార్లో ‘బుల్’, ‘టెంపుల్’ అనే పదాలు వాడిన పద్ధతిని బట్టి ఏదో నంది విగ్రహం కలమడి ప్రాంతంలో పెట్టెని దాచి ఉంటాడనీ తోచిందిట. కాని ఏ దేవాలయమని వెతుకుతాడు? ఊర్లో దేవాలయాలలో ఉండటం అసంభవం. ఇవి చాలాకాలంగా జనంవచ్చిపోతూ ఉండేవి, అక్కడ భూస్థాపితం చెయ్యడం జరిగే పనికాదు. మహాబలిపురంలో నంది మరీ దూరం! విలియం మార్లో ‘దక్షిణంగా’ వెళ్ళినట్లు రాశాడు అందుకని మైలాపూర్‌కి అవతల ప్రదేశాన్ని, సముద్రతీరం దగ్గరగా ఉన్నదాన్ని, గురించి ఆలోచిస్తే మంచిదనుకొన్నాడుట. ఇలా అనుకున్న రెండు మూడు రోజుల్లో అతనికి మరొక ‘ఆధారం’ లభించింది. ప్రస్తుతం సుబ్బయ్య ఇల్లు ఉంటున్న ప్రాంతంలో 17 వ శతాబ్దంలో జాన్ క్రిస్టోఫర్ యేల్ అనే క్రైస్తవ మత ప్రచారకుడు తన నివాసం ఏర్పరచుకున్నట్లు ఎక్కడో ఉందిట. అతను, అంటే యేల్, తన ఇంటికి దగ్గరే ఒక ‘రూయిన్డ్ పాగాన్ టెంపుల్’ ఉన్నట్లు చెప్పేవాడుట. తర్వాత యేల్ ఆ ప్రదేశం నుంచి ఎందుకో మారిపోయాడుట. ఇతను మార్లోకి తెలిసిన వ్యక్తి ఎందుకు కాకూడదని వయ్యాపురికి అనిపించింది. ఆ ప్రాంతాలన్నీ గాలించటం ప్రారంభించాడు. ఒక రోజున సుబ్బయ్య ఇంట్లో శిథిలాలయం ఏదో



ఉందని అక్కడి మనిషి ఎవరో అనుకుంటూ ఉండగా విన్నాడు. దానిని పరిశోధించాలని అనుకున్నాడు. కాని ధైర్యంగా వెళ్ళి, మీ ఇంట్లో గుడి ఉందని విన్నాను దానిని చూడవచ్చునా? అని సుబయ్యని అడగ లేననుకున్నాడు. అదీకాక దేవాలయ పరిశోధనలు జరిపితే బోలెడు జనం పోగవచ్చునని అతని అభిప్రాయం చివరికి నన్ను పట్టుకున్నారు.

ఈ వివరాలన్నీ నాకు వయ్యాపురి చెప్పేసరికి మేము సుబ్బయ్య ఇంటికి రానే, వచ్చాము. అంటే, ముందురోజు చూసిన గేటు వైపుకాదు అవతల వైపు సుబయ్య 'తోట' వైశాల్యం కనీసం రెండువందల ఎకరాలు ఉంటుంది. వచ్చిన పావుగంటలో మెయ్యప్పన్ ఇచ్చిన కాఫీ పుచ్చుకుని తోటలోకి బయలుదేరాము. మెయ్యప్పన్ నేను చెప్పినది నమ్మి, కావలసినంత సేపు మొక్కల కోసం వెతుక్కోమన్నాడు మాకు దొరికిన మొక్కలు వినియుక్త రసాయన శాస్త్ర సందర్భంలో పనికి వచ్చేట్లయితే తను పరిశ్రమ ప్రారంభించటానికి సిద్ధం అంటూ వచ్చాడు.

తోటలోకి బయలుదేరేముందు ఏదో గుర్తుకి వచ్చినట్లు వయ్యాపురి, "మీ కాంపౌండ్‌లో పాడుబడిన దేవాలయా లున్నాయట చూడవచ్చునా?" అని అడిగాడు

"పాడుబడిన దేవాలయాలా? మా కాంపౌండ్‌లోనా? ఏవీ లేవే!" అన్నాడు మెయ్యప్పన్ ఆశ్చర్యంతో. ఉమాపతి, వయ్యాపురి ఈ సమాధానం విని తమాయించుకున్నా కామరాజు తెల్లబోవటం గమనించాను.

"సరేలెండి. ఎవరో ఏదో అంటే విని అడిగాను. రా, ఉమాపతీ, మీ ప్రొఫెసర్‌కి కావల్సిన మొక్కల్ని వెదుకుదాము" అని వయ్యాపురి మమ్మల్నందరినీ బయటికి తోటకు వెళ్ళిపోయాడు.

"వచ్చిన తర్వాత మొక్కల కోసం వెతికినట్లు నటించకపోతే ఎలా? అంత దిగాలు పడకండి" అని నచ్చచెప్పబోయాడు కొంత దూరం తోటలోకి వెళ్ళిన తర్వాత.

"చాల్లేవోయ్ పెద్ద చరిత్ర పరిశోధకుడివి దొరికావు! ఇప్పుడు ఈ ఎండలో నాటకం వెయ్యాల్సి వస్తోంది." అని ఉమాపతి వణికాడు. ఇంతలో మెయ్యప్పన్ పనిమనిషి ఒకతను నన్ను చూసి పలకరించటానికి, వచ్చాడు. అతని రాకతో ఉమాపతి, వయ్యాపురి వాదం చల్లబడింది. ఎలాగయితేనేమి పని మనిషిని కొంత 'టిక్కెట్' ఇచ్చి పంపేశాను

"ఇప్పుడెటు వెళ్ళి వెతుకుదాం?" నీరసంగా అడిగాడు కామరాజు.

సముద్రం వైపుగా వెడితే గాలయినా వీస్తుంది పదమన్నాడు ఉమాపతి. నలుగురం తూర్పువైపు కాంపౌండ్ గోడ వైపుగా నడిచాము. అటువైపు చెట్లు కూడా అనుకున దానికంటే దట్టంగానే ఉన్నాయి. దగ్గిరికి వెళ్ళగా మరొక ఎదురు చూడని వైఖరి కనిపించింది. అక్కడ నేల చాలా ఎగుడు దిగుడుగా ఉండి నడవటమే కష్టమయింది. కామరాజు విసుక్కోవటానికి మితం లేకుండా పోయింది. ఉమాపతి కూడా అతన్ని వారింప లేదు.


"ఇక వృక్షశాస్త్ర పరిశోధన చాలు, ఆ చెట్టునీడ కింద కూచుందాం" అన్నాను, నేను, ఒక దట్టంగా ఎదిగిన మామిడి చెట్టు నీడని చూపించి, అప్పటికే ఎండ బాగా అధికం అయింది మా చుట్టూ ఎన్నో శతులలో పాడుతూ ఈగలు, జోరీగలు ఇతర కీటకాలూ తిరుగుతున్నాయి. అనాలో చితం వెనక్కి తిరిగి సుబ్బయ్య ఇంటి వైపు చూశాను. ఆ ఇంటికి నేను అన్నిసార్లు వచ్చి వెళ్ళినా నాకు కనిపించిన దృశ్యం కొంచెం ఆశ్చర్యం కలిగించింది. ఇద్దరు వ్యక్తులు మా దిక్కునా, వేగంగా గుర్రాల మీద వస్తున్నారు సమీపించిన కొద్దీ అందులో ఒకవ్యక్తి ఎర్రని చొక్కా వేసుకున్నఅమ్మాయి అని తెలుస్తూ ఉంది. రెండవ మనిషి కొంచెం వయసు మళ్ళిన పురుషుడు.

"ఎవళ్ళవరోయ్?" అని నా వెనకాల నుంచి అడిగాడు ఉమాపతి.

"అమ్మాయెవరో తెలీదుకాని,అబ్బాయి మాత్రం ఒక రిటయిర్డ్ ఆర్మీ ఆఫీసర్. మేజర్ జనరల్ అనుకుంటాను"అని చెప్పాను. ఇంతలో పెద్ద డెక్కల చప్పుడుతో ఇద్దరు అశ్వికులూ మమ్మల్ని బాగా సమీపించారు. అమ్మాయిని అంతకుముందు నేనెప్పుడు చూడలేదు. సుబ్బయ్య ఇంట్లో చాలా గుర్రాలు ఉంటాయి. ఆయన స్నేహితులూ, మెయ్యప్పన్ స్నేహితులూ తరుచు తమ మిత్రబందాలతో గుర్రపు స్వారీకి వచ్చి వెడుతూ ఉంటారని నాకు తెలుసు. ఈమె ఎవరో 'రైడింగ్ ఎన్‌తూసియాస్ట్' గావు ననుకున్నాను, అంతే. కాని, కామరాజుకి, ఆమె తెలిసి ఉంటుందని ఊహించలేదు. ఎందుచేతనంటే మమ్మల్ని చూడగానే ఆమె మొహం లోముందుఆశ్చర్యం, తర్వాత కొంచెం సంతోషం కనిపించాయని పించింది. రొప్పుతున్న గుర్రాలని ఆపి, "గుడ్ మార్నింగ్ మిస్టర్ రాజూ!" అని నాజూకుగా కేక వేసింది. మనిషి పెద్ద అందగత్తె కాకపోయినా సన్నగా, ఆకర్షణీయంగానే ఉంది

"హలో!" అన్నాడు కామరాజు కంగారుగా వెనక్కి తిరిగి చూశాను. కొద్దిగా తికమక పడుతున్నాడనిపించింది.

"ఏమిటిలా వచ్చారు?"అని ఆమె ఇంగ్లీషులో అడగటంతో మరింత తికమకపడ్డాడు. ఎలాగయితేనేమి, తేరుకుని "మా ఫ్రెండ్‌తో



కాయిన్— లో—చెట్లమొక్కలు సేకరిస్తున్నాడు. అతనితో వచ్చాము'' అన్నాడు.

''వారు నా స్నేహితులు'' అని అందరినీ పరిచయం చేశాడు. ఆమె మాత్రం ఒకసారి తల పంకించి, ''మళ్లీ కలుద్దాం'' అని గుర్రాన్ని తిప్పిదౌడు తీసుకుని వెళ్లిపోయింది తోడుతో.

''ఎవరు ఇది?'' అని అడిగాడు వయ్యాపురి కుతూహలంతో.

''అది రమాకాంతరావుగారి కూతురు ఇంజనీరింగ్ చదువుతోంది,'' ముక్తసరిగా సమాధానం చెప్పాడు కామరాజు. రమాకాంతరావు పెద్ద 'ఆర్కిటెక్ట్' కామరాజు కంపెనీకి చాలా కాంట్రాక్టులు ఇప్పిస్తూ ఉంటాడు. వారిద్దరి మధ్య చాలా 'వ్యవహారాలు' జరుగుతూ ఉంటాయని కామరాజు నాకు చెప్తూ ఉంటాడు. అంతేకాక తమిద్దరికీ పెళ్లి జరిగితే బాగుంటుందని 'పెద్దవాళ్లు' అనుకుంటున్నారని భయపడేవాడు కూడా.

''బానే ఉందిరా, పెళ్లికి నీ కభ్యంతరమేమిటి?'' అని ఉమాపతి అడిగాడు. అతనికీ ఈ వ్యవహారాల సంగతి నాకు తెలిసినంతా తెలుసు.

''నీ కవసరం!'' అన్నాడు కామరాజు.

''నిన్ను చూసి నవ్వింది గదా?''

''అనవసరమన్నానా!'' కామరాజు వాలకం చూసి ఉమాపతి ఆ ప్రసక్తి వదిలి వేశాడు వేనసలే ఈ విషయాలలో జోక్యం చేసుకోను. వయ్యాపురి లౌక్యంగా మాట మార్చి వేశాడు. ''రండి, మొక్కలేరుదాం!'' అని పురమాయించాడు

అరగంటసేపు ఏవేవో మొక్కలు వూడపీకాము. కాని ఆ పరిస్థితులలో పది గంటల పైగా అయినట్లనిపించింది. దానికితోడు ఎండ కూడా తీవ్రమయింది. తిరిగి వెళ్లేప్పుడు గుర్రాలసావిడివైపు అతివేగంగా రమాకాంతరావు కూతురు ఆమెతోడు స్వారీ చేసుకుంటూ వెళ్లటం చూశాను.

* * *

ఆ తర్వాతి రెండురోజులూ ఉమాపతి, వయ్యాపురి కనిపించలేదు. నేనూ నాపనిలో మునిగిపోయవును. మూడోరోజుసాయంత్రం మవుంటురోడ్డుమీదుగా నడిచివెడుతవు ఉండగా కారులో వెడుతున్న కామరాజు కనిపించాడు. ''నీకోసమే నీ రూముకి వెడుతున్నా'' అని నన్ను కారులో ఎక్కించి తన ఇంటికి రమ్మన్నాడు. ఉమాపతి, వయ్యాపురి వేరుగా అక్కడికి వచ్చేస్తున్నారని చెప్పాడు. సయాజీరాజా ముఖ్యమంత్రి పంపిన బంగారుపెట్టె రహస్యం తేల్చేసుకోవాలన్నాడు.

కామరాజుకి పెద్ద ఇల్లే ఉంది. పోర్టికోలో కారు ఆపగానే మా కంటబడ్డది వరండాలో కూర్చుని ఉన్న రమాకాంతరావు గారికూతురు. ఆమెని చూడగానే కామరాజు కొంచెం దిగాలుపడ్డాడుకాని ఎలాగో నాలుగు మాటలు చెప్పి పనుందని నన్ను పైకి లాక్కుపోయవుడు. పైన ఒక వరెండాలో ఉమాపతి, వయ్యాపురి కూర్చునిఉన్నారు.

''నంది అంటే ఏమిటి?'' అన్నాడు నన్ను చూడగానే ఉమాపతి సగర్వంగా.

''ఏమిటేమిటి నీ మొహం—శివుడి వాహనం'' అన్నాను.

''అదే ఏమిటి?''

''అసలు సంగతేమిటో చెప్పుచంపక'', అని మందలించాను ఉమాపతిని. అతను, వయ్యాపురి ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు. నాకు చిరాకువేసింది ''చెప్తే చెప్పు లేకపోతే మానెయ్! ప్రశ్నలేసి విసిగించక!'' అన్నాను.

''చెప్తా విను. మొదట్నుంచీ మనం నంది విగ్రహం ఉన్న గుడికోసం వెతికాము. అదీలేదు. ఇక ఎలాగా అని ఆలోచించి చూశాము. వయ్యాపురీ, నేనూ సుబ్బయ్య ఇంటివైపుకి మళ్లీ వెళ్లాము. అప్పుడు తెలిసింది, ఆ ప్రాంతాలలోనే 'నందివరం' అనే చిన్న పల్లెటూరు ఉందని! ఆ పల్లెటూరు ప్రాంతంలో శిధిలాలయం కూడా ఒకటుందని తెలుసుకున్నాము......''

''అయితే మారోజు బంగారుపెట్టెని అక్కడ దాచాడంటావు?'' అని నేనడిగాను ఉమాపతి మాటకి అడ్డంవస్తూ.

''అంటల్లేదుకాని, వెతికిచూస్తే ఏం పోతుందంటున్నాను.''

''ఆ గుడిని చూశారా?''

''చూశాంకాని అంతగా పరీక్ష చెయ్యలా. నలుగురంవెళ్లి చూద్దామని—''

వయ్యాపురి, ''ఇప్పటికే అయిదున్నర కావస్తోంది. నందివరం వెళ్లటానికి ఇరవయి నిముషాలు పడ్తుంది. రేపు పోదాం. మూడువందల సంవత్సరాలు అనగా ఒకరోజు ఆగలేమా?'' అన్నాడు. కామరాజుకి ఈ ఆలస్యం రుచించలేదుకాని అలాగేనని అయిష్టంగా అంగీకరించాడు. కాఫీ వగయిరాలు అయ్యాక, ''మిమ్మల్ని దిగబెట్టాను రమ్మ''ని తీసుకు వెళ్లాడు. తిరిగి రమాకాంతరావు కుమార్తె—ఆమె పేరు ఉత్పల అని చెప్పటం మర్చిపోయవును—కంట బడకుండా వెళ్లలేకపోయాము. ఆమె అప్పుడు కామరాజు ఇంట్లో ఆడవారితో ఏదో మాట్లాడుతోంది. ఆమెవాలకంచూస్తే తనూ వెళ్లపోవటానికి సిద్ధంగా ఉందనిపించింది.

''వీళ్లందరినీ దింపటానికి మీరెందుకు వెళ్లటం? నే నెలాగూ వెడుతున్నాను. దింపుతా''నని ఆమె అనటంతో పై అనుమానం స్థిరపడింది. అబ్బే ఎందుకన్నాము మర్యాదగా. చివరికి నేనూ ఉమాపతీ ఒక వైపుకి వెళ్లాలి కాబట్టి మా ఇద్దరినీ కామరాజు దింపేట్లూ, వయ్యాపురి మరొకవైపు వెళ్లాలి కాబట్టి—అతను అమింజీకరయి దగ్గరెక్కడో ఉంటాడు—ఉత్పల దింపేట్లూ నిర్ణయించుకున్నారు. అంతేకాక, మేము నలుగురం మర్నాడు నాలుగు గంటలకి మా కాలేజిలో కలిసేట్లు నిశ్చయించుకున్నాము.


* * *

''రేపు కార్లో నేల తవ్వేపారలూ, పలుకులూ వేయించవోయి'' అన్నాడు ఉమాపతి కామరాజుతో. ''అలాగే'' అని వప్పుకున్నాడు కామరాజు. ఉమాపతి ఉత్పల ప్రసక్తితెచ్చాడు కాని కామరాజు దోరణిచూసి ఆ సంగతి ఎత్తడం మానుకున్నాడు.

సరిగ్గా సాయంకాలం నాలుగుంపావుకి కామరాజూ, ఉమాపతీ, కాలేజికి వచ్చారు. వయ్యాపురి పొద్దున్నుంచి కనిపించలేదనీ, ఇక్కడికి వచ్చాడేమో ననుకున్నారనీఅన్నారు, కొంతసేపు చూశాము కూడా కాని ఇక ఆలస్యం అయిపోతోందని ముగ్గురం నందివరం బయలుదేరాము. అమింజీకరయిలో అతని ఇంటికి వెడితే ఆలస్యం అవుతుందని అతను లేకపోతానేమి అనీ, ఎలాగూ మర్నాడు కలుసుకోవచ్చుకదా అనీ వాదించి తీసుకు పోయాడు కామరాజు.

నందివరం చిన్న పల్లెటూరు. రోడ్డు పక్కనే కొన్ని గుడిసెలూ, సరుకు చెట్ల తోపులూ, చిక్కిపోయిఉన్న గొడ్లూ అంతకన్నా చిక్కినట్లు కనిపిస్తున్న చిన్న పిల్లలూ నేను ఎదురు చూసినట్లేఉంది. ఉమాపతికి బాగా అరవం వచ్చు కాబట్టి దిగి వెళ్లి ఒక గుడిసెముందు కూర్చుని కునికిపాట్లుపడుతున్న ఒక ముసలివాడిని

(65 వ పేజీ చూడండి)



7 రోజుల చికిత్సతో మీ చర్మం శుభ్రంగా వుంటుంది

* డాక్టర్లు సిఫారసుచేసే అసాధారణ మైన క్రిమిసంహారక మొటిమల మందు.
* చక్కని సువాసన.

nital

MEDICATED PIMPLE CREAM

(నిటాల్ మొటిమల మందు)

రూ. 1.90 మాత్రమే

నిటాల్ మొటిమల మందు సురక్షితంగా, హాయిగా, పూర్తిగా మొటిమలను తొలిగిస్తుంది. చర్మంలోనికి పోయి, మున్ముందు తిరిగి మొటిమలను లేవకుండా చేస్తుంది. లోపలికంతా పోవడంవేత మొదలంటా మొటిమలను తీసివేస్తుంది. మొటిమలు ఎండి వడిపోగలవు. దీన్ని వాడిన తర్వాత ఇతర దోషాలేమీ వుండవు. మచ్చలుగాని, గుంటలుగాని పడవు.

యువతీ యువకులందరూ వాడవచ్చు. చర్మాన్ని శుభ్రపరచి, మనుపు తేల్చి నిగనిగలాడుతూ యౌవ్వనం ఉట్టిపడేటట్లు చేస్తుంది.

ఉచితం-	ఉత్పత్తిదారులకు వ్రాస్తే వివరాలు తెలిపే కరపత్రం పంపగలరు.

ఉత్పత్తిదారులు:
కొచ్చిన్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్
నవరత్న హౌస్, మంత్రా రోడ్, కొచ్చిన్-౨.



జరిగిన కథ

ఆమ్రపాలి అందచందాలను గురించి విన్న మగధరాజు బింబిసారుడు ఆమె నెలాగైనా తన దాన్ని చేసుకోవాలనే ఉద్దేశ్యంతో వైశాలీనగరంలో పుత్తళికల సూత్రధారుడుగా ప్రవేశిస్తాడు రేవా ఆదేశానుసారం పాలి భవనంలో ప్రవేశించి ఆమెదృష్టిని ఆకర్షిస్తాడు. తననిగురించి అడిగిన పాలికి అప్పటికప్పుడు తానేమీ చెప్పలేనని సమాధాన మిస్తాడు బింబిసారుడు. పాలి భవిష్యం నిశ్చితం అయే ఆరోజు సంథాగారంలో సభాసదులంతా మహానాముని రాకకోసం ఎదురుచూస్తుంటారు. ప్రవేణి పుస్తకంలో పేర్కొన్న విధంగా పాలి భవిష్యాన్ని నిర్ణయం చేస్తాడు మహానాముడు పాలీ, బింబిసారుల వివాహం అవుతుంది. మహానాముని నిర్ణయం, తాను వివాహమాడింది మగధరాజునని విన్నతర్వాత బింబిసారుని అనుసరించడానికి నిరాకరిస్తుంది ఆమ్రపాలి మహానాముడు మరణిస్తాడు తండ్రి ఉద్దేశానుసారం దేశనర్తకి అవటానికే నిశ్చయించుకుంటుంది

16

ఆతని బుద్ధి మహారాజు నేడెందుకు నవ్వాడన్న సందిగ్ధంలో ఉంది. దీన్ని ఆలోచిస్తూ అతడు విలాసమందిరం వైపు వెళ్ళాడు. మహారాజు బింబిసారుడు నవ్వుతూండడం అతనికి దూరం నుండే వినిపించింది. గాంధారానికి ఆటువైపు నుండి వచ్చిన నర్తకురాండ్రు నృత్య మారంభించారు. రాజ విదూషకుడు వకుళుడు ఆ విదేశీయ నర్తకురాండ్ర హావభావాల్ని అంగుళితో సూచించి మహారాజును నవ్విస్తున్నాడు. నర్తకురాండ్ర నృత్య, సంగీత, యౌవన మదాభినయాలు మేళగించి విలాస భవనంలోని వాతావరణాన్ని ఉన్మత్త మొనరిస్తున్నాయి. నెలలు గడచాక నేడు మళ్ళీ విలాసభవనం వాతావరణం మేలుకుంది. ఇంతయినా, సంజయునకు విశ్వాసం కలగలేదు. అతడు విలాస భవనంలోకి పోకుండా, వెలపలే నిలబడ్డాడు. విలాస భవనంలోని ఆ క్రీడల్లో సహితం మహారాజు హృదయం వ్యథితమవుతున్నట్లు అతనికి కనిపించింది. బ్రహ్మదత్తు డకస్మాత్తుగా అతన్ని వెనక నుండి పట్టుకొని, కంగారుతో ముఖం చెవి దగ్గరికి చేర్చి ఏదో చెప్పాడు. సంజయుడు కోపించి వెంటనే అతనికో, చెంపపెట్టు ఇచ్చి అతన్ని ఈడ్చుకొని తన భవనం వైపు తీసుకుపోయాడు. తన గడపలో కాలు పెట్టగానే సంజయునికి బ్రహ్మదత్తుడు చెప్పినదంతా ప్రత్యక్షర సత్యమని తెలిసింది. రేవా వచ్చింది

సంజయుని చూడగానే రేవా లేచి నమస్కరించింది. బ్రహ్మదత్తుణ్ణి అవతలే ఉంచి సంజయుడు ద్వారం మూసి, శ్వాస మాపి అడిగాడు—'నీ వెందుకొచ్చావు, రేవా?'

ఇంత దీర్ఘకాలమైన తరవాత రేవా రాజగృహాని కొచ్చింది. వచ్చిన వెంటనే సంజయునితో ఏకాంతంగా మాట్లాడడం చూచి బ్రహ్మదత్తుడు అసూయతో మండిపడ్డాడు. రేవా యీ వ్యవహారం వల్ల అతనికి ఆమెపై మొదట ఎంత మోహముందో, ఇప్పుడంత కోపం వచ్చింది. ఐదు క్షణాల్లో అతడు పళ్ళు కరచి, ముష్టి బంధించి తొలి చూపులోనే రేవా సంజయులను చంపుతానని పదిసార్లు నిశ్చయించుకున్నాడు.

లోపల సంజయుడు శాంతంతో రేవాను ప్రశ్నిస్తున్నాడు. రేవా స్థైర్యంతో అతని ప్రశ్నలకు జవాబిస్తోంది.

'ఇప్పుడు నా కక్కడ ఏ పనీలేదు. నేనిప్పుడు అక్కడ ఉండలేను కూడాను.'

'రేవా, రాష్ట్రం పట్ల నీ కర్తవ్యాన్ని నిర్వహించడానికి నీ వక్కడికి వెళ్ళావు'

'కాని దీనితోపాటు నేను మానవిని. నేను స్త్రీనని మీరు మరుస్తున్నారు. ఇప్పుడు మహానాముని ప్రాసాదంలో ఉండడం నా కర్తవ్యంకాదు'

'ఏంచేత? పాలి కేమైనా తెలిసిందా, ఏమిటి?'

'లేదు, అలాంటిదేమీ లేదు.'

'అయితే?'

'పాలి ఇప్పుడు నర్తకి. నర్తకి ఇంట్లో, ఇతర గూఢచారులు కూడా తమ స్థానాన్ని ఏర్పాటు చేసుకోడానికి సిద్ధపడుతున్నారు ఇందువల్ల నేనక్కడ ఉండడం వ్యర్థం.'

'రేవా, నిజం చెప్పు. పాలి ఎలా ఉంది?'

'ఇది అడగకు. పాలి అద్భుతంగా ఉంది. ఇది తప్పు చెప్పడాని కేమీ ఉండదు. మహారాజా, మగధరాజు గూఢచారిణిగా నేను దేశదేశాలూ తిరిగాను.' అసంఖ్యాకమైన స్త్రీలతో సంపర్క మేర్పడింది. కాని నేటి వరకు పాలి వంటి స్త్రీని చూడలేదు. పాలి నిరుపమానమైంది, అపూర్వమైంది. ఆమె ప్రాతఃకాలానికి ముందే లేస్తుంది కొన్ని పవిత్ర సూత్రాల్ని స్మరించి నృత్యసంగీతాలలో లీనమవుతుంది. జాములు గడుస్తాయి. సూర్యచంద్రులు ఆమెను విశ్రాంతి తీసుకోగోరుతారు. కాని ఆమెకు కాలజ్ఞానమే ఉండదు. కళ్ళు మూతపడేదాకా ఆమె నాట్యాధ్యయన, అభ్యాసాలలో తగిలి ఉంటుంది. మహారాజా, పితృవాక్య పరిపాలనకై పాలి దేశానికి చేసిన త్యాగం దేవతలను కూడా సిగ్గు పరుస్తుంది. పాలి కోసం మీరు యోచించినదంతా అసత్యమవుతుంది. పాలి హృదయంలో, ఆమె ప్రతి అణువునా మహారాజు కోసం అమిత ప్రేమ ఉంది. ఆమె ఒక లిచ్ఛవీయ కన్యారూపంలో వైశాలి ఆజ్ఞను సన్మానించడానికే, తన తండ్రి ప్రతిష్ఠ, దేశం ప్రతిష్ఠ కాపాడడానికే తన హృదయాన్ని అణచి వేసింది ఆ అణగారిన హృదయాన్ని చూచు ధైర్యం నాకు లేదు కాబట్టి నేనిక్కడికి వచ్చాశాను!

'నీవేం చెప్తున్నావు, రేవా? అప్పటి పాలి ధిక్కారమూ? జరిగిన సంగతులూ?'

'అవన్నీ అసత్యాలు, మహారాజా, అదంతా ఆడంబరం. పుత్తళికల లాగ అసత్యం తన పలుకులూ, భావాలూ ఎవరికీ అర్థం కావని మహారాజుకి గర్వం. కాని పాలి మనోభావాల్ని మరుగు పరచి, ముఖంలో అన్యభావాల్ని, ప్రదర్శించు అభినయంలో మహారాజును ఘోరంగా ఓడించింది. పాలి గొప్పనటి, మహారాజు కాదు. ఆమె మహారాజుతో చెప్పినదంతాపూర్తిగా అసత్యం, మిథ్య మహారాజా, నన్నిప్పుడు క్షమించండి. ఈ రాజకీయపు

ఒత్తులకు దూరంగా ఉండి కొన్నిరోజులు ఆ అమాయికపు బ్రాహ్మడితో ఉండడానికి నన్ను అనుమతించండి.'

సంజయుడు అంగీకార సూచకంగా తల ఆడించాడు. అతడు రేవా ఖేద కారణాన్ని తెలుసుకున్నాడు.

పాలీ బింబిసారులను గురించి తన మెదడులో మెదలుతున్న శంకలన్నీ యథార్థమైనవి మహామంత్రి ఉత్తరాధికారి రూపంలో చూపిన దూరదృష్టి, కల్పనా నేడే కఠిన పరీక్షలో ఉత్తీర్ణములయ్యాయి రేవా వెళ్లిపోతూ మళ్లీ అంది—'మహారాజా, ఒక్క విషయం మరచిపోకండి. మహారాజుకి విష



యం తెలియకూడదు. ఆయన మనస్సు పాలి వైపు కొంచెం కూడా ఆకర్షింపబడకూడదు. పాలి కొరకు ఆయన హృదయంలో ఉన్న ఈర్ష్యను మరింతగా పెరగనివ్వాలి తన భర్త తన కోసం పిచ్చివాడై, ప్రేమ యొక్క నిరాశలో తన ప్రాణాలు పోగొట్టుకోవాలని పాలి కోరడంలేదు. తన వంశంవారికి దీనికి తరవాత సిగ్గుపడవలసి వస్తుంది '

'అలాగే అవుతుంది, రేవా. నీ విప్పుడు ఈ బ్రహ్మదత్తుణ్ణి క్షమాపణ అడుగుమని సంజయుడు ద్వారం తీస్తూ రేవాతో అన్నాడు బ్రహ్మదత్తుడు ఇంతసేపూ కోపంతో ఎర్రబడి, రేవాను దూషించదలచి, ఆమెను చూశాక మాట్లాడ లేకపోయాడు. అతడింత మాత్రం అనగలిగాడు. 'నాకెవరి క్షమాపణా అవసరంలేదు. నే నెవర్నీ క్షమించా అక్కరలేదు. నేనెవణ్ణి? పనికిమాలినవాణ్ణి.' ఇలా అని అతడు సంజయుని వైపు నుండి ముఖం తిప్పివేశాడు.

కాని రేవా చాలా దగ్గరకు వచ్చి నిల్చుంది ఆమె చూపులో చూపు కలపగానే ఆ ఈర్ష్యా ద్వేషాలూ, క్రోధం అన్నీ ఎక్కడ మాయమయ్యాయో తెలియదు. రేవా ప్రేమ హృదయంలో వేగంగా ఉప్పొంగ సాగింది సంజయుడు రేవాను వైశాలికి సంబంధించిన ఏదో రహస్య విషయాన్ని గురించి జాడ తీయడాని కక్కడికి పంపాడని పాపమా అమాయికుడైన బ్రహ్మదత్తు డెరగడు రేవా చతురత గల స్త్రీ ఇంతవరకామె గుప్త చారిణిగా రాజ్యాని కెంతో సేవ చేసింది పిల్లవాడిని బెదరించు విధంగా రేవా కళ్ళు పెద్దవి చేసి బ్రహ్మదత్తునితో అంది—

'పద, ఇంటికి పద. అక్కడ నన్ను చంపడానికి ఖడ్గం దొరుకుతుంది.'

'చంపివేయడమనే మాట ఎవరంటారు?' అని చెప్తూ బ్రహ్మదత్తుడు రోకటి ధారగా కురిసే వర్షంలో మట్టి బెడ్డ కరిగినట్టు కరిగిపోయాడు. కారణం, ఇప్పుడు రేవా అతని చెయ్యి పట్టుకుంది. అతడు రేవా వేలు పట్టుకుని బాలుని లాగ ఆమె వెంట పోసాగాడు. సంజయుడు అమాయికుడైన తన మిత్రుణ్ణి చూస్తున్నాడు అతడు మెల్లగా అన్నాడు—'బ్రహ్మదత్తుడే కాని, బింబిసారుడే కాని ప్రేమ సామ్రాజ్యంలో అందరూ సమానులే.'

'సంజయా, సంజయా, పొరపాటు జరిగింది. మహామంత్రి ఏమైనా విన్నాడా?'

సంజయుడు ఉలికిపడి వెనక్కి తిరిగి బింబిసారుడు ఒక అందగత్తె అయిన పరిచారిక భుజం మీద చెయ్యి వేసి అతని భవనంలో ప్రవేశించడం చూశాడు. సంజయుడు వెంటనే అక్కడికి పోయి మహారాజు హస్తాన్ని తన భుజం మీద ఉంచాడు పరిచారిక వెలుపలికి పోయింది బింబిసారుడు మదిరోన్మాదంలో అలిసి ఉన్నాడు శయ్య మీద వాలగానే గొణగొణ లాడసాగాడు 'విన్నావా సంజయా, విలాసభవనానికి ఇప్పుడే ఒక దూత వచ్చాడు ఉత్తరకురు నుండి వివాహ నిశ్చయానికి తాంబూలం ఇవ్వవచ్చారు. చెప్తున్నారు .'

ఇలా చెప్తూ అతడు బిగ్గరగా నవ్వాడు. అది చూచి సంజయుడు కూడా కంగారు పడ్డాడు.

'సంజయా, మా రాకుమార్తెను పెళ్ళాడు, లేకపోతే యుద్ధానికి సిద్ధంకమ్మని వాళ్ళు

ఆమ్రపాలి

చెప్పున్నారా? కన్నా సంబంధా? వివాహం చేసుకోడానికి కూడా బలవంతం చెయ్యాలా?

ఇలా అని అతడు మళ్ళీ నవ్వసాగాడు. కాని, సంజయుడు మౌనంగా ఉండడం చూచి ఊరుకున్నాడు. బాలునిలా అతడు తన దోషిన్ని ఒప్పుకుంటూ అన్నాడు— 'కష్టం తోచిందా, మహామంత్రీ? నీ వాజ్ఞాపిస్తే, వివాహమాడతాను. లేకపోతే ఆడను. వివాహ మాడడం నాకు తెలుసు. మహారాజేమి, చెయ్యాలో నీ కెక్కువ తెలుసు. కాని నీవిలా ముఖం ముడుచుకొని కూర్చోడం నాకు నచ్చదు.'

'మహారాజా, నాకు దుఃఖమెందుకు? మీరు చెప్పిన విషయం ఆనందకరమైంది. నేడు చక్రవర్తి ఎంత ప్రసన్నంగా ఉన్నారు!.. మాగధీయులు మహారాజు ఈ నవ్వు చూడ్డాని కెంత కోరుతున్నారు? నేను దుఃఖితుణ్ణెందుకు కావాలి ప్రభూ?'

'నీ నోట్లో ఒకమాట, మనస్సులో మరో మాట ఉంటుందని నే ననుకుంటాను. మహామంత్రివి గద! నీవు నిరాశతోనే జీవిస్తున్నావు. జీవించు. దానితోనే సుఖంగా ఉండు.'

సంజయుడు మాట విని నెపంతో ఒక పట్టు తలగడ అతని తల క్రింద ఉంచి దగ్గరే క్రిందగా ఉన్న ఒక ఆసనం మీద కూర్చుండి శాంతియుతంగా అన్నాడు—

'ఏమి ఆజ్ఞ?'

సంజయుని ఈ ప్రశ్నలో బింబిసారుని ముఖం మలినమవునంతటి అర్థం, మర్మం ఉన్నాయి. సంజయుడు అతని మహామంత్రి కాకుండా బాల్యమిత్రుడు కూడాను. తన మనసులోని విషయాన్ని సంజయుడు గ్రహించాడని అతనికి తెలిసిపోయింది. అతడు అతని హృదయవేదననూ, నిరాశనూ చక్కగా ఎరుగును. బింబిసారుడు హృద్గత భావాలను అధికంగా దాచడం వ్యర్థమని అనుకున్నాడు. నిరాశాపూరితమైన శ్వాసం అతనున్నా నోటి నుండి వెలువడిపోయింది. పాలిని గురించి ఏమైనా విన్నావా అని అతడు ప్రశ్నించా లనుకున్నాడు... కాని మాట్లాడ లేక పోయాడు. తలవంచుకొని మద్యపాత్ర చేతి నుండి మెల్లగా కింద పారవేశాడు. తరువాత పట్టుదిండు మీద తల ఉంచి అలసిన, స్వరంతో అన్నాడు—

'ఏమి ఆజ్ఞ మహామంత్రీ?'

'ప్రభూ! మీరు చాల......'

''నన్ను ప్రశంసించాలనుకుంటే మాట్లాడకు.'

'దేవా, అందరి హృదయంలోనూ మలిన ముంటుంది. కాని తమవంటి చక్రవర్తికి దాన్ని వ్యక్తపరచడం అసంభవంకాదు.'

'రెండునెలల నుండి నా మనస్సునకీ విషయమే నచ్చచెప్తున్నాను, సంజయా!'

'అంతానికి ఈ తెలివే మీకు సుఖకర మవుతుంది.'

'అవునా?'

'కావాలి.'

'సంజయా, స్త్రీవంటి విశ్వాసఘాతకు రాలు...'

'మహారాజా!'

'ఏం?'

బింబిసారుడు ఏ స్త్రీని గురించి మాట్లాడగోరుతున్నాడో సంజయుడుతెలుసు కున్నాడు పాలి పేరు రాకుండా ఉండటాని కతడు మందహాసం చేసి, 'స్త్రీని గురించి ఏమీ చెప్పనని మీరు నాకు నిన్న మాట ఇచ్చారు' అన్నాడు.

'సంజయా, నా కిప్పుడర్థమైంది. నేను మహాత్ముణ్ణిగాను. నీవు నన్ను మహాత్ముణ్ణి చేయ గోరుతున్నావు. స్త్రీ విషయం ఏమీ చెప్పనని నేను నిన్న మదిరోన్మాదంలో చెప్పి యుండవచ్చు. ఈ విషయాన్నే నేడు త్రాగిన నిషాలో నీవు నన్ను ఒప్పింప చేయ గోరు తున్నావా? మంచిది, ఒప్పుకుంటాను. కాని రేపేమి ఒప్పుకుంటాను? రేపు నేను...'

'మహారాజా, మీకింత నిరాశ శోభస్కరం కాదు' అని సంజయుడు ఆవేశంతో అన్నాడు.


బింబిసారుడు అతని వైపు ధ్యానముంచక చెప్పుకుంటూపోయాడు— 'సంజయా, మదిరలో ఒక గొప్ప గుణముందని ఎరుగుదువా? లేదు, నీ వెరగవు. త్రాగితే కదా? త్రాగుబోతు నిర్ధనుడైనా, త్రాగిన తరువాత అతడు 'నేను మహారాజును' అని అను కుంటాడు. నావంటి రాజు త్రాగినప్పుడు, 'నేనేమీగాను' అని అనుకుంటాడు. మార్గ మందు నడచు సాధారణ మాగధీయుడవడం అతనికి మంచిదనిపిస్తుంది. అతడు రాణు లను కోరడు, ఐశ్వర్యాన్ని కోరడు, రూపం, యవ్వనం అభిలషించడు. ఒక సామాన్య మాగధీయునికి లభించే స్వాభావికమైన సుఖాన్ని అపేక్షిస్తాడు. మదిరా పానం చేసి అతడు స్వప్నలోకంలో సంచరిస్తాడు. కొంత కాలం వరకూ ఆ స్వప్నం అతనికి సత్యమవు తుంది.'

'మహారాజా, స్వప్నభంగాని కెంతో కాలం పట్టదు మీరు కోరే శాంతి స్వప్నంలో లభించదు జేతవన ఆరామంలో లభించ గలదు'

'నీవు శాక్యముని విషయం చెప్తున్నావా?'

'అవును మహారాజా, గౌతమబుద్ధు డిక్కడికి వచ్చాడు రేపు మీ రక్కడికి వెళ్లండి. ఆయన సన్నిధిని మీకు శాంతి చేకూరు తుంది ఆయన మీకు మిత్రుడూ, బంధువూను'

'నా కంటె ఐదేళ్ల పెద్ద అని చెప్పడం ఎందుకు మరచిపోయావు?'



'అవును మహారాజా; తథాగతుడు వర్షాగాసం ఇక్కడే గడుపుతున్నాడు. ఈ రోజులలో అతన్ని మీరు ఒకసారీ కలుసుకోలేదు.'

'కలుసుకోలేదా?'

'ఒక్కసారీ కలుసుకో లేదు. మహారాజా.'

'ఏమంటున్నావు?'

'అవును మహారాజా, రెండునెలల తరవాత నేడే మీరు శిలాస మందిరంలో నుండి వెలుపలికి వచ్చారు!

'ఆ!'

'రేపాయున వర్షావాసం సమాప్తమవుతుంది తథాగతు డవంతి వైపునకు పయనిస్తాడు

'రేపు నేను శాక్యమునిని కలుసుకుంటాను ఆయన్ని ఆపి, శాక్యముని మదిర కంటె అధిక ప్రభావశాలి అని సంజయు డంటున్నాడని చెప్తాను అప్పుడు శాక్యముని అంటాడు ఏమనగా .'

మైకంలో తూలుతున్న మహారాజు పాదాలను సంజయుడు శయ్యా మీదికి చేర్చాడు మహారాజు నిద్రామగ్నుడవుతున్నాడు సంజయుని సైగ అందుకొని పరిచారిక లోపలికి వచ్చి రత్న జటితమైన నెమలి పంకాతో మహారాజునకు విసర సాగింది

సంజయుడు శయనాగారం నుండి వెలుపలికి వచ్చినప్పుడు అతని కళ్ళు అశ్రువులతో తళతళ లాడుతున్నాయి. శయన గృహం నుండి వెలువడి, అతడు ద్వారం బంధించి,కన్నీరు ఒత్తి,అక్కడే కూర్చున్నాడు

* * *

' నేడు వైశాలీ నగరమంతా ఆనందంలో చిందులు త్రొక్కుతోంది. ఆశ్వయుజ పూర్ణిమ అవడంవల్ల, ఈ రోజు వైశాలి వార్షికోత్సవం ఇది కేవలం లిచ్ఛవీయులకే కాకుండా వజ్జి భూమిలో నివసించే వాళ్ళందరికీ శుభదినం దీన్ని జరపడానికి ప్రముఖ లిచ్ఛవీయులే కాకుండా, ఇతర వజ్జీయులు కూడా వైశాలికి వస్తున్నారు. నేడు దేశంలోని మొదటి శ్రేణికి చెందిన నర్తకురాండ్రందరూ, నటులూ, సంగీతజ్ఞులూ, యోధగణాలూ అక్కడ చేరాయి ఈనాడు సంథాగారంలో పాలి తన మొట్టమొదటి నాట్యం చూపిస్తుంది తరవాత వజ్జీయులందరి యెదుట మహోద్యానంలో తన నృత్యమయ అభినయం ప్రదర్శిస్తుంది కాబట్టి నేడు వైశాలిలోని లిచ్ఛవీయులలో ఎప్పటికంటె అధికమైన చాపల్యం కనబడుతోంది.

ఈ రోజు సంథాగారం ఎప్పటిలాగ రాజ నాయకుల తోటే, సంఘ నాయకులతోటే నిండిలేదు. అక్కడ కేవలం యువకుల సభ ఉంది. ప్రాతఃకాలం నుండి వైశాలిలోని రసిక యువకులు సంథాగారంలో ఆసన ప్రాప్తి కోసం యత్నిస్తున్నారు

సూర్యోదయానికి సరిగా రెండు ఘడియలకు తరవాత నాట్యం ఆరంభించడానికి నిశ్చయమయింది. ఐదు నెలల తరవాత పాలి మళ్లీ జనసమూహం ముందుకు రానున్నది. ప్రారంభానికి కొంచెం ముందుగానే అభయ రాజు వృద్ధురాలైన రేణుకతో అంటున్నాడు:

'ఒక వెయ్యి కహాపణాలు,[1] ఒక వెయ్యి పాదాల[2]తో నిన్ను ఇప్పుడే బహూకరిస్తాను అని చెప్తూ అతడు దగ్గర నిలబడ్డ దాసి వైపు చూచి అన్నాడు—'ఇదిగాక ఇంతే మొత్తం రేపు కూడ పంపుతాను..కాని నేటి రాత్రి నాది '

రేణుక కొంతసేపటి వరకు అభయుని వైపు రెప్పవాల్చక చూస్తుండి తరువాత మృదుహాస్యంతో అంది—'అభయ రాజా జ్ఞాపకముందా? నా ప్రథమ రాత్రికి నీవు పంచ సహస్ర కహాపణాలు ఇచ్చావు '

'నేడు ఆ సమయాన్ని తలుచుకోవలసిన అవసరంలేదు

'నేను పొరబడ్డాను. నాడు మీరు యువకులు, నేడు మీ 'మనసు .'

'రేణూ, నేను నా నిశ్చయాన్ని పూర్తి చేయకుండా ఉండలేను. నేడు నీవు దాన్ని పూర్తి చెయ్యగలవు '

'కాదు; అది పూర్తి అవడం పాలి మీద ఆధారపడి ఉంది.'

ఆమ్రపాలి

'అందరి కంటె ముందు నా కధికారం ఉంది. కారణం, నాకంటె ముందు ఇక్కడి కెవరూ రాలేదు నాకంటె అధిక మూల్యం ఎవరూ ఇవ్వలేదు. రేణుకా, ఇప్పుడూ నేనూ యోధుణ్నే అనీ, నేనింతవరకు శస్త్రత్యాగం చేయలేదనీ జ్ఞాపకముంచుకో.'

ఇలా అని దాసికి సంచీ అక్కడే ఉంచడానికి సంకేతం చేసి అతడు పోసాగాడు రేణుక పెదవి కరుస్తూ ఉండిపోయింది. అభయుని వెనక పరుగెత్తి అతని వీపు మీద ఖడ్గం గుచ్చాలని ఆమెకు ప్రబలమైన కోరిక కలిగింది కాని ఈ శుభదినంలో ఈ కార్యం అపత్కారం అని యెంచి పిడికిలి బిగించి ఇంట్లోకి పోయింది ఏ యోధుడూ దేశ నర్తకి ద్వారం నుండి నిర్హేతుకంగా తిరిగి పోడని ఆమె ఎరుగును


సంథాగారంలో సభాముహూర్తం ఆసన్నమైంది. ప్రతి ప్రేక్షకుడూ శ్వాసం హెచ్చించి, విస్ఫారిత నేత్రాలతో రెప్పవాల్చకుండా ద్వారం వైపు చూస్తున్నాడు. శంఖం, మృదంగం, వీణ, భేరి, పిల్లనగ్రోవి మొదలైన వాటితో అలంకృతమైన వాద్య సమూహం 'తూర్యం' సిద్ధంగా ఉంది. సభాపతి అభయరాజు యువకుల మధ్య కూర్చున్నాడు తాను తలచింది నేడు పూర్తి కాబోతూన్నందుకు అతడింత సేపు మౌనంగా ఉండి ఇప్పుడానంద పూరితుడయ్యాడు తన సఫలత కోసం గర్వంతో అతడున్మత్తుడవుతున్నాడు కేవలం అతడు విరోధులైన యువకులకు భయపడుతున్నాడు దీనికీ అతడు కొంత నిర్ణయించాడు.

ఇన్నిరోజుల్లో పాలి నీరసించి ఉంటుందని ప్రేక్షకుల కనుమానం కలిగింది. చాలామంది దీనికి విపరీతంగా ఊహిస్తున్నారు. పాలిని గురించి రెండభిప్రాయాలు లేవు. కాని, ఆమె నాట్యాన్ని గురించి ప్రజలు వేరు వేరుగా ఊహిస్తున్నారు. పాలి మీద తమ దృష్టి మొదట పడాలని అందరూ ఆశిస్తున్నారు. ఇంతలో పాలి అక్కడికి వచ్చింది, వచ్చిన తోడనే ఆమె ప్రతివాణ్ణి ముగ్ధుణ్ణి చేసింది

ఆ సమయంలో పాలి మనిషి కాక అప్సరలా ఉంది ఆమె సౌందర్యాన్ని ఊహించే ఆ వస్త్రాభూషణాలు తయారు చేయబడ్డాయేమో అన్నట్లున్నాయి పుష్పాచ్ఛాదితమూ, సువ్యవస్థితమూ అయిన కుటిల కుంతలం, కాటుక పెట్టిన కళ్లు, వివిధ సుగంధ అనులేపనాలతో గుబాళించే ఆమె తనులత తొలి చూపులోనే దర్శకుల్ని ఉన్మత్తులుగా చేయగోరాయి అడుగ్రాచు చుట్టలా ఉన్న వేణి బంధం, లలాటం మీద ఉన్న తిలకం ద్రష్టల్ని ఎంతో ముగ్ధుల్ని చేశాయి. అభయుని ఆ తృప్తి పొందని మూఢత్వం, ఉద్ధతి నిమిషం సేపు కుంఠితమయ్యాయి. విశుద్ధమైన ఆ సౌందర్యం చూడ్డంలో అతడు మైమరచాడు. పాలి కళ్లలోగాని, అధరాల్లో కాని ఆనందోత్సాహాలు కన్పించడంలేదు. కేవలం ఆమె దైవోపమ సౌందర్యం తన నిండు శృంగారం అలంకరించుకొని దర్శకులకు నేత్రపర్వం చేస్తోంది. ఆమె ముఖంలో, ఎప్పటిలాగే అహంకారముంది వెనకటి మదం, నిర్లిప్తి ఉన్నాయి సంగీతం ప్రారంభమైంది పాలి చరణాల్ని అంటి ఉన్న బంగారు మువ్వలు మృదంగ తాళంపై నాట్యమాడడాని కారంభించాయి సభ చాలా నిశ్శబ్దమయింది

పాలి నాట్యం చేస్తూ రక్తరంజితమైన తన పాదాల విశిష్ట శిల్పంచేత లిచ్ఛవీయుల విజయధ్వజం మీద చిహ్నితమైన లిచ్ఛవీయ చిహ్నాన్ని భూమి మీద చిత్రించింది. పాలి

1,2 కహాపణం, పాదం, మాసం—ఈ మూడూ ఆ సమయంలో ప్రచారంలో ఉన్న నాణాలు పాదం కహాపణంలో నాలుగో వంతు సువర్ణం, నిష్కం స్వర నిర్మితాలు. ఇవికాక 'కంసం', 'కాకణిక' అనే నాణాలు కూడా ప్రచారంలో ఉండేవి.



తాళం, హావభావాలూ, అంగ చాలనంతో కూడ సంగీత విశారదులైన పాటగాళ్లు తమ శిరస్సు ఊపసాగారు. హాలి ఈ చమత్కారంలో ఏ శక్తి ఉందో ఎవడూ తెలుసుకోలేకపోతున్నాడు కాని, ఆ నృత్యం ఉత్తమమైనదనడం మాత్రం నిశ్చితం. హాలి నృత్యం కోసమే జన్మించిందేమో అన్నట్లుంది. క్రమంగా నాట్యం గతి వేగం కాజొచ్చింది. ఆమె స్థానగౌరవాన్ని తుంచేసింది. ఒక వరుస తరవాత ఒక వరుస చొప్పున హాలి ప్రతి ప్రేక్షకుడి దగ్గర నుండీ నాట్యమాడుతూ వెళ్లిపోయింది. ద్రష్టలూ సామాన్యులు కారు. వాళ్లు ఎన్నో నృత్యాల్ని అప్పటికే చూశారు కాని ఈ నృత్యం అన్నింటిలోకీ అద్భుతంగా ఉంది. నాట్యమెప్పుడు ముగిసిందో ప్రేక్షకులు తెలుసుకోలేకపోయారు. తన ప్రథమ నృత్యంలోనే హాలి వాళ్లని ముగ్ధుల్ని చేసింది రేణుకను తీసుకొని హాలి రథం మహోద్యానం వైపు అదృశ్యమైనప్పుడు హాలి సభామండపంలో లేదని ప్రేక్షకులకి అవగతమైంది.

'అమ్మాయీ, మొదటి బహుమానం గ్రహించడానికైనా ఉన్నావు కావు' అని, రేణుక నడుస్తున్న రథంలో మాట్లాడ్డం ఆరంభించింది

'అమ్మా, బహుమానం కోసం నేను నిలవ కూడదు బహుమానం ఇచ్చేవాళ్లు నిలబడతారు.'

'నీవబద్ధ మాడవుకాని, అమ్మాయీ, ఈ నాటి నృత్యాన్ని నీ కెవరు నేర్పారు? నాకిది తెలియనే తెలియదు'

'లిచ్ఛవీయుల సభలో కాలాడిన తరవాత దేశనర్తకికి నేర్చుకోడాని కేమీ మిగలదు నూతన నృత్యాలకి ప్రేరణ తనంతనదే, కలుగుతూంటుంది.'

'నీ వబద్ధ మాడుతున్నావు'

'అవును, నగమబద్ధం, నగం నిజం. అంచేతనే ఇక్కడకు వచ్చాను'

'ఇక్కడకా? అరే, నీ వెక్కడికి పోతున్నావు? మహావనం దక్షిణం వైపుంది.'

'వన విహారానికి వెడుతున్నాను'

'వనవిహారానికా తల్లీ, నర్తకికి శరీర రక్షణం అత్యంత అవసరం'


'నే నెరుగుదునమ్మా, ఈ శరీరం దేశానికి చెందిందని ఎరుగుదును. కాని ఏం చేయను?'

గడచిన అయిదు నెలలలో అనుభవం గల రేణుక హాలికి దేశనర్తకి జీవితంలో కలిగే నిరాశ, మత్సరం, నిరాగత చాలాకాలం ఉండకుండా చేయడానికి ఎన్నో రహస్యోపాయాలు చెప్పింది. తన గడచిన జీవితంలో ఎక్కడెక్కడ తాను మోసపోయిందో చెప్పి రేణుక హాలిని హెచ్చరించింది. ఆమె హాలిని కాలానుగుణంగా ఉండడంలో నిపుణురాలుగా చేసింది. అయిదు నెలల క్రిందటి నిరసనంతో ఉన్న హాలిని నేటి హాలిగా వృద్ధ రేణుక మార్చగలిగింది. భర్త, తండ్రి, సోదరుడు—వీళ్లు పోయిన తరవాత రేణుక లభించి ఉండకపోతే ఈ ప్రపంచంలోంచి హాలి ప్రయాణమవడం కూడా సంభవించేదే. హఠాత్తుగా వచ్చే దుఃఖాల్ని ధైర్యంతో ఎదుర్కోడం రేణుకే హాలికి నేర్పింది ఆమె హాలినిపూర్తిగా అర్థం చేసుకుంది. నిజానికి, ఆమె హాలికి జనని కాని హాలి సంథాగార నృత్యంలో ఇంత ఉత్సాహం చూపిస్తుందని ఆమె అనుకోలేదు ఎవడో భైరవుడో లేక బేతాళుడో ఆమె శరీరంలో సంచరించాడేమో అన్నట్లూ, అతడు ఇప్పుడామెను బలవంతంగా తన విహారాని కీడ్చుకొచ్చాడో అన్నట్లు హాలి, అక్కడ ప్రచండస్ఫూర్తితో నాట్యం చేసింది. రథం అకస్మికంగా ఆగింది.

హాలి రథం నుండి దిగి ఒక ఆమ్ర వృక్షం వైపు సాగింది. హాలి తన్ను లిచ్ఛవీయుల శ్మశాన వాటికకు తీసుకొచ్చినట్లు అప్పుడే రేణుకకు తెలిసింది. హాలి ఏ వృక్షం వైపు పోతూందో దాని క్రింద నేటికి ఐదు మాసాలకుపూర్వం మహానాముని మృతదేహం ఉంచబడింది. వనంలోని గోచరాగోచర ప్రాణులన్నీ దాన్ని భక్షించాయి. ఆ వృక్ష మూలంలోనే మహానాముని కపాలం, ఇతర అస్తికలూ హాలి పెట్టబడ్డాయి. హాలి పుష్పాల నుంచి ప్రణమిల్లింది. ఆకాశం వైపు ముఖం పెట్టి కళ్లు మూసుకొని అంది—

'స్వర్గీయ జనకా, నేడు మీ ప్రతిజ్ఞ పూర్తయింది.సంథాగారంలో మీ ప్రతి వచనం సత్యమవుతూండేది. నేడు మీ చివరి మాటలు సత్యమయ్యాయి. తండ్రీ, మీరు నిశ్చింతగా ఉండండి హాలి జీవితమంతా లిచ్ఛవీయులకు సేవ చేస్తుంది. పితరాత్మ తృప్తి నడుగాక! స్వస్థముగుగాక! నా పుణ్యం ఈ ఊర్ధ్వగతిని ప్రశస్తం చేయుగాక! పురుష సింహమా, జయముగుగాక! లిచ్ఛవీయ జనకా, జయమగుగాక!'

(సశేషం)



వారఫలం

16-9-1966 శుక్రవారం మొదలు
22-9-1966 గురువారం వరకు.

మేషం ఏవ్యవహారాన్నీ పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు స్థిరాస్థి వ్యవహారాల్లో చికాకులు రావచ్చును ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి మానసికాందోళన కలుగుతుంది

స్త్రీలకు— కుటుంబవ్యవహారాలు బాగా ఉంటాయి సాటివారిలో గౌరవం లభిస్తుంది

వృషభం వృత్తి వ్యాపారాల్లో మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో చికాకులు వస్తాయి ఇదివరకు మీవలన ఉపకారం పొందిన బంధువులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు

స్త్రీలకు— స్వల్ప అనారోగ్యం చేస్తుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల కేవలం తాత్కాలిక మైన లాభమే కాకుండా తగిన ప్రయోజనం ఉంటుంది సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు సాహిత్య కళా రంగాల్లో మీకృషి లాభిస్తుంది సంతోషకరమైన వార్తలను వింటారు

స్త్రీలకు— కుటుంబ కార్య క్రమాలకు మార్పులు వస్తాయి శుభమూలంగా వ్యయం జరుగుతుంది

కర్కాటకం వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి అవసరానికి యేదో ఒకవిధంగా డబ్బుచేతికి వస్తుంది ఉద్యోగంలో మీమంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో అనుకూలమైన వార్తలు వస్తాయి

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది శుభ కార్యాల విషయాలు అభివృద్ధిని సాధించగలరు

సింహం వృత్తివ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూకూడా పెరుగుతాయి వారం ప్రారంభంలో సాహసముతోకూడిన వ్యవహారాలు లాభించగలవు. ఉద్యోగంలో అప్పుడప్పుడు మెప్పుకురాని కార్య భారాన్ని వహించ వలసి వస్తుంది దైవకార్యాలు నెరవేరతాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు సంతృప్తి కరంగా ఉంటాయి పుణ్యకార్యాలు చేస్తారు

కన్య కొన్ని వ్యవహారాల్లో కార్యసాధన కోసం మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా వ్యవహరించ వలసి వస్తుంది ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉన్నాయి యితరుల నిమిత్తం శ్రమ పొంద వలసి వస్తుంది సాటివారిలో గౌరవం లభిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీకృషి ఫలించగలదు

తుల . వ్యాపారంలో మీఅంచనాలు సరియైనవని రుజువుకావడం వలన అధికాదాయంతో ఆత్మ విశ్వాసం కూడా లభిస్తుంది వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి.ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది స్థిరాస్థి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది బంధు మిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం : వారం ప్రారంభంలో వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడతాయి తరువాత సర్దుకొంటాయి ఆదాయం మాట యెలాగ ఉన్నా అవసరానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి కుటుంబ సంతోషం లభిస్తుంది ప్రయాణాలు ఫలిస్తాయి

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

ధనుస్సు ఈ వారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది కొన్ని వ్యవహారాలు సులువుగానెరవేరినా మరి కొన్నింటిలో శ్రమ కలుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు యిదివరకటికంటె బాగాఉంటాయి వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం తగదు బంధువుల వ్యవహారాల్లో మీకృషి ఫలించక పోవచ్చును

స్త్రీలకు— కుటుంబ వ్యవహారల్లో అధిక వ్యయం జరుగుతుంది

మకరం వృత్తిలో మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో మిత్రుల సహకారం లభిస్తుంది భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి వారాంతంలో మీతాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది సాటివారిలో గౌరవం లభిస్తుంది

కుంభం వ్యాపారల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగలవు అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాల్లో యేర్పడిన చికాకులు తొలగిపోతాయి ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాల్లో మార్పులు వస్తాయి సంఘసేవికలకు మంచి సమయం

మీనం • వారం ప్రారంభంలో కంటే వారాంతంలో అన్నివ్యవహారాలు బాగాఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వృత్తిలో ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి దైవకార్యాలు నెరవేరతాయి సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ప్రయాణ లోచనలు చేస్తారు

—మహేష్



'మయూర్'

ఎనిమిది నెంబరు బస్సు దిగి నడుస్తున్నాను. టాంకు బండు మీద బస్సులు రొదచేస్తూ పోతున్నాయి. ఆలోచనా ప్రవాహం గంతులు వేస్తూ ముందుకు పోతూంది. మెల్లగా మెట్లుదిగి దోమల్ గూడాలోకి వచ్చాను. హైదరాబాద్‌లో మనుష్యుల జీవితాలు యాంత్రికంగా నడుస్తూంటాయి అంటారు. నేను యాంత్రికంగానే వున్నాను. మళ్ళీ ఎలక్ట్రిక్ షాకు వచ్చింది.

'పరిమళ, మా ఇంటికి వస్తుందట'

'వస్తే భయమేమిటి?'

'వస్తే మా ఇంటిని, అలంకరణను, ముఖ్యంగా మా శ్రీమతిని చూస్తుంది.'

'చూస్తే ఏమిటి?'

'నన్ను హేళన చేస్తుంది.'

'ఎందుకు? తనకు మాత్రం 'కల్చర్' లేదా?'

'ఉంది, కాని నేను ఆవిడకు ఏమేమో చెప్పానే అవన్నీ అబద్ధాలని తెలిసి పోవూ?'

'అవును. ఆరోజు పరిమళ నన్ను వాళ్ళ ఇంటికి కాఫీకి పిల్చింది. ఇద్దరం కాలేజీ లెక్చరర్లమే కనుక మా భావాలు కొంత వరకు ఏకమయ్యాయి. సిటీలో సింపుల్‌గా వుండాలను కొన్నాం ఇల్లు అందంగ అమర్చితే బాగుంటుంది భార్యా భర్తలు ఇద్దరు చదువుకొన్న వాళ్ళయితే ఒకరినొకరు అర్థం చేసుకుంటూ చిలకా గోరింకల్లా సంసారం చేస్తారు ఇంకా భర్తకు కావలసిన క్లాసునోట్సు భార్య తయారు చేయవచ్చు. భర్త భార్యకు వంటలో సహాయ పడవచ్చు. (ముఖ్యంగా భర్త కెమిస్ట్రీ లెక్చరర్ అయితే మంచిది.) ఒకరికి కావలసిన టెర్లిన్లు మరొకరు సెలెక్ట్ చేసుకోవచ్చు

వాళ్ళ ఇంటిని, మరి పరిమళను, ఆమె భర్తను అంతా పొగడారు. దాంతో వూరుకోకుండా మా ఇంటికి రమ్మని ఆహ్వానించాను. భార్య బి. ఎస్ సి పాస యిందని ఉద్యోగం చేయడం తన కిష్టం లేదని చెప్పాను

మూడో వీధిలో మూడో ఇంటి కెళ్ళి తలుపు గొళ్ళెం టక్కు టక్కుమని కొట్టాను. దర్వాజా తెర్చుకొంది. శ్రీమతి దర్శనము అయింది. సుగుణ నవ్వింది. పని ఎక్కువయింది

పరిమళను పిల్చానంటేనే శ్రీమతి ఏమంటుందో? మనసు వెల్లకిలా బడింది. శ్రీమతిని చూచి పరిమళ ఏమంటుందో? ఎలాగో కాఫీ త్రాగుతూ శ్రీమతి చెవిని వేశాను. 'పరిమళ అనబడే ఒక సహ ఉద్యోగిని మన ఇంటికి రేపు సాయంత్రం అయిదు గంటలకు కాఫీకి వస్తుంది.' కాని విచిత్రం శ్రీమతి నవ్వింది. పైగా 'రానివ్వండి' అంది. అదే చిత్రం.

నా బాధ తనకేం తెల్సు. నేనే చెప్ప దల్చాను చెప్పాను నీవు సాధ్యమైనంతవరకు ముభావంగా వుండు. అట్టే ప్రసంగించక.

అడిగిన దానికి ముక్తసరిగ జవాబియ్యి పెళ్లి చీర ఏదయినా కట్టుకో

*   *   *

సాయంత్రం అయిదయింది పరిమళ వచ్చింది భర్త రాలేదు. ఆఫీసు నుండి రాలేదట టైము తప్పకూడదని తను వచ్చేసిందట మనసులో అనుకొన్నాను, ఇంటికి వస్తే కుర్చీలో కూచో పెడదామని. శ్రీమతి వంట ఇంట్లో నుండి వూడిబడింది రేగిన తల, మాసిన చీర, చెరిగిన బొట్టు. పరిచయం చేద్దామను కొంటూంటేనే చావ వేసింది. 'రా, కూచో' అని ఆహ్వానించింది. ఏమిటో ఆ సంబోధన.

కుర్చీలు నన్ను చూచి నవ్వాయి.

'పోనీ నన్ను కూచో నిస్తారేమో' అనుకొన్నంతలోపే పరిమళకు వినపడేలాగే, బజారెళ్లి పండ్లు తమలపాకులు తెమ్మని ఆజ్ఞాపించింది. గట్టిగా తిట్టాలనిపించింది. కాని 'కల్చర్' అనేమాట గుర్తుకొచ్చింది. వెళ్తూ పరిమళను ఒకసారి పలుకరించి వెళ్దామను కొన్నాను.

'పరిమళ నవ్వింది' నవ్వు కర్థం ఎంతవారైనా భార్యకు దాసులే అనిపించింది.

పండ్లు, పూలు, తమలపాకులు తెచ్చాను. పళ్లెంలో అమర్చాను.

'ఇక మీరు వెళ్లి ఆఫీసు గదిలో విశ్రమించండి' ఉత్తర్వు.

'పరిమళ యీసారి గట్టిగానే నవ్వింది' కారణం బహుశః తను భార్యకు సమాధానం చెప్పలేకపోతున్నానేమోనని.

పరిమళ తాంబూలం పుచ్చుకొని శ్రీమతితో వస్తానని చెప్పి నాకు నమస్కారం చేసి వెళ్తానని చెప్పింది. అంతే కాకుండా నన్ను చూచి మళ్లీ నవ్వింది.

*   *   *

పరిమళ వెళ్లింది.

కాలేజీలో ఎడతెగని నవ్వుతో చెప్పేసింది. సుగుణ తను ఒకేపూళ్లో ఒకే స్కూల్లో ఫోర్తు ఫారం చదివారట తర్వాత సుగుణ చదువు మానేసింది. పరిమళ వాళ్ళు హైదరాబాదులో స్థిరపడిపోయారు. ఇప్పుడేం చేయాలి, నేను వచ్చేశాను. ●

ఆంధ్రసచిత్రవారపత్రిక

1966 దీపావళి కథల పోటీ

ఎప్పటివలే ఈ సంవత్సరం కూడా 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ' నిర్వహించపోతున్నదని తెలుపటానికి సంతోషిస్తున్నాము. కథకులందరూ ఎప్పటివలే మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

మొదటి బహుమతి రు. 1100

రెండవ బహుమతి రు. 750

మూడవ బహుమతి రు. 500

నిబంధనలు

1 కథలు స్వంత రచనలయి ఉండాలి ప్రతి కథతోనూ రచయిత అది తన స్వంత రచనేనని, దేనికీ అనువాదంకాని, అనుసరణకాని కాదనీ హామీరాసి పంపాలి. ఈ హామీ వేరే కాగితంమీద కాక కథ వ్రాతప్రతిమీదనే రాసిఉండాలి

2 కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3 వ్రాత ప్రతిమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒకవైపు మాత్రమే సిరాతో రాయాలి రచయిత పేరు, పూర్తి చిరునామా కూడా వ్రాత ప్రతిమీద స్పష్టంగా రాయాలి రచనలు 12 అరఠావు (ఎక్సర్సయిజు నోట్‌బుక్ పేజికి రెండురెట్లు) పేజిలకు మించరాదు.

4 కవరుమీద ''దీపావళి కథల పోటీకి'' అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1' కి పంపాలి

5 పోటీ గడువు తేదీ 30—9—1966 ఆ తేదీ తర్వాత మా కార్యాలయం చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము

6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచిక'గా 11—11—1966తేదీ కల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము

7 పోటీ తుది నిర్ణయం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయమయి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపటానికి వీలులేదు

8 వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపటానికి సాధ్యంకాదు.పోటీలో పాల్గొనే వారు తమ రచనలతో తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంపవలసిన అవసరంలేదు

9. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆవిషయం ప్రచురించేముందు తెలుపుతాము.

వైజ్ఞానిక గాథావళి-75

న్యూట్రినో కథ

-డాక్టర్-

వైజ్ఞానికులు ప్రకృతి పరిశీలన చేసి, సేకరించిన వస్తువునంతా కూర్చి దానినంతటినీ ఆకళించుకునే సూత్రమును ఊహతో అనువాదిస్తారు. ఈసూత్రము పలు అవలోకనములను విశదీకరిస్తుంది, సృష్టిలో ఏర్పాటు అన్నది ఉన్నదన్న ముందర సత్యాన్ని బయట పెడుతుంది. అయితే ఇలాటి సూత్రాలు కొంత వస్తువుకే పరిమితమై ఉండవచ్చును ఒకటి. ఈసూత్రాలు వర్తించే క్షేత్రములోనే ఇతర శక్తుల ప్రభావాలు కూడా పనిచేస్తూండవచ్చును రెండూ. ఈ సూత్రాలు వర్తించే చోట జరిగే ఇతర అవలోకనాలలో వింత వర్తనాలు కనబడితే ఈరెండు కారణాల వల్లనే కానవస్తాయి. తోకలేని తోకచుక్కలు టెలిస్కోపుతో చూచినప్పుడు వట్టి కంటితో చూచినప్పటి కన్నా పెద్దవౌతాయి. ఈగుణము గ్రహాలకే గాని నక్షత్రాలకు లేకపోవడముతో అలాటి తోకచుక్క—కొత్తది—కనబడితే దాన్ని గ్రహము అని అనుకోడము జరుగుతుందీ, సూర్యుడి చుట్టూరా అది తిరిగే కక్ష్య దీర్ఘవర్తులము కాకపోడముతో దాన్ని గ్రహము అనడము సరికాదని దాన్ని మరొక (తోకచుక్కల) వర్గములో లెక్క వేసుకోడము జరుగుతుంది. ఇది ఒకరకము. ఇక రెండోది యురేనస్ గ్రహము తన దీర్ఘవర్తుల కక్ష్యనుండి పక్కదోట్లు వేసే దృశ్యము. గ్రహము లక్షణాలన్నీ పట్టినా, తన కక్ష్యనుండి యురేనస్ వ్యభిచరిస్తున్నదని చూచిన లెవర్రీయరు మనము గుర్తించని గ్రహము ఇంకొకటి వుండి, యురేనసును లాగుతోంది అన్నాడు. ఈలాగడము అన్నది గురుత్వాకర్షణ సూత్రము చెప్పినట్టిది. కెప్లరు గ్రహకక్ష్య సూత్రమూ, న్యూటను గురుత్వాకర్షణ సూత్రమూ చేరి నెప్ట్యూన్ గ్రహాన్ని బయట బెట్టాయి.


అయితే మహత్తులలోనే కాక కించిత్తులలో కూడా సూత్రాలు వర్తిస్తాయా, కొత్తకణాల్ని బయట బెడతాయి అన్నది విచిత్ర సత్యము. సృష్టిలో 92 మూల పదార్థాలున్నాయన్నారు రాసాయనికులు. వీటిలో బరువైన కొసలో కొన్ని మూలకాలు వాటంతటఅవే కణాల్ని నిరంతరమూ చిమ్ముతూ క్రమంగా సీసముగా మారతాయి అని కనుక్కున్నారు.వీటిని రేడియో తీవ్రపదార్థాలన్నారు. అవి చిమ్మే కణాలలో ఆల్ఫా కణాలనేవి ఒకరకము. ఈకణాలు రెండు వేర్వేరు వేగాలతో బయట బడుతున్నాయి. రేడియో తీవ్ర మూలకముయొక్క కేంద్రకము ఒక కణాన్ని చిమ్మి ఒకమెట్టు దిగినట్లవుతుంది అన్నారు. దిగిన మెట్టు యొక్క శక్తి ప్రమాణము ఎంతవుంటుందో ఆశక్తే విరజిమ్మబడిన కణములో కానవస్తుందన్నారు. అంటే కేంద్రకములో తగ్గిన శక్తి కణము పోవడము వల్లనే నన్నమాట.

రేడియో తీవ్రతలో 'బీటాకణములు' అనే ఎలక్ట్రానులు కూడా చిమ్మబడతాయి. ఇవి మాత్రము రెండు వేగాలు కాదు, అనేక వేగాలతో విరజిమ్మబడుతున్నాయి. కేంద్రపు శక్తి విలువలు మెట్లవరసలాగ వుంటాయన్నది ఒకసూత్రము. కేంద్రకం నుంచి ఒక కణము ఊడివస్తే కేంద్రకము ఒక మెట్టు దిగిందన్నమాట ఎన్నిరకాల శక్తులతో బీటాకణాలు కనబడతాయో, ఆ కేంద్రానికి అన్ని శక్తి మెట్లున్నాయనుకోవాలి అన్నమాట మరి బీటాకణాలు అనేక శక్తులతో వస్తున్నాయంటే కేంద్రకంలో శక్తిమెట్ల వరస ఏరీతిగా ఉన్నదన్న మాటా? విశిష్టపు ఎత్తులతో లేవామెట్లు? ఇది సమస్యే.

కేంద్రకం లోని ప్రోటానులూ న్యూట్రానులూ అనే కణాలు కుడీ— ఎడమా, బొంగరాలవలె తిరుగుతూంటాయిట. వీటి తిరుగుడు తత్వాలు ఒక్కొక్కదానికీ $\frac{1}{2}$ అన్నారు. వీటన్నిటి తిరుగుళ్ళూ కలిపితే కుడివి ప్లస్సూ ఎడమవి మైనస్సూగా గణిస్తే— ఎంతో కొంత మొత్తపు తిరుగుడు తేలుతుంది. కేంద్రకం లోంచి ఒక ఎడమ తిరుగుడు ఎక్కువవుతుంది. కేంద్రకంలోంచి ఒక ఎడమ తిరుగుడు కణము పోతే దాని (కుడి) తిరుగుడు $\frac{1}{2}$ ఎక్కువవుతుందీ, కుడితిరుగుడు కణమూ పోతే $\frac{1}{2}$ తక్కువవుతుంది. (అవి మైనస్సూ ఇవి ప్లస్సూ గదా?) బీటాకణాలు పోయినప్పుడు కేంద్రకముయొక్క తిరుగుడు మారలేదు! మరి ఒక్కొక్క ఎలక్ట్రానుకీ $\frac{1}{2}$ తిరుగుడు తత్వము ఉంటుందే, ఇవి మైనసులే, మరి కేంద్రం తిరుగుడు తత్వం మారలేదంటే కేంద్రకంలో ఏం జరుగుతోన్నదన్నమాటా?

కేంద్రపు తిరుగుడు తత్వపు సూత్రమూ కేంద్రకపు శక్తినిశ్రేణి సూత్రమూ, వర్తించడము మానుకున్నాయా? పౌలీ లేదన్నాడు. "ప్రతీ ఎలక్ట్రానుతోనూ, దాని తిరుగుడికి వ్యతిరేకపు తిరుగుడు గలిగిన కణము ఇంకొకటి వస్తూనే ఉంది. ఎలక్ట్రాను మైనస్సు తిరుగుడూ దాని ప్లస్సు తిరుగుడూ చెల్లిపోయి మొత్తము కేంద్రపుతిరుగుడు మారలేదు ఒకటి. ఎలక్ట్రానును కేంద్రకము చిమ్మేయడములో కేంద్రకము నష్టపోయిన శక్తి ఒక్క ఎలక్ట్రానే పట్టుకు పోవడము లేదూ, ఈరెండో కణమూ కొంత పట్టుకు పోతోందీ, ఈరెండూ పట్టుకు వచ్చేసిన ఉమ్మడి శక్తినే కేంద్రకం నష్టపోతోంది" అన్నాడు. కేంద్రకం నష్టపోయినది రూపాయి శక్తే అయినా ఎలక్ట్రాను ఆరూపాయిలో 99 నించి 1 పైస శక్తి వరకూ తాను ఉంచేసుకుంటే మిగిలిన చిల్లర శక్తినే ఆరెండో కణము—అదే న్యూట్రినో— దొరికించుకుంటోందిట. ఈన్యూట్రినోకి విద్యుదావేశము ఏమీలేదు. బరువు కూడా 'నో' కనుక ఇది "తటస్థనో" అదే "న్యూట్రి—నో"

ఇది సూత్రాలూ బయట బెట్టిన కణము. బరువు లేదూ, విద్యుదావేశములేదూ, తిరుగుడువుందిట. ఇది పౌలీ కల్పించిన దయ్యములాగ అనిపించింది మొదట. తరవాత తరవాత కేంద్రక ప్రక్రియలలో దీని పొలిక బాగా కనిపించిందీ, సైక్లోట్రానులు న్యూట్రినోలను ధారాళంగా విడగొట్టాయి కేంద్రకాల నుంచి కుడి తిరుగుడూ ఎడమ తిరుగుడూ ఉన్న న్యూట్రినోలు రెండు రకాలూ దొరికేయి. మేధావి పౌలీ ఊహ నిజమైంది.



అర్ధాంగి



ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

సుదర్శనానికి వైద్యం చేయడానికి అయిష్టాన్ని ప్రదర్శించిన డాక్టర్ హరీష్‌ను ఒప్పిస్తుంది మంజుల. శంకరం వంటి యువతితో ప్రేమకలాపాలు జరుపుతూ ఆస్తికోసం మంజులను వివాహం చేసుకోడానికి వేసిన పథకాన్ని విన్న హరీష్, మంజులు ఆశ్చర్యచకితులవుతారు. ప్రేమను వ్యక్తంచేసిన మంజులకు తానాశించిన సమాధానం హరీష్‌నుండి రాకపోయేసరికి ఖిన్నురాలై వెళ్ళిపోతుంది. హరీష్‌కు తన కథనంతా వివరిస్తాడు సుదర్శనం: ఇష్టంలేని పెళ్ళి చేశారనే కోపంతో భార్య శాంతను నిర్లక్ష్యంచేసి జానకిని ఆస్థానంలో తీసుకొచ్చి పెడ్తాడు సుదర్శనం.

8

సుశీల పెళ్ళి అయి ఏడాది కావస్తోంది. ఆమెని అత్తవారింటికి పంపడానికి మంచి రోజు నిర్ణయించి, చీరసారెకి కావలసినవన్నీ తెచ్చిపెట్టమంది సుభద్రమ్మగారు. తల్లి చెప్పిన వాటితోబాటు, ఓ నెక్లెసు కూడ తీసుకొచ్చాడు సుదర్శనం.

ఆవిడ పొంగిపోయింది "చాలా బాగుంది. అమ్మాయికి చక్కగా అమురుతుంది. దానికి మనం నగలేమీ పెట్టలేదని పెళ్ళిలో వాళ్ళు తెగదెప్పి పొడిచారు. ఇది చూస్తేనయినా వాళ్ళ కళ్ళు కాస్త చల్లబడతాయి...ఏదైనా చిన్ననగ కొనమని నేనే చెప్పాలనుకున్నాను. అయినా బోలెడు ఖర్చులో వున్నావు ఎందుకులే అని వూరుకున్నాను నీకే తోచినందుకు చాల సంతోషంగా వుంది" అని మురిసిపోతూ అప్పటికప్పుడు కూతుర్ని పిలిచి ఆ నగ అలంకరించింది.

సుశీల కళ్ళు సంతోషంతో మెరిశాయి. "ఇప్పుడిదెందుకన్నయ్యా" అంటూనే దాన్ని తీసుకు వెళ్ళి ఇరుగు పొరుగుకి చూపించి మురిసిపోయింది.

జానకి మాత్రం మొహం ముడుచుకుని ముభావంగా వుండిపోయింది. పలకరించినా మాట్లాడక పోయేసరికి తను చేసిన పొరబాటు తెలిసివచ్చింది సుదర్శనానికి. ఆ రోజంతా ప్రతిమాలుకొని, ఆమె అడిగిన వాటికల్లా వూ అని చివరి కెలాగైతేనేం జానకిని ప్రసన్నురాలిని చేసుకున్నాడు సుదర్శనం. దానికి అతను చెల్లించిన పరిహారం ఎంత విలువ అయినదో అప్పుడు తెలుసుకోలేదుగాని, క్రమంగా గ్రహించుకునే సరికి అంతా మించిపోయింది...ఏ క్షణంలోనయినా సుదర్శనం తన చేతిలోంచి జారిపోతాడేమో, ఈలోగానే అందినంత మట్టుకు చక్కబెట్టుకోవాలనుకున్న జానకి ఆ అవకాశాన్ని బాగా వినియోగించుకుంది. ఇంతకీ ఏ దుర్ముహూర్తాన్న సుశీలకి ఆ నెక్లెసు కొన్నాడో కాని, ఆ క్షణం నుంచీ అతని ఆర్థిక స్వాతంత్ర్యం హరించిపోయినట్లయింది.

కాలం గడుస్తోంది. సుదర్శనానికి మరో ప్రమోషన్ వచ్చింది. అతను ఉద్యోగరీత్యా కుటుంబంతో సహా వూళ్ళు మారుతున్నాడు. ఇలా గడుస్తున్న కాలంలో ఇంట్లో వస్తున్న మార్పులలో తమ విలువ రోజు రోజుకీ తరిగిపోతోందని గ్రహించుకున్న నరసింహం దంపతులు, చేసిన పాపానికి శిక్ష అనుభవిస్తున్నాం అనుకుంటూ మౌనంగానే అన్ని అవమానాలనీ సహిస్తూ వచ్చారు. కాని భగవంతుడు ఆ ముసలివాళ్ళ జీవితాల్ని అలా కూడ వెళ్ళనివ్వలేదు.

పండంటి పాపాయిని ఎత్తుకుంటుంది అనుకున్న సుశీల పరిస్థితి హఠాత్తుగా విషమించి ఆమెకి పాతికేళ్ళకే నూరేళ్ళు నిండిపోయాయి. ఆ కూతురు జ్ఞాపకం చిహ్నంగా అయినా చూసుకోవచ్చునని సుశీల మొదటి సంతానం మంజులని తీసుకువచ్చారు వాళ్ళు. బండి దిగి లోపలికి వస్తున్న వాళ్ళని ముభావంగా ఓ సారి పలకరించేసి లోపలికి వెళ్ళిపోయింది జానకి.

వృద్ధులిద్దరూ పుట్టెడు దుఃఖాన్ని గుండెల్లో ఇముడ్చుకోడం చేతకాక, కళ్ళంట నీళ్ళు పెట్టుకుంటూ హాలులో బల్ల మీద కూర్చుండిపోయారు. ఈమధ్య తరుచు వినిపిస్తున్న ఈ ఏడుపుతో గుండె చెదిరిపోయిన మంజుల బిక్కమొహంతో వాళ్ళి ద్దర్నీ చూస్తూ కూర్చుంది అక్కడే. వీళ్ళు వచ్చిన అలికిడికి అప్పుడే నిద్ర లేచిన సుదర్శనం గబగబా వచ్చి మంజులని ఎత్తుకున్నాడు. తల్లిదండ్రులకి ఇది యెంత తీవ్రమైన దెబ్బో అతనికి తెలుసు, వాళ్ళని ఎలా ఓదార్చాలో అతనికి తెలియలేదు. చివరికి ప్రయత్నించి మాటలు కూడబలుక్కున్నట్టు, "నేనూ రావాలనుకున్నానమ్మా. కాని శలవు దొరకలేదు.—బావ ఎలా వున్నాడు." అంటూ వెళ్ళి వాళ్ళ ప్రక్కనే కూర్చున్నాడు.

"ఇంకా అక్కడ ఏముంది నాయనా వెళ్ళడానికీ చూడ్డానికీను.. బావకేం నిక్షేపంలా గున్నాడు. రేపో మాపో పెళ్ళికొడుకు కాబోతున్నాడు." అంది సుభద్రమ్మగారు కొంగుతో కళ్ళు ఒత్తుకుంటూ.

"పెళ్ళా?"

"అవును. అందులో ఆశ్చర్యం ఏముంది? వచ్చిన బంధువు లందరు ఆ రోజులైనా వెళ్ళకుండానే చాటుని మాటుని గుసగుసలాడుకున్నారు ఎవరి పిల్లని యిస్తే బాగుంటుందా అని. ఇక ఇప్పుడు బాహాటంగానే ఆ పెళ్ళి ముచ్చట్లు జరుగుతున్నాయి. అతనికి ఏ లోటూ వుండదు. మాకూ దీనికీ కలిగిన వెలితి మాత్రం ఈ జీవితంలో

పూసదు. పెద్దవాళ్ళం వుండికూడ బొత్తిగా దీని ఖర్మానికి దీన్ని వదిలేసి రాలేక వెంట వెట్టుకువచ్చాం" అన్నారు నరసింహంగారు.

"అయినా దాని బరువు నీకేం వుండదు. ఆ ఏర్పాట్లన్నీకూడ చేసే వచ్చాం.." సుభద్రమ్మ గారి మాటపూర్తి కాకముందే

"అమ్మా..ఇప్పుడవన్నీ చెప్పాలా? నేను మరీ బొత్తిగా ప్రేమాభిమానాలు, మంచి చెడ్డలు తెలియని వాడి ననుకుంటున్నావా?" అన్నాడు సుదర్శనం. అతని గొంతులో బాధ సుళ్ళు తిరుగుతోంది.

"అయినా చెప్పడం మా విధి. మీకూ్కడా తెలియడం మంచిది." అన్నారు నరసింహం గారు ఆ మీకూ్కడా అన్నమాట కాస్త వత్తి పలుకుతూ.

సుదర్శనం కళ్ళ నుండి జలజల రాలి పోయాయి అశ్రుకణాలు. పాప తల నిమురు తున్న చేయి తీసి అతను వాటిని తుడుచు కునే లోపలే అమాయకంగా తన చిన్న చేతులతో ఆ కన్నీటిని ఒత్తింది మంజుల ముద్దుగా. ఆ పసిదాని కళ్ళల్లోకి చూడ బోయిన సుదర్శనం దుఃఖం ఆపుకోలేక చటుక్కున ఆ పిల్ల తల తన గుండెలకి ఆనించుకుని కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ, "నువ్వు ఏం పాపం చేశావని దేవుడు నీకీ శిక్ష విధించా డమ్మా. అశుభం శుభం, పాపం పుణ్యం ఏమీ ఎరుగని అమాయకురాలివి. నిన్ను శిక్షించ డానికి ఆ భగవంతుడికి మనసెలా ఒప్పిందో.." అని వాపోతున్న కొడుకుని చూస్తూ,

"అది ఏం పాపం చేసిందో తెలియదు కాని మేం మాత్రం చేసిన దానికి శిక్ష అనుభ విస్తున్నాం. ఒక అమాయకురాలి నిండు జీవితాన్ని పొట్టన పెట్టుకున్నాం. ఆ కడుపు శోకంతో ఆ తల్లిదండ్రుల హృదయాలు ఎంతగా క్షోభ చెందాయో, మమ్మల్ని ఎంత క్రూరంగా శపించుకున్నారో అవన్నీ మాకు తగిలాయి అనుభవంలోకి వస్తేనేకాని ఏదీ అర్థంకాదు.." నరసింహంగారు స్వగతం లాగా పైకే అంటున్న మాటలు సుదర్శనం హృదయంలో వాడిబాణాల్లా గుచ్చు కున్నాయి.

"ఆ పాపం మీ ఒక్కరిదకాదు. నాకే అందులో ఎక్కువభాగం వుంది. నేనూ ఎప్పటికైనా శిక్ష అనుభవించాలి. తప్పదు." అనుకున్నాడు. పైకి ఏమీ అనలేక, అసలు వాళ్ళ మొహం కూడ చూసే ధైర్యంలేక మంజులని తీసుకుని లోపలికి వెళ్ళిపోయాడు.

పిల్లని తీసుకు వచ్చినందుకు కొడుకూ కోడలూ ఏం గొడవ చేస్తారోనని భయపడిన



సరి వాళ్ళిద్దరూ కాస్త ధైర్యంగా గాపిరి పీల్చుకున్నారు.

వంటింటి అరుగు మీద మంజులని కూర్చోపెట్టి, తను వెళ్ళి నూతి దగ్గర మొహం కడుక్కుని వస్తూ కాసిని నీళ్ళు తీసుకొచ్చి, "పాపా మొహం కడుక్కో. పాలు కాగుదువుగాని." అన్నాడు. ఆ మాటలు విన్న జానకి వంటింటి తలుపు కాస్త తెరిచి తొంగి చూస్తూ,

"మీరు రండి, కాఫీ చల్లారిపోతోంది. అవన్నీ ఆవిడ చూసుకుంటారు" అంది

సుదర్శనం ఆ మాటలు వినిపించుకోకుండా తనే స్వయంగా మేనగోడలికి మొహం కడిగి తువ్వాలుతో తుడిచి, లోపలికి తీసుకొచ్చి పాలు తాగించాడు. భోజనం చేసి ఆఫీసుకి వెళ్ళేవరకూ ఒక్కక్షణం కూడ మంజులని వదలలేదు. సాయంత్రం వచ్చేటప్పుడు రెండుచేతుల నిండా యున్ని ప్యాకెట్లతో తెచ్చిన బొమ్మలు అవి క్రింద పేరుస్తూ, "పాపా చూడు నీకి తెచ్చానో," అని పిలిచాడు.

మంజుల సంతోషంగా చప్పట్లు కొడుతూ మధ్య మధ్య గెంతులేస్తూ ఆ బొమ్మలతో ఆడుకుంటూ కూర్చుంది. కాస్సేపు ఆ సంతోషం తను కూడ పంచుకుని బట్టలు మార్చుకోడానికి గదిలోకి వెళ్ళిన సుదర్శనం జానకి మాటలు వినిపించి ఏమిటన్నట్లు చూశాడు.

"మీకేం మతిపోలేదు కదా! చుట్టం చూపుగా వచ్చింది కనకనా, ఎల్లకాలం, ఇక్కడే వుండే దానికోసం యింత ఖర్చేమిటి?" నిలదీసినట్లే అడిగింది.

జానకి మాటలు నిజమే. చెల్లెలి మీద అభిమానం, ఆ చెల్లెలు ఇంకలేదు అనే బాధ ఉన్నవాళ్ళు అయినా ఏ అచ్చటా ముచ్చటా తీర్చలేకపోయాననే ఆవేదన అతనికి నిజంగానే మతి లేకుండా చేశాయి. లేకపోతే జానకికి మాటమాత్రం అయినా చెప్పకుండా అంత ఖర్చు చేసేవాడుకాదు. జానకి హెచ్చరికతో మామూలు మనిషి అయిన సుదర్శనం మళ్ళీ ఎప్పుడూ అలాంటి తెలివితక్కువ పని చేయలేదు. కాని మంజుల మీద అభిమానం మాత్రం చంపుకోలేకపోయాడు. ఆ పిల్లని ఒక్కక్షణం అయినా వదిలేవాడు కాదు. అతనికి పిల్లలంటే అంత మోజు మమకారం వుందని అంతకుముందు ఎప్పుడూ ఊహా లేదు జానకి.

"ఓసారి మా వాళ్ళింటికి వెళ్ళి వస్తా" అని హఠాత్తుగా ఓ సాయంత్రం ప్రయాణం

అర్ధాంగి

అయిన జానకి రెండురోజులలోనే తిరిగి వస్తూ, ఓ ఏడెనిమిది ఏళ్ళ కుర్రాడిని కూడ వెంటపెట్టుకు వచ్చింది.

"ఈ అబ్బాయి యెవరు?" కాస్త ఆశ్చర్యంగానే అడిగాడు సుదర్శనం.

"మా అక్క కొడుకు శంకరం. మా బావ పోయిందగ్గర నుంచీ ఆ పంతులమ్మ ఉద్యోగంతో ఈ పిల్లల్ని పెంచలేక నానా అవస్థా పడుతోంది తను. ఒకడి బాధ్యత తప్పినా తప్పినట్లే అని తీసుకొచ్చాను. ఇక్కడే వుంటాడు. మనకి మాత్రం ఎవరున్నారు?"

"నేను మా చెల్లెలు కూతుర్ని చేరదీస్తున్నానని, నాతో పోటీకి తన అక్కకొడుకుని తీసుకొచ్చింది కాబోలు.." అనుకున్నాడు సుదర్శనం. అయినా పైకి మాత్రం ఏమీ అనలేదు.

ఎన్నిరోజులు గడిచినా ఆ పిల్లవాడి మీద అభిమానం అనేది ఏ కోశానా కలగలేదు. అతను మంజుల నాడిస్తున్నప్పుడు శంకరం వచ్చి ప్రక్కన నిలబడినా చూసీ చూడనట్లు వూరుకునేవాడు. అప్పటికీ వూరుకోలేక శంకరం ఏమైనా మాట్లాడిస్తే ముభావంగా సమాధానం చెప్పేవాడంతే. అతను మరీ అంత అంటీ ముట్టనట్లుగా వుండటం సహించలేని జానకి మధ్య మధ్య అనేది, "కాస్త దగ్గిరికి పిలిచి చనువు చేసుకోండి. వాడికసలే మిమ్మల్ని చూస్తే భయం, మీరు మరీ దూరంగా వుంటూంటే ఇంకా బెదిరిపోతాడు." అని

"ఆ చనువు ఏదో నువ్వే ఇస్తున్నావుగా నా వంతు కూడ."

అతని పెడసరం జవాబుతో వళ్ళు మండి నిజంగానే ఇద్దరు చేసే ముద్దు చేసింది జానకి. దాంతో శంకరం ఎందుకూ పనికిరాకుండా తయారయాడు. అయినా మొదట్లో జానకి ఏమీ అనలేదు. తరువాత అనాలనుకున్నా శంకరం ఆవిడ శక్తికి మించి పెరిగిపోయాడు.

ఇంట్లో విషయాలు అంతగా పట్టించుకునే రితిక పొందేదికాదు సుదర్శనానికి. కారణం—

"ఇందులో తప్పేముంది. నేను చేసిన సహాయానికి ప్రతిఫలం పుచ్చుకుంటున్నాను. అదీ వాళ్ళు సంతోషంగా ఇస్తున్నారు కనక." అని సర్దిచెప్పుకుంటూ వేలు పెట్టిన అలవాటు రానురాను మరి భయంకరమైన రూపంలో అతని మెడను చుట్టుకుంది.

దానిని వదుల్చుకునే మార్గం కనిపించలేదు. పరిస్థితి అలా వుండగా పై ఆఫీసరు కూతురు పెళ్ళి నిశ్చయమయింది. పదిహేను రోజులలోపల ఎలాగయినాసరే పది వేల రూపాయలు సమకూర్చి పెట్టమని చెప్పాడు ఆ అధికారి. సుదర్శనానికి తల తిరిగిపోయింది. అంత తక్కువ వ్యవధిలో అంత పెద్ద మొత్తం తను ఎక్కడ సంపాదించి పెట్టగలడు? తన స్వంతానికి ఏమీ మిగుల్చుకోకుండా అంతా అతనికే ఇద్దామన్నా అంత మొత్తం దొరకడం కష్టం కదా. ఇప్పుడేమని చెప్పటం, చెప్పినా అతను నమ్ముతాడా? గత్యంతరం లేక ప్రయత్నించి చూట్టానికే నిశ్చయించుకున్నాడు, ఎన్నో అవస్థలు పడ్డాడు. అయినా లాభం లేకపోయింది. తన చేతకాని తనానికి కోపం, పై ఆఫీసరు ముందు తల ఎత్తుకోలేకపోతాననే సిగ్గు అతనిలో ఒకలాంటి ప్రతీకారాన్ని పురికొల్పాయి. ఫలితంగా తన మార్గానికి అడ్డుగా వున్నవాళ్ళకి కాస్త బుద్ధి చెప్పి వదలాలనుకున్నాడు ఒకరోజు. ఆ రోజు అతని కింకా జ్ఞాపకం.......

* * *

రెండుగంటల సేపు పరిసరాలని విస్మరించి ఆ గతంలో పరిభ్రమిస్తున్న సుదర్శనంగారు హరీష్ కూడ, పనికుర్రాడి మాటలతో ప్రకృతంలోకి వచ్చారు.

"మీకు భోజనం ఎలా. హొటల్ నుంచి తెమ్మంటారా?" అంటున్నాడు వాడు గుమ్మంలో నిలబడి.

గోపాలం చెప్పినట్లు ఈయన జీవితంలో చేసిన దుష్కృత్యాలకి లెక్కలేనట్లుంది. వాటిని తలుచుకుంటేనే చాలు, ఈయన్ని చూస్తే అసహ్యం కోపం కలుగుతాయి. నాకేమిటో జాలి కూడ వేస్తోంది. ఏమైనా ఈయన్ని, యిలా దిక్కులేకుండా వదిలి వెళ్ళలేను— అని అప్పటికే నిశ్చయానికి వచ్చిన హరీష్,

"ఆ ఏర్పాట్లన్నీ నేను చూస్తాలే. నువ్వు త్వరగా వెళ్ళి కాసిని పాలు తీసుకురా." అని జేబులోంచి డబ్బు తీసియిచ్చి, అలమారులో వున్న ఫ్లాస్కు యిచ్చి పంపాడు.

నీరసంగా కొద్దిక్షణాలు కళ్ళు మూసుకుని కూర్చున్న సుదర్శనంగారు కళ్ళు తెరిచి హరీష్ వంక జాలిగా చూస్తూ,

"నా మీద యింత అభిమానం ఎందుకు బాబూ నీకు. నావాళ్ళు అని నేను భ్రమపడిన వాళ్ళంతా నన్ను ఒదిలి వెళ్ళిపోయారు.

ంకివాడు తను దయతో అనుగ్రహించిన వరాన్ని, అహంకారంతో కళ్ళు మూసుకుని పోయి వాలదన్నినందుకు ప్రాయశ్చిత్తంగా, నేను గర్వంగా నా వాళ్ళు అని చెప్పుకునే అదృష్టం లేకుండా చేశాడా భగవంతుడు." అన్నారు

హరీష్ వచ్చి మంచం మీదే కూర్చుని మృదువుగా ఆయన చెయ్యి నిమురుతూ, "మీరు ఇంక అలా ఎంత బాధపడినా లాభం ఏమీ లేదు చేసిన తప్పు తెలుసుకుని, జీవితంలో మళ్ళీ అలాంటి అవకాశం వచ్చినా మళ్ళీ మళ్ళీ అవే పొరబాట్లు చేయకుండా జాగ్రత్తపడుతూ గతాన్ని మరిచిపోడానికే ప్రయత్నించాలి " అంటూంటే,

"మరుపు.—అది ఈ జీవితంలో సాధ్యం కాదు బాబూ.. ఎంతటి తీవ్రమైన గాయమైనా కాలగతిలో మానిపోతుందంటారు. నిజమే కాలానికి ఆశక్తి వుండవొచ్చు. కాని గాయం మానినా మచ్చ అలాగే వుంటుంది. అంతేకాదు గాయం లోతు ఎక్కువైనప్పుడు మచ్చ కూడ స్ఫుటంగా, ఎప్పటికీ శరీరంలో కలిసిపోకుండా కనిపిస్తూనే వుంటుంది— శాంతని మరిచిపోవటం సాధ్యంకాదు ఒక్కొక్కప్పుడు బాధలో మరి పిచ్చివాడినయిపోయి "ఏ దేవతలైనా కరుణించి, ఒక్కసారి, ఒక్క క్షణం శాంత నాకు కనిపించేలా చేయగలిగితే, ఆవేశంలో నేనానాడు అన్నమాటలకి అర్థం లేదనీ, ఆమెలో అలాంటి మాలిన్యమూ, కళంకమూ లేవని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నానని చెప్పి, ఒక్కసారి ఆమె పాదాల మీద వాలి క్షమార్పణ కోరుకోవాలని పిస్తుంది" కాని ఆ అవకాశం ఈ జన్మలో నాకు రాదనీ, వీలయినంత త్వరగా నేను శాంత దగ్గరికి వెళ్ళగలిగితేనే అది సాధ్యం అవుతుందనీ నాకు తెలుసు. అయినా నేను పిరికివాడిని. ఆమె దగ్గరికి వెళ్ళే ధైర్యం నాకు లేకపోయింది." అన్నారు. ఆయన రెండు కళ్ళూ ఆగకుండా వర్షిస్తున్నాయి.

తలఎత్తి చూసిన హరీష్ గుండెలు బాధతో బరువెక్కిపోయాయి. "ఈ దురదృష్టవంతుడిని ఓదార్చటం ఎలా.. అసలు ఈయన హృదయానికి శాంతి అనేది కలుగుతుందా.. అయినా నాచేతనైన ప్రయత్నం చెయ్యాలి." అనుకుంటూ ఏదో చెప్పబోతూంటే, పనివాడు లోపలికి వచ్చి, ఫ్లాస్కు అక్కడ పెట్టి, రెండు గ్లాసులు కూడ తెచ్చిపెట్టి తన పని అయిపోయిందన్నట్లు వెళ్ళిపోయాడు.

అర్ధాంగి

హరీష్ ఒకగ్లాసు నిండా పాలు పోసి ఆయనకి అందివ్వబోతుంటే, "నా కన్ని వద్దు బాబూ. నువ్వు కూడా తీసుకో." అన్నారు దుప్పటి అంచుతో కళ్ళు ఒత్తుకుంటూ.

"మీరు తీసుకోండి ఇంకా వున్నాయి" అని గ్లాసు అందించాడు.

అసలే బలహీనంగా వున్న ఆయన చాల సేపు మాట్లాడి హైరాన పడటంతో నీరసంగా వుండి గ్లాసు పట్టుకున్న చేయి వణక సాగింది. హరీష్ గబుక్కున ముందుకు వచ్చి తను కూడ గ్లాసు పట్టుకుని ఆయన చేత త్రాగించాడు. ఎంతో ఆప్యాయంగా. అవి పాలు కాదు అమృతం అన్నంత తృప్తిగా సంతోషంగా వుంది ఆయనకి.

గ్లాసు కిటికీలో పెట్టివచ్చి, "మీరు కాస్సేపు పడుకోండి. నేను అన్ని ఏర్పాట్లు చేసి ఇప్పుడే వచ్చి మిమ్మల్ని తీసుకెడతాను." అని ఆయన్ని పడుకోబెట్టి తలగడలు సరిజేశాడు.

ఆ పన్లన్నీ అతను స్వయంగా చేస్తుంటే "మళ్ళీ వీడెక్కడికి పోయాడో," అన్నారాయన సిగ్గుతో చచ్చిపోతూ

"ఫరవాలేదు లెండి. ఇంకో గంటలో వాడి నౌకరీకి ఎలాగా స్వస్తి చెప్తాంగా." అని ఎలాంటి ఆలోచనలు పెట్టుకోకుండా విశ్రాంతిగా పడుకోమని మరోసారి హెచ్చరించి వెళ్ళిపోయాడు హరీష్.

* * *

ఫోను మ్రోగటంతో చేస్తున్న పని వదిలి వెళ్ళి రిసీవరు తీసుకుంది పద్మావతి. అవతల నించి కాంపౌండరు కంఠం పలికింది.

"డాక్టరుగారు ఇంట్లో వున్నారా?" అంటూ.

"లేదు రోజూ కంటే కూడ త్వరగా బయలుదేరేడే ఆస్పత్రికి రాలేదూ?"

"లేదండి. మొన్న సాయంత్రం కూడ వారు డిస్పెన్సరీకి రాలేదు. వచ్చిన వాళ్ళందరికీ నేనే ఏవో మందులిచ్చి పంపేశాను. నిన్న అంతా ఆ చింతపల్లి కేసుతో సరిపోయిందనుకోండి. కొన్ని అర్జంటు కేసులున్నాయి. మరికొంత మంది, డాక్టరుగార్నే కలుసుకోవాలంటున్నారు."

"మళ్ళీ చింతపల్లికే వెళ్ళాడేమో." అంది ఆలోచన మంచి తేరుకొని.

"లేదండి. అక్కడి పేషెంటు బాగా ఇంప్రూవ్ అవుతున్నాడని, ఈయన సలహా ప్రకారమే మందులు ఇంజక్షన్లు వాడుతున్నానని అక్కడి డాక్టరు మెసేజ్ పంపించారు ఇప్పుడే. వూళ్ళోనే ఎవరినైనా చూడ్డానికి వెళ్ళారేమో ఇంకా ఇంట్లోనే వున్నారేమోననుకుని ఫోను చేసి మిమ్మల్ని ట్రబుల్ చేశాను క్షమించండి."

"ఆ ఫరవాలేదు"

అలవాటుగా మాటలు వచ్చినా మనస్సు మాత్రం అక్కడలేదు. మొన్న సాయంకాలం, ఈ ఉదయం కూడ డిస్పెన్సరీకి వెళ్ళకుండా వీడు వెలిగిస్తున్న రాచకార్యాలేమున్నాయి అయినా అనవసర విషయాల్లో జోక్యం చేసుకునే మనిషి కాదే. స్నేహితుడికెవరికైనా ప్రమాదం వుంటే వెళ్ళి అక్కడే చాలసేపు కూర్చుండిపోతున్నాడేమో. ఆ సంగతి చెప్పే వెళ్ళవచ్చుగా, ఎన్నడూ లేనిది కొడుకు ప్రవర్తనకి కాస్త విసుక్కుంటూనే వంటింట్లోకి వెళ్ళిపోయింది పద్మావతి ...

"అమ్మా" పిలుపు విని ఏదో ఆలోచిస్తున్న ఆమె ఒకసారి వెనక్కితిరిగి చూసి,

"వచ్చావా! నీ కోసం అప్పుడే రెండుసార్లు ఫోన్ చేశాడు కాంపౌండరు. అర్జంటు కేసులేవో వున్నాయట" అంది చేతులు కడుక్కుంటూ. కొడుకు దగ్గర నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో వెళ్ళిపోయాడేమో అనుకుంటూనే వెనక్కితిరిగి చూసింది. గదిలో సోఫాలో కూర్చున్న హరీష్ కనిపించాడు. విస్తుపోతూ తడిచేతులు తుడుచుకుంటూ గదిలోకి వెళ్ళింది. హరీష్ కళ్ళు మూసుకొని సోఫాలో వెనక్కి వాలి వున్నాడు.

"ఏం హరీ, అలా వున్నావు. ఒంట్లో బాగుండలేదా?" అంటూ ఖంగారు పడుతూ కొడుకు నుదిటి మీద చేయివేసి చూసింది.

అలసటగా కళ్ళు తెరిచి, ఆప్యాయంగా తన నుదుటిని తాకిన చేతిని తన చేతులలోకి తీసుకుంటూ, "నాకేం లేదమ్మా ఊరికేనే అలా భయపడతా వేమిటి ఇలా కూర్చో." అని తన ప్రక్కనే చోటు చూపించాడు.

"ఏం లేదంటావేమిటి? మొహం అంతా వాడిపోతేను. నిన్న ఆ వూళ్ళో బాగా ఎండ దెబ్బ తగిలినట్లుంది. ఇవాళ్టికి కాస్త విశ్రాంతి అయినా తీసుకోకుండా ప్రొద్దున్నే మళ్ళీ బయలుదేరావు నీ ఆరోగ్యమైనా చూసుకోకుండా, ఇంత శ్రమపడటం ఎందుకు చెప్పు. కాఫీని పాలు తెస్తాను త్రాగుదువుగాని." అంది. వయస్సుకి మించిన

అనుభవం, పేరుప్రఖ్యాతులు గడిస్తున్న కొడుకుని చూసి గర్వంతో, వాత్సల్యంతో ఆమె కళ్ళు తృప్తిగా మెరుస్తున్నాయి.

"నా కిప్పుడేమీ వద్దమ్మా ఇలా కూర్చో నీకో సంగతి చెప్పాలి" అన్నాడు తల్లి చేయి వదలకుండానే.

తెల్లబోయింది పద్మావతి ఏదో చెప్పలేని భయంతో గుండె దడదడ లాడుతూండగా, బెదురు చూపులు చూస్తూ కొడుకు చెప్పబోయేది వినడానికి సిద్ధంగా అతని ప్రక్కనే కూర్చుంది

"మంజుల వాళ్ళ మామయ్య సుదర్శనం గారిని శరణాలయంలో చేర్పించాలమ్మా" అన్నాడు ఎలాంటి ఉపోద్ఘాతం లేకుండానే.

"ఏమిటి?" అంది తను విన్నది అర్థం కానట్లు.

"అదేనమ్మా. ఆ సుదర్శనంగారి మాటే. ఇప్పుడాయన ఒక అనాథ క్రిందే లెక్క."

"ఏం? వాళ్ళ వాళ్ళంతా ఏమయిపోయారు?" తల్లి కంఠంలో అంత నిర్లక్ష్యం వినుగుదల ఎన్నడూ ఎరగని హరీష్ ఇబ్బందిగా మొహంపెట్టి.

"ఏమో అభిప్రాయభేదాలు వచ్చి మంజుల విన్న వెళ్ళిపోయిందిట ఆ వెంటనే జానకి శంకరం కూడ వెళ్ళిపోయారు" అని ఆగి తల్లి జవాబు కోసం ఎదురు చూశాడు.

పద్మావతి తలవంచుకుని కూర్చుంది. ఏం మాట్లాడలేదు

"నేను ప్రొద్దున్నే అక్కడికే వెళ్ళాను. ఆయన దయనీయ స్థితి చూడగానే నాకు కళ్ళంట నీళ్ళు తిరిగాయి వ్యాధిగ్రస్తుడైన భర్తని అలా వంటరిగా దిక్కులేకుండా వదిలి వెళ్ళిపోడానికి ఆవిడ మనస్సెలా వప్పిందో నా వూహకి అందలేదు అమాటే ఆయనతో అన్నాను దాని మీద ఆయన తన కథంతా చెప్పుకొచ్చారు." అంటూ తను విన్నదంతా రెండు నిమిషాలలో చెప్పేశాడు గబగబా.


"ఆయన మొదటి భార్యని పెట్టిన బాధలూ, తరువాతకూడా చేసిన అక్రమాలు గురించి వింటూంటే, భగవంతుడు ఈయనకి ఆ లోకంలో ఎలాంటి శిక్ష విధిస్తాడా అనిపించింది మొదట. కాని తరువాత ఆలోచిస్తే, ఆ శిక్ష ఏదో ఈ లోకంలోనే ఆ జానకీదేవి వల్ల అనుభవించేశారనిపించింది ఆయన అమాటే అన్నారు చేసిన తప్పులకి సిగ్గుతో పశ్చాత్తాపంతో ఆయనలో అణువణువు దహించుకుపోతూండగా, "నేను చేసిన పాపానికి నిష్కృతి లేదు బాబూ, నాకీ శిక్ష చాలదు." అంటూ విలపిస్తున్నారు.

అయినా ఆయన పాపపుణ్యాల ప్రసక్తి నా కనవసరం. రోగగ్రస్థులకి వైద్యసహాయం చేయడం నా వృత్తి ధర్మం. అందులోనూ ఈయన నా పేషెంటు. ఆయనని పరిపూర్ణమైన ఆరోగ్యవంతుడుగా చేసే భారం నాది అనిపించింది. అందుకే శరణాలయంలో చేర్పించి వైద్యం చేయిద్దామనుకుంటున్నాను.

"ఏమ్మా, మాట్లాడవు. ఒకప్పుడు ఆయన చాల డబ్బు సంపాదించిన మాట వాస్తవమే అయినా, అది అంతా జానకి పేరనే బ్యాంకిలో వుంది. డబ్బంతా తీసుకుని ఆవిడ శంకరంతో పాటు వెళ్ళిపోయింది ఇంక ఇప్పుడు ఆయన చేతిలో దమ్మిడీ కూడ లేదు. ఇంక రెండు రోజులు పోతే ఆయనకి తల దాచుకోడానికి స్థలం కూడ వుండదు. పరిస్థితులన్నీ చూస్తూ ఆయన్ని అలా వదిలేయలేక పోయాను. వెంటనే తీసుకొచ్చి శరణాలయంలో చేర్పించాలనుకున్నాను. నువ్వు ఏమీ అనవని తెలిసినా, నువ్వు దానికి ట్రస్టీవి కనుక ముందుగా చెప్పటం నాబాధ్యత అనిపించింది. ఏమంటావు. మేనేజరు గారికి చెప్పి ఆ ఫారమ్సు అవి ఫిలప్ చేసి, ఆయన్ని ఇప్పుడే తీసుకొస్తాను." చెప్పటం ఆపి తల్లి సమాధానం కోసం చూశాడు.

పద్మావతి మౌనంగా, తలవంచుకునే కొద్దిగా ప్రక్కకి తిరిగి కళ్ళు వత్తుకుంది. అది హరీష్ కంట పడింది.

"నీకు ఆ గొడవంతా చెప్పి కష్టం కలిగించా నమ్మా నీది మరీ జాలి గుండె అనీ, ఎవరు బాధపడుతున్నారని విన్నా సహించలేవని తెలిసి కూడ అనవసరంగా ఆ గాథంతా చెప్పాను ప్చ్. అది విన్న



నా మనస్సే ఏమిటోగా అయిపోయి....."

"ఆయన్ని శరణాలయంలో చేర్పించటం నా కిష్టంలేదు." చివరికి గొంతు పెగల్చుకుని అంది పద్మావతి.

"అదేమిటమ్మా! ఆయన కిప్పుడు చేతిలో పైసా కాని, నా అన్న వ్యక్తికాని లేరని చెప్పాను కదూ. అన్నీ తెలిసికూడ మన చేతిలో వున్న సహాయం అయినా చేయలేక పోవడం......"

"అహ. అదికాదు. ఆయన్ని మన ఇంట్లోనే వుంచి వైద్యం చేయలేవా హరీ?" ఎడతెగకుండా ప్రవహిస్తున్న కన్నీళ్ళు ఒత్తుకుంటూ అర్థిస్తున్నట్లు అడిగింది విస్తుపోయాడు హరీష్.

"అదెలాగమ్మా. ఎంతో మంది వ్యాధి గ్రస్థుల్ని, అనాధల్ని చూస్తూంటాం. చేతిలోవున్న పని కనక వారికి ఉచితంగా చికిత్స చేయడం, అవసరం అయితే శరణాలయంలో వసతి కల్పించటం చేయగలుగు తున్నాం. అంతకు మించి ఇంకా ఏదో చేయాలనుకోటం, వాళ్ళని తీసుకొచ్చి యింట్లోనే పెట్టుకోవాలనుకోటం— అది ఎలా సాధ్యం అవుతుందమ్మా?"


పద్మావతి మాట్లాడ లేదు.

"అసలు వాళ్ళకీ మనకీ ఏమీ సంబంధం లేదు. కనీసం దూరపు బంధుత్వం అయినా లేదు. ఈ ఆరు నెలల నించీ ఆయన్ని ట్రీట్ చేస్తున్న అనుబంధం ఒక్కటే నన్ను ఆయనకి దగ్గరచేసింది."

రెండు చేతులలోనూ మొహం దాచుకుని విలపిస్తున్న తల్లిని చూసి దిగ్భ్రమ చెందుతూ, చెప్పటం ఆపి, "ఏమిటమ్మా యిది" అన్నాడు దగ్గరగా జరిగి తల్లి భుజాల చుట్టూ చేయివేసి. తనను తాను నిగ్రహించుకోలేని పద్మావతి చటుక్కున కొడుకు వడిలో వాలిపోయి గుండెలు కుమిలి పోయేలా దుఃఖించింది.

"నాకేం తెలియటం లేదమ్మా— ఎవరికోసం నువ్వింత బాధపడుతున్నావు— వాళ్ళు నీకిదివరకు తెలుసా? ఆశాంత నీకేమైనా బంధువా? చెప్పమ్మా. చెప్పకుండా నీలో నువ్వే కుమిలి పోతుంటే నాకెలా తెలుస్తుంది?" అనునయింగా తల్లి మొహం తన వేపుకి తిప్పుకోబోయాడు.

(సశేషం)


ఇవాళ తన పుట్టినరోజు, పండుగా కలిసొచ్చాయి కదా - పోనీలే పాపం అని ఈ పూట నేనే వంట చేస్తానండి - అన్నీ
రూపాయి ఎక్కువేననుకోండీ కానీ ఈ రోజు పండుగ కదా - కాస్త పెందరాళే ఇంటికి చేరుదామనీ
ఈ సినిమా చాలా చవగా తక్కువ బడ్జెట్‌లో తీశారట
మా ప్రసారలోపం లేదనీ, ఈ గానం చేస్తున్నావిడ పాటే అంతనీ శ్రోతలకు మనవి
వంటంతా మాడిపోయింది
ఊఁ
పాలు కూడా తోడువేశా
ఊఁ -
అలా సినిమాకెళ్లొస్తా
ఊఁ -
!
ఇదిగో మిమ్మల్నే ఇలారండి -


'చందమామ లాంటి నీ మొహం చూస్తే యుగాలు క్షణాల్లా,' అన్న డైలాగు మార్చాలి కవిగారూ ఇవాళ చవితి - గుర్తుందా-
దూరపు చుట్టం:- ఈ మధ్యనే మా దగ్గర అప్పు పుచ్చుకున్న దగ్గర చుట్టం.
మీ ఆయనా!! మొన్నటి చవితి నాడే డిశ్చార్జి చేసేశామండీ-
మరేం ఫరవాలేదు తినరా తమ్ముడూ- ఉండ్రాం ముక్కలు కాస్త గట్టి పడ్డట్టున్నాయి-
అదీ- ఆయన బడాయి
సరిగ్గా చవితి నాడే పెట్టాలా ఈ ప్రయాణం! పైగా రాత్రి!



తొలగిన తెరలు

పింగళి సుశీలాదేవి

ఆఫీసుకు వెళ్ళాలని తొందర తొందరగా తయారవుతూంది రమ. "అన్నం వడ్డించాను రామ్మా" అంటూ పిలుపు వచ్చింది వంటింట్లోంచి.

గబగబా నోట్లో మెతుకులు వేసుకొంటున్న రమను చూసి, "ఏమ్మా అంత తొందర?" కాస్త స్తిమితంగా కూర్చొని భోంచేయ్యి, మళ్లీ పాయంకాలానికి వచ్చేది. టిఫిను కూడా తీసుకెళ్ళవు. టిఫిను పట్టుకెళ్ళటము కూడా నామర్దే. ఏమిటో ఈ కాలం పిల్లల నాజూకులు" గొణుక్కుంటున్నది బామ్మ.

బామ్మ మాటలకు నవ్వు వచ్చింది రమకు "ఏం లేదు బామ్మా. ఇవ్వాళ మా ఆఫీసుకు క్రొత్త ఆఫీసరొస్తున్నాడు. అందుకని కాస్త ముందరే వెళ్ళాలని" గబగబా చేయి కడుక్కొని లేచింది రమ.

ఆఫీసులో తన సీట్లో కూర్చొని నిన్న ఒదిలి పెట్టిన డ్రాఫ్టు, చూసుకొంటున్నది రమ.

ఇంతలో ఆఫీసరుగారి జీపు ఆఫీసు ముందు వచ్చి ఆగింది. ఆఫీసరు గారు ఆఫీసులోకి అడుగు పెట్టారు. అందరూ లేచి విష్ చేశారు రమ కూడా రాసుకొంటున్నదల్లా లేచి విష్ చేసింది. "ఎవరూ?" రమ మనస్సులో ఆశ్చర్యం, దిగ్భ్రమ కలిగింది ఒక్కసారిగా! అమాంతం షాక్ తగిలిన దానిలా చూస్తూ కొయ్యబారి పోయింది. ఆఫీసరు కూడా అదే స్థితిలో నున్నారు ఆఫీసులో స్టాఫ్ అంతా ఏమిటో అర్థంకాక ఆశ్చర్యంతో తిలకిస్తున్నారు వీళ్లిద్దరినీ. కొంతసేపటికి తేరుకొని ఆఫీసరుగారు తన రూమ్ లోకి వెళ్లిపోయారు.

రమ కూర్చొని వర్క్ చేస్తున్నదన్న మాటేగాని మనసంతా చీకాకుతోనిండిపోయి అయోమయంగా తయారయ్యింది. తలపోటు కూడా ప్రారంభమయినట్లుగా వుంది మనసునిండా వెనుకటి ఆలోచనలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నయ్. డ్రాఫ్టు నిండా తప్పులు పడుతున్నయ్. ఇక పని సాగదనుకొని సెలవురాసి ప్రక్కనున్న క్లర్క్‌కుఇచ్చి తిన్నగా ఇంటిదారిపట్టింది.

ఇంటికి వెళ్ళుతున్న రమ మస్తిష్కంలోని ఆలోచనలు ఐదు ఏండ్ల వెనుకకు పరుగెత్తినయ్.

"ఐ. ఏ. యస్. పరీక్షకు వెళ్లిన వాడు, ముందు ముందు కలెక్టరవబోయే వాడు తనకు అల్లుడు కాబోతున్నాడని నాన్న చాలా సంతోషించాడు తను కూడా అంత పెద్ద పదవిలో నున్నవాడు ఎక్కువ కట్నాని కాశపడకుండా తనను చూడంగానే పెళ్లికి వప్పుకొన్నందుకు చాలా సంతోషించి, మనస్సులోనే ఎన్నో ధన్యవాదా లర్పించింది అతని ఉదారబుద్ధికి రమ. ఆరోజు మొదటిరాత్రి. తన కిష్టమయిన రోజారంగు రిబ్బన్లతో రెండు జడలూ వేసుకొని, ఒక ప్రక్క మల్లెపూలు పెట్టుకొని, నీలి అంచులుగల పాము కుబుసములాంటి తెల్లని షిఫాన్ చీరా, దానిమీద ఆదేరంగు బ్లవుజు వేసుకొని, ఎన్నో వూహలతో, మధురమైన కోర్కెలతో నునుసిగ్గు దొంతరలు పెనవేసుకొనిరాగా భారంగా అడుగులువేస్తూ గదిలో అడుగు పెట్టింది రమ గదిలో సోఫాలో కూర్చొని అగరువత్తుల పొగలో సిగరెట్ పొగలను కలుపుతూ పుస్తకము చదువుతూన్న శ్రీకాంత్ తలెత్తి చూశాడు రమని. శ్రీకాంత్

తలెత్తి చూడటంతో అక్కడే నిలబడి పోయింది కాలి బొటనవ్రేలితో నేలరాస్తూ రమ. శ్రీకాంత్ లేచివచ్చి రెండు భుజాలు పట్టుకొని నడిపించుకొంటూవచ్చి సిగ్గుతో తలవంచుకుపోయిన రమ సిరస్సును తన మునివ్రేళ్లతో పైకి ఎత్తాడు

"రమా ఏమిటీవేషం, ఇంకా చిన్న పిల్లలాగా జడనిండా మల్లెపూలతో తెల్లని జరీ చీరెతో లక్ష్మీదేవిలాగా సాక్షాత్కరిస్తావనుకొన్న ఈ "కాంత్"కు నిరాశ కల్గించావు ఆగిపోయాడు.

రమ అభిమానం దెబ్బతింది తన ఇష్టాలకు వ్యతిరేకంగా ఇంట్లో ఎవ్వరూ వ్యవహరించేవారు కాదు ఆఖరుకు నాన్నగారు కూడా ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. అన్నయ్య సరేసరి. తను ఒక్కతే గారాబు చెల్లెలవటం వలన అన్నయ్య కూడా ప్రేమతో అపురూపంగా చూసుకొనేవాడు తనను అటువంటిది ఇప్పుడు ఒకరి ఇష్ట ప్రకారంగా, వాళ్ల చేతిలో కీలు బొమ్మ లాగా, వాళ్ల క్రింది బానిసలాగా, ఇక వూహించలేక పోయింది. కండ్లనిండా నీరు క్రమ్ముకుంది.

శ్రీకాంత్ గబగబా తన పెట్టె వద్దకు వెళ్లి ఒక పాకెట్ తెచ్చాడు "రమా ఇందులో ఏముందో చూడు నీకోసం ఏం తెచ్చానో"

రమ పాకెట్ విప్పి చూసింది. అందులో జరీతో మెరిసిపోతున్న తెల్లని కంచి పట్టు చీరె.

"రమా తొందరగా వెళ్లి ఆదుస్తులు మార్చుకొని ఈ వేషం తీసివేసేయ్. ఈ చీరెలో నేను వూహించిన నీ అందమన్ను పరవసింప జేయాలి. వూ, త్వరగా వెళ్ళు ప్లీజ్! మధురమైన క్షణాలు వృధా చేయకు. ఈ రోజుకోసం ఎన్ని కలలు కన్నానో తెలుసా, ఇన్ని రోజుల నుండీ ప్రయత్నించగా ఇప్పుడు సెలవు దొరికింది మధురమైన ఈ క్షణాలు నాకు తృప్తిగా ఆనందాన్నిచ్చేవిగా ఉండాలి. వెళ్ళు" ఆదేశించాడు శ్రీకాంత్

బయటికివచ్చి రెండు జడలు విప్పదీసి ఒక్కజడ వేసుకొంటున్న తన్ను చూచి, 'అన్నగారి అభిమతమా" మేము చెపితే విన్నావూ?" అపహాస్యం చేసింది వదిన.

వదిన హృదయంమీద వాలి నిశ్శబ్దంగా రోదించింది రమ "ఛ ఏమిటా పిచ్చివేళ్లు" అంటూ కోప్పడి ముస్తాబు చేసింది వదిన.

తను పుట్టి పెరిగిన పరిసరాలను వదిలి తనవారందరినీ వదలి, మరియొక వ్యక్తి జీవితముతో బంధించిన తన జీవితమునకు భవిష్యత్తులో పునాదులు వేసుకొనుటకు, అతనితో కలిసి, అందరికీ వీడ్కోలు చెప్పుతూ రైలు ఎక్కింది రమ

ఒకరోజు శ్రీకాంత్ ఆఫీసునుండి హడావుడిగావస్తూ "రమా, మా స్నేహితులందరమూ కలిసి రామప్పకు పిక్‌నిక్ ప్రోగ్రాము వేసుకొన్నాము వాళ్ళు వారి వారి భార్యలతో కూడా వస్తున్నారు మరి నీవు కూడా రెడీ అవ్వాలి ఈ పూటనే వెళ్లి ఈ రాత్రికి అక్కడ ట్రావెలర్స్ బంగళాలో బస చేస్తాము. రాత్రికి హంటింగ్‌ప్రోగ్రాము ఉంది ఆ కొండమాటున కీకారణ్యం, ఆ నిశ్శబ్ద వాతావరణంలోని కీచురాళ్ల సంగీతం, హంటరు ధ్వనికి భయపడి పారిపోయె అడవి జంతువులు, ఎంత ఇంట్రెస్ట్‌గా ఉంటుందనీ వూ కానీ," అంటూ తొందరపెట్టాడు.

మర్నాడు ప్రొద్దున కాఫీ టిఫెన్లు అవి అయ్యాక అందరూ ఖబుర్లలోకిదిగారు. మాటల సందర్భములో తనకు పాటలు వచ్చుని, ఇండియన్ నైటింగేల్, లతా మంగేష్కర్ పాటకూడా మా రమపాటక్రింద రద్దేనని చెప్పాడు

ఇకనేం పాడించండంటూ అందరూ బలవంత పెట్టారు కానీ ఆ సమయంలో తనకు పాడాలనిపించలేదు అసలు ఎప్పుడయినా అంటే తనకు ఇష్టమయినపుడు, ఆనందంగా ఉన్నపుడు తెలియకుండానే పాడుకొంటూ ఉంటుంది. బలవంతంగా పాడాలంటే తనకు చాలా కష్టంగా ఉంటుంది. "పాడలేను" అని తప్పించుకొంది. కానీ శ్రీకాంత్ ముఖంలో రంగులు మారటము గమనించింది రమ.

"చేసేదిలేక ఇష్టంలేకపోయినాసరే మనసును సరిపెట్టుకొని శ్రీకాంత్ కిష్టమయిన "చందన చర్చిత' అష్టపదిని అందుకొన్నది. అందరూ పాట చాలా బాగుందనీ, అన్ని విద్యలలోను అపర సరస్వతీ దేవిలాంటి భార్యను కలిగియుండటము శ్రీకాంత్ అదృష్టమని చాలా పొగిడారు

కానీ ఇంటికి వచ్చిన తరువాత శ్రీకాంత్ చేత చీవాట్లు తప్పలేదు తనకు సభ్యత తెలియదన్నాడు అందరిముందరా తను చెప్పగానే పాట పాడక తనను ఇన్‌సల్టు చేశావన్నాడు. బి. ఏ. డిగ్రీ ఉండంగానేసరా! కొంచెము సభ్యతా, సంస్కారము నేర్చుకోవాలన్నాడు. అయినా తను నోరెత్తలేదు. నోట్లో పమిట చెంగు కుక్కుకుని కండ్లనుండి కాల్వలా కన్నీరు కారుస్తున్న తన్ను అసహ్యంగా చూస్తూ ఆఫీసుకు వెళ్లిపోయాడు ఆ నాలుగు గోడల మధ్యగల ఆ ఒంటరి వాతావరణంలో తన మనసు ఎంతగానో క్షోభించింది.

ప్రతిదీ తన ఇష్టము వచ్చినట్లుగానే చేస్తున్నా, తన ఇష్టాలకు పూర్తిగా రమను దిద్దుకోవాలని తాపత్రయపడేవాడు శ్రీకాంత్. అడపా దడపా స్వాతిజల్లులలాంటి శ్రీకాంత్ అభిరుచులతో రమ మనస్సు పూర్తిగా సహనాన్ని కోల్పోయింది.

ఒకరోజు అన్నం తింటున్న శ్రీకాంత్ "రమా ఈ కూర ఇలా వండద్దని నీకు చెప్పలా. వేపుడు చేయమంటే కూర ఎందుకు చేశావు?"

శ్రీకాంత్ కేకతో బూట్లు తుడుస్తున్న రమ గుండెల్లో రైళ్లు పరుగెత్తినయ్. అయినా ధైర్యాన్ని తెచ్చుకొంది. ఎప్పుడూ తను వేపుడే చేసేది. కానీ అలాగ వండితే తనకు ఇష్టం. అమ్మ ఎప్పుడూ కూరనే వండుతుండేది తన కిష్టమని ఈ ఒక్కసారికి అలాగ వండుదామని కూరచేసింది. కనీసం తనకు ఈ ఇంట్లో తన కిష్టమయిన కూర వండుకొని తినే స్వతంత్రం కూడాలేదు. తను కేవలం ఒక యంత్రం. శ్రీకాంత్ ఎటు మరనాక్కితే ఆవిధంగా తయారవ్వాలి తను.

ధైర్యం తెచ్చుకొని వంటింటి గుమ్మం దగ్గిర నిలబడి 'ఎప్పుడూ వేపుడే చేస్తున్నా కాబట్టి ఈ ఒక్కసారికి ఇలాగ వండాను' అంది.

"అలా చెయ్యొద్దు అని నీకు ఎన్నిసార్లు చెప్పాలి?" శ్రీకాంత్ గద్దించాడు. తనలోని వోర్పు నశించింది. ఏమయినాసరే తను ఇవాళ గట్టిగా మాట్లాడాలనుకొంది.

"ఏం అలా చేస్తేనే నా కిష్టం. ప్రతిరోజూ మీకిష్టమయిన విధంగానే చేస్తున్నాగదా! నా కోసం ఈ ఒక్కరోజుకు వోర్చుకోలేరూ?"

"స్కౌండ్రల్ మాటకు మాటా రెట్టించటమూనా?" అన్నం ముందునుంచి లేచి చెంప చెళ్ళుమనిపించాడు. "ఏం చూసుకొని నీ కింత పొగరు? బి. ఏ. చదువుకొన్నాననీ, నా అంతట నేను పోషించుకోగల శక్తి ఉందనీ గర్వంతో మాట్లాడుతున్నావా? అదీ తెలుస్తుంది. మర్యాదగా

ఉండేవారికే ఈ ఇంట్లో స్థానం". గబ గబా బట్టలు వేసుకొని బయటకు వెళ్ళి పోయాడు.

దుఃఖం కట్టలు త్రెంచుకొని ప్రవహించింది. తనకు మర్యాద లేదట. బి. ఏ. డిగ్రీ చూసుకొని గర్వమట అంటే తను అమర్యాదగా ప్రవర్తించినట్లూ, తనకు ఈ ఇంట్లో స్థానం లేదనేనా వారి అభిప్రాయం. వారన్నట్లు తనను తను పోషించుకొనే శక్తి లేదా తన దగ్గిర. గబగబా ఒక ఉత్తరము వ్రాసి టేబుల్‌మీద పెట్టి, తను వూరి కెళ్ళినట్లు అయ్యగారితో చెప్పమని నౌకరుతో చెప్పిబయలు దేరింది.

అకస్మాత్తుగా వచ్చిన తన్ను చూసి ఇంట్లో వాళ్ళందరూ ఆశ్చర్యపోయారు నాన్నగారు విషయం గ్రహించుకొని, ఏదో ఇద్దరి మధ్యా తగాదా వచ్చినంతమాత్రము వనే తొందరపడి ఇలా రాగూడదని, మగ వాడు అతవేదయినా అంటే వోర్చుకోవాలి గానీ ఇలా చెప్పకుండా రావచ్చునా? మళ్ళీ అతనివద్ద దిగవిడిచివస్తా పద అంటూ కోప్పడ్డారు ఏమయినాసరే తను వెళ్ళనని మొండికేసింది. "అంతగా అయితే అతను వచ్చి తీసుకెళ్ళినపుడే వెళుతుంది, అసలే దాని మనసు బాగోలేక ఇలా వచ్చిన పిల్లను మీరు మరీ సతాయిస్తారేమండీ" అంటూ తన బాధను అర్థం చేసుకొన్న అమ్మ సమర్థించింది. నాన్నగారు కొంచెం శాంతించారు

వూరికే ఉండలేక ఎన్నాళ్ళు పుట్టింట్లో ఉంటుందని అడిగే ఇరుగూ పొరుగూ

తొలగిన తెరలు

అమ్మలక్కలకు అమ్మ బాధపడుతూ చెప్పే సమాధానాలు తనకు బాధనూ, విసుగునూ కల్గిస్తూండేవి. అస్తమానం ఇంట్లో ఒంటరిగా కూర్చుంటే, ఏదో పోగొట్టు కొన్నదానిలా దిగులుగా అనిపించేది. తన స్నేహితులంతా పెళ్ళిళ్ళయి అత్తారిళ్ళకు పోయి వారి భర్తలతో వారు సుఖంగా కాపురాలు చేసుకొంటున్నారు. కొందరు పెళ్ళిళ్ళుకాక ఉద్యోగాలు చేస్తున్నారు తన బ్రతుకే ఇలా నడి సముద్రంలో నావ లాగా తయారయ్యింది తలచుకొంటే ఏదో నిరాశా నిస్పృహ తనను ఆవరించాయి. ప్రొద్దుపోవటానికి ఏదయినా కాలక్షేప మయితే బాగుణ్ణు అనిపించింది. చివరకు ఏదైనా ఉద్యోగం చేద్దామని ఒకటే, రెండు ఉద్యోగాలకు అప్లికేషన్లు పెట్టింది.

ఇంటర్వ్యూకు రమ్మని కాల్ వచ్చింది. నాన్నగారివద్దకువెళ్ళి తను వెళుతానంది. నాన్నగారు మండిపడ్డారు "మేమేమీ అంత గతిమాలినవాళ్ళమనుకొన్నావా! నిన్ను పోషించే శక్తి మాదగ్గిరలేదా!" అని ఇక లాభం లేదు అనుకొని అన్నయ్య వద్దకువెళ్ళి తన అవస్థనంతా వెళ్ళగక్కుకుంది "అస్తమానం ఇంట్లోకూర్చుంటే తనకు ఏమీ తోచటం లేదనీ, ఇరుగూ పొరుగూ అమ్మ లక్కల బాధ తను పడ లేక పోతున్నాననీను."

అన్నయ్య ఆలోచించి "అయితే శ్రీకాంత్‌వద్దకు వెళ్ళే ఉద్దేశ్యమే లేదా



నీకు" అన్నాడు.

"నా సంగతి నీకు తెలిసే అడుగుతున్నావుకదు అన్నయ్యా! ఆయనే ఒక్క ఉత్తరం కూడా వ్రాయకుండా అంత బెట్టుగా ఉన్నప్పుడు ఇక మనమేనా"

"సరే నీ ఇష్టమమ్మా. నిన్ను పోషించటం మాకు భారంకాదు కానీ ఇలా గయితే నీ జీవితం, నీ కాపురం ఏమవుతుందమ్మా. ఆలోచించు" అన్నాడు.

"అన్నయ్యా పెళ్ళి కానివాళ్ళు నా ఈడువాళ్ళు ఎంతమంది ఉద్యోగాలు చేసుకొంటూ బ్రతకటంలేదు? అలాగే నేనూ నా జీవితాన్ని గడుపుదామనుకొంటు న్నాను...."

చివరకు ఎలాగో ఒప్పుకొన్నాడు అన్నయ్య. ఎలాగో ఒకలాగు నాన్నగారిని ఒప్పించాడు ఇంటర్వ్యూలో సెలక్టయింది. ఉద్యోగంలో ప్రవేశించింది. మొన్న ఈ మధ్యనే నాన్నగారికి ట్రాన్స్‌ఫరయి అందరూ బందరు వెళ్ళిపోయారు అన్నయ్య నాగార్జునసాగర్‌లో ఇంజనీరుగా పని చేస్తున్నాడు వదినకూడా అన్నయ్యవద్దకు వెళ్ళిపోయింది

తను మాత్రము ఉద్యోగము వదిలిపెట్టను అని మొండికేయుటమువలన బామ్మను మాత్రం తనకు తోడుగా ఉంచి వెళ్ళి పోయారు

ఆలోచనలతో ఇంటికి వచ్చింది రమ.

"ఏమ్మా అప్పుడే వచ్చావు?" నావ మీద పడుకొన్న బామ్మ ప్రశ్నించింది,

"ఏంలేదు బామ్మ. ఇవ్వాళ సెలవు పెట్టివచ్చాను" అంది జోళ్ళువిడుస్తూ. ఇంతలో ఆఫీసు ప్యూను సైకిలుమీద వచ్చాడు "అయ్యగారు మీ సెలవు మంజూరు చేయరట. మిమ్మల్ని వెంటనే పిల్చుకురమ్మన్నారు."

"నా ఒంట్లో అసలేం బాగోలేదు. నేను ఇప్పుడు ఆఫీసుకు వచ్చి పనిచేసే స్థితిలో లేను నా కీ ఉద్యోగము లేక పోయినాసరే! వెళ్ళు ఆ మాటే చెప్పు మీ ఆఫీసరుతో" విసురుగా లోపలి వెళ్ళిపోయింది రమ

ప్యూన్ వెళ్ళిపోయాడు.

బామ్మకు ఇదంతా ఏమిటో అర్థం కాలేదు అయినా ఆఫీసు గొడవ తన కెందుకులే అనుకొని గీతాపారాయణలో మునిగిపోయింది బామ్మ

"ఇంటికి వచ్చిన రమకు మనసంతా

తొలగిన తెరలు

అల్లకల్లోలమైపోయింది. ఎటూతోచటం లేదు కలెక్టరు శ్రీకాంత్ అంటేవారేనా! ఎవరో అనుకొన్నాను ఆ పేర్లుగలవాళ్లు ఎంతమందయినా ఉండచ్చుగదా! అనుకొంది. కానీ తన భర్త శ్రీకాంత్ తన ఆఫీసుకు ఆఫీసరుగా వచ్చాడని తెలిసేప్పటికి పరిస్థితి అయోమయంగా తయారయ్యింది. తను ఇక రేపటినుండి ఆఫీసుకు వెళ్లటమా మానటమా. ఆయన ఆఫీసరు. ఆయనక్రింద తను ఒక చిన్న గుమాస్తా. తనమీద తప్పులువెదకి తనను ఉద్యోగములోనుండి తీసివేయడుగదా అదీ చూద్దాము. మనసు పరిపరివిధాల పోతున్నది. ఏమయినా సరే ఉద్యోగము ఎందుకు వదులుకోవాలి? తనలో బలహీనతను చూచి శ్రీకాంత్ మరికాస్త హేళన చేయడుకదా! ఏమయినాసరే ఉద్యోగము వదులుకోగూడదనుకొంది.

మరునాడు మామూలుగానే ఆఫీసుకు వెళ్లి తన పనిలో నిమగ్నురాలైంది రమ

"అయ్యగారు రమ్మంటున్నారు మిమ్మల్ని" జవానువచ్చి చెప్పి వెళ్లాడు.

గుండెల్లో రైళ్లు పరుగెత్తినయ్. తడబడే కాళ్లతో ఆఫీసరు రూమ్‌కేసి నడిచింది రమ.

"కూర్చోండి" అన్నాడు శ్రీకాంత్ చిరునవ్వుతో రమను చూసి.

"కూర్చోండి" ఎవరో పరాయివ్యక్తిలాగా మాట్లాడుతున్నాడు. అవును ఇప్పుడు తనకి అతనికిగల సంబంధ మేమిటి? తను ఏనాడయితే అతనితో చెప్పకుండా ఇల్లువదలి వచ్చిందో ఆనాడే అతనికి తనకుగల సంబంధం విడిపోయిందని మనసును సరిపెట్టుకుంది రమ

"ఏమిటి ఆలోచిస్తున్నారు?"

తిరిగి సమాధానము రాలేదు రమనుండి.

"చూడండి ఆఫీసర్ వచ్చిన రోజునే సెలవు పెట్టకూడదని మీకు తెలియదా? ఇంటికి కబురు చేసినా కూడా రావని తిరిగిపంపారు. అదీకాక ఈ డ్రాఫ్టు నిండా తప్పులే! పనిచేసేటప్పుడు కొంచెం జాగ్రత్తగా చెయ్యాలి. ఏదో ఆడవాళ్లం మేము కూడా ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలా అనుకొంటున్నారేమో? ఉద్యోగం విషయంలో ఆడవాళ్లకయినా మొగవాళ్లకయినా ఉద్యోగ ధర్మాలు ఉద్యోగ ధర్మాలే. అవి అతిక్రమించిననాడు ఉద్యోగానికి నీళ్లొదులుకోవలసి వస్తుంది. మీకు ఇంకా క్రొత్త లాగుంది" ఒక క్రొత్త వ్యక్తిని మందలించినట్లే మందలించాడు శ్రీకాంత్.

"థాంక్స్" అంటూ ఇవతలకువచ్చింది రమ

ఆఫీసర్ చీవాట్లతో రమ ముఖం ఎలా ఉందో అని చూడటానికి ఉబలాటపడుతున్న ఆఫీస్‌స్టాఫ్ కళ్లన్నీ రమ వైపుకు ఒక్కసారిగా తిరిగాయి

మౌనంగా తలవంచుకొని తన సీటు వద్దకు వెళ్లిపోయింది రమ రోజులు గడుస్తున్నాయి యాంత్రికంగా ఆఫీసుకు వెడుతున్నది వస్తున్నది రమ.

శ్రీకాంత్ అప్పుడప్పుడు రమను ఏదో పనున్నట్లుగానే తన రూముకు పిలిపించేవాడు ఆఫీసు విషయాలనుగూర్చి మాట్లాడేవాడు. ఒక్కొక్కసారి అతను ఏదో చెప్పబోయేట్లుండేవాడు ఆఫీసర్, రమ ఇతర వ్యక్తుల్లాగానే ప్రవర్తించేవారు ఆఫీసులో.

బామ్మ, అమ్మా నాన్న దగ్గిరికి వెళ్లి వారం రోజులు కావస్తోంది. ఇంకారాలేదు. ఆఫీసునుండి ఇంటికి వచ్చిన రమకు ఏమీ తోచలేదు. కాస్సేపు అలా శ్రీదేవి వాళ్లింటికి వెళ్లివద్దామని బయలుదేరింది అక్కడికి వెళ్లితే శ్రీదేవిలేదు. సినిమాకు వెళ్లిందనిచెప్పింది వాళ్ల అమ్మ చేసేదిలేక ఇంటికి తిరుగుముఖం పట్టింది రమ. అనుకోకుండా అప్రయత్నంగానే పార్కులోకి దారి తీసినయ్ రమకాళ్లు.

కాసేపు కూర్చొని వెళ్లచ్చులే అనుకొని ఒకచోట పచ్చిక బయలుమీద కూలబడింది. పార్కులోని రకరకాల మనుష్యులను చూస్తూ. మైకులోనుండి సన్నగా సంగీతం వినవస్తున్నది. మనస్సుకు ప్రశాంతంగా చాలా హాయిగా ఉన్నట్లనిపించింది.

ఇంతలో ఎవరో మాట్లాడుతూ వస్తూన్నట్లనిపించింది. తలెత్తిచూసింది. శ్రీకాంత్, ప్రక్కన అధునాతనంగా అలంకరించుకొన్న ఒక స్త్రీతో మాట్లాడుతూ వస్తూన్నాడు. తనలో దాగివున్న స్త్రీ సహజమయిన అసూయానుమానాలు ఒక్కసారిగా విజృంభించి శ్రీకాంత్‌పట్ల అదివరకున్న ప్రేమనీ గౌరవాన్నీ అణచి

కేసి వాటి స్థానాన్ని ఆక్రమించుకొన్నాయి కన్నీళ్లు లేచి నిలబడింది రమ

"అరే రమా నీవు ఇక్కడున్నావా! ఈమె లయోలా కాలేజిలో లెక్చరర్. పేరు సులేఖ. ఒకవిధంగా నా క్లాస్‌మేట్ కూడాను ఈమె ఈ పూర్లో పని చేస్తున్న సంగతి నాకు ఇప్పటివరకూ తెలియదు ఇప్పుడే తెలుసుకొన్నాను" అన్నాడు

"కాంత్ ఈమె ఎవరు?" విలాసంగా రమవంక నవ్వుతూ చూస్తూ ప్రశ్నించింది.


రమకు చికాకనిపించింది ఆమె ప్రవర్తనకు. ఆయనమీద సర్వాధికారాలున్నట్లే మాట్లాడుతున్నది" అనుకొంది మనసులో.

"ఈమెనా. . రమవంక నవ్వుతూ చూశాడు శ్రీకాంత్. రమే అందుకొంది. "నేను వారి ఆఫీసులో ఒక యల్.డి.సి.ని" అంది ముక్తసరిగా.

"అలాగా వస్తాను మాటల సందర్భములోపడి ఇంటి సంగతి మర్చిపోయాను. కాలేజినుండివస్తూ వీరు అగుపడితే సేరుగా ఇటే వచ్చేశాను ఇంటివద్ద ఎదురు చూస్తుంటారు గుడ్‌బై కాంత్ నీవూ రావా. నేను రిక్షా ఎక్కేంతవరకయినా నాకు తోడుగా రా మాట్లాడుతూ వెళదాము" అంటూ శ్రీకాంత్‌ను బలవంతంచేసి అతని వెంటనే నడక సాగించింది పార్కు బయటకు సులేఖ. చేసేదిలేక విధిగా బయటికి నడిచాడు శ్రీకాంత్

రమ మనసులో పరిపరి విధాల ఆలోచించసాగింది ఇప్పటి పరిస్థితినిగురించి ఇక తన ఆఖరు ఆశ కూడా సడలిపోయింది శ్రీకాంత్‌కు పెద్ద పెద్ద అధికారంగల లేడీ ఫ్రెండ్స్ ఉన్నారని తనకు చూపించటానికే తనముందు అలా ప్రవర్తించాడా! నా ఫ్రెండ్స్‌ముందు నీవు ఎంత అనా, తన ఉద్దేశ్యము? ఇంకా ఎంతమంది లేడీ ఫ్రెండ్స్ ఉన్నారో ఆయనకు చివరకు తన జీవితము ఏవిధంగా తయారయ్యింది భగవాన్. ఒక్కొక్క జీవితాన్ని ఏవిధంగా సృష్టిస్తావు. తను ఎవరికోసం ఈ జీవితాన్ని ఈవిధంగా గడుపుతున్నది? తను ఎందుకు బ్రతకాలి? తన బ్రతుకు విలువ ఎంత? ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని తన దుఃఖాన్ని పోగొట్టేవారే లేరా? తన మానసిక వ్యధను పాలుపంచుకొనే వారే లేరా? నడుస్తున్న రమకు అంతా శూన్యంగా తోచింది. కళ్ళు తిరుగు





తొలగిన తెరలు

అన్నారుట. తను ఏటు వెళ్ళుతున్నదో తనకే తెలియటంలేదు తనలోని మానసిక క్షోభ అంతా తనను అధఃపాతాళానికి కృంగతీసింది

కళ్ళు తెరచి చూచేప్పటికి ఒకమెత్తని పరుపుమీద పడుకొనిఉంది రమ ఆకాశం లోని శుక్లపక్ష త్రయోదశి చంద్రుడు నిర్మలంగా వినువీధిలో పయనిస్తూ తన శీతాంశు కిరణములను వెదజల్లుతున్నాడు నక్షత్రాలు అక్కడక్కడా మినుకు మినుకు మంటున్నయ్.

గడియారం టంగ్ టంగ్‌మనిపన్నెండు గంటలు కొట్టింది ఉలిక్కిపడింది రమ తను ఇప్పుడు ఎక్కడున్నది? అసలు ఏం జరిగింది? ఎదురుగా కుర్చీలో కునికిపాట్లు పడుతున్నాడు శ్రీకాంత్

"నేను ఇప్పుడు ఎక్కడున్నాను? అంటూ లేవబోయింది రమ "

"ఆ, ఆ లేవవద్దు, విశ్రాంతి తీసుకో డాక్టరు పూర్తిగా రెస్టు కావాలన్నాడు" అన్నాడు శ్రీకాంత్

"అసలేం జరిగిందో చెప్పండి! నేను ఇక్కడి కెలా వచ్చాను?" రమ ముఖంలో ఆత్రుత తొణికిసలాడింది

నీవు రోడ్డు మీద వెళ్తూ వెళ్తూ అలానే స్పృహతప్పి పడిపోయావు. కొంచెం ఉన్నట్లయితే కారు యాక్సిడెంట్ జరిగేదే పాపం ఆయనెవరో సడన్ బ్రేకు వేసి ఆపాడు కారుని సులేఖను రిక్షా ఎక్కించి తిన్నగా కారు డ్రైవ్‌చేసుకొంటూ వస్తున్నాను కొంచెం దూరం వచ్చేసరికి ఈ గలభా జరుగు తోంది. ఎవరా అని చూస్తే నువ్వు ఆపళాన నిన్ను నాకార్లో ఎక్కించి ఇక్కడికి తీసుకవచ్చి డాక్టరుకు ఫోన్ చేశాను. మీ ఇంటికి జవాన్ని పంపాను. ఎవరూ లేరు ఇంటికి తాళం వేసి ఉన్నదని వచ్చి చెప్పాడు డాక్టరు గారు వచ్చి ఇంజక్షను ఇచ్చారు ఏం ఫర్వాలేదు మానసికంగా ఈమె చాలా బలహీనంగా ఉంది ఏ విధమయిన మానసిక సంఘర్షణలు జరిగే పరిస్థితులు కల్పించ వద్దు తెలివి వచ్చిన తరువాత ఈ బిళ్లలు వేసి వేడి వేడి కాఫీనో లేక హార్లిక్సో ఏదైనా సరే ఇవ్వ మన్నారు. ఈ మాత్రలు వేసుకో నేను కొంచెం హార్లిక్స్ కలిపి తెస్తాను." అంటూ లేచాడు శ్రీకాంత్.

"ఏమొద్దు మీ సహాయానికి చాలా కృతజ్ఞురాలిని నాకిప్పుడు బాగానే శక్తి వచ్చింది ఇక ఇంటికి వెళుతాను " అంటూ లేచింది రమ

"ఇప్పుడా, ఇంటికా, చూడు రమా నన్నింకా పరీక్ష చేస్తున్నావా? ఆఫీసులో కూడా నే నెన్నోసార్లు కల్పించుకో బోయినా, ఎవరో క్రొత్త వ్యక్తిగా పరాయి దానిలాగా ప్రవర్తించావు నీ మాటను నీవు నిలబెట్టు కొన్నావు నీ వ్యక్తిత్వ మ్మీద నీకున్న ఆత్మ విశ్వాసానికి నేను చాలా సంతోషించాను నేనే ఓడిపోయాను. నీముందు నా ఓటమిని పశ్చాత్తాపంతో అంగీకరిస్తున్నాను నేను నీ పట్ల మూర్ఖంగా ప్రవర్తించి నా సర్వస్వాన్ని కాల దన్నుకొన్నాను నీవు వెళ్లిపోయిన తరువాత తెలిసి వచ్చింది నీవు లేని లోటు ఏమిటో. ఇక మన ఇద్దరి మధ్యాగల మసక తెరలు తొలగి పోయినయ్ నీవు వెళ్లిపోయిన తరువాత ఎన్నో సార్లు నీకు ఉత్తరం రాయాలని ప్రయత్నించాను. కానీ నిన్నింత బాధ పెట్టిన ఈ నీచు. "

శ్రీకాంత్ నోటికి అడ్డంగా చెయి పెట్టింది రమ "వూరుకోండి, తప్పంతా నాదే. మీ అమృత హృదయాన్ని అర్థం చేసుకోలేక తొందరపడి ప్రవర్తించాను. మిమ్మల్ని ఒంటరివార్ని చేసి చాలా బాధ కలిగించాను నన్ను క్షమించరూ!" అంటూ శ్రీకాంత్ హృదయం మీద వాలిపోయింది.

"నా పిచ్చి రమా ఇప్పుడు తెలిసిందా, రమలేని కాంతుడు, చంద్రుడు లేని వెన్నెల వంటి వాడని ఇక మనల్ని ఎవ్వరూ వేరు చేయలేరు" అంటూ హృదయానికి గాఢంగా హత్తుకొన్నాడు శ్రీకాంత్. ●



"ఏడుకొండలవాడి పుణ్యమా అని తిరుపతి నుంచి "కలెక్షనే" గురూ."


HIMALAYAN
FINEST
GOLDEN DUST TEA
LIPTON'S
FINEST
GOLDEN DUST TEA



వి. యస్. సుక్తాంకర్

మృణాళినీదేవి

మన ప్రాచీన గ్రంథాలని గురించి రాస్తూ రవీంద్రనాథ్‌టాగూర్ మహాకవి వాల్మీకి ఊర్మిళకి న్యాయం చేకూర్చలేదన్నారు 'రఘు కుల లక్ష్మి' అనదగిన ఆమెని గురించి వాల్మీకి రామాయణంలో ఒకే ఒకసారి రాసి అశ్రద్ధ చేశారన్నారు.

టాగూర్‌ని గురించి ఎందరో ఎన్నో పుస్తకాలు రాశారు. అసలు ఆయన జీవిత చరిత్రలన్నీ కలిపితే 'రామాయణం' అంత ఉంటాయి. కాని ఏండ్రూస్, ఎడ్వర్డ్స్, థాంప్సన్‌వంటి ఆప్తులుకూడా ఒక 'అభినవ ఊర్మిళ'ని అశ్రద్ధ చేశారనే అనాలి. ఈమెని మనం 'ఠాకూర్ (టాగూర్) కులలక్ష్మి' అని గౌరవించవచ్చు.

టాగూర్ మందలించిన వాల్మీకి ఊర్మిళని గురించి తన కావ్యంలో ఒకసారయినా రాశాడు. ఈ 'అభినవ ఊర్మిళ'ని గురించి ఈ కాలం రచయితలు ఒకసారయినా రాయ లేదు. అయితే, ఇందరు జీవిత చరిత్రకారులు అశ్రద్ధ చేసిన ఈమె ఎవరు? ఇంకెవరో కాదు, రవీంద్రుడి భార్య మృణాళినీదేవి!

మృణాళినీదేవి జెస్సోర్ వాస్తవ్యుడయిన బేనిరామ్ చౌధురి కుమార్తె. 1883 లో ఈమెని రవీంద్రనాథ్ టాగూర్‌కి ఇచ్చి పెళ్లి చేశారు. మృణాళినీదేవి 1902 లో చని పోయింది. రవీంద్రుడితో ఈమె వైవాహిక జీవితం ఎలా ఉండేదో ఆమె కొడుకు రథీంద్ర నాథ్ టాగూర్ రాసిన కొన్ని వాక్యాలని బట్టి ఊహించవచ్చు. ఇవి ఇటీవలే వెలువడిన ఆయన స్వీయచరిత్ర నుంచి తీసినవి.

* * *

"ఆమె స్వభావం మధురమయినది. వాత్స ల్యంతో నిండినది అందుకనే ఆమెని చూస్తే మా కుటుంబంలో వారందరికీ ఇష్టం. తమ వినోదం కోసం ఆమె వద్దకి వచ్చేవారు. ఆమె వారితో తన సంతోషాన్ని పంచుకునేది. వారు కష్టాలలో ఉన్నప్పుడూ ఆమె వద్దకే వచ్చేవారు ఆమె వారి విచారాన్ని పంచు కునేది. ఆమె వాత్సల్యాన్ని ఎరుగనివారు లేరు కాని మా బాలేంద్రుడంటే ఆమెకి పక్ష పాతం అతను సంస్కృతగ్రంథాలు, ఇంగ్లీషు గ్రంథాలు ఆమెకి చదివి వినిపించేవాడు తన రచనలనీ వినిపించేవాడు. మా అమ్మకి ప్రత్యేక విద్యాభ్యాసం అనేది ఏ పాఠశాలలోనూ లభిం చకపోయినా ఈ విధంగా ప్రాక్, పశ్చిమ సాహిత్యాలతో పరిచయం ఏర్పడింది. ఇంగ్లీషు, సంస్కృత భాషలలో కొంత ప్రవేశం కలిగింది.

తియ్యని కంఠం

చిత్తరంజన్‌దాస్ సోదరి కంఠ స్వరం ఎంతో తియ్యనిదని మా నాన్నగారు తెలుసు కున్నారు. ఆయన సంగీతాభిమానం మేల్కొని తను పాటలకి స్వరాలని కట్టే ప్పుడు ఆమెని పక్కనే ఉంచుకుని ఆమె సాయం పొందేవారు మా అమ్మ ఆమెని మాతోనే వచ్చి ఉండమని వత్తిడి చేసేది. ఆమెని మేమందరమూ 'అమలా దీదీ' అని పిలిచే వాళ్లము.

"కలకత్తా వదిలి షెలిడా గ్రామానికి మేము మారినప్పుడు మా చదువులకి భంగం వస్తుందేమోనని మా నాన్నగారు భయ పడ్డారు. మాకు భారతీయ ప్రాచీన గ్రంథా లతో బాగా పరిచయం ఉండాలని ఆయన ఉద్దేశం అందులో రామాయణ భారతాలు బాగా చదవాలని అనుకునేవారు. అచ్చు వేసిన ఈ పుస్తకాలు పెద్దవిగా ఉంటాయి. చిన్నపిల్లలకి అంతగా ఉపయోగపడవు. మా నాన్నగారు వీటిని సంక్షిప్త రూపంలో తయారు చెయ్యమని మా అమ్మకి చెప్పారు. కథకి లోపం రాకుండా అనవసరమయిన వస్తువుని తగ్గించాలన్నారు. సంస్కృత మూలమే తప్ప బెంగాలీ అనువాదం పరిశీలించ రాదన్నారు. ఇది ఆవిడకి తేలిక పనికాదు కాని ధైర్యంగా, ఒక పండితుడి సాయంతో, సంస్కృత రామాయణాన్నే చదివి సంక్షి ప్తంగా రాయటం ప్రారంభించింది. కాని, ఆమె అదిపూర్తి కాకముందే చనిపోయింది.


"మా నాన్నగారు ఖామ్ ఖవాలీ సభ అనే 'సంస్థ' ఒక దానిని స్థాపించారు. దీని సభ్యు లందరూ ఒక్కొక్కరుగా మిగతా వారికి విందులు ఏర్పాటు చెయ్యాలి. ఈ విందు లలో వడ్డించే వస్తువులు తినటానికే కాక చూడటానికి కూడా ఇంపుగా ఉండాలి! విచిత్రమయిన ఆహారపదార్థాలు చెయ్యటానికి కావలసిన భావనాశక్తి మా అమ్మగారికి ఉం డేది, దానికి మా నాన్నగారి సహాయం కావలసి నంత ఉండేది

"మా అమ్మగారి ఆతిథ్యాన్ని సంతోషంగా స్వీకరించే వారిలో కవిగా కీర్తి సంపాదించా లనుకునే చిత్తరంజన్‌దాస్ అనే ఒక లాయరో ఉండేవాడు. అంతకిముందే ఇంగ్లండ్‌లో చదువు పూర్తి చేసుకుని వచ్చాడు. కోర్టు నుంచి నేరుగా మా ఇంటికి వచ్చేసి తన పద్యాలని మా నాన్నగారికి చదివి వినిపించే వాడు. మా ఇంటి మెట్లు ఎక్కుతూనే పెద్ద గొంతుకతో మా అమ్మని, "ఆకలి మాడ్చేస్తోంది. మాంసం కూర తయారు చేశారా?" అని అరిచేవాడు. బాగా తినేవాడు. అతని ఆకలి తీర్చటం మా అమ్మగారికి సర దాగా ఉండేది.

ప్ర తి భ

"మా ఇంటికి మంచి వంటకాలని రుచి చూడటానికి వచ్చేవారిలో నాటోర్ సంస్థా నాధిపతి ఒకాయన. అమలాదీదీ తూర్పు బెంగాల్ వంటకాల తయారీలో మంచి అనుభవశాలి. ఆమె సహాయంతో మాఅమ్మ ఈ మహారాజా ఆకలి, పాక శాస్త్రాభి రుచిని చక్కగా తీర్చేది.

"షెలిడాలో మానాన్నగారు మా విద్యా





ఒకే ఒక సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహమును కలిగించును

నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ పంటినొప్పి, తలనొప్పి, ఒళ్లునొప్పులు, మామూలు అస్వస్థతలు మొదలైన వాటినుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా ఉపశమనం కలిగిస్తుంది. పెద్దవారికి ఒక బిళ్ళ, పిల్లలకు ¼ నుంచి ½ బిళ్ళవరకూ వెయ్యవచ్చు.



ఒకే ఒక సారిడన్ బిళ్ళ చాలును

'రోష్' తయారు


ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్-లిమిటెడ్

భ్యాసాన్ని గమనిస్తూ ఉంటే మా అమ్మగారు జీవితానికి అవసరమయిన అనేక విషయాలలో శిక్షణ ఇచ్చేది. ప్రతి ఆదివారం పని మనుషులకి సెలవు ఇప్పించేది. నేనూ, మా అక్కయ్యా వంటతో సహా ఇంటి పనులన్నీ చేసేట్లు చూసేది. ఒక ఆదివారం మా దర్వాన్‌గా పనిచేసే సిక్కు— ఇతను చెయ్యెత్తు మనిషి— వచ్చి తనకి చాలినంత భోజనం దొరకటంలేదని చెప్పుకున్నాడు. మా అమ్మ అతన్ని, నీ కేం కావాలని అడిగింది. కొంచెం పప్పు, పెరుగు, చప్పాతీలు చాలునన్నాడు అతను "కావలసినంత పడ్డిస్తారా?" అని బెరుకుగా అడిగాడు. అతని కోసం మేము కొన్ని దొంతర్ల చప్పాతీలు, కొన్ని గిన్నెల పప్పు తయారు చేశాము. దర్వాన్ కడుపు నిండా తిన్నాడు. మర్నాడు అతని జీతం పెంచమని మా అమ్మ మా నాన్నగారితో చెప్పింది.

"కొన్ని సంవత్సరాల తర్వాత నేను షెలిడా వదిలి శాంతినికేతన్‌కి వెళ్లిపోయాను. అక్కడ మా నాన్నగారు 'బ్రహ్మచర్యాశ్రమం' ఒకటి స్థాపించారు. అందులో పన్నెండేళ్ల వయసున్న నన్నూ మరికొందరినీ చేర్పించి చదువు చెప్పించారు. ఈ ఆశ్రమంలో మా జీవితం చాలా నిష్ఠగా ఉండేది బట్టలు, భోజనం అన్నీ నిజంగా ఆశ్రమానికి సరిపోయేట్లే ఉండేవి. నేను కష్టపడుతున్నానని మా అమ్మ చాలా బాధపడేది. అందుకని వీలయినప్పుడల్లా నాతోబాటు మా సహాధ్యాయులనీ, ఉపాధ్యాయులనీ భోజనానికి పిలిచేది.

"శాంతినికేతన్ ట్రస్ట్ ద్వారా వచ్చే ఆదాయం రు. 1800 మాత్రమే. దీనితో ఆ సంస్థని నడపటం సాధ్యం అయ్యేది కాదు. మా నాన్నగారి ఆదాయం నెలకి రు. 200 మించి ఉండేదికాదు. అందుకని మాఅమ్మ తన నగలలో చాలా భాగం అమ్మివేసి ఆ డబ్బు శాంతినికేతన్‌కి ఇచ్చింది"

తల్లి మరణించినప్పుడు రతీంద్రనాథ్ వయసు పధ్నాలుగు మాత్రమే. కాని ఆ చిన్న వయస్సులో అతని స్మృతిపథంలో మిగిలిన ఈ చిన్న చిన్న సంగతులు మృణాళినీదేవి ఉదాత్త స్వభావాన్ని తెలుపుతాయి. ఆమెకి బీదవారి పట్ల ఎంత సానుభూతి ఉండేదో, అతిథి సత్కారం ఆమెకి ఎంత ఇష్టమో, క్రమశిక్షణ పట్ల ఎంత నమ్మకమో ఆమె భర్త ఆశయాల కోసం ఎంత త్యాగం చేసేదో చెప్తాయి.


వినాయక కార్ట్యూనులు
jayadev
వురేయ్ గణాపతీ ఉక్క
పోస్తోంది - కాస్త విసురు
నాయనా!
ఇక్కడ నీయుష్ట ముష్టివట్లు
ఆరస్థాండదంటా విన్నావా?!
గణాపతీ-యీ ముసుగు
దేనికి?
చవితి చంద్రుడు
కనబడకుండ -
వుండానికి!
దంతం విరిగి నాప్పుడు
లాంటి డాక్టర్!?
దంత వైద్యుడు
DENTIST
BDS
భూప్రదక్షిణం -
చేసేశా-పండిచ్చెయ్
నాన్నా!?
మరే-మరే-
ఆకలేసి-
ఆపేశారా!



మబ్బు తొలగింది

కొలకలూరి

హోటల్‌లో బిల్లు చెల్లిస్తూ కని పించాడు శేషగిరి. చూడనట్లుగా, అతను ఎవరో తెలియనట్లుగా వూరుకొన్నాడు గోపీకృష్ణ

మెట్లు దిగుతుంటే ఎదురయ్యాడు గోపీకృష్ణ. అపరిచితుల పట్ల చూపే గౌరవం మాదిరిగా ప్రక్కకు తప్పుకొని, చూసీ చూడనట్లు వెళ్ళిపోయాడు శేషగిరి.

'ఏ ఫ్రెండ్' అన్నారు మిత్రుల గోపీతోనూ, గిరితోనూ.

ఇద్దరిలో ఎవరూ ఏ సమాధానమూ చెప్పలేదు తోటి మిత్రులతో గోపీ హోటల్‌లోకి, గిరి రోడ్డు మీదికి వెళ్ళిపోయారు.

కాఫీ ఆర్డరు చేసి, స్నేహితుడు అడి గాడు

'ఏమిటి సంగతి?'

గోపీ మౌనం వహించాడు.

'అసలేం జరిగింది?'

సమాధానం లేదు.

'చెడిందా?'

జవాబు చెప్పలేదు.

కాఫీ పూర్తయింది. అందరూ కాలే జీకి వచ్చి, ఎవరి రూంకు వాళ్ళు వెళ్ళి పోయారు.

* * *

మూడేళ్ళ క్రిందట గోపీ, గిరి, ఇద్దరూ ఒకే రోజు ఆ కాలేజీలో లెక్చరర్స్‌గా చేరారు. ఎం.ఏ పూర్తి అయి, ఉద్యోగా లలో చేరేనాటికి ఇద్దరిలో ఎవరికీ పెళ్ళి కాలేదు

ఇద్దరికీ పరిచయం మొదటి సారి అద్దెగది దగ్గరే అయింది ఒకగది ఖాళీగా వుందని ఎవరో చెబితే చూడటం కోసం గోపీ వెళ్ళాడు. ఆ గదే చూడటానికి గిరి కూడా వచ్చాడు.

గది పెద్దది డాబా మీద వుంది. రెండు ప్రక్కల వరండా వుంది క్రింద ఇంటి యజమాని కుటుంబం వుంది. వసతులన్నీ బాగానే వున్నాయి. అయితే అద్దె ఎక్కువగా వుంది.

అంత అద్దెతో ఆ గదిలో చేరటానికి వాళ్ళిద్దరిలో ఎవరికీ ఇష్టం కలుగలేదు.

'మీరు చేరుతారా?' అంటే 'మీరు చేరుతారా?' అనుకొని 'మనం చేరు దామా?' అంటే 'మనం చేరుదాం!' అని నిశ్చయానికి వచ్చి, ఇద్దరూ ఆరోజే ఆ గదిలో చేరారు.

రెండున్నర సంవత్సరాలు ఇద్దరూ ప్రాణ స్నేహితులులాగా ఆ గదిలోనే వున్నారు శేషగిరికి ఆర్నెల్ల క్రితం పెళ్ళి కాకపోతే వాళ్ళిద్దరూ విడిపోయి వుండే వాళ్ళు కారు. మూణ్నెల్ల క్రితం గది ఖాళీ చేసి సెలవులకు స్వగ్రామం వెళ్ళి, మళ్ళీ వచ్చి వేరేగది చూచుకొన్నాడు గోపీ.

గిరి పెళ్ళికి గోపి రెండొందలు ఖర్చు చేసుకొన్నాడు అయిదు రోజులు కాలేజీకి సెలవు పెట్టాడు పెళ్ళికి ముందు రెండు రోజులు, ఆ తర్వాత రెండురోజులు స్నేహితుడితోనే వున్నాడు.

పెళ్ళి అయ్యాక విజయ ఎలావుందిరా అని ప్రశ్నిస్తే 'చాలా బాగుంది! శిల్పం వంటి అందం! బంగారం వంటి రంగు. అయస్కాంతం వంటి ఆకర్షణ' అని చెప్పాడు గోపీ.

'నాకింత అందమైన భార్య వస్తుందని నువ్వు కలలో అయినా అనుకొన్నావా?'

'అనుకోలేదు విధి విచిత్రత మన కర్థంకాదు. నిన్ను పెళ్ళాడటానికి ఏ అమ్మాయి ఒప్పుకొంటుందా అని చాలా కాలం ఆలోచించాను. భయపడ్డాను కూడా. కాని నాభయం తప్పు అని గుర్తించాను నువ్వు అదృష్టవంతుడివి, నా సరళ లాగా వుంది నీ భార్య!'

గిరి నవ్వి 'అదృష్టం సంగతి అలా వుంచు. మరి నీ పెళ్లి ఎప్పుడూ? త్వరగా తేల్చి పారెయ్'.

'ఎవర్ని పెళ్ళాడాలో నిశ్చయించుకో లేకుండా వున్నాను. చూద్దాం!' గోపీ ఏమాత్రం ఉత్సాహం లేకుండా చెప్పాడు.

గిరి అందంగా వుండడు. నల్లగా వికారంగా వుంటాడు. నాగరికత నేర్పిన అలంకరణ కారణంగా గిరిని చూచి సహించుకో వచ్చు గానీ, లేకపోతే పొట్టిగా గుండ్రంగా ఎగుడు దిగుడు ముఖంతో వుండే గిరి అసహ్యంగానే వుంటాడు.

గోపీ అందంగా వుంటాడు పట్టుకొంటే మురికి అయిపోతుందేమో నన్నంత బంగారు ఛాయ శరీరం నిండు విగ్రహం. ముఖంలో గానీ, అవయవాలలో గానీ ఏమాత్రం లోపం లేదు పైపెచ్చు ఆకర్షణవుంది. ఆ ఆకర్షణ ఏమిటీ అంటే ఇదమిత్థంగా ఏమీ చెప్పటానికి వీలులేదు అందరికి వున్నట్టే అతనికీ కళ్ళూ, ముక్కూ, చెక్కిళ్ళు వున్నాయి అయితే అందరిలో అరుదుగా వుండే అందం అతనికి వుంది. కళ్ళు మాత్రం ప్రశ్నించినట్టు వుంటాయి.

గోపీకి పెళ్లంటే ఎందుకో భయం! స్త్రీలంటే భయంకాదు. ప్రేమంటే భయంలేదు. ఎందరినో స్త్రీలను అతను ప్రేమించాడు అంతకంటే ఎక్కువగా ఎందరో అతన్ని ప్రేమించారు

అతను జవాబు వ్రాయక పోయినా కనీసం వారానికొక ఉత్తరం వ్రాసేవాళ్ళు నలుగురు అయిదుగురు అమ్మాయిలు వున్నారు. ఒకటీ రెండు ఉత్తరాలు వ్రాసి వూరుకొని, పెళ్లి చేసుకొని, కాపురాలు చేసుకొంటున్న స్త్రీలూ చాలా మంది వున్నారు. అప్పుడప్పుడూ అతనూ చాలా మందికి ఉత్తరాలు వ్రాస్తూ వుంటాడు.

గోపీ ఎప్పుడూ ఒక అమ్మాయిని తలుచు కొంటూ వుంటాడు. ధ్యానిస్తాడంటేనే సబబుగా వుంటుంది. ఉత్తరం వ్రాయడు. ఆమె చని పోయింది. పేరు సరళ!

భూమ్మీదున్న వాళ్ళు సరళ సౌందర్యం చూచి తట్టుకోలేరని దేవుడామెను చంపి వేశాడంటూ గిరితో ఎన్నోసార్లు చెప్పాడు గోపీ.

ప్రేమ లేఖలు, కామలేఖలు, విరహ లేఖలు, విరసలేఖలు, ప్రారంభ లేఖలు, సమాప్త లేఖలు గోపీ లెటర్స్ ఫైల్‌లో చాలా వున్నాయి. అతనే ఉత్తరాన్నీ చింపి వేయడు, కాల్చి వేయడు, నాశనంచేయడు.

ఆ ఫైల్‌లోనే ఫోటోలు కూడా వున్నాయి అవి యస్సెల్సీ అమ్మాయి మొదలుకొని ఎమ్మే అమ్మాయిలూ, నర్సులు మొదలుకొని డాక్టర్లూ, అవి వాహితలూ, వివాహితలూ చాలా మందివి.

'వీళ్లతో నీకు సంబంధం వుందా?' అని గిరి ఒకసారి ప్రశ్నించాడు.

లేదనే గోపీ సమాధానం కాని గిరి ఆ జవాబు నమ్మ లేదు.

గోపీకి దాపరికం లేదు అతని ఉత్తరాలు అన్నీ గిరి చదివి, లేఖలు వ్రాయటం. నేర్చుకున్నాడు గిరి చదవక పోతే, గోపీ చదివి వినిపించే వాడు

గోపీకి వాగుడెక్కువ సన పిట్టలాగా సస! పెళ్లి పందిట్లో మైక్‌లాగా పాత పాటలే పాడుతూ వుంటాడు. గిరి క్లాసులో ఎట్లా మాట్లాడుతూ వుంటాడో గానీ, నోరు ఎత్తడు. ఎంత పాత సంగతి అయినా చెబుతుంటే వింటూనే వుంటాడు రాత్రి రెండయినా, మూడయినా— ఎంతకాలం గడిచిందో తెలియకుండా, గోపీ చెబుతూ వుంటాడు. గిరి వింటూ వుంటాడు.

ఇవాళ ఆ ప్రహరీ వెనుక నుంచి ఆమె నవ్విందనో, ఎదురయిన ఆమె మెలికలు తిరిగి పోయిందనో ఏదో ఒక సంఘటన చెప్పకుండా గోపీ వూరుకోడు. గిరి వినకుండా వూరుకోడు.

వెళితే కాలేజీకి లేకపోతే గది చెప్పుకుంటే కబుర్లు. లేకపోతే వ్రాసుకోవటం, అంతకంటే మరొక స్థితిలో సాధారణంగా గోపీ కనిపించడు.

అతను కథలూ, నవలలు చాలా వ్రాశాడు. చాలా ప్రచురిత మయ్యాయి. రచయిత అని గోపీ మీద గిరికి అభిమానం లేదు. 'తెలుగు చదువుకొన్నావ్. వ్రాస్తున్నావ్ గొప్పేమిటి?' అంటాడు.

అభిమానానికీ ఆదరణకీ కారణం స్నేహమే! అయితే స్నేహితుడి రచనలు ఆది నుంచి ఆ రోజుదాకా వ్రాసినవి అన్నీ చదివాడు గిరి.

'నాకేం అనుభవం లేదంటావే, మరి శృంగారం అంత బాగా, జీవితంలో పండి పోయిన వాడిలాగా ఎలా వ్రాయగలవూ?' అని గిరి ఒక రోజు ప్రశ్నించాడు.

'లోకంలో పెళ్లయి ఎంతో మంది వున్నారే అందరూ వ్రాయరేం?' ఎదురు ప్రశ్న వేశాడు గోపీ!

'తీరిక లేక!'

ఆ తర్వాత వాళ్ళు ఎప్పుడూ ఆ విషయం గూర్చి మాట్లాడుకోలేదు. గోపీ వ్రాయటం మానుకోలేదు. గిరి చదవటం ఆపుకోలేదు.

గిరి చదువంతా వున్న వూళ్లోనే ముగిసింది అమ్మ వండి పెట్టిన అన్నం తప్ప హోటల్‌లో ఎప్పుడూ భోజనం చేయలేదు గోపీ యస్సెల్సీ నుంచి, సెలవుల్లో తప్ప యింటివద్ద భోజనం చేయలేదు హాస్టళ్ళూ, హోటళ్ళూ బాగా అలవాటే!

లెక్చెరర్‌గా చేరిన వారం రోజుల్లోనే హోటల్ భోజనం సరిపడక నానా అవస్థ పడ్డాడు శేషగిరి రూంమేట్ కోసం తనూ హోటల్ మానుకొన్నాడు గోపీ. చేయి కాల్చుకోవటం ప్రారంభించారు. స్వయం పాకం పాకాన పడిందాకా వాళ్ళు పడిన పాట్లు ఒకటా రెండా? కోట్లు!

కొద్దో గొప్పో రుచిగా భోజనం చేసు కోవటం మొదలయిం తర్వాత గిరికి ధర్మ సందేహం వచ్చింది 'భోజనం చేసు కోవటం అలవాటు అయిందే పెళ్లి చేసుకోవటం మరచి పోతామేమో!'

నవ్వు కొన్నారు.

సంవత్సరం బాగానే గడచి పోయింది. రెండో ఏడు వేసవి సెలవులు పూర్తయి వచ్చిన గిరి, వచ్చిన వారం రోజులకే మంచం పట్టాడు. టైఫాయిడ్! హాస్పటల్‌లో చేరాడు

ఆ రెండు వారాలూ, గిరికి గోపీ పని మనిషిలాగా, భార్యలాగా, అమ్మలాగా సేవ చేశాడు. హాస్పటల్ నుంచి తిరిగి వచ్చిం తర్వాత ఆ సంవత్సరం అంతా గోపీ గిరికి వంటపని చేశాడు

వాళ్లిద్దరు ఎంతో చేరువ అయ్యారు. అన్నాదమ్ములు గానీ, తండ్రీ కొడుకుగానీ, మరి ఏ ఇద్దరు యువకులూ అంత ఆత్మీయులు కాలేరు ఒకరిని విడిచి ఒకరు ఉండే వాళ్లే కాదు

మరి మూడేళ్ళు కలసి మెలసి ఉన్న

వాళ్ళు ఎందుకు అపరిచితులు మాదిరిగా అయి పోయారు? అవేది సమాధానం చిక్కని ప్రశ్న!

పెళ్ళయిన వెలకే కాపురం పెట్టాడు గిరి. ఫేమిలీ పోర్షన్ కోసం వాళ్ళిద్దరూ కలిసి తిరిగారు. సంపాదించారు.

విజయ వచ్చాక మిత్రుడు వేరయ్యాడు. వేరే కాపురం పెట్టాడు. ఇక రాత్రుళ్ళు కలసి మాట్లాడు కోటానికి వీలులేదు. గోపీ ఒంటరి వాడయి పోయాడు ఇంత కాలంగా సాగి వచ్చిన స్నేహలత క్షణంలో తుంచుకొని వెళ్ళి పోయాడు. గిరికి ఆ బాధలేదు. భార్య వుంది. వాళ్ళు ఆనందంగానే వుంటారు.

గోపీ అన్నం వండుకోవటం మాని వేశాడు. హోటల్ భోజనం. ఒంటరి

మంచు తొలగింది

జీవితం భరింపలేక పోతున్నాడు. తనూ పెళ్ళి చేసుకోవాలని ఆలోచన వస్తే గుండెల నిండా భయం!

'గోపీ! మా యింటికి రావేం నువ్వు?' అని ప్రశ్నించేవాడు వేరయి పోయిన గోపీని తలుచుకొని కుమిలి పోయేవాడు. ఒక్కొక్కసారి విజయ మీద విపరీతంగా కోపం కూడా వచ్చేది.

'మాయింటికి రేపురా!' అని ఎన్నో సార్లు గిరి చెప్పాడు. గోపీ పోలేదు. 'మా యిల్లట మా యిల్లు! ఇంతలోనే వీడికొక ఇల్లు' అనుకునేవాడు

'మా యింటికి పోదాంరా!' రెండు సార్లు వెంట బెట్టి తీసుకు పోయాడు.



టిఫిన్ తెచ్చి పెట్టాడు. కాఫీ ఇచ్చాడు. కులాసాగా కబుర్లు చెప్పుకున్నారు

ఒకరోజు కాలేజీ అయింతర్వాత, మిత్రు లిద్దరూ హోటల్‌లో కాఫీ త్రాగి బయలు దేరారు.

'గోపీ! నీగది కొస్తాను'

'నా గదేమిటి? మనగది అనలేవూ? ఎందుకు నన్ను పరాయి వాణ్ణి పలక రించినట్లు పలకరిస్తావు?'

ఇద్దరూ రూంకు వచ్చారు చాలాసేపు ఏవేమో మాట్లాడు కున్నారు. చాలా కాలానికి మాట్లాడుకునే అవకాశం కలి గింది.

'నీ పుస్తకాలు, రచనలు అన్నీ ఇవ్వు!'

'ఎందుకు గిరి!'

'ఎందుకో నీ కనవసరం! ఇవ్వమన్నాను. ఇవ్వు!'

ఇస్తూ 'ఇందులో కొన్నిటికి రెండ కాపీ లేదు. భద్రంగా ఇవ్వాలి మళ్ళీ అని చెప్పాడు.

'అలాగే లే!'

గిరి తీసుకొని వెళ్ళిపోయాడు.

వారం రోజుల్లో రూంకు తీసుకువచ్చి ఇచ్చాడు.

'ఎవరు చదివారు? మీ ఆవిడా? ఎలా వుంది నా రచనా వ్యాసంగం మీ ఆవిడ దృష్టిలో?'

గిరి ఏమీ చెప్పలేదు మాట్లాడకుండా మెట్లు దిగి వెళ్ళిపోయాడు. గోపీ బిత్తర పోయాడు.


ఆపైన వారం రోజులు మామూలు గానే గడచిపోయాయి. ఆతర్వాత కాలేజీకి సెలవులు ఇచ్చారు. గిరి కుటుంబంతో వెళ్ళిపోయాడు

వెళ్ళేరోజు రైలు దగ్గరకు పోలేకపోయాడు. సెలవుల్లో మూడు ఉత్తరాలు వ్రాశాడు ఒక్కదానికీ జవాబు రాలేదు.

భార్య వచ్చాక గిరి నన్ను మరచి పోయాడు. అనుకొని బాధపడ్డాడు గోపీ!

సెలవులు పూర్తయి, ఒకరోజు ముందు గానేవచ్చి, అద్దెగది చూచుకోవటంలో గిరి ఇంటికిపోలేదు. కాలేజీలో ఎంతవెదికినా కనిపించలేదు, గిరి.

'నేను ఎప్పుడూ ఇంటికి రాలేదని వాడికి కోపం కాబోలు' అనుకొని, ఆ సాయంకాలం వెళ్ళాడు. గిరి ఇంట్లోనే వున్నాడని తెలుసు.



అమృతాంజనం

వాడి శీఘ్రంగా నివారణ పొందండి



స్థానికంగా ఉండే బాధను నివారించుకోడానికి ఊరికే మందులు ఎందుకు పుచ్చుకుంటారు? నొప్పి ఉన్న చోటుమీద అమృతాంజన్ రాసి అమోఘంగా శీఘ్రంగా నివారణను పొందండి. ఏ అపాయం లేకుండా కండరాల నొప్పులకు, తల నొప్పికి, బెణుకులకు ఇంకా కీళ్ల నొప్పులకు అమోఘంగా గుణమిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. అమృతాంజన్ గుండెజలుబుకే కాక సాధారణ జలుబులకు కూడా మంచి మందు. కొంచెంకొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా మీ కుటుంబానికంతాకలిపి నెలల తరబడి వస్తుంది.

అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధిని పొందిన నమ్మకమైన గృహౌషధం.

అమృతాంజన్ నొప్పులు జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

మచ్చ తొలగింది

పిలిచాడు.

సమాధానంలేదు.

మళ్లీ పిలిచాడు.

పనిమనిషివచ్చి చెప్పింది. 'అయ్యగారు ఇంట్లోలేరు!'

అంతవరకు ఎప్పుడూ గోపీపోలేదు గిరి యింటికి. తీరా వెళితే ఇంట్లోవుండే అలా చెప్పించాడు.

'ఏమిటిదంతా? ఎందు కిలా అయిపోయాడు? నేనేం తప్పు చేశాను?'

గోపీ కుమిలిపోయాడు. కారణం తెలియక పిచ్చివాడయిపోయాడు. గిరిని చూడందే, మాట్లాడందే గోపీ ఉండలేడు. ప్రయత్నిస్తే ఎలా ఉంటుందోగానీ, పలకరించినా పలకరించకపోయినా, చూచినప్పుడు గిరి కనీసం నవ్వకపోతే తను జీవించలేననుకొన్నాడు గోపీ!

ఒకరోజు వరండాలో ఎదురయి ముఖం తప్పించి వెళ్లిపోయాడు గిరి క్రుంగిపోయాడు గోపీ!

లైబ్రరీలో పుస్తకాలు తీసుకొంటూ కనిపిస్తే 'ఏమిటి నువ్వు నాతో మాట్లాడవు ఉత్తరాలకు జవాబువ్రాయలేదు ఇంటికివస్తే ఉండికూడా లేడని చెప్పించావు ఏమిటిది?' అని ప్రశ్నించాడు

'ఏంలేదు గోపీ!'

గిరి వెళ్లిపోయాడు

గిరి రూంకుపోయి 'అసలు సంగతేంటో చెప్పు! నీకు పుణ్యం వుంటుంది నన్నెందుకు చంపుకుతింటావు' అని అడిగితే 'నాకు క్లాసుంది' అని వెళ్లిపోయాడు

గిరి ముఖభావం అర్థంకాలేదు. ఎంత ఆలోచించినా అంతుబట్టక తల్లడిల్లిపోయాడు. ఆత్మీయుడైన మిత్రుడు వేరైపోవటం సహింపలేకపోయాడు

సాయంకాలం కాలేజీ వదిలాక గిరి వెళుతుంటే అతను వెళ్లి, 'ఏమిటి నీ ప్రవర్తన?' ప్రశ్నించాడు.

'ఏమీలేదు!'

'నాతో సరిగ్గా మాట్లాడవేం?'

'మనకేం సంగతులున్నాయి మాట్లాడుకోవటానికి!'

'అంతేనా గిరి!'

'అంతకంటే ఏముంది?'

'నిజంగా అంతేనట్రా!'

బాధతో ఉడికిపోతున్నాడు. గొంతు గాద్గదికమయింది. దాదాపు ఏడ్చినట్లుంది మాట!

'నిజంగా అంతేరా! నీకు పుణ్యంవుంటుంది నాతో మాట్లాడవద్దురా!''

గోపీ నిలువునా నీరసించిపోయాడు.

'సరే! సరేరా గిరి! సరేలే!'

నీరసంగా, బాధగా, అయోమయంగా, దిగులుగా వెళ్లిపోయాడు.

ఆరాత్రంతా నిద్ర పట్టలేదు నిద్రకు దూరమయి, ఒంటరిగా గదిలో అంతు తేలని సమస్యలతో సతమతమయిపోయాడు.

ఆనాటినుంచి ఎవరు ఎవరికి ఎదురయినా తలవంచుకొని వెళిపోతున్నారు. కాలేజీలోగానీ, బైటగానీ, ఎప్పుడూ కలుసుకోలేదు.

నెలరోజులు తర్వాత ఒకరోజు అకస్మాత్తుగా గిరివచ్చాడు రాక సంతోషం కలిగింది. ఆనందంతో పరవశించిపోయాడు.

ఎప్పుడూ ఎక్కువగా మాట్లాడని గిరి ఆరోజు వసపిట్టలాగా వాగాడు ఎంతో ఆత్మీయంగా మాట్లాడాడు గోపీ విపరీతమైన సంతోషంతో బాధపడుతున్నాడు. ఇంతకాలం గిరి ప్రవర్తన కారణంఏమిటో తెలుసుకోవాలనుకొన్నాడు అయితే ఏమీ మాట్లాడకుండా మూగవాడులాగా కూర్చున్నాడు.

వెళ్లిపోతూ, 'సాయంకాలం మాయింటికిరా' అన్నాడు గిరి.

'ఎందుకు?'

'మా ఆవిడ బర్త్డే! తీసుకురమ్మంది.'

'సరే!'

'వస్తావుగదూ!'

'చూద్దాం!'

'చూద్దాంకాదు! రావాలి తప్పకరావాలి! నీ కోసం ఎదురుచూస్తూవుంటాను'

గిరి వెళ్లిపోయాడు. ఫస్ట్షోకి సినిమాకి వెళ్లిపోయాడు గోపీ కాలేజీ అయింతర్వాత రూంకయినా పోకుండా, ఆ సాయంకాలం

బర్త్డే పార్టీకి పోవటం ఇష్టంలేదు.

ఆతర్వాత వారం రోజుల్లో ఎప్పుడయినా గిరి ఎదురయితే తప్పుకొని వెళిపోతున్నాడు గోపీ! పలకరించబోయినా పలకటంలేదు.

షాపులో బట్టలు కొనుక్కొంటూ వుంటే విజయతోపాటు వచ్చాడు గిరి.

'ఏరా పార్టీకి రాలేదు'

'రాలేదురా!'

'రాలేదు. నిజమే! ఎందుకురాలేదు?'

'కొంచెం పనివుండి'

విజయ ఏమో _ మాట్లాడబోయింది!

గొప్ప కొన్ని ఐట్టల పార్శిల్ తీసుకొని విలబడకుండా వెనుదిరిగి చూడకుండా ఇళ్ళిపోయాడు.

ఒకరోజు గిరి భార్యతో సినిమాకి వెళుతూవున్నాడు.

రోడ్డుమీద గోపీ కనిపించాడు.

'మీ గోపీ ఆయనేనా?' భర్తను విజయ అడిగింది.

'అవును!'

'పిలవండి!'

'పిలుస్తాను!'

గోపీ ఈ సంభాషణ అంతా విన్నాడు

'గోపీ!' గిరి పిలిచాడు. గోపీ వాళ్ళిద్దర్నీ చూచి, తల తిప్పుకొని, ఆగకుండా వెళ్ళిపోయాడు.

తెల్లారింతర్వాత కాలేజీలో కలిసి, నిగ్గదీసి అడిగాను. 'ఏమిరా నిన్న పిలుస్తున్నా వినిపించుకోకుండా పారిపోయావూ?'

గోపీ సమాధానం చెప్పలేదు. ఇద్దరూ హోటల్‌కిపోయారు. కాఫీ తాగారు. సినిమాకి పోయారా రాత్రి. గిరి ఇంటికీ, గోపీ గదికీ వెళ్ళిపోయారు.

ఇద్దరి మనస్సులోనూ ఈమధ్యమచ్చలు ఏర్పడ్డాయి వాళ్ళవి తొలగించుకోలేదు. అయినా మిత్రులు మాదిరిగానే వుంటు న్నారు.

పగలంతా కలసివుంటారు. రాత్రి వేరవుతారు. ఎప్పుడూ గోపీ, వాళ్ళింటికి పోలేదు.

ఆ సంవత్సరం అంతా వాళ్ళు స్నేహితులే! పూర్వంలాగా స్నేహితులుకారు స్నేహంలో అరమరికలు లేకపోలేదు

సరళవంటి అమ్మాయి కనిపించేసరికి, అందరినీ కాదని ఆమెను పెళ్ళాడాడు గోపీ!

పెళ్ళికి భార్యతో వచ్చాడు గిరి. అయిదు రోజులున్నాడు.

'నీ భార్య నా విజయలాగుందిరా!' గిరి చెప్పాడు. 'నిజం చెప్పాలంటే అంతకంటే అందంగావుందే '

గోపీ భార్యా, విజయ మాట్లాడుకొంటూ ఉన్నారు. వాళ్ళిద్దర్నీ చూచిన వాళ్ళు అక్కాచెల్లెళ్ళు అనుకొనే అవకాశం వుంది.

గిరి ఆమధ్య ముభావంగా ఉండటానికి కారణం గోపీకి ఆరోజు అర్థమయింది. ఇక అంతుపట్టని విషయమేమీలేదు.

కళంకం తొలగిపోయిన చందమామలవంటి స్వచ్ఛమైన రెండు హృదయాలు పరిపూర్ణానందంతో ఆరోజునవ్వుకొన్నాయి. ●


టూన్సులో టూనిష్టు!
"బొరటూనిస్ట్"
భార్య భర్తని హింస పెట్టేట్లు-కార్టూన్లు గీయొద్దని ఎన్ని సార్లు చెప్పాలి? ఆఁయ్!
ఆయనే మా ప్రఖ్యాత-కార్టూనిష్టు!
Jayadev
ఈయన గీసే కార్టూనుల్లో మనుషులకందరికీ మన మొహాలే!
కదలకుండ నుంచోండి - మీ బొమ్మేస్తాను!
గొప్ప చిత్రకారుడంటూ-ఓ కార్టూనిష్టును పిలుచుకొచ్చారు/నన్నెలా గీశాడో చూడండి?
నా కార్టూన్లు వేశారా సార్?
ఓ ఎప్పుడో వేశాం!
EDITOR
ఒరేయ్ ఆ చెత్త బుట్టలో ఈయన కార్టూన్లు వేశా-ఏరి పట్టుకురా!
ఏరోయ్ పత్రికలో నీ కార్టూన్ పడ్డదిటుగా ఏదీ-చూడనీ?!
డామిట్ ఇదే కార్టూన్ని నేనో ఇంగ్లీషు మాగజీన్ లోంచి కాపీ చేసి పంపా! 4-3-66 పత్రికలో ఓసారి 5-4-66 పత్రికలో ఓసారి పడింది!!

ఏమేమో అడిగాడు. చివరికి అతనితో, ఒక అరడజనుమంది చిన్న చిన్న పిల్లలతో, గుంపుగా ఒక చిన్న మట్టిరోడ్డువెంబడే నడిచివెళ్ళాము. తవ్వేసామ్రగి తర్వాత తీసుకు రావచ్చునన్నాడు కామరాజు. ముందు గుడి సంగతి చూద్దామన్నాడు. గాలికి ఈల వేస్తున్న సరుకుచెట్ల నీడలలోనుంచి ఒక ఫర్లాంగు దూరం నడిచివెళ్ళగా 'గుడి' కనిపించింది. అది నిజానికి చాలా చిన్న గుడి.

"ఇది పల్లవుల కాలంనాటిది!" అన్నాడు ఉమాపతి.

"నీకెలా తెలుసు?" అని కామరాజు అడిగాడు.

"ఎలాగేమిటి. చూస్తేనే తెలుస్తోంది!"

"అంత పాతదిగా నాకు కనిపించటం లేదు" అన్నాడు కామరాజు.

"దానిమీద వయసు రాసిలేదుగా!"

"లేకపోతే నీకేం తెలుస్తుంది?"

ఇక ఈ వాదాన్ని ఆపడం మంచిదని నేను, "ముందు దాన్నిచూసి తర్వాత వాదించుకుందామా?" అన్నాను. ఇంతలో మాతో వచ్చిన ముసలివాడు, "పొద్దున కూడా ఒక అమ్మాయి కారులోవచ్చి గుడిని చూసింది. ఈ గుడిని గవర్నమెంటువాళ్ళు కూడా చూసిపోతూ ఉంటారు. అదిగో వాళ్ళ బోర్డు!" అన్నాడు అరవంలో.

అది ఆర్కియాలజికల్ డిపార్ట్‌మెంట్‌వాళ్ల నీలరంగు ఎనామెల్‌ది. ఇంగ్లీషులో, అరవంలో హెచ్చరికలు రాసిఉన్నాయి.

"ఇక్కడ తవ్వితే ఎరెస్టు చేస్తారు జాగ్రత్త! అయినా ఎక్కడని మొదలు పెడ్తాం?" అన్నాడు ఉమాపతి చలోక్తిగా.

మా పరివారంతో గుడి ప్రాకారాలలోకి వెళ్ళాము. ఇంతకుముందే చెప్పినట్లు చాలా చిన్న గుడి. అంతా శిథిలాలుగా ఉన్నాయి. గర్భగుడిలోకూడా ఏమీలేదు.ఎక్కడచూసినా దట్టంగా ఎదిగిన గడ్డి, మొక్కలు పాడు పడిపోయిన దేవాలయం అవస్థని చాటుతున్నాయి.

"ఎక్కడని తవ్వుతాం?" అనడిగాను ముందు.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను" అన్నాడు కామరాజు. "దీనికి వయ్యాపురి వస్తేగాని లాభంలేదు. ఇక తిరిగిపోదాం రా—"

"ఎక్కడికి పోయాడబ్బా. రేపెలాగయినా పట్టి తీసుకురావాలి" అంటూ ఉమాపతి బయటికి నడిచాడు. ముసలివాడికి, పిల్లలకి చిల్లరపంచి ఇంటికి తిరుగుముఖం పట్టాము. కామరాజు నేరుగా వయ్యాపురి ఉంటున్న లాడ్జికి వెళ్ళాడు. అక్కడ మాకు

పాత కథ

(24వ పేజీ తరువాయి)

చిన్న కవరు ఒకటి అందించాడు లాడ్జిలో ఉన్న ఒకతను. తనకోసం మాలో ఎవరు యినావస్తే ఇవ్వమన్నాడుట వయ్యాపురి. "అర్జంటుగా చెంగల్పట్ వెళ్ళవలసివచ్చింది. రేపుకాని కనిపించను. క్షమించవలసింది" అని ఉంది. "రేపు తిరిగిరాగానే నాకు ఫోన్ చెయ్యవలసింది—కామరాజు" అనే చీటీ ఒకటి అక్కడ వదిలి వచ్చేశాము. అందరం మరునటిదినం సాయంకాలం కలుద్దామని నిశ్చయించుకున్నాము.

*　　*　　*

పది గంటల క్లాసు ముగించుకుని లాబరేటరీలోవచ్చి కూర్చున్నాను. అలవాటు ప్రకారం ఎటెండర్ అందరికీ కాఫీ తీసుకు వచ్చి ఇస్తున్నాడు. కాఫీ చప్పరిస్తూ డిమాన్‌స్ట్రేటర్‌తో కబుర్లు చెబుతూ ఉండగా ఒక అబ్బాయివచ్చి ఒక ఉత్తరం ఇచ్చాడు. గేట్లోఎవరో ఇచ్చి వెళ్ళగా వాచ్‌మన్ పంపాడుట.

చించి చూశాను. ఇంగ్లీషులోఉంది. దాని తర్జుమా ఇలా చెయ్యవచ్చుననిపించింది—

డియర్ మిస్టర్ ఆశీర్వాదం,

మీతో పెద్ద పరిచయం లేకపోయినా ఈ ఉత్తరం మీకే రాయవలసివస్తోంది. మొన్న ఉత్పలతో కారులో వెళ్ళిపోయినప్పుడు ఆమెతో చాలా విషయాలు మాట్లాడవలసి వచ్చింది. మార్లోపెట్టె సంగతి బయట పడిపోయింది. ఆమెకి ఈ నిధివేటఎంతో విచిత్రం అనిపించింది. మర్నాడు ఉదయమే దాని అంతు తేల్చుకోవాలని పట్టుబట్టింది. నన్ను తేలికగా వప్పించిందని చెప్పటానికినేను అంతగా సిగ్గుపడటంలేదు! ఆమె వ్యక్తిత్వం, స్వభావం అటువంటివి. మీతో చెంగల్పట్టు వెడుతున్నానని అబద్ధం కూడా చెప్పాను.

ఉదయమే గుర్రపు స్వారీకోసం సుబ్బయ్య ఇంటికివెళ్ళేప్పుడు నన్నూ వెంట తీసుకు



వెళ్ళింది. అప్పటికి ఇంకా చీకటిగానే ఉంది. నేనూ, ఆమె, ఆమె డ్రయివరు, సుబ్బయ్యా ఇంటినుంచి అడ్డుతోవని నందివరం గుడి చేరుకున్నాము. అది శివాలయం. నంది విగ్రహం శిథిలంమాత్రం మిగిలింది—అక్కడ, రాతిచట్టం ఒకటి ఉంటే ఒకప్పుడు నంది విగ్రహం ఉండిఉంటుందని వూహించాను. దాని దానిచుట్టూ తవ్వాను. డ్రయివరు నాకు తోడ్పడ్డాడు. ఉత్పల టార్చిలైటుతో, మట్టినితోడు వెయ్యటంతో సాయపడింది.

మసకగా తెల్లవారుతూ ఉండగానే పెట్టె ఒకటి దొరికింది. గుట్టుగా దానిని తీసుకుని మాకారువద్దకి వెళ్ళిపోయాము. దానిని వెలుగులో పరిశీలించాను. అది చిన్న రేకు పెట్టె. దాని వాలకాన్నిబట్టి అది ఇరవయి ముప్పయి సంవత్సరాలకిముందుది కాదని వూహించాను. పైన బాగా నలుపు రంగువేసి ఉండికాబట్టి అంతగా తుప్పుపట్ట లేదు. "బంగారుపెట్టె అన్నావే ఏదీ!" అని అడిగింది ఉత్పల. తెరిచి చూసినతర్వాత ఆలోచిద్దామన్నాను తెరిచాను. లోపల మరొక చిన్న అల్యూమినియం పెట్టె ఉంది. దానినీ తెరిచాను. అందులో ఇంచుమించు పొడిఅయిపోతున్న పాత కాగితం ఉంది. దాని మీద ఇంగ్లీషులో ఇలా రాసివుంది—

"ఇకముందు కూడా మార్లో పెట్టె కోసం వెతికేవారుంటారనుకుంటాను. నాకు అది దొరికిందికాని అది నిజంగా బంగారందికాదు. బంగారు పూత పూసింది. దానిలో విలువగల వస్తువు ఒకటే మిగిలింది. పెద్ద పచ్చరాయి! అది నేను తీసేసుకుంటున్నాను కాబట్టి పెట్టె దొరికిన సంగతి చరిత్ర పరిశోధకులకి తెలపటంలేదు! ఇదంతా ఎందుకు రాస్తున్నా ననుకుంటున్నారా? తోటి పరిశోధకునివట్ల సానుభూతి! నా విజయం ఇతరులకి తెలుస్తుంది! పరిహాసాలంటే నాకు చిన్నప్పటినుంచీఇష్టం! నాపేరు రహస్యంగానే ఉండనియ్యండి—"

మన ఈ వేటవల్ల ఒకటే మంచి ఫలితం దక్కింది అనిపిస్తోంది. ఉత్పలతో నాకు పరిచయం కలిగింది. కామరాజు భయం ఒకటి త్వరలో తీరిపోతుందని చెప్పటానికి సాహసిస్తున్నాను. మిమ్మల్ని ఎప్పుడూ గౌరవించే మిత్రుడు, ఏ. వయ్యాపురి.

*　　*　　*

ఆరునెలల్లో వయ్యాపురి చెప్పినంతా అయింది, చాలామందికి ఇష్టంలేకపోయినా

[ఇది నాకు ఆశీర్వాదం చెప్పిన కథ తక్కిన విషయాలమాటెమోకాని 1687 లో తుఫానుమాత్రం నిజమయినదేనని 'తనిఖీ చేసి తెలుసుకున్నాను. శి. ఆర్.]

ఇది ఆత్మహత్య

జీవితంలో పూర్తిగా – ఓడి పోయి 'ఆశించింది అందక పోవటం, అందిన దాన్ని అనుభవించలేక పోవట'మే జీవిత మనే నిర్ణయాని కొచ్చి విధి కెదురీద లేక ఆత్మహత్యకు పాల్పడ్డ రంగ నాయకులు పాత్రచుట్టూ మరో ఏడు పాత్రలు పరిమిత పరిధిలో పరిభ్రమించటమే ఆంధ్రపత్రిక అభ్యుదయ కళా మండలి వారు తమ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా ప్రదర్శించిన నాటకం 'ఇది ఆత్మహత్య' కథ

నాటక ప్రారంభంలో మండలి కార్యదర్శి శ్రీ బి వెంకటేశ్వర్లు అధ్యక్షులకు, ముఖ్య అతిథులైన సినీ నటీనటులకు, ప్రేక్షకులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా మండలి వెలువరించిన ప్రత్యేక సంచికను, సినీనటి శ్రీమతి శంకరమంచి జానకి ఆవిష్కరించారు

ఈనాటకానికి సినీనటులు శ్రీ ఎస్ వి రంగారావు అధ్యక్షత వహించారు సినీహాస్య నటీనటులు శ్రీమతి గిరిజ, శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారలు నటీనటులకు బహుమతి ప్రదానం చేశారు


శ్రీదేవిని ప్రేమించిన రంగనాయకులు ఆమె బంగారు కలల్ని నిజం చేయాలనే ఉద్దేశ్యంతో పట్టుదలతో కలెక్టరవుతాడు కానీ పరిస్థితులు తారుమారై శ్రీదేవి తల్లి వర్ధనమ్మ రంగనాయకులుతో వివాహం ఎంత మాత్రం వీల్లేదని చెప్తుంది అంతకు ముందే ఉద్యోగార్థమై వర్ధనమ్మ పంచ జేరిన వరదరాజులు శ్రీదేవిని తన కిచ్చి పెళ్లి చేయమని అర్థించి అలా కాని పక్షంలో తా నక్కడ నుండి కదలనని భీష్మించుకు కూర్చుంటాడు

శ్రీదేవికి కూడా వరదరాజులుపై ప్రేమాభిమానాలు ఏర్పడ్డాయి రంగనాయకులుతో శ్రీదేవి వివాహాన్ని ఒప్పుకో లేని వర్ధనమ్మ వరదరాజులు విషయంలో చేసేది లేక వివాహం జరిపిస్తుంది తర్వాత కన్ను మూస్తుంది జిల్లా కలెక్టరైన రంగనాయకులు దగ్గరే పని చేస్తున్న సుబ్బారావు భార్య ప్రమాదంలో ఉందని పది రోజులు సెలవు అడుగుతాడు. కానీ




'ఇది ఆత్మహత్య' నాటక ప్రదర్శన సందర్భంలో వెలువరించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న షావుకారు జానకి

జీవితంలో ఘోర పరాభవం పొందిన రంగనాయకులు అన్య మనస్కుడై అతనికి సెలవు మంజూరు చేయ విముఖు డవుతాడు సుబ్బారావు భార్య చని పోతుంది అందుకు కారణం రంగనాయకులే నని సుబ్బారావు అతనిపై ద్వేషాన్ని పెంచుకుని కక్ష సాధించడానికి సిద్ధ మవుతాడు వరదరాజులు కూడా రంగనాయకులు ఆఫీసులో గుమాస్తా ఉద్యోగానికి వస్తాడు తన భర్త ఎడల కాఠిన్యాన్ని ప్రదర్శిస్తున్న రంగనాయకుల్ని పాత విషయాలన్నీ వో కలగా మర్చి పొమ్మనీ, తన భర్త ఎడల కాఠిన్యతను ప్రదర్శించ వద్దనీ వేడుకో టానికి శ్రీదేవి రంగనాయకులు వద్దకి వస్తుంది తన భార్య తనను వివాహం కాక ముందు ప్రేమించింది రంగనాయకుల్నే అని తెలుసుకున్న వరదరాజులు ఆసమయంలో అక్కడికి వచ్చి శ్రీదేవి, రంగనాయకుల్ని చూసి అనుమాన పడతాడు అతనిది కేవలం అపోహ మాత్రమే అని నచ్చ జెప్ప ప్రయత్నించిన శ్రీదేవి తన ప్రయత్నంలో విఫల మవుతుంది శ్రీదేవి యెడల అసహ్యాన్ని అనుమానాల్ని పెంచుకొన్న వరదరాజులు [illegible]



ఇది ఆత్మహత్య నాటకంలో గోవిందరావుగా జ్ఞానశేఖరం, వరదరాజులుగా [illegible] శ్రీదేవిగా కుమారి అంజని



ఇది ఆత్మహత్య' నాటకంలో
రాజశేఖరంగా యు గుణాకరరావు.
రంగనాయకులుగా సి కనకాంబరరాజు.

గురి చేస్తాడు శ్రీదేవి వివాహ మాడింది వరదరాజుల్ని అని తెలిసిన రంగనాయకులు సదుద్దేశ్యంతో వరదరాజులుకు ప్రమోషన్ వచ్చేలా చేస్తాడు కానీ వరదరాజులు అపార్థం చేసుకుంటాడు

కొడుకు తప్పటడుగు వేశాడని తెలిసి అతన్ని సరైన దారిలో పెట్టడానికి ప్రయత్నించి అది సాధ్యం కాదని తెలిసి, ఉన్న ఒక్కగా నొక్క కొడుకు తనకు దక్కకుండా పోతాడేమో అనే బాధతో చివరికి అనుకున్నంతా అయి వేదనకు గురైన రాజశేఖరంగా శ్రీ యు గుణాకర రావు ఆ పాత్రకు నిండుదనాన్ని చేకూర్చారు

వలచిన వాడిని వివాహ మాడలేక, తాళి కట్టిన వాడ్ని మనసారా ప్రేమించి జీవితాన్ని చక్కదిద్దుకో డానికి ప్రయత్నించినా, అపార్థాలకూ, అనుమానాలకూ గురై భర్తచేత అవమానింప బడిన శ్రీదేవిగా నటి కుమారి అంజనీదేవి నటన ఆ పాత్రకు సరిపోయేలా ఉంది

వ్యర్థమై పోయిందనుకున్న జీవితాన్ని గోరీపతి సాయంతో అర్థవంతంగా రగాపొం దించుకున్న వర్ధనమ్మగా శ్రీమతి మంజుల నటన ఆ పాత్రకు [illegible] చేకూర్చింది.

నాటక ప్రదర్శన అనంతరం ఆంధ్ర పత్రిక సహాయ సంపాదకులు శ్రీ జి సాంబశివరావు నటీనటులను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ ఔత్సాహికులైన వీరు ఆదే వృత్తిగా నాటకాలాడే నటుల కంటే చక్కగా నటించారని అన్నారు అధ్యక్షులు సినీనటులు శ్రీ ఎస్ వి రంగా రావు నాటకం ఎంతో బాగున్నదనీ మానవుడు తన విరామ సమయంలో ఇతరులకు వినోదాన్నందించాలని చేసే ప్రయత్నం చాలా గణనీయమైనదనీ ఆంధ్రపత్రిక అభ్యుదయ కళా మండలి వారు ఈ నాటకాన్ని ప్రదర్శించి చక్కని వినోదాన్ని అందించారనీ, చక్కగా ఉందనీ ప్రశంసించారు అనంతరం ప్రఖ్యాత హాస్య నటులు శ్రీ రేలంగి వెంకట్రామయ్య నాటకం ఔత్సాహిక బృందం ప్రదర్శించిందిలాగా లేదని ఇది ఈ బృందం వారు ఆడుతున్న 150 వ నాటకంలా ఉందనీ మళ్ళీ ఇంకోమారు ప్రదర్శిస్తే చూడా అని ఉందంటూ మండలి కృషిని, కళాభ్యుదయాన్ని కొనియాడుతూ ఎప్పుడు ఎక్కడ ప్రదర్శన ఇచ్చినా తమను పిలవాల్సిందనీ, తాము వచ్చి సంతోషంగా ప్రదర్శనకు హాజరవుతామనీ అన్నారు తర్వాత నటి శ్రీమతి గిరిజ ప్రదర్శన చాలా బాగుందనీ, ముఖ్యంగా గోవింద రావు "అబ్బో అబ్బో" చాలా బాగా నటించారనీ అన్నారు అనంతరం సంయుక్త కార్యదర్శి వందనసమర్పణ శ్రీ ఎ వి ఎల్ నరసింహారావు జన గణమనతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది

నాటకంలో ఉన్న నాలుగు పాటలూ విన సొంపుగా శ్రీ బి బసవేశ్వర్, కుమారి పి సుశీల(జా)లు పాడారు సంగీతం; శ్రీ బి బ్రహ్మానందం

—మాధవ్ ●



'ఇది ఆత్మహత్య' నాటకంలో వర్ధనమ్మగా నటించిన శ్రీమతి కె. మంజుల

'గణపతి పప్పా మోరియా, పుఢ్ చా వర్షీ లౌకరియా'

"శివాజీ మహారాజ్ కీ జై!" అనే ముక్కుమ్మడి నినాదం నా కాళ్ళని కళ్ళని బుద్ధికి పనిచెప్పింది ఒకటో తారీఖుగురించి తప్ప మరో రోజు గురించి ఆలోచించని నేను, ఆరోజు తిథివార నక్షత్రాలన్నీ తెల్సుకున్నాను నాకు తెలిసినంతవరకు ఆరోజు శివాజీ మహారాజ్ ని తలుచుకోదగినంత విశేషమేమీ కనిపించలేదు శివాజీవర్ధంతా? కాదు లేక పోతే జయంతి? అంతకన్నాకాదు మరింకేదో అయేవుంటుంది


బొంబాయినగరంలో ఒక ప్రదేశమది అందులో ఒక 'చాల్' (ఒక మహా భవన వృక్షరాజంలో మధ్యతరగతికి అంతకన్నా తక్కువ తరగతికి చెందిన ప్రజలు నివసించే 'గూళ్ళ'ని 'చాల్స్' అంటారు) రంగు రంగుల కాయితంపూలు, తోరణాలు, అరటి చెట్లు వగైరాల్లాంటివి ఆ భవనం గేటును అలంకరించి నన్ను ఆహ్వానించాయి. నక్షత్రంలా అమర్చిన ట్యూబ్ లైట్లు కళ్ళు జిగేల్ మనిపిస్తున్నాయి ఉత్సాహంతోముందుకి వెళ్ళాను 'శివాజీ మహారాజ్ కీ జై' అనే చెవులు చిల్లులుపడే మరో నినాదం తర్వాత లౌడ్ స్పీకర్లు సినిమా పాటలకి ప్రబద్ధలైపోయాయి

చుట్టూ 'గూళ్ళ'తో నిర్మింపబడివున్న ఆ భవనం మధ్యనున్న కొద్దిపాటి విశాల ప్రదేశంలో అందమైన పందిరి వేయబడి వుంది. అక్కడ వచ్చిపోయేవాళ్ళ రద్దీ కూడా ఎక్కువగానేవుంది దారి చేసుకుంటూ ఆ విశేషాన్ని చూడ్డానికి ఇంకొంచెం ముందుకి వెళ్ళాను అక్కడ వలంటీర్లు నన్ను అడ్డుపెట్టారు 'లైన్ మే ఆవో భాయ్' అన్నారు అక్కడ ఒక 'క్యూ' పద్ధతి కూడా వుంది ఆ క్యూలో అరగంటో గంటో నిలబడి వంతు వచ్చేదాకా పడిగాపులు పడడం నాకంతగా ఇష్టం లేకపోయింది అతని మాటల్ని లెక్క చేయకుండాకొంచెం వెనక్కి జరిగి, ఎత్తైన బండమీదెక్కి జనం తలలమీదుగా చూశాను

అక్కడ ఒక వినాయకుడి విగ్రహముంది ఇంకా వినాయకుడికి సంబంధించినజ్ఞాతుల బొమ్మలూ ఉన్నాయి భజనలుచేసేవాళ్ళ 'గరమ్ చాయ్' సేవించడమయిందికాబోలు, లవుడ్ స్పీకర్ల నోరు నొక్కేసి, తమ నోరు తెరిచి, 'శివాజీ మహారాజ్ కీ జై' అన్నారు ఒక్కసారిగా అర్థమైంది. మహారాష్ట్రలో వీరపూజ కొంచెం జాస్తి సత్యనారాయణ వ్రతం నోచుకుంటున్నా, గణపతి నవరాత్రులు జరుపుకుంటున్నా, మరే యితరమైన పండుగ వేడుకల్లోనైనాసరే శివాజీని తలుచుకోందే, ఆ మహారాజుకు జైకొట్టందే ఉండలేరు. 'శివాజీ మహారాజ్ కీ జై' అంటూనే ఆరంభిస్తారు కార్యక్రమాన్ని మహారాష్ట్రలో ఆనినాదానికున్న ప్రాముఖ్యత ఓంకారానికికూడా లేదనుకుంటా మొదట్లో విచిత్రమనిపించినా తర్వాత తర్వాత అలవాటైపోతుంది పెళ్ళిళ్లలో కూడా 'శివాజీ మహారాజ్ కీ జై' అంటారేమో తెలియదు

అది 'గణేశ్ చతుర్థి' నవరాత్రి ఉత్సవాల సమయం ఈ పండుగ మహారాష్ట్రలకి చాల ముఖ్యమైన గొప్పపండుగ ఈ పండుగవస్తే పిల్లలకెంతో సంతోషం ఏ పిల్ల, పిల్లవాడి నోటినుంచి విన్నా 'గణపతి పప్పా మోరియా, పుఢ్ చావర్షీ లౌకరియా' అంటూ ఆ నినాదాన్ని రిహార్సల్సు చేసుకుంటూవుంటారు ఈ తొమ్మిదిరోజులు చెప్పలేనంత హడావుడి కొత్తవాళ్ళకు ఈ ఆట్టహాసం ఎంతో ఉత్సాహంగా కన్నుల పండుగ్గా ఉంటుంది వీధి వీధికీ తిరిగి వింతల్ని శోధించాలనిపిస్తుంది పోటాపోటీలు వేసుకుని ఒకళ్ళనుమించిన విగ్రహాలు ఒకళ్ళు ప్రతిష్ఠించడం విశేష ఆకర్షణ ఇళ్లల్లో సాధారణంగా ఆ సమయానికి ఉపయోగించుకునే పిడికెడు బొమ్మ దగ్గర నుంచి శక్తినిబట్టి రమారమి ఒక డాబా మేడంత విగ్రహందాకా నిర్మించడం యిక్కడ కన్పిస్తుంది విఘ్నేశ్వరుడి విగ్రహం ఒకటేకాదు శివుడు, పార్వతి, రాముడు, సీత, హనుమంతుడు, కృష్ణార్జునులు, గీతోపదేశం, విష్ణు బ్రహ్మ ఆదిగాగల పురాణ పురుషుల దగ్గరనుంచి చైనాదాడి, పాకిస్తాన్ పోరువంటి దృశ్యాలదాకా ఈ విగ్రహాలు—జరిగిన, జరుగుతున్న చరిత్రను చాటుతూవుంటాయి

తొమ్మిదోరోజు సముద్రపొడ్డున ఇసకవేస్తే రాలని జనసందోహం ఆడ మొగా భేదం లేకుండా త్రొక్కిసలాడిపోతుంటారు. బొంబాయి నగరంలో శివాజీపార్క్, జుహులాంటి బీచ్ లు చాలావున్నా, ముఖ్యమైంది 'మెరైన్ డ్రైవ్' దీన్నే 'చౌపాటీ' అని కూడా అంటారు అసలు చూడాల్సింది ఇక్కడే. మామూలు రోజుల్లోనే జనంతో కిటకిటలాడే యీ ప్రదేశం 'గణేశ్ నవరాత్రు'ల్లో చివరిరోజు యిక చెప్పనవసరం లేదు.



... గణేశ్ విసర్జన్ అంటారు,

ఈ విసర్జనం గణపతితోబాటు, పురాణ పురుషుల్ని, చైనా — పాకిస్తాన్ వాళ్లని 'దంగ'లో కలపడంతో పూర్తవుతుంది.

ఆరోజు బస్సులరూట్లు మార్చేస్తారు. కొత్త బస్సులు వేస్తారు. రైళ్ల రాకపోకలు ఎక్కువ చేస్తారు. అయినా మామూలు రోజుల్లో అరగంటకంటే ఎక్కువపట్టని ప్రయాణం ఆరోజు అరపూట అవుతుంది. ఇక రైలుగాని, బస్సుగాని దిగి సముద్ర తీరం చేరుకోవడం ఒక పెద్ద వ్యూహాన్ని భేదించడంలాంటిదే.

మధ్యాహ్నంనుంచి రాత్రి తొమ్మిదిగంటల దాకా నేత్రపర్వంగా వుంటుంది 'చౌపాటీ' సముద్రతీరం.

ఈ చౌపాటీ 'భేల్‌పూరీ'కి ప్రసిద్ధి. చౌపాటీ పేరుచెబితే వెంటనే భేల్‌పూరీని స్మరించాలి లేకపోతే రచనాదోషమైపోతుంది. అర్ధరూపాయి దగ్గర్నుంచి రూపాయి దాటికూడా ఉంటుంది 'భేల్'. ఈమధ్య రూపాయి మారకంతో రేటు ఇంకా మారివుంటుంది. అసలు భేల్‌పూరీ తినడమే ఒక పెద్ద ఎడ్యుకేషన్. చిన్న వ్యాపార రహస్యంకూడా యిందులోవుంది. భేల్ తినేప్పుడు చక్కగానేవుంటుంది. చేతులుకూడా

ఆ తీర్చని కారంతానికి తుడిచేసుకోవచ్చా ఇక చిక్కొక్కడా అంటే మంచి నీళ్ళదగ్గర. 'భేల్ పూరీ'లో వేసిన కారం గొంతుతో ఉక్కిరిబిక్కిరైపోతాడు మనిషి. అతని దీన స్థితిని చూచి అతని ఎదురుగా అమృతాన్ని తెచ్చిన గరుత్మంతుడిలా ప్రత్యక్షమవుతాడు 'పానీవాలా.' ఈ పానీవాలాకు ఎవరి కెక్కడెలా నీళ్ళు అవసరమవుతాయో బాగాతెలుసు. అంచేత సమయాన్ని కనిపెట్టిగొంతు చిరగ సంతవరకు అరుస్తాడు. దాంతో భేల్ తిన్న మనిషికి పోయిన ప్రాణం లేచి కూర్చుంటుంది. ''పానీ... పానీ'' అంటాడు ఆపసోపాలు పడిపోతూ. పానీవాలా వ్యాపారాని కది చక్కటి సమయం. ప్రక్కనేవెళ్ళి నిలబడతాడు. ఆపసోపాల మనిషి ఇష్టమొచ్చినన్ని 'గ్లాసుల' నీళ్ళు గబ గబా తాగేస్తాడు. ఇక్కడ గ్లాసులు అనేదానికి ప్రత్యేకించిన విశిష్టతవుంది. గొంతులో గొంతునాట్యం చేసేవాడిలో 'ముల్లు గుచ్చుకున్న కోతి కల్లు త్రాగి నిప్పు తొక్కిన' అంశనుబట్టి ఈ గ్లాసు విలువ ఆధారపడివుంటుంది. ఒక్కొ సమయంలో యీ 'విలువ' భేల్‌పూరీకన్నా ఎక్కువ అయిపోతుంది. ఈ గణేశ్ విసర్జన్ రోజున కొత్తగా 'చౌపాటీ' దర్శించినప్పుడు నేనొక్కడినే యీ 'భేల్‌వాలాకు', 'పానీవాలాకు' మధ్యనున్న వ్యాపార రహస్యాన్ని కనిపెట్టిన వాడిలా గర్వంగా కాలరెగరేశాను. భేల్ తినకూడదనుకుని దర్జాగా వెళ్ళిపోతుంటే ఒక 'ఆప్తమిత్రుడు' బలవంతాన భేల్ తినిపించాడు ఎంతో జాగ్రత్తగాతిన్నాను. గొంతు సవరించుకుని కొంత దూరం నడి

గణపతిబప్పా మోరియా

చాను. స్నేహితు డడిగాడు. నీకు మంచినీళ్ళక్కర్లేదా? అని. అక్కర్లేదన్నాను. నా నిగ్రహశక్తికి అభినందించాడు. మరికొంత సేపటికి గొంతు మలుముకోవలసివచ్చింది. తప్పదు. మంచి నీళ్ళు త్రాగాలి. ఏమైనా డబ్బిచ్చి కొనుక్కోదలచలేదు. అందరితో ఆడుతూ పాడుతున్నట్టు అభినయించి గుటుక్కున గుక్కెడు సముద్రం నీళ్ళు ఉక్కిలించాను. మరింత వికారంపుట్టింది. అప్పుడు చూడాలి నా అవస్థ. ఆ వికారం గంగవెర్రులెత్తించింది. ఏంచేయాలి? ఐస్‌క్రీం తింటే బావుండును. పది పదిహేను గజాలదూరంలో 'ఐస్‌క్రీం వాలా' వున్నా, అక్కడికి వెళ్ళడానికి కొంత టైం పడుతుంది. ప్రక్కనే ఆర్త త్రాణ పరాయణుడి అరుపు, 'పానీ వాలా' అంటూ ...... ప్రాణం పరుగెట్టుకొచ్చింది. 'పానీ' అంది. 'త్రాగేశాను. నీళ్ళు త్రాగేశాను. మంచినీళ్ళు త్రాగేశాను. హమ్మయ్య!' డబ్బులిచ్చేప్పుడు ఆపానీవాలా మొహం చూశాను. నేను ఎక్కడ 'భేల్‌పూరీ' తిన్నానో అక్కడివాడేవీడు. అంటే వీడు నన్ను అంటిపెట్టుకుని తిరుగుతున్నాడన్నమాట. నా అవస్థను గమనిస్తున్నాడన్నమాటా? నన్ను చూసి మిత్రుడు నవ్వు దాచుకోడానికి ప్రయత్నించాడు. నే నా పానీవాలా కెంత ఇచ్చానో తలుచుకుంటే... సిగ్గు సిగ్గు. అక్కడ అదంతా ఒక పెద్ద వ్యాపారం.గడపరి వాళ్ళు గట్టెక్కడం కష్టం. ఇలాంటి పండగ రోజుల్లోముఖ్యంగా గణేశ్‌విసర్జన్‌రోజుమరీని. జనం కిటకిటలాడిపోతున్నారు. ఒకళ్ళమీద ఒకళ్ళు పడుతున్నారు. లేస్తున్నారు. ప్రాకుతున్నారు. దేకుతున్నారు. చిన్నపిల్లలు అరుస్తున్నారు. పెద్దలు కసురుకుంటున్నారు. మరికొందరు 'దాదాగిరీ' లు చలాయిస్తున్నారు. చాలా కోలాహలంగావుంది. 'హో అరహో హై, హో అరహో హై' అంటూ జనం ఎగబడి పోతున్నారు.

ఆ వచ్చేది ఒక తాటిచెట్టు ప్రమాణమైన వినాయకుడి విగ్రహం. ఇంకా చిల్లర మల్లర దేవుళ్ళు జాతీయ నాయకులు వగైరాలూను. అది 'శాంతారాం' దన్నారు. మరో అంత విగ్రహం చూశాము. అది రాజ్‌కపూర్ దన్నారు. ఇలా అనేక రకాల విగ్రహాలు భాజా భజంత్రీలతో మహారాష్ట్ర ప్రసిద్ధమైన 'లెజిమ్స్' కోలాటాలతో బాండు మేళాలతో యీ విగ్రహాలు వూరేగుతూ వస్తున్నాయి. మన రథోత్సవాల్ని మరిపించే ఆ దృశ్యాలు ఎంతో రమణీయంగా ఉంటాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా మనవైపు పేరుగాంచిన ప్రభలమాదిరిగా వున్నాయి విగ్రహాలు.తండోపతండాలైన జనాన్ని తోసుకుని విగ్రహవాహనాలైన లారీలు సముద్రంలోకి పోగలిగినంత లోపలికి వెళ్తున్నాయి. వాటిని మోసుకొనివెళ్ళి 'గణపతిబప్పా మోరియా, పుఢ్ చావర్షీ లౌకరియా'అంటూ సముద్రంలోకలిపేస్తున్నారు. వేదయుక్తమైన మంత్రాలతో కూడా యీ 'విసర్జనం' జరగడం పరిపాటి. చిన్నవాళ్ళైతే విగ్రహాల్ని నెత్తిమీద పెట్టుకుని ఆ కుటుంబంవాళ్ళు తోడురాగా 'గణేశ్ విసర్జన్' చేస్తారు. పెద్దవాళ్ళైతే మరింత ఘనంగా చేస్తారు.


ఈ తొమ్మిది రోజులు, విగ్రహాలు నెలకొల్పుకున్న ప్రదేశాల్లో పూజలు పునస్కారాలు, వినోదాలు, వేడుకలు తదితరమైన కార్యక్రమాలు ఏర్పరుస్తూ వుంటారు.

ఈ రాష్ట్రంలో ఈ పండుగ ఇంత ఘనంగా జరుపుకోడానికి కారణం లోకమాన్య బాలగంగాధరతిలక్. ఆయన జాతీయోద్యమ దినాల్లో ప్రజల్ని సమావేశపరచి దేశభక్తి, వీరశక్తి, పునరుజ్జీవింప జేయడానికిగాను యిలాటి వేడుకల్ని విస్తృతంగా ఏర్పాటు చేయించి, వాటిద్వారా జనానికి ఉత్సాహాన్ని కల్పించిజాతీయోద్యమాన్ని నడిపించేవారట.

ఏమైనా ఇలాంటి ఉత్సవాలు ప్రజల్లో వుత్సాహాన్ని రేకెత్తించి సహజీవనానికి జాతీయ సమైక్యతకు కొంత దోహదం కలిగిస్తుయనడం నిజం.

శివాజీ మహరాజ్ కి జై!! ●

— సి. కనకాంబరరాజు





గూఢాచారి నిలువుగానూ అడ్డంగానూ కూడా వ్యాటపదకుంది!

మోహన్ కుమార్



ప్రజ్ఞా ప్రాభవాలు గల నటి రాజశ్రీ



[illegible]

ప్రత్యేకాకార సమయాన, రెండు మేడల్లా కనిపించే ఒకమేడ పైభాగాన బాల్కనీలో నిలుచుని కురులు ఆరబెట్టుకుంటూ ప్రకృతిలోకి చూస్తున్నది ఆ అమ్మాయి రెండు పదులానిండని ఆ అమ్మాయి అందానికి ప్రతినిధి పేరు రాజశ్రీ

"అప్పుడే తెల్లవారిందే మీకు?" అంటూ పలుకరించాను సాధారణంగా ఏ సినిమా తారా ఉదయాన్నే లేవడం అంటూ జరుగదు ఆలోచననుంచి తేరుకుని ఆమె "నమస్కారం! రండి, రండి!" అన్నది పైకి మార్గం చూపుతూ మేడమీదకువెళ్లి హాల్లోని ఓ సోఫాలో ఆమెకు ఎదురుగా కూచున్నాను "ఇవాళ తలంటు పోసుకున్నాను అందుకని ఉదయమే లేచాను" అన్నది.

కొ[illegible] యిల్లు

[illegible]లమయిన ఆ హాల్లోనే మూలగా టెలిఫోన్, మరో ప్రక్క రేడియోగ్రామ్స్, దానిపైన రాజశ్రీ వర్ణచిత్రం, గోడలకు వివిధరంగుల్లో చిత్రించబడిన చిత్రాలు ఉన్నవి "ఈ ఇంటిని మొన్ననే కొన్నామండీ! ఎంతో బాగుందని మోజుపడి కొనుక్కున్నాను రండి" అంటూ ఆ యిల్లంతా చూపించింది అత్యంత ఆధునిక పద్ధతుల్లో కట్టబడిన ఆ భవంతి చాలా అందంగాఉంది ప్రతిగదీ ఎంతో ఇంపుగాఉంది ఆయింటికి తగ్గట్టు వస్తువుల అలంకరణ కూడ చక్కగా ఉంది

ఇష్టమయిన రంగులు

వైట్ బ్లవుజ్ వేసుకుని, దానిపై లేత గులాబీరంగు చీర ధరించింది రాజశ్రీ మెడలో ఒంటిపేట ముత్యాల గొలుసు, కుడిచేతికి బంగారుగాజు, ఎడంచేతికి స్విస్ వాచి ఉన్నవి

"మీకు గులాబీ రంగు అంటేఎక్కువ యిష్టమా?" అడిగాను "అవును లేత గులాబీ, వైట్, క్రీమ్ కలర్స్ అంటేనాకెంతో మక్కువ!" అన్నది ఆ యింటిగోడలకు క్రీమ్‌కలర్ పెయింటింగ్‌చేసివుండటం గమనించాను తన అభిరుచులకు అనుగుణంగా ఆ యింటిని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుకొంటున్నది ఆమె


చిత్రాలు–నటన

రాజశ్రీ యింతవరకు సుమారు యాభయి చిత్రాలలో నటించింది అవి తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషాచిత్రాలు. వాటిలో అగ్గిపిడుగు, ప్రేమించిచూడు

"పక్కింటి అమ్మాయి" — తోటలో పిల్ల కోటలో రాణి, ఆకాశరామన్న, ఆత్మగౌరవం, అగ్గి బరాటా, కాదలిక్క నేరమిల్లయ్ (తమిళం), భార్య (మళయాళం), కణ్ తెరదనోడు (కన్నడం), ఇటీవలే విడుదలయిన ప్యార్ కియేజా హిందీ చిత్రాలు రాజశ్రీకి విశేషమయిన పేరు ప్రతిష్ఠలు సంపాదించిపెట్టినవి. ప్రజ్ఞా ప్రాభవాలుగల చక్కని నటిగా ఈ చిత్రాలలో రాజశ్రీని పలువురు గుర్తించటం జరిగింది.

కొత్తచిత్రాలు

గౌరీ ప్రొడక్షన్స్‌వారి "భూలోకంలో యమలోకం", వారిదే "ప్రొడక్షన్ నెం7", రక్తసింధూరం, కాంభోజరాజుకథ, సత్యమే జయం, అగ్గిదొర, గోకుల్‌పిక్చర్స్‌చిత్రం— ప్రస్తుతం రాజశ్రీ నటిస్తున్న తెలుగు చిత్రాలు. మీ రీ వ్యాసం చదువుతూ ఉండే సరికి "పిడుగురాముడు" విడుదలయి ప్రద



రాజశ్రీ కొత్తయిల్లు

ర్శింపబడుతూవుంటుంది. తమిళం— శరవణా పిక్చర్స్ చిత్రం, భామావిజయం, వి. యస్. రాఘవన్ చిత్రాలు. హిందీలో మల్లయుద్ధ ప్రవీణుడు దారాసింగ్ 'దీదార్ మూవీస్' పతాకంకింద నిర్మిస్తున్న "నసీహత్" వర్ణచిత్రం, ఫిల్మిస్తాన్‌వారి "పాయల్ కి ఝంకార్"లో కిషోర్‌కుమార్‌పక్కన నాయికిగా నటిస్తున్నది. రెండు మళయాళ చిత్రాల్లో కూడా యిప్పుడు పాల్గొంటున్నది. మళయాళచిత్రాల్లో రాజశ్రీ తెరపేరు గ్రేసీ. ఆమె అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కుక్క పేరు కూడా గ్రేసీయే. తమాషాగా ఉందికదూ......?

సత్యమేజయంలో రాజశ్రీ మాలాభూమిక పోషిస్తున్నది. ఈ పాత్ర చాలా క్లిష్టతరమయినది. దేశశ్రేయస్సుకోసం, మాతృదేశ రక్షణకోసం—ప్రాణాధికంగా ప్రేమించిన వాడిని సయితం లెక్కచెయ్యనంతటి ధీరోదాత్తవేషం. ఈ వేషపోషణలో రాజశ్రీ చక్కటినేర్పూ, ప్రతిభా కనపరుస్తున్నది.

[illegible]



"ప్రేమకానుక"లో దేవిక, రాజశ్రీ

రాజశ్రీ పేరు ప్రతిష్ఠలు మరింత ఇనుమడించువనటంలో అత్యుక్తిలేదు.

అందచందాలు

ఈ అమ్మాయిలో సహజమయిన అందచందాలు ఉన్నవి. ఒక్కమాటలో చెప్పాలంటే గులాబీలు, వెన్నెల, తేనె, ద్రాక్షాసవం తనలో నింపుకుని ఉద్భవించిందేమోననిపిస్తుంది. సభ్యతా సంస్కారాలు పాటిస్తూ అందరితోను కలుపుగోలుతనంగా ఉండడం రాజశ్రీ నైజం. వినయ విధేయతలు ఆమె సొత్తు. తీరికవేళల్లో, గ్రేసీతో ఆడుకోవడం, కారు డ్రైవింగ్‌చేయడం, పాటలు వినడం, పుస్తకపఠనం, స్నేహితులతో కబుర్లు చెప్పుకోవడం రాజశ్రీ సరదాలు. అన్నట్లు రాజశ్రీ పాడుతుంది కూడా. సినిమాల్లోకాదు. సరదాగా ఉన్నప్పుడు తనలో తనే పాడుకుంటూ ఉంటుంది.

"మీరు ఏ తరహా వేషాలంటే ఎక్కువ యిష్టం కనపరుస్తారు?" అని అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానంగా "వైవిధ్యంగల వివిధ భూమికలూ ధరించాలని ఉంటుంది. ఒక నటుడుగాని, నటిగాని అన్ని రకాల పాత్రలూ పోషించి మెప్పించగలిగినప్పుడే— వారిలోని నటనకు పరిపూర్ణత సిద్ధిస్తుందని నా అభిప్రాయం!" అన్నది.

చలన చిత్రరంగంలో సముజ్వల స్థానాన్ని ఆక్రమించుకున్న రాజశ్రీ—వెండితెర కొత్త గులాబి. ఆమెకొత్త చిరునామా: 17, పోర్యూర్ పోమసుందరంమొదలివీధి, మద్రాసు.



[illegible] రాజశ్రీ

మన హాస్య నటీనటులు

హాస్యం అనేది సృజనాత్మకమయిన కళ. ఒక ప్రత్యేక మయిన కళ. దాన్ని పోషించడం ఒక యెత్తయితే, పోషించి మెప్పించగలగడం మరొక యెత్తు. తెలుగులో ఉన్నంత మంది హాస్యనటులు మరే భాషా చిత్రాలలోను మనకి కనిపించరు. హిందీలో భగవాన్, ఓంప్రకాష్, ఆగా, జానీవాకర్, కిషోర్, మెహమూద్, రాజేంద్రనాథ్, తమిళంలో చంద్రబాబు, తంగవేలు, నాగేష్ ప్రభృతులు ఉంటే మనకి శ్రీయుతులు రేలంగి వెంకట్రామయ్య, రమణారెడ్డి, బాలకృష్ణ, అల్లు రామలింగయ్య, పద్మనాభం, చలం, రాజ్‌బాబు, చదలవాడ కుటుంబరావు, రావి కొండలరావు, శ్రీమతులు సూర్యకాంతం, గిరిజ, కుమారి గీతాంజలి, కుమారి వాణిశ్రీ— నేడు గల ముఖ్య హాస్య నటీ నటులు. ఇందులో అందరిదీ (కనీసం కొందరిదయినా) ఒకటే రకానికి చెందినది కాకపోవటం గమనించదగ్గ సంగతి. అందరిదీ తలో ధోరణితోమా సాగుతుంది. వీరిలో ఒక్కొక్కరినీ పరిశీలించుకొంటూ వెళ్తే ఎవరిది ఏ తరహా ధోరణిలో ఉంటుందో సుబోధక మవుతుంది.

రేలంగి వెంకట్రామయ్య

సుమారు 35 ఏళ్ళుగా చిత్ర పరిశ్రమలో ఉంటున్నారు. సి. పుల్లయ్యగారు తీసిన కృష్ణ తులాభారం ఆయన తొలి చిత్రం. ఇంతవరకు నటించిన చిత్రాల సంఖ్య 207 గుణసుందరి కథ, పాతాళభైరవి, అగ్గిరాముడు, రాజు — పేద, పక్కయింటి అమ్మాయి, సంసారం, దొంగ రాముడు, రోజులుమారాయి, పెద్ద మనుషులు, భలేరాముడు, ఇంటిగుట్టు— చిత్రాలలో శ్రీ రేలంగి విశిష్టమయిన నటనను ప్రదర్శించి అశేష ఆంధ్రుల ఆదరాభిమానాలను దోచుకున్నారు. హాస్య రస పోషణలో శ్రీ రేలంగికి ఒక ప్రత్యేక ధోరణి, ఒక ప్రత్యేకత ఉన్నవి. కురువృద్ధుల నుంచి పసిపిల్లల దాకా ఆయన పేరు సువిదితం. పిడుగురాముడు, లేత మనసులు, మనసే మందిరం, అడుగుజాడలు, ఆస్తిపరులు, భక్త ప్రహ్లాద— ఇపుడు శ్రీ రేలంగి నటించి, విడుదల కాబోతున్న చిత్రాలు. ప్రస్తుతం నటిస్తున్నవి రహస్యం, ఉమ్మడి కుటుంబం, వసంతసేన, ఖడ్గతిక్కన, సతీసుమతి, వీరపూజ, శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారి చిత్రం బేతాళ మాంత్రికుడు. ఇటీవల విడుదలయిన గూఢచారి 116 లో 18 బిడ్డల తండ్రిగా తమాషా అయిన వేషాన్ని పోషించి కడుపుబ్బ నవ్వించారు.

రమణారెడ్డి

వీరు నటించిన చిత్రాల సంఖ్య వందకు పైగానే ఉంటవి. నెల్లూరు యాసను చిత్రాలలో ప్రవేశపెట్టి చక్కని ధోరణిలో చెప్పగలగడం ఈయన ప్రత్యేకత. ఇల్లరికం, భార్యాభర్తలు, కులగోత్రాలు, రాముడు— భీముడు ఇటీవలి సంవత్సరాలలో శ్రీ రమణారెడ్డికి విశేషమయిన పేరు ప్రఖ్యాతులు సంపాయించిపెట్టిన చిత్రాలలో కొన్ని. ప్రస్తుతం కాంభోజరాజుకథ, రహస్యం, మధుపిక్చర్స్ చిత్రం, సత్యమేజయం, రంగులరాట్నం భక్త ప్రహ్లాద, డాక్టర్ ఆనంద్ మొదలయిన చిత్రాలలో నటిస్తున్నారు.

బాలకృష్ణ

1937 లో నిర్మించ బడిన కీచకవధ చిత్రం ద్వారా బాలకృష్ణ చిత్ర రంగ ప్రవేశం జరిగింది. ఇంత వరకు నటించిన చిత్రాల సంఖ్య 100 పాతాళభైరవి, నవర సుందరి, పాండురంగ మహాత్మ్యం, జయవిజయ, కనకదుర్గ పూజామహిమ, గురువునుమించిన శిష్యుడు చిత్రాలు బాల



రేలంగి

కృష్ణకు విశేష ఖ్యాతి నార్జించి పెట్టినవి. హాస్యరస పోషణలో వింత ధోరణిగల యీ నటునికి సాంఘిక చిత్రాలలో ఎక్కువగా అవకాశాలు ఎందుకు రావటంలేదో అనూహ్యమయిన సంగతి! వసంతసేన, గృహలక్ష్మి, కాంభోజరాజుకథ, వీరపూజ, సత్యమేజయం, సతీ అరుంధతి, ఉమ్మడి కుటుంబం మొదలయినవి యిపుడు బాలకృష్ణ నటిస్తున్న చిత్రాలు.

అల్లు రామలింగయ్య

ఈయన వాచికంలోనే హాస్యం ఉట్టిపడుతూ ఉంటుంది. నటించిన చిత్రాలు యింత వరకు సుమారు 100 ఉంటవి. మంచి మనసులు, మూగ మనసులు, నాదీ ఆడజన్మే, ఆత్మగౌరవం చిత్రాలు ఇటీవలి




"శ్రీకృష్ణతులాభారం"లో [illegible], జమున, కాంతారావు, పద్మనా[illegible], వాణి[illegible]

సంవత్సరాలలో శ్రీ అల్లు రామలింగయ్యకు చక్కని పేరు తీసుకు వచ్చినవి. నిత్య జీవితంలో కూడ ఈయన హాస్యధోరణిలో మాట్లాడుతూ అందర్నీ నవ్విస్తూ ఉంటారు. ఉమ్మడి కుటుంబం, శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారి చిత్రం, పిడుగురాముడు, గౌరీ వారి 7 వ చిత్రం, శ్రీమతి, మొదలయినవి ఇపుడాయన నటిస్తున్న చిత్రాలు.

పద్మనాభం

ఇంతవరకు పద్మనాభం నటించిన చిత్రాల సంఖ్య కూడ నూరుకు దగ్గరగా ఉంటవి. హాస్యరస పోషణలో శ్రీ పద్మనాభం కొత్త ప్రయోగాలు చేసి సాధిస్తున్నారు. ఇందుకు నిదర్శనగా డి.బి.యన్



రమణా రెడ్డి

వారి దాగుడుమూతలు చిత్రం నుంచి పరిశీలిస్తే అర్థమవుతుంది. రేఖా మురళీ ఆర్ట్స్ అనే సంస్థ స్థాపించి చిత్రాల నిర్మాణం కూడ ప్రారంభించారు. దేవత, పొట్టిప్లీడరు, చిత్రాలు నిర్మించారు. మర్యాదరామన్న ఆరంభించ బోతున్నారు. లేత మనసులు, భక్త ప్రహ్లాద, పిడుగు రాముడు, గౌరీవారి 7 వ చిత్రం, కంచు కోట, డాక్టర్ ఆనంద్, గృహలక్ష్మి, ఎ.వి.యం. వారి కొత్త వర్ణచిత్రం శ్రీ పద్మనాభం ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలు. పాతాళభైరవి నుంచి ఇటీవలి శ్రీ కృష్ణ తులాభారం వరకవు ఆయన నటించిన చిత్రాలు ఆయనకు మంచి పేరునే సంపాయించి పెట్టినవి.

చలం

ఈయన యుక్త వయసు వచ్చిన నాటి నుంచీ పరిశ్రమలో ఉంటున్నారని చెప్ప వచ్చును. సాత్త్వికమయిన పాత్రలూ, హాస్య భూమికలు కూడా పోషించి శ్రీ చలం కృత కృత్యులయినారు. నిత్య కళ్యాణం—పచ్చతోరణం, ప్రేమించిచూడు, తండ్రులు— కొడుకులు, ఆత్మగౌరవం, వదినగారిగాజులు, హంతకు లొస్తున్నారు జాగర్త, చిత్రాలు చలంకు పేరు ప్రతిష్టలు కొని వచ్చినవి. కాంభోజరాజా కథ, శ్రీమతి, నవ్వులు—పువ్వులు, చాముండేశ్వరి వారి చిత్రం, ఏ.కె. వేలన్ గారి చిత్రం, మనసే మందిరం, అందం కోసం పందెం, గృహలక్ష్మి, ప్రేమలో ప్రమాదం, శ్రీకాంత్ ప్రొడక్షన్సు చిత్రం, అడుగు జాడలు మొదలయినవి ఇపుడు చలం నటిస్తున్న చిత్రాలు.

రాజ్ బాబు

ఇంతవరకు సుమారు పాతిక చిత్రాల్లో నటించాడు. కులగోత్రాలు, బంగారు తిమ్మరాజు, ఆకాశరామన్న, పరమానందయ్య శిష్యుల కథ, గూఢచారి 116, సంగీత లక్ష్మి చిత్రాలు రాజబాబు చక్కని హాస్య నటుడని నిరూపించినవి. హాస్యరస పోషణలో యీ యువక నటుడొక కొత్త సంధా అనుసరించాడు. అందువల్లనే యితడు అభివృద్ధిలోకి వస్తున్న మంచి హాస్య నటునిగా గుర్తింప బడుతున్నాడు! కాంభోజరాజుకథ, నవ్వులు— పువ్వులు, ప్రేమలో ప్రమాదం, భూలోకంలో యమలోకం, పిడుగురాముడు, డాక్టర్ ఆనంద్, ఉమ్మడి కుటుంబం, సత్యమే జయం, మధు పిక్చర్స్, అయినవారు— కానివారు, రతీ మన్మథ మొదలయిన చిత్రాలు ఇపుడు రాజబాబు నటిస్తున్నవి

చదలవాడ కుటుంబరావు

తెలుగు యాస భాషతో చక్కని హాస్యనటుడుగా శ్రీ చదలవాడ కుటుంబరావు పేరు సంపాయించు కున్నారు. పరివర్తన, పెళ్లితాంబూలం, భార్యా భర్తలు, తండ్రులు— కొడుకులు, బలే బావ, చిట్టితమ్ముడు, అత్తా ఒకింటి కోడలే చిత్రాలు కుటుంబరావుకు విశేషమయిన కీర్తిని ఆపాదించి పెట్టినవి. అర్ధరాత్రి, ప్రేమలో ప్రమాదం, కాంభోజ రాజుకథ, డాక్టర్ ఆనంద్ మున్నగు చిత్రాలలో శ్రీ కుటుంబరావు ముఖ్య భూమికలు పోషిస్తున్నారు.

రావికొండలరావు

హాస్య ధోరణిలో శ్రీ రావి కొండలరావు కొక ప్రత్యేకత ఉన్నది. ఎంతటి సీరియస్ డైలాగ్‌లో అయినా హాస్యాన్ని సృజించే నేర్పు ఈయనకున్నది. నటించినవి కొద్ది చిత్రాలే అయినా ఒక్కసారిగా అందరి దృష్టినీ ఆకర్షించ గలిగారు. తన ప్రతిభా చాతుర్యంతో ప్రేమించి చూడు, దాగుడుమూతలు, హంతకు లొస్తున్నారు జాగ్రత్త చిత్రాలు చూసిన వారు శ్రీ కొండలరావులోని ప్రత్యేకతను గుర్తిస్తారు. ప్రేమలో ప్రమాదం చిత్రంలో ఇపుడు నటిస్తున్నారు.



"ప్రేమలో ప్రమాదం"లో [illegible]

హాస్య నటీ నటులు

సూర్యాకాంతం

శ్రీమతి సూర్యకాంతం 1945 డిసెంబరులో సినిమారంగానికి ప్రవేశించింది. పి. పుల్లయ్యగారు తీసిన నారద నారది ఆమె మొదటిచిత్రం. ఇంతవరకు 175 చిత్రాల్లో నటించారు. గయ్యాళిపాత్రల్లోనే కాక, హాస్యపాత్రల్లోకూడా శ్రీమతి సూర్యకాంతానికి ఒక ప్రత్యేక విధానం ఉన్నది. సంసారం, భార్యాభర్తలు, కులగోత్రాలు, గుండమ్మకథ, శాంతినివాసం, ఇంటిగుట్టు, ఇలవేలుపు, మంచి మనసులు, మూగమనసులు, ఆత్మగౌరవం చిత్రాలు సూర్యకాంతం నటనాప్రతిభకు తార్కాణాలు. సతీసుమతి, కాంభోజరాజుకథ, గృహలక్ష్మి, శ్రీకాంత్ ప్రొడక్షన్‌చిత్రం, నవ్వులు పువ్వులు, రహస్యం, అంబికా పిలిమ్స్, తాళిబొట్టు, ప్రేమలో ప్రమాదం, గోకుల్ పిక్చర్స్, ఉమ్మడికుటుంబం, లక్ష్మీరమణాపిక్చర్స్ చిత్రాల్లో ప్రస్తుతం నటిస్తున్నారు.

గిరిజ

గిరిజ నటించిన చిత్రాలు సుమారు నూరు ఉంటవి. హాస్య భూమికలూ, సాత్వికమైన వేషాలుకూడా పోషించి మెప్పించగలిగారు. అత్తా ఒకింటికోడలే, భలేఅమ్మాయిలు, ఇలవేలుపు, ఋణానుబంధం, అన్నపూర్ణ, ఆత్మబలం, భలేరాముడు, భార్యాభర్తలు, రాముడు భీముడు, కులగోత్రాలు, పెళ్లిపిలుపు చిత్రాలు గిరిజకు చక్కని పేరు ప్రతిష్ఠలు సంపాయించిపెట్టినవి. పెండ్లిపిలుపు చిత్రంలో విశాఖ యాసమాట్లాడి ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించారు. గొల్లభామ, ఆప్తవరులు, వసంతసేన, పతీసుమతి మొదలయిన చిత్రాలలో నటిస్తున్నారు.

గీతాంజలి

ఇంతవరకు కుమారి గీతాంజలి 80 చిత్రాలలో నటించింది. హాస్యం, సాత్వికం, వాంప్ భూమికలు పోషించి—మెప్పించగలిగింది. సీతారామకళ్యాణం, ఇల్లాలు, పాట్ పీ్డరు చిత్రాలలో బరువయిన భూమికలువేసి శక్తి కట్టించింది. మంచి మనిషి, దేవత, శకుంతల, కలవారికోడలు చిత్రాలలో చక్కటి హాస్యం పోషించింది. పిలువామూ, తోడూ, నీడా, గూఢచారి 116, హంతకులొస్తున్నారు జాగర్త చిత్రాలలో కూడా గీతాంజలికి మంచి పేరు వచ్చింది. శ్రీమతి, పూలరంగడు, రహస్యం, మర్యాదరామన్న, గౌతమి పిక్చర్స్, ఏ. వి. యం. వారి రెండు చిత్రాలు, రెండు హిందీ, ఒక మళయాళ చిత్రంలోను ప్రస్తుతం నటిస్తున్నది.



అల్లు రామలింగయ్య

వాణిశ్రీ

భీష్మ చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమయిన వాణిశ్రీ ఇంతవరకు 20 చిత్రాలలో నటించింది. ఆమె రెండవచిత్రం నవగ్రహపూజామహిమ ద్వారా వెలుగులోకి పరిచిత మయింది. బంగారు తిమ్మరాజులో మొదటిసారిగా హాస్య భూమిక పోషించింది. కోటలోపిల్ల— కోటలో రాణి, అగ్గిపిడుగు, అగ్గిబరాటా, పొట్టిప్లీడరు, శ్రీ కృష్ణ తులాభారం, ఆకాశరామన్న చిత్రాలు వాణిశ్రీ చక్కని నటి అని నిరూపించినవి. ఏ తరహాకు చెందిన భూమిక నయినా పోషించగల నేర్పు ఈ అమ్మాయిలో వున్నది. కథానాయిక వేషాలు మాత్రం నేనెందుకు వెయ్యలేనా అనే దీక్షా నమ్మకమూ వాణిశ్రీకి ఉన్నవి. గౌరీ వారి 7 వ చిత్రం, పద్మిని పిక్చర్స్ కంబైన్స్ చిత్రం, సిరపూజ, రంగుల రాట్నం, ప్రేమలో ప్రమాదం, కాంభోజరాజకథ, సత్యమే జయం, ఉమ్మడి కుటుంబం — ఇవి ప్రస్తుతం వాణిశ్రీ నటిస్తున్న చిత్రాలు. ఇవిగాక తమిళం, కన్నడం కలిపి ఎనిమిది ఉన్నవి.

—మోహన్ కుమార్



'[illegible]' లో గీతాంజలి, హరనాథ్



జనుల కొరకు భద్రపరచుచున్నది

స్టేట్ బ్యాంక్ సేఫ్ డిపాజిట్ లాకర్లు


దేశమంతటా జనులు స్టేట్ బ్యాంక్ సేఫ్ డిపాజిట్ లాకర్లలో, తమ విలువైన వస్తువులను ఉంచుచున్నారు. స్టేట్ బ్యాంక్ జనుల బ్యాంక్ అది వారి కొరకే పనిచేయుచున్నది ... సహాయము చేయుచున్నది. బ్యాంక్ యొక్క 2000 బ్రాంచీలు మరియు దాని అనుబంధ శాఖలు దేశమంతటా నలుదిక్కులా వ్యాపించియున్నవి.

ప్రత్యేక సదుపాయములు :

1 మీ లాకర్ యొక్క తాళంచెవికి జతగా, దాని లాంటిది మరొకటి లేదు

2 లాకర్లకు మీ స్వంత తాళమే వేసుకో వచ్చును. పత్రములు మరియు విలువైన వస్తువులకు సేఫ్ కస్టడీ సదుపాయములు కూడా బహు స్వల్పచార్జీకి లభించును

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం



సంకెళ్ళు

బి.పి.కరుణాకర్

రాత్రి తొమ్మిదిన్నర దాటింది.

హైదరాబాద్ బస్ డిపో ట్యూబ్ లైట్ల వెలుగులో కోలాహలంగా ఉంది. హైదరాబాద్‌నుండి గుంటూరు వెళ్ళే బస్సు డ్రైవరు తన వాచీవంక ఒకసారి చూసుకున్నారు. హారన్ నొక్కాడు. వెనకకు తిరిగాడు

“ఏమిటోయ్ ఆలస్యం? తొమ్మిదిన్నర దాటిపోయింది.” కండక్టర్ నుద్దేశించి విసుగ్గా అన్నాడు

“ఒక పాసింజరు రావాలి గురో” అన్నాడు కండక్టరు.

“రిజర్వేషనా?”

“ఆహా”

“ఇంకెక్కడ వస్తాడు? వెళ్ళి కాస్సలు లేచి ఉన్నవాళ్ళల్లో ఎవర్నో ఒకర్ని ఎక్కించు. టైం అయిపోతుంది.”

కండక్టరు బస్సు దిగాడు.

అంతలో ఒక పన్నెండేళ్ళ కుర్రాడు పరుగెత్తుకుంటూవచ్చి బస్సు ఎక్కబోయాడు.

కండక్టరు ఆ కుర్రాడ్ని ఆపి “రిజర్వేషనా?” అడిగాడు.

కుర్రాడు కుడిచేతిలోని ఎయిర్‌బేగ్‌ను ఎడమచేతిలోకి మార్చుకుని తలూపాడు. అలుపు తగ్గలేదు. ముఖంమీద చెమట పట్టింది.

“టికెట్ ఏది?” అడిగాడు కండక్టరు.

చేతి మడతలో ఉంచిన టికెట్‌ను తీసి కండక్టరు చేతికి అందించాడు కుర్రాడు.

“మూర్పో టైం అయిపోయింది.” అని కుర్రాడితోపాటు ఎక్కి తలుపువేసి గంటకొట్టాడు కండక్టరు.

బస్సు కదిలింది.

కుర్రాడు తన సీటు వెతుక్కుని ఎయిర్ బేగ్ సీటుక్రింద పెట్టి కూర్చున్నాడు.

బస్ డిపో మలుపు తిరిగి వెళ్ళిపోయింది.

బస్సు వేగం హెచ్చింది.

కాంతారావు తన ప్రక్కనే కూర్చున్న ఆ కుర్రాడివంక పరీక్షగా చూశాడు

“ఆలస్యం అయింది. కొద్దిసేపు ఉన్నట్లయితే బస్ కదిలిపోయేది” అన్నాడు కాంతారావు.

“సిటీబస్ దొరకలేదండీ” అన్నాడు కుర్రాడు.

“ఎక్కడివరకూ వెళ్ళాలి?”

“గుంటూరు—మీరు?”

“నేనూ అక్కడకే”

“గుంటూరు ఎప్పుడు చేరుతుంది?”

“రేపు ఉదయానికి......ఆరుకావచ్చు.”

కుర్రాడు చిన్నగా నిట్టూర్చాడు.

హైదరాబాద్ పొలిమేరలు చీకట్లో ఒంటరిగా నుంచుండిపోయాయి.

కిటికీల్లోగుండా చల్లటి గాలివీస్తోంది.

కుర్రాడు సీటుకు చేరగిలబడి కళ్ళు మూసుకున్నాడు. ఎంత ఆపుకుంటున్నా దుఃఖం ఆగడంలేదు. అన్నయ్య, మాలతి వదిన, అమ్మ మాటి మాటికి గుర్తుకు వస్తున్నారు. మాలతివదిన ఎంతమంచిది! మామయ్య నిజంగా కథల్లో రాక్షసుడు. అట్లానే ఉంటాడు. మామయ్యకు అన్నయ్యకూ పడదు. అందుకనే.....మాలతి వదిన అసలు ఎలా ఒప్పుకుందో? కళ్ళ నిండా నీళ్ళు తిరుగుతున్నాయి. కళ్ళు తెరిచాడు.

కాంతారావు ఆ కుర్రాడివంకే చూస్తున్నాడు.

కుర్రాడు జేబులోంచి కర్చీఫ్ తీసి కళ్ళ నీళ్ళు తుడుచుకున్నాడు.

“నీ పేరేమిటి?” అడిగాడు కాంతారావు.

“రవీంద్ర”

“చదువుకుంటున్నావా?”

రవీంద్ర తలూపాడు.

“ఎన్నో క్లాసు?”

రవీంద్ర చెప్పాడు.

“సెలవులకు గుంటూరు వెడుతున్నావా”

“కాదండీ.. .”

“మరి . . .”

“మా వదిన పెళ్ళికి ఎల్లుండే పెళ్ళి”

బస్సులో లైట్లు ఆరిపోయాయి. చాలా

మరిది నిద్రలో జోగుతున్నారు. బస్సుతో పాటు వెన్నెల నిండుగా పర్చుతూ పరుగెడుతోంది.

కాంతారావు కళ్ళు మూసుకుని సీటుకు చేరగిలబడ్డాడు. మనసంతా ప్రశాంతంగా ఉంది. ఆఫీసుకు, ఫైళ్ళకూ నాలుగురోజుల పాటు దూరంగా ఉండాలి. ఆ తర్వాత తిరిగి ఆఫీసులో చేరాలి. ఈమధ్యలో.....

జేబులోంచి సిగిరెట్‌తీసి వెలిగించాడు. రవీంద్ర వంక చూశాడు. కళ్ళు మూసుకుని ఉన్నాయి. పెదాలు వణుకుతున్నాయి. కనుకొలుకుల్లో నీరు నిలవలేక చెంపలమీదుగా క్రిందకు జారిపోతుంది. రవీంద్రను చూస్తుంటే కాంతారావుకు తన తమ్ముడు వాని గుర్తుకు వచ్చాడు. వాని బ్రతికివుంటే రవీంద్ర అంత ఉండే వాడు అనుకున్నాడు కాంతారావు.

సిగిరెట్ చివరంటా కాల్చి కిటికీలో గుండా బైటకు విసిరివేశాడు. చల్లటి గాలి విసురు ఎక్కువైంది. బస్‌రొద. కిటికీ అద్దం క్రిందకుదించి కళ్ళుమూసుకున్నాడు.

అరగంట తర్వాత ఉలిక్కిపడి లేచాడు కాంతారావు. రవీంద్ర రెండు చేతులతో ముఖం కప్పుకుని చిన్నగా వెక్కివెక్కి ఏడుస్తున్నారు.

కాంతారావు రవీంద్ర చేతులు పట్టుకుని "ఏమైంది తమ్ముడూ" అన్నాడు.

"ఏమీ లేదండీ" అన్నాడు రవీంద్ర ఏడుపు ఆపుకోడానికి విఫలప్రయత్నం చేస్తూ.

"లేదు. నువ్వేదో బాధ పడుతున్నావు. చెప్పు. ఏమైంది?"

రవీంద్ర మాట్లాడలేదు.

"చెప్పకూడని విషయం అయితే చెప్పకు." అన్నాడు కాంతారావు.

రవీంద్ర పెదాలు మెల్లగా కదిపి ఏదో చెప్పబోయాడు. ఆగి కర్చీఫ్‌తో కళ్ళు అద్దుకున్నాడు. దుఃఖం ఆగడంలేదు. తిరిగి పెదాలు కదిపాడు. క్రింది పెదవిని ముని పంటితో నొక్కిపట్టాడు.

ఒక్క కుదుపుతో బస్సు ఆగింది. లైట్లు వెలిగాయి.

"ఇక్కడ బస్సు ఇరవై నిమిషాలు ఆగుతుందండీ. టీ, సోడాలు తాగేవాళ్ళు ఎవరేనా ఉంటే త్రాగొచ్చు." అన్నాడు కండక్టరు.

"పద. టీ త్రాగుదాం" అన్నాడు కాంతారావు.

రవీంద్ర లేచి నిలబడ్డాడు.

ఇద్దరూ బస్సు దిగి టీ స్టాలులోకి వచ్చి టీలు చెప్పి ఒకమూల కూర్చున్నారు టీలు వచ్చాయి. టీ త్రాగి సిగరెట్ వెలిగించాడు.

సంకెళ్లు

కాంతారావు. నల్లని వానన వేస్తోంది. గదిలో ఉక్కగా ఉంది. కాంతారావు డబ్బు లిచ్చాడు ఇద్దరూ బైటకు వచ్చారు. చల్ల గాలి వీస్తోంది. రవీంద్ర ముఖంలో విచారం తగ్గలేదు. క్షణక్షణానికీ అధికమతున్నట్లుగా ఉంది.

"మా మామయ్యకు మేమంటే పడదండీ. ముందు నన్నూ, అమ్మను, అన్నయ్యను బాగానే చూసేవారండీ, కాని ఉన్నట్టుండి మారిపోయాడు." అన్నాడురవీంద్ర.

"ఎందుకు?"

"ఎందుకో తెలీదండీ మునుపు హిమాయత్ నగర్‌లో మాఇంటి ప్రక్కనే ఉండే వాళ్ళు. ఈమధ్యనే మా మామయ్యకు, గుంటూరు ట్రాన్స్‌ఫర్ అయింది. వెళ్ళిపోయేప్పుడు మామయ్య మా అమ్మను, ఎందుకో తిట్టాడు. అన్నయ్యకు అందుకు కోపం వచ్చి మామయ్యను దులిపేడు. దాంతో ఆయనకు కోపం వచ్చి అన్నయ్యను మెడ పెట్టి వాళ్ళ ఇంట్లోంచి బైటకు గెంటివేసాడు. అప్పట్నుండి మేము మామయ్య వాళ్ళ ఇంటికి వెళ్లేవాళ్ళం కాదు. కాని మాలతి వదిన మామయ్యకు తెలీకుండా అప్పుడప్పుడు వస్తుండేది. అసలు మాలతి వదినను మా అన్నయ్యకు ఇద్దామనుకున్నారండీ. ఆ వదినకూ మా అన్నయ్య అంటే ఇష్టమే. నాలుగురోజుల క్రిందటే తనకీ పెళ్ళి అసలు ఇష్టంలేదని అన్నయ్యకు ఉత్తరం రాసింది...."

"ఈపెళ్లికినువ్వొక్కడివేవెడుతున్నావేం?"

"మా అమ్మగారికి వంట్లో బావోలేదు"

"మీ అన్నయ్య..."

"అన్నయ్యను చూస్తుంటే ఏడుపొస్తుందండీ..."

"ఎందుకు?"

"మాలతి వదిన పెళ్లి కార్డు అందిన దగ్గర్నుండి ఎప్పుడూ దిగాలుగా ఇంట్లో కూర్చుంటాడు. ఎక్కడికీ కదలడు. ఆఫీసుకు సెలవు పెట్టాడు. మా ఇంట్లో ఎవరూ వెళ్లకపోతే బావుండదని నన్ను మా అమ్మ పంపిస్తున్నారు"

"మరి నీకు గుంటూరు బాగా తెలుసా?"

రవీంద్ర తలూపాడు.

కారు హారన్ మ్రోగింది.

ఇద్దరూ బస్సులోకి వచ్చి కూర్చున్నారు. అందరూ వచ్చాక బస్సు కదిలింది. ఏదో గుర్తుకు వచ్చినట్లు జేబులోంచి పెళ్లి కార్డు తీసికాంతారావుచేతిలోపెట్టాడురవీంద్ర.

"ఇదేనండి" అన్నాడు రవీంద్ర.

సన్నటి వెల్తురులో ఆకార్డును చూశాడు బస్సు కుదుపుకు కార్డు చేతిలోంచి జారి క్రిందబడింది. అందుకుని చదివాడు. కాంతారావు ఆలోచనలన్నీ ఆగిపోయాయి. తిరిగి ఆ కార్డు రవీంద్ర చేతి కందిస్తుంటే చేతులు వొణికాయి.

తెలతెలవారుతుండగా బస్సు విజయవాడ చేరింది.

"ఏమిటండీ ఇక్కడ దిగిపోతున్నారు—గుంటూరు వస్తానన్నారు" ఎటాచ్‌కేస్ పట్టుకుని దిగిపోతున్న కాంతారావును ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు రవీంద్ర.

"నాకు చిన్న పనుంది తమ్ముడూ. ఎనిమిది గంటల బస్సులో వస్తాను." అని దిగిపోయాడు కాంతారావు.

బాగా తెల్లవారింది విజయవాడ నుండి హైద్రాబాద్ వెళ్లే బస్సు సిమెంట్ రోడ్డు మీదవేగంగాజారిపోతుంది. పచ్చటిపొలాలు వంతులేసుకుని తోడుగా పరుగెడుతున్నాయి.

చివరంటా కాలిన సిగరెట్ కిటికీలో గుండా బైటకు విసిరి సీటుకు చేరగిల బడ్డాడు కాంతారావు. నిద్ర వస్తోంది. మత్తుగా ఉంది. కళ్ళు మంటలుగా ఉన్నాయి. కళ్ళు మూసుకున్నాడు అమ్మా, నాన్న, బంధువులు అంతా ఆలోచనల్లో బరువుగా ఊగుతున్నారు. వీళ్ళంతా తన కోసం ఎదురు చూస్తుంటారు తను రాడు. చూసి? అంతకన్న ఎక్కువ ఆలోచించలేకపోయాడు. రవీంద్ర గుర్తుకు వచ్చాడు. కళ్ళు తెరిచాడు వాచీ చూసుకున్నాడు. ఏడూ ఇరవై అయింది ముందుకు వంగి సీటు క్రిందున్న ఎటాచ్ కేస్ మూత తెరిచి పైనున్న కవరు తీశాడు. కవరులో నాలుగు పెళ్లి కార్డులున్నాయి. నాలుగుమూలలా పసుపు రాసి. ఒకకార్డు తీశాడు తన పేరు ఎదురుగా మాలతి పేరు ఉంది. మధ్య గీత ఉంది. నాలుగు కార్డులు కలిపాడు ఒకసారి పరీక్షగా చూశాడు. మధ్యగా చింపాడు. ఆ ఎనిమిది ముక్కలను పదహారు, ఆ తర్వాత ముప్పైరెండు చేశాడు. కిటికీలో గుండా బైటకు విసిరాడు. ముక్కలన్నీ గాలిలో తేలి రోడ్డు మీద చెల్లాచెదురుగా పడిపోయాయి. ఒక ముక్క కిటికీ అద్దానికి కొట్టుకుని అలానే రెండు క్షణాలు అంటిపెట్టుకుని గాలికి టపటప లాడి జారి కాంతారావు జేబులో పడింది. తీశాడు. దాని మీద 'మాలతి' అని ఉంది.




శ్రీమతి జమున ప్రథమ వివాహవార్షికోత్సవ సందర్భంగా అభినందిస్తున్న శ్రీమతి రఘురామ బ్రహ్మానందరెడ్డి

చిత్రలహరి

జమున ప్రథమ వివాహ వార్షికోత్సవమూ పుట్టినరోజూ

ఆగష్టు నెలలో నటి శ్రీమతి జమున జీవితంలో రెండు రోజులు అతి ముఖ్యమయిన వి. మరపురానివి. అవి 4, 30 తేదీలు. మొన్న ఆగస్టు 4 వ తేదీకి ఆమె వివాహం శ్రీ రమణారావుతో జరిగి సరిగ్గా ఏడాది అయింది ఈ ప్రథమ వివాహ వార్షికోత్సవం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగింది దాదాపు మూడువేలమంది హాజరయ్యారు సినిమా పరిశ్రమకు సంబంధించినవారూ, యూనివర్సిటీకి చెందినవారూ, తదితర రంగాలకు చెందినవారూ వీరిలో ఉన్నారు మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీ ఖాన్, శ్రీమతి బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి గురుమూర్తి కూడ హాజరయినవారిలో కలరు వార్షికోత్సవ అనంతరం కుమారి యశవిల్లి రమ కూచిపూడి నాట్య ప్రదర్శన జరిగింది శ్రీమతి జమున యీ విషయమయి మాట్లాడుతూ, "వచ్చినవారిలో సగానికిపైగా ఆయనతరపువారే ఉన్నారు" అంటూ నవ్వి, ఒక్కక్షణంపాటు మౌనం దాల్చింది ఆమె ముఖంలో బాధావీచిక తొంగి చూసింది "అంతా బాగానే జరిగింది కాని, నా వివాహం చూడాలని ఉవ్విళ్లూరిన డాక్టర్ రాజారావుగారు లేకపోయారే అనే బాధ ఒక్కటే నాలో మిగిలిపోయింది" అన్నదామె బరువుగా ఆగస్టు 30 న ఆమె పుట్టినరోజు పండగ నవజ్యోతి పిలిమ్స్‌వారి "అడుగుజాడలు" సెట్స్‌లో చేసుకున్నది సాయంకాలం ఆరు గంటల ప్రాంతాల కేక్ కట్‌చేసి—భర్త శ్రీ రమణారావు సమక్షంలోనూ, సాటి నటీనటులు, సాంకేతిక నిపుణుల సమక్షంలోనూ పుట్టినరోజు పండుగ ఘనంగా జరుపు



[illegible]



[illegible] 116' లో కృష్ణ



'ఆస్తిపరులు'' లో నాగేశ్వరరావు



నవయుగచిత్రవారి ప్రథమ సాంఘికచిత్రంలో వెండితెరపై ఆంధ్రప్రజానీకానికి పరిచయం కాబోతున్న నూతన నాయికా నాయకులు—యమున, యం. వి. నారాయణరావు.



''పిడుగురాముడు'' లో ఎల్. విజయలక్ష్మి.



[illegible]

కొన్నది ఆరోజు ఉదయంనుంచి మధ్యాహ్నంవరకూ రెండు ప్రతాలు చెయ్యటం వల్లనూ, మధ్యాహ్నంనుంచి నవజ్యోతి వారి షూటింగ్ ఉండటంవల్లనూ—ఇంట్లో చేసుకుందుకు వీలుపడక, సెట్స్‌లో చేసుకున్నది

సత్యమేజయం

యువరాజా తన కుమార్తెను వివాహం చేసుకోనున్నాడని—ఆ రాజ్యపు గుట్టుమట్టు అన్నీ తెలిసివున్న రంగనాథ నాయకుడు—పొలిమేరల్లో పొంచివున్న ఈస్టిండియా కంపెనీవారితో చెయ్యి కలపాలని దేశద్రోహానికే ఆయత్తమవుతున్నాడు దళపతి నరసింగ నాయకునికి మంత్రిమాట వేదవాక్యం. ఆయనెంత చెబితే అంత నా తిరువురూ కలిసి వచ్చిన కుట్ర మూలా నిన్నది దేశభక్తి, ప్రభుభక్తి పరాయణత అనె అణువణువునా నిండివున్నవి, మంత్రి, దళపతులకు తెలీకుండా, వారిని అనుసరిస్తూవచ్చింది ఈస్టిండియా కంపెనీ ప్రాంగణంలో ఆగినవి అశ్వాలు రంగనాధనాయకుడు, నరసింగనాయకుడు లోపలికి వెళ్లారు ఈస్టిండియా కంపెనీకి చెందిన అధికారి జాక్సన్ వీరి రాక నెరిగి బ్రహ్మానందపడి స్వాగతం పలికాడు తను లోపలికి ప్రవేశించేవిధం ఎలా? అనుకుంటూ ఆ గుడారం వెనుక ప్రక్కకువచ్చింది[illegible] లోపల మేతి (పట్ట్రం[illegible]



"మనసే మందిరం"లో గుమ్మడి, సావిత్రి, జగ్గయ్య



[illegible]


చిత్రహారి

యజమానికీ, అతిధులకూ కాఫీ కలుపుతున్నది. ఈ దృశ్యం కిటికీలోంచి చూసింది మాల మెల్లగా ఒక వూచను వూడదీసి చప్పుడు కాకుండా మేరీ వెనుకగా వచ్చి ఆమె నోరు మూసి కట్టి పడేసింది ఆమె దుస్తులు తను ధరించి కాఫీ ట్రేతో హాల్లోకి వచ్చింది జాన్సన్‌కి కోట ప్లాను యిచ్చేసి, యువరాజు హత్యకు కుట్రపన్నడం దాకా వచ్చారు రంగనాధ నాయకుడూ, నరసింగనాయకుడూ వారి పలుకులన్నీ ఆలించిన మాలా శరీరం ఉద్రేకపూరితమయింది వారిపట్ల అసహ్యభావం నిండిపోయింది ఈ




'డాక్టర్ ఆనంద్'లో ఒక దృశ్యం

దేశద్రోహులను ఏం చేసినా పాపంలేదనుకున్నది ఆమెను యిప్పటికి గమనించాడు జాక్సన్ చటుక్కున మాలా చెయ్యి పట్టుకుని "ఎవరు నువ్వు?" అని అడిగాడు మాలా కంగారుపడి "నేను నేను " అంటూ అంతలోనే సర్దుకుని "మేరీ మా అక్క ఆమెకు వంట్లో బాగుండక నన్ను పంపించింది" అన్నది ఇంతలో బట్లర్ మేరీ మూలుగు విని వెళ్ళి జరిగిన మోసం గ్రహించాడు యివతలికివచ్చి జాన్సన్‌తో "సార్, మోసం!" అంటూ అరిచాడు ఆమె గూఢచారిణి అని గ్రహించినరంగనాథ నాయకునికి వోక్షణంపాటు గుండె ఆగినంత పనయింది. పారిపోబోతున్న మాలాను



స్వార్థపూరితమైన మానవ హృదయంలొ
పరివర్తన కలిగించి పరమార్థం బోధించుటకై
జగన్నాథుడైన మాధవుడు సాగించిన
లీలా నాటకము.....
సురేష్ ప్రొడక్షన్స్
శ్రీకృష్ణ తులాభారము
దర్శకత్వం: K. కామేశ్వరరావు B.A., నిర్మాత: D. రామానాయుడు
రచన: సముద్రాల • సంగీతం: పెండ్యాల • కెమెరా: అన్నయ్య • కళ: రాజేంద్రకుమార్ B.A.
కూర్పు: మార్తాండ్ • నృత్యం: K.S. రెడ్డి
ఆంధ్ర-సీడెడ్: విజయ.. మైసూర్: విజయ సర్క్యూట్
VIJAYA



నటి భారతి—ఫొటో: ప్రభాకర్

[illegible] అర్థగించారు మంత్రి, దళ [illegible]. వారిమంచి విడిపించుకుని ఆ గుడారంత [illegible] అక్కాపెక్కి అదిలించింది మాలా. జాన్సన్ కిటికీ దగ్గరికివచ్చి పిస్తోలు పేల్చాడు. రసవత్తరమయిన యీ సన్ని వేశం ఇందిరారమణ పిక్చర్స్‌వారి "సత్యమే జయం" చిత్రంలోనిది. రంగనాథ నాయకుడుగా ముక్కామల, దళపతి నరసింగనాయకుడుగా సత్యన్నారాయణ, జాన్సన్‌గా రమణారెడ్డి, మాలాగా కుమారి రాజశ్రీ యీ సన్ని వేశంలో చక్కగా నటించారు. గోల్డెన్ స్టూడియోలో త్వరితగతిని నిర్మించబడు తున్న యీ చిత్రానికి దర్శకుడు పి. వి. రామారావు.

చిత్రలహరి

శ్రీ ఇ. పి. శంకర్

ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ జాయింట్ చీఫ్ కంట్రోలర్‌గా వుంటూ వచ్చిన శ్రీ వి. ఎం. కుమరన్‌నాయర్ స్థానంలోకి శ్రీ ఇ.పి. శంకర్ కొత్తగా వచ్చారు. శ్రీ కుమరన్ నాయర్ వెళ్లిపోతున్నందుకూ, శ్రీ శంకర్ రాకనూ పురస్కరించుకుని గతనెల 30 వ తేదీ సాయంత్రం అరున్నర గంటలకు ది సౌతిండియన్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, సభ్యులుకలసి తేనీటి విందు చేశారు. ఛాంబర్ ఆవరణలో జరిగిన యీ విందు అనంతరం శ్రీ వి. యల్. శ్రీనివాసన్ వారిని సభికులకు పరిచయంచేశారు. శ్రీ కుమరన్‌నాయర్, శంకర్‌లు ప్రసంగించిన తరువాత శ్రీ సుందర్‌లాల్ నహతా వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీమతి

శ్రీనిలయం పిక్చర్స్‌వారి "శ్రీమతి" చిత్రానికి గతనెల 26 వ రెండు పాటలు రికార్డు చేశారు సంగీత దర్శకుడు శ్రీ నిత్యానంద్. ఈ రెండు గీతాలకూ సంగీత దర్శకుడు సమకూర్చిన వరుసలు, అమర్చిన వాయిద్యగోష్ఠి రసపుష్టిని కలిగి వీనులకు విందొనర్చుతున్నవి. సంగీతంలో చక్కటి ప్రజ్ఞను సంతరించుకున్న ఈ యువ సంగీత దర్శకునికి "శ్రీమతి" చిత్రం విడుదలానంతరం ఉజ్వలమయిన భవిష్యత్తు ఏర్పడుతుంది. కాంతారావు, చలం, అల్లు రామలింగయ్య, పేకేటి, బాలకృష్ణ, రామన్న పంతులు, సత్యన్నారాయణ, శారద, వాసంతి, గీతాంజలి, మీనాకుమారి, సూర్యకళ, నిర్మలమ్మ మున్నగువారు నటిస్తున్నారు. సెప్టెంబరు 5 నుంచి 11 వరకూ జరిగే షెడ్యూలుతో ఇన్‌డోర్ షూటింగు పూర్తి కాగలదని తెలుస్తున్నది. దర్శకుడు: విజయారెడ్డి.

"మధురమీనాక్షి"

డాక్యుమెంటరీ చిత్ర నిర్మాతలు యస్. కల్యాణరావు అండ్ కంపెనీ రిజిష్టర్డువారు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలంగారి ఆధ్వర్యమున "మధురమీనాక్షి" అనేడాక్యుమెంటరీ చిత్రాన్ని 2000 అడుగుల నిడివిలో తయారు చేస్తున్నారు. దీనిని తెలుగు తమిళ భాషలలో ఒకేసారి తయారు చేస్తారు. ఫొటోగ్రఫీ: శ్రీ జి. చంద్రు. దర్శక—నిర్మాత: శ్రీ యస్. దుర్గారావు.

అతిరహస్యం

ప్రసన్న ఆంజనేయ ప్రొడక్షన్స్‌వారి "అతిరహస్యం" చిత్రానికి కూడ యిటీవలనే పూజ జరిగింది. ఉత్కంఠ రేకెత్తించు కుటుంబ కథా సంవిధానంగల యీచిత్రానికి రచయిత: ఆచార్య ఆత్రేయ, దర్శకుడు: గిడుతూరి సూర్యం, నిర్మాత: బెజవాడ నారాయణరావు.

పార్వతీ శపథం

సందేశ్ పిక్చర్స్‌వారి "పార్వతీ శపథం" చిత్రానికి యీనెల వ తేదీన పూజ జరిపారు. కాంతారావు, రాజశ్రీ ప్రధానభూమికలు ధరిస్తున్న యీ చిత్రానికి బి. ఎస్. మూర్తి దర్శకుడు. నిర్మాత: ఆదుర్తి నరసింహమూర్తి.



[illegible]

—[illegible] కుమార్.

పుస్తకాలం

రవీంద్రుడు

శ్రీ వెంకటేశ్వర గ్రంథమాల అయిదవ పుష్పము. రచయిత : శ్రీ కృత్తివెంటి వెంకటేశ్వరరావు, క్రౌను 69 పుటలు. పెద్దచ్చు. వెల: రు. 1—25 పుస్తకములు లభించుచోటు: శ్రీ వెంకటేశ్వర గ్రంథమాల, కొత్తపేట, గుడివాడ, కృష్ణాజిల్లా.

విశ్వకవి రవీంద్రుని గురించిన పుస్తకాలు భారత దేశంలోని వివిధ భాషల్లో ఎన్ని విధాలగానో వెలువడ్డాయి తెలుగులో కూర్చబడిన పుస్తకాలూ ఎన్నో ఉన్నాయి పిన్నలకూ, పెద్దలకూ కూడా ఉపయోగపడేటట్లుగా కొన్ని పుస్తకాలు కేవలం ఆయన జీవిత విశేషాలకు సంబంధించినవి. కొన్ని వివిధరంగాల్లో ఆయన చేసిన అపూర్వమైన కృషికి సంబంధించినవి. పిల్లలకు ఉపయోగించే పుస్తకాలలో చాలావరకూ రవీంద్ర కవీంద్రుని జీవిత చరిత్రకు సంబంధించిన అంశాలే కానవస్తున్నవి అందువల్ల పిల్లలకు—ఆయన రచనా చమత్కృతినీ, కథాసంవిధాన చాతుర్యాన్నీ తెలుసుకోడానికి అవకాశం లేక పోతున్నది ఈ విషయాలను గ్రహించి శ్రీ వెంకటేశ్వరరావుగారు అన్నివిధాలా ఉత్తమంగా రచించాలనే సంకల్పంతో దీన్ని కూర్చారు. తమ ప్రయత్నంలో రచయిత కృతార్థులయారనే చెప్పవలసి ఉన్నది.

చరిత్ర అనేది ఏదో చరిత్రను చెప్తుతూ ఉన్నట్లుకాక, కథ చెప్పినట్లు ఉండడం ఎంతో మేలు ఇందులో రవీంద్రుని చరిత్రం చెప్పినా—అది పలుగురు పిల్లలను దగ్గర కూచోపెట్టుకుని చక్కగా కథ చెప్పినట్లే ఉన్నది పిల్లలను ప్రశ్నలు అడుగుతూ, వాళ్లకేమో వినోదంగా సమాధానంచెప్పి ఉత్సాహం కలిగిస్తూ వినుగు కలక్కుండా కథను చెప్పుకుంటూ పోవడం జరిగింది పిల్లలకు అర్థమయే సులభమైన భాషలో రచన సాగింది దీన్ని స్వయంగా చదువుకోవడానికి పిల్లలు ఎంతో ఉత్సాహం చూపిస్తారు.

ఇందులో కేవలంగా రవీంద్రునిజీవితంమాత్రమే కాదు. ఆయన రచనలలోని ముఖ్యమైన వాటిని గురించి సంగ్రహంగా కథాంశాలతో కూడా చూపబడింది. మధుషిణి, కాబూలీవాలా, అక్కాచెల్లెళ్లు మున్నగు కథలు చెప్పడంలో ఎంతో నేర్పు చూపబడింది. గీతాంజలి ప్రాముఖ్యం చక్కగా వివరించబడింది వివిధ గీతాలలో తొణికిసలాడుతూవున్న రవీంద్ర కవీంద్రుని మధురభావాలు పిల్లలకు అందుబాటులో ఉండేవిధంగా వివరించబడినవి ఎత్తుగడ, ముగింపు సరియైన పద్ధతిలో రవీంద్రుని 'జన గణ మన'తోనే జరిగాయి.

చిన్నపిల్లలు త్వర త్వరగా చదువుకోడానికి అనుకూలంగా ఈ పుస్తకం పెద్ద అక్షరాల్లో అచ్చు వేయడం మెచ్చదగినది. సంగ్రహించిన విషయం, దాన్ని కథారూపంలో కూర్చిన రచయిత నేర్పూ, గ్రంథ పరిమితి ఎంతో హృదయంగమంగా ఉన్నా అచ్చు తప్పులుండడంమాత్రం ఒక లోపంగానే కనిపిస్తుంది ముద్రణలో తగు జాగ్రత్త వహించి, రచయిత ఇలాంటి పుస్తకాలను బాల సాహిత్యంలో ప్రకటిస్తూ, భాషాసేవ చేస్తూ ఉంటారని ఆశిస్తున్నాను.

—అంగీరస ●

శ్రీమద్భగవద్గీతామృతము

రచయిత — శ్రీమామిడిపూడి—రామకృష్ణయ్య. డెమ్మీసైజు. 12+156+87 పుటలు, మేలు కాగితము. అట్టబైండు వెల 6 రూ. ప్రచురణ శ్రీ మామిడిపూడి రామకృష్ణయ్య, దండాయుధపురం, నెల్లూరు.

భారతీయ వేదాంత గ్రంథాలలో భగవద్గీతకు మించినది మరొకటి లేదు ఇది సర్వోపనిషత్సారభూతమైనది. భారతీయులే కాకుండా విదేశాలలోని వేదాంతవేత్తలు కూడా దీన్ని ఎక్కువగా ప్రశంసిస్తారు. ఇది ప్రపంచంలోని నాగరక భాషలన్నింటిలోకీ తర్జుమా చెయ్యబడింది. ఇక భారతీయ భాషల సంగతి చెప్పనక్కర లేదు. అంతే కాదు అతిప్రాచీన కాలంనుంచీ నేటిదాకా వివిధ భాషలలో అనేక రూపాలుగా దీని మీద వెలువడిన, వెలువడుతున్న వ్యాఖ్యానాలకు లెక్కయేలేదు గీతార్థాన్ని సులభమార్గంలో వచనరూపంగా అందించే గ్రంథాలలో ఇది ఒక్కటి

సామాన్యంగా అనువాదకులు ఏ అధ్యాయానికి ఆఅధ్యాయంగా అనువాదం చెయ్యడమూ, గీతాసారాన్ని ఉపోద్ఘాతంలో వివరించడమూ కాన వస్తున్నది. ఇందులో పద్ధతి మార్చబడింది. అధ్యాయాల పద్ధతిని కాకుండా విషయాన్ని అనుసరించి, ఆవిషయానికి సంబంధించినశ్లోకానువాదాలు అన్ని అధ్యాయాలనుంచి గ్రహించబడినవి అధ్యాయ శ్లోక సంఖ్యలు కూడా ప్రక్కనే చూపబడినవి. ఈ విషయాన్నే రచయిత 'విజ్ఞప్తిలో'' "శ్రీమద్భగవద్గీత మహాభారతములో ఒక భాగము. మహాభారతము నుండి విడదీయబడి అది ప్రత్యేక నామము దాల్చి వర్థిల్లు చున్నది దాని వివిధాధ్యాయములకు సంప్రదాయానుసారముగా లభించిన నామధేయములు మహాభారతమున కానబడుటలేదు. అధ్యాయములకు, పరంపరగా ఏర్పడిన వానియందు వివరింపబడిన విషయములకు పూర్ణ సామరస్యము లేదు ఇంతేకాదు. ఒక్కొక్క అధ్యాయమును ఒక్కొక్క ప్రత్యేక నామముతో పేర్కొనుట వలనను, గ్రంథము నుండి ఒక్కొక్క అధ్యాయమును విడదీయుట వలనను ఉపదేశము యొక్క ఐక్యభావమును గూర్చి భ్రమ కలుగుటకు అవకాశములు ఏర్పడు చున్నవి. కావున అధ్యాయముల పేర్లకు ఎక్కువ ప్రాముఖ్యమునీయక శ్రీమద్భగవద్గీత ఏకతత్వమునే బోధించుచున్నదని గుర్తించుట ముఖ్యము ఈ ఉద్దేశము ననుసరించియే శ్రీమద్భగవద్గీత యందలి యేడు వందల శ్లోకములను యీ గ్రంథమునందు విషయానుగుణ్యముగా ఉల్లేఖింప బడినవి విషయ సామర్థ్యము వలన శాస్త్రార్థము సులభ గ్రాహ్యమగు ననునాశతో యీ ప్రయత్నము కావింప బడినది. ఆయా విషయములకు సంబంధించిన మూల శ్లోకములను చేర్చి యున్నాను'' అని వివరంగా తెలియ జేసి ఉన్నారు.

భగవద్గీతను బాగా చదివినా అర్థంకాని విషయాలు, ఈ విషయ విభాగ పద్ధతి వలన బోధపడగలవు రచయిత చాలా సులభగ్రాహ్యమైన భాషలోనే దీన్ని రచించినందుననూ, ఎంతో పొందికగా కూర్చి నందువల్లనూ సామాన్యులకు కూడా ఇది సులభంగా అర్థం అగుచున్నది. ఆయా సందర్భాల్లో పతితులకు కొన్ని సందేహాలు కలగడమూ సహజమే! అసందేహాలను అర్జునుని ముఖంగా చెప్పించి, వాటికి శ్రీకృష్ణ భగవానుని సమాధానాలను కూడా సులభపద్ధతినే వివరింపబడినవి. భగవద్గీతామృతాన్ని యీ రీతిని సర్వులకు అభ్య

మార్గంలో అందించిన శ్రీరామ కృష్ణయ్య గారి పరిశీలన, ప్రయత్నము అభినందించ తగినవి.

ఇట్టి వేదాంత గ్రంథాలు శాస్త్రసమ్మతంగా ఉన్నవా, లేవా అనేవిషయంలో పెద్దల అమోద ముద్రపడడం మిక్కిలి అవసరం. రచయిత కాంచీ కామకోటి పీఠాధి పతి జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామివారి ఆమోదన్ని పొందడం గొప్ప విషయం!

గ్రంథం చివర ఈయబడివున్న అకారాది శబ్ద సూచిక, శ్రీ కృష్ణాష్టోత్తర శతనామ స్తోత్రాలు భగవద్గీత మిక్కిలి ఉపకారకములు! చక్కగా నిర్దుష్టంగా ముద్రణ సాగినది. వేదాంతాభి మానుల పద్దనూ, గీతామృతస్వాదనం కోరేవారి రక్షనూ తప్పక ఉండవలసిన గ్రంథం యిది.

ఆంగీరస ●

ప్రేమకుపగాలు

శ్రీ వీరాజీ రచించిన సాంఘిక నవల 'ప్రేమకు పగ్గాలు' మా కార్యాలయం చేరింది. చక్కని యితి వృత్తాన్ని కలిగి, విభిన్న వ్యక్తిత్వాలనూ చక్కగా ప్రతిబింబింప చేస్తుంది. ఈ నవల అందమైన ముద్రణ, శ్రీ బాపూ వేసిన ముఖ చిత్రరచన కలది. 310 పేజీలు, వెల రు 3—50 పై.లు ప్రాప్తిస్థానం: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు.

అమెరికాప్రజల ఆర్థిక వ్యవస్థ

శ్రీయుతులు గెర్హార్డ్ కోమ్, థియొడిర్ సిగర్లు ఆంగ్లంలో రచించిన 'ఎకనమీ ఆఫ్ ది అమెరికన్ పీపుల్' అనే రచనకు ఇది శ్రీ ఎ. వెంకటేశ్వరరావుగారి తెలుగు తర్జుమా. అనువాదం సాఫీగా చదువదగిందిగా వుంటే మరింత ప్రయోజన కారిగా వుండేది. అచ్చు తప్పు లనేకం వున్నాయి. ఏమైనా ఆర్థిక వ్యవస్థను గురించి, ముఖ్యంగా అమెరికా ప్రజల ఆర్థిక వ్యవస్థను గురించి వివరంగా తెలుసుకోవాలనే వుత్సాహం

పుస్తకాలు

గలవారు ఈ పుస్తకం తప్పకుండా చదవుతారు. సుమారు 350 పేజీలుగల యీ పుస్తకం ధర నాలుగు రూపాయిలు

ప్రాప్తిస్థానం: ప్రతిభా బుక్స్, 8 మూకతాల్ వీధి, మద్రాసు 7.

శ్రీ వెంకటేశ్వరస్తుతి

శ్రీ పేరాల భరత శర్మ రచించిన 30 పేజీల గ్రంథ మిది మూట యిరవై నాలుగు చక్కని పద్యాలు గల యీ స్తుతి చదువరులకు మానసోల్లాసాన్నందించడమే కాకుండా, వారి భక్తి తాత్పర్యాల్ని కూడా ద్విగుణీకృతం చేస్తుంది. భగవత్పరమైన యీ గ్రంథము భక్తుల నాకర్షిస్తుంది. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు రచయితను ఆశీర్వదిస్తూ తన "శిష్యుని" ప్రథమ ప్రయత్నం గడుసుగా వుందన్నారు. రచన సర్వ జనామోదాన్ని పొందేట్టుగా వుంది.

వెల రూపాయి. ప్రతులకు శ్రీమతి పి రాజ్య లక్ష్మమ్మ, బాలకృష్ణ కుటీర్, మారుతి నగరము, విజయవాడ—4

సి. కనకాంబరరాజు ●

జవాబులు
(18 వ పేజీ తరువాయి)

1. ఒక 'కి' తో ప్రారంభించి చదివితే మొత్తం 11 'కిటికి'లు వస్తాయి. అలా పన్నెండు 'కి' లతో ప్రారంభించి చదివితే మొత్తం 11×12=132.
2. ఒక 'వి' తో ప్రారంభించి చదివితే మొత్తం 11 'వికటకవి'లు. 12 'వి' లతో చదివితే మొత్తం 11×12=132.
3. పెద్ద చదరం 1, దానికంటె కొంచెం చిన్న చదరాలు 4, వాటికంటే చిన్న చదరాలు 9. వాటికంటే ఇంకా చిన్న చదరాలు 16. మొత్తం 1+4+9+16=30.
4. చిన్న త్రిభుజాలు 32. అంతకంటే పెద్ద త్రిభుజాలు 24, వాటికంటే పెద్ద త్రిభుజాలు 12, వాటికంటే పెద్దవి 4, ఇంకా పెద్దవి 2. మొత్తం 24+12+4+2=74

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



ఇ. వి. సరోజ